సమావేశము - II
వాల్యూము - IV
నెం. 3

వెల : రూ. 18-00
30 సెప్టెంబర్, 2015
బుధవారము,
(శక సం. 1937,
భాద్రపద - 3)

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## విషయ సూచిక

1. సభా కార్యక్రమము ... 01

2. లఘుచర్చ ... 04

నైరుతి ఋతుపవనాల వైఫల్యం మరియు రైతుల సంక్షేమం కొరకు తీసుకున్న చర్యల గురించి

3. లఘుచర్చ (కొనసాగింపు) ... 16

నైరుతి ఋతుపవనాల వైఫల్యం మరియు రైతుల సంక్షేమం కొరకు తీసుకున్న చర్యల గురించి - ముఖ్యమంత్రిగారి సమాధానం

* * *

# తెలంగాణ శాసన సభ

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ ఎస్. మధుసూధనాచారి |
| ఉప సభాపతి | : | శ్రీమతి పద్మా దేవేందర్ రెడ్డి |
| కార్యదర్శి | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| ఉప కార్యదర్శులు | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ టి. బి. జయచందర్<br>శ్రీ ఎస్. దుర్గాప్రసాద్<br>శ్రీ సిహెచ్. ఉపేందర్ రెడ్డి<br>శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ పి. శ్రీనివాస్ |

# తెలంగాణ శాసన సభ కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (మూడవ సమావేశము రెండవ విడత సమావేశము - మూడవ రోజు)

బుధవారము, సెప్టెంబరు 30, 2015

(సభ ఉ.గం. 10.00 లకు ప్రారంభమైనది)

(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

### సభా కార్యక్రమము

MR. SPEAKER: Please resume your seats. Let us start with short discussion.

శ్రీ సున్నం రాజయ్య (భద్రాచలం): అధ్యక్షా, అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. దానిని ఆలో చేయండి.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులకు చిన్న సూచన. ఈ విషయానికి అత్యంత ప్రాముఖ్యత ఉన్నది కాబట్టి రెగ్యూలర్ బిజినెస్‌ను ఆపివేశాము. నిన్న ఈ రోజు రెండు రోజులు ఈ విషయం గురించి మట్లాడుతామని మనం అనుకున్నాము. రేపటి నుంచి ఎప్పుడు జరిగే విధంగానే సభ జరుగుతుంది. రామలింగారెడ్డి గారూ, రాజయ్య గారు దయచేసి కూర్చోండి.

(అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు (శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి ) : స్పీకర్ సార్, నేను దయచేసి సభ్యులను కోరేదేమనగా, నిన్న ప్రతిపక్షం సభ్యులంతా మాట్లాడారు. మీరు మాట్లాడిన ప్రతి అంశాన్ని మేము వినడం జరిగింది. మేము అధికారపక్షంలో 70 మంది సభ్యులము ఉన్నా కూడా ఏవరమూ మాట్లాడలేదు. మేము ఎంతో శ్రద్ధతో మీరు మాట్లాడిందంతా వినడం జరిగింది. మంత్రి గారు ఈ రోజు మీరు అడిగిన ప్రశ్నలన్నింటికి సమాధానం ఇవ్వడానికి సిద్ధమై వచ్చారు. ఈ రోజు మనం మాట్లాడుకుంటున్న ప్రతి విషయాన్ని రైతులు చూస్తూనే ఉన్నారు. మీరు ఈ విధంగా అడ్డుకునే ప్రయత్నం చేయడం సబబు కాదు. ప్రశ్నోత్తరాల సమయం, అడ్జర్న్‌మెంట్ మోషన్స్ గురించి మాట్లాడకుండా రైతుల విషయమై రెండో రోజు పూర్తి స్థాయిలో చర్చ జరపాలని మనం నిర్ణయించుకున్నాము. అదే విధంగా చర్చ జరిపి రైతులకు ఆదుకోవాలని ప్రభుత్వం ఆలోచిస్తుందని నేను సభ్యులకు తెలియజేస్తున్నాను. దయచేసి మీరు సహకరించండి. మా సభ్యులు మాట్లాడుతారు. తరువాత మంత్రిగారు ఈ అంశంపైన సమాధానం ఇస్తారు. మంత్రిగారు సమాధానం చెప్పిన తర్వాత మీకు ఇంకా ఏమైనా క్లారిఫికేషన్ కావాలంటే అందుకు కూడా ప్రభుత్వం సమయం ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నది. రైతులకు భరోసా ఇచ్చే విధంగా, రైతులలో ఆత్మవిశ్వాసాన్ని నింపే విధంగా, రైతు సమస్యలను పరిష్కారం చేసే విధంగా సభలో చర్చిద్దాము. దయచేసి సభ్యులందరూ సహకరించి, చర్చను ముందుకు నడిపేందుకు ప్రోత్సహించవలసినదిగా మీ ద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : గౌరవ సభ్యులకు చిన్న సూచన.

(అంతరాయం)

ఈ అంశం యొక్క ప్రాధాన్యత దృష్ట్యా రెండు రోజులు ఈ సమస్యపైన చర్చిద్దామని నేను నిన్ననే సభలో చెప్పాను. దయచేసి లఘు చర్చను కొనసాగించండి. దీనికి సంబంధించి అన్ని పార్టీలకు సరిపోయేంత సమయం ఇవ్వడం జరిగింది. రూలింగ్ పార్టీ వారు ఇప్పటివరకు మాటాడలేదు. ఇంకా కొంత మంది ముఖ్యమైన ప్రతిపక్ష పార్టీల వారు కూడా మాట్లాడటానికి అవకాశం ఇవ్వవలసి ఉన్నది. ఈ అంశం పూర్తి అయిన తర్వాత మీరు ఏమైనా చెప్పాలనుకుంటే వేరే ఫామ్‌లో రండి.

(అంతరాయం)

మీరు దయచేసి గమనించవలసినదిగా నేను మనవి చేస్తున్నాను.

డా. కె. లక్ష్మణ్ (ముషీరాబాద్): మొదటి రోజు మిగతా విషయాలు గురించి వద్దన్నారు, బాగుంది. ఈరోజు కూడా వద్దంటే ఏలా?

మిస్టర్ స్పీకర్ : లక్ష్మణ్ గారూ, మిగతా విషయాలు చర్చించకూడదని చెప్పడం లేదు. ఈ రోజు ఈ చర్చ అయిపోయిన తర్వాత వేరే ఫామ్‌లో మీరు రండి. మీకు అప్పుడు అవకాశం ఇస్తాము. రైతుల విషయంలో నిన్న చర్చ జరిగింది. దానికి ఒక స్పష్టత రావాలి. అధికారపార్టీ వాళ్లు ఇంతవరకు మాట్లాడలేదు. దయచేసి సభను కొనసాగించవలసినదిగా నేను సూచిస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : రాజయ్య గారు, రవీంద్ర కుమార్ గారు, మీకు ఇచ్చిన సమయంలో మీరు మాట్లాడారు. ఎదుటి వారికి కూడా అవకాశం ఇవ్వాలి. ఇవాళ మనం అనుకున్నటువంటి బిజినెస్‌ను పూర్తి చేయాలి. మీరు ఏమైనా మాట్లాడాలనుకుంటే తర్వాత అవకాశం ఇస్తాము మాట్లాడండి. I appeal to all the Members to please resume their seats.

శ్రీ ఎస్. రామలింగారెడ్డి (దుబ్బాక): అధ్యక్షా, నిన్నటిరోజు గౌరవ ప్రతిపక్షం వారు మాట్లాడారు. దానికి మేమంతా సహకరించాము.

శ్రీ టి. హరీష్‌రావు : స్పీకర్ సార్, వీళ్లకు కేవలం రాజకీయం తప్ప, రైతు ఘోష అర్థం కావడం లేదు. రైతుల మీద మీకు ఉన్న ప్రేమ ఇదేనా? రైతుల మీద కొద్దిగా కూడా మీకు చిత్తశుద్ధి లేదా? నిన్న సభలో రాజకీయ ఉపన్యాసం చేశారు. దానికి సమాధానం మీకు అవసరం లేదా? రైతుల్లో భరోసా నింపడం మీకు ఇష్టం లేదా? ఇదేం పద్ధతండి, ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది. రైతుల గురించి మాట్లాడి, రైతు కష్టాలను తీర్చే విధంగా మాట్లాడుదామంటే మేము మాట్లాడం అయిపోయింది. ఇంక సంబంధం లేదు. సమాధానం అక్కర్లేదు అని అంటే ఏలా? మీకు రాజకీయం తప్ప రైతుల ఘోష అర్థం కావడం లేదు. రైతుల పట్ల మీకున్న చిత్తశుద్ధి ఇదేనా అని నేను అడుగుతున్నాను.

(అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : దయచేసి కూర్చోండి.

శ్రీ టి. హరీష్ రావు : సభ్యులందరూ సహకరించండి. ప్రభుత్వం సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉంది. రైతులను కాపాడటానికి ఈ ప్రభుత్వం కృషి చేస్తున్నది. ఏవరు ఏ ఏ ప్రశ్నలు అడిగారో వాటన్నింటికి సమాధానం చెబుతాము. రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేస్తున్నారో వారిని యావత్ తెలంగాణ రాష్ట్రం అంతా గమనిస్తున్నది. మీది రైతుల పట్ల మొసలి కన్నీరు. మీకు రైతుల సమస్య పట్ల నిజాయితి, చిత్తశుద్ధి లేదు. మీకు చిత్తశుద్ధి ఉంటే కూర్చోండి. నిన్న మీరు చెప్పిన ప్రతి అంశం రాసుకున్నాము. ప్రతి విషయానికి సమాధానం చెబుతాము. అందరం కలిసి రైతులను కాపాడేవిధంగా ఒక మంచి నిర్ణయం తీసుకుందాము.

MR. SPEAKER: I request all the Members to resume their seats.

ఎస్. రామలింగారెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ఎప్పుడూ జరగని విధంగా నిన్నటి నుంచి రైతుల ఆత్మహత్యలపై చాలా గంభీరమైన చర్చ జరగుతున్నది. గౌరవ ప్రతిపక్ష సభ్యులు ఈ విషయం కొనసాగించడానికి సహకరించవలసినదిగా కోరుతున్నాను. రైతు ఆత్మహత్య అనేది అత్యంత బాధాకరమైన సంఘటన. ఈ విషయం ఏ పార్టీలకు ప్రాంతాలకు సంబంధించినది కాదు.

10.10 ఉ. నిన్న మీరు మాట్లాడినప్పుడు మేము కిమ్మనకుండా కూర్చున్నాము.

MR. SPEAKER: I am on my legs. I request all of you to please resume your seats and discuss the matter pertaining to farmers. అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చాము. ఈ సబ్జక్టుకు ప్రాధాన్యత ఉంది. అందరూ కోరిన తరువాత చర్చకు అవకాశం ఇచ్చిన తరువాత నిన్న అన్ని పార్టీల వారు మాట్లాడడానికి సరిపోను సమయం ఇవ్వడం జరిగింది.

డా. కె. లక్ష్మణ్ : రైతులకు మేము వ్యతిరేకమని మంత్రిగారు మాట్లాడారు. మేము వ్యతిరేకమా?

MR. SPEAKER: I appeal to all the Members to resume their seats.

డా. కె. లక్ష్మణ్: వాళ్లకు మైకు ఇస్తారు, మాకు మైకు ఇవ్వరా?

(బిజెపి పార్టీ సభ్యులు తమ తమ సీట్లలో నిలబడి తమ పార్టీ లీడర్‌కు మైకు ఇవ్వమని కోరసాగారు.)

శ్రీ కె. చంద్రశేఖర్ రావు (ముఖ్యమంత్రి): అధ్యక్షా, రైతులకు సంబంధించి మనం చర్చ చేస్తున్నాము. క్వశ్చన్ అవర్ రద్దు చేసుకొని నిన్న, ఈ రోజు డెడికేటెడ్‌గా చర్చిద్దామని అనుకున్నాము. ఆ విధంగా బిఏసిలో అందరు సభ్యులు ఒప్పుకున్నారు. స్పీకర్‌గారు కూడా ఆ విధంగా ఆదేశించారు. బిఏసిలో స్పష్టంగా అనుకున్న తరువాత నిన్న అక్బరుద్దీన్‌గారు ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చి, టెక్నికాలిటీస్‌లోకి వెళ్లి మాట్లాడారు. నా హంబుల్ అప్పీల్. ఇది కంప్లీట్ చేసే వరకు సభ ఎన్ని రోజులు అయినా జరుపుకుందామని అనుకున్నాము. అన్ని ఇష్యూస్ చర్చించడానికి ప్రభుత్వం రెడీగా ఉంది. Let it be any issue. First let us complete this. దీనిని కానిచ్చిన

తరువాత అడ్జర్న్‌మెంట్ మోషన్ అయినా మరొకటి అయినా సభ్యులు ప్రస్తావించవచ్చు. My appeal to all the Members, దీని యొక్క గాంభీర్యం చెడకొట్టి, రైతుల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయవద్దు. దీనిని కంప్లీట్ చేయనివ్వండి. నిన్న చాలామంది సభ్యులు మాట్లాడారు. చాలా విమర్శలు కూడా చేశారు. నేను కూడా సభలో కూర్చుని నోట్ చేసుకున్నాను. ప్రభుత్వం వైపు నుండి ఎవరూ మాట్లాడలేదు. ఇది ప్రధానమైన అంశం . ఇది కంప్లీట్ అయిన తరువాత రేపు సమావేశం ఉంది. తరువాత సెలవులున్నాయి. We are ready to discuss each and every thing.

మిస్టర్ స్పీకర్ః ముఖ్యమంత్రిగారు అంత క్లారిటీగా చెప్పిన తరువాత ఇలా చేయడం పద్ధతి కాదు.

(అంతరాయం)

ఈ ఇష్యూ అయిన తరువాత అంతా క్లియర్‌గా చర్చిద్దామని చెప్పిన తరువాత ఇంకో పాయింట్ అని మరల మాట్లాడే ప్రయత్నం చేస్తే ఎలా? లక్ష్మణ్‌గారు మీరు కూర్చోండి.

డా. కె. లక్ష్మణ్ః మా అభిప్రాయం చెప్పడానికి మైకు ఇవ్వరా?

మిస్టర్ స్పీకర్ః మన బిజినెస్ ఏమిటి? మీ ఉద్దేశ్యాలు మీరు చెప్పారు. ప్రభుత్వం వైపు నుండి మాట్లాడడానికి అవకాశం ఇవ్వరా? మీ ఉద్దేశ్యాలు చెప్పడానికి మీ టర్మ్ వచ్చినప్పుడు చెప్పండి. ప్రతి ఒక్కరూ మాట్లాడి ఎజెండా నుండి బయటకు వెళ్లి మాట్లాడితే సభ ఎలా జరపాలి? బిఎసి ప్రకారం సభ నడుపుకుందాము. ఇది కంప్లీట్ అయిన తరువాత మాట్లాడండి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః మన దగ్గర ఒక పద్ధతి ఉంది. లక్ష్మణ్‌గారు ఒక్కరే ఒక్క నిమిషం మాట్లాడితే ఫరవా లేదు. మీరు మాట్లాడిన తరువాత అన్ని పార్టీల వారు మేము మాట్లాడతామని మాకు కూడా సమయం కేటాయించమని అంటారు. ఆ విధంగా సభా సమయం అంతా గడచిపోతుంది. My humble request is, let us complete this issue. మనం ఆవేశపడనక్కర లేదు. దీని తరువాత ఏ ఇష్యూ అయిన చర్చించడానికి సిద్ధంగా ఉన్నాము. Kindly let us continue with the agenda.

మిస్టర్ స్పీకర్ః ఒక్కరితో పరిమితం కాదు. మరల అందరికీ అవకాశం ఇవ్వాలి.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు ః లక్ష్మణ్‌గారికి అవకాశం ఇవ్వండి. ప్రతిపక్షనాయకులు లేచి నిలబడ్డారు వారికి కూడా అవకాశం ఇవ్వండి. అన్ని పార్టీలకు అవకాశం ఇవ్వండి.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగర్)ః సభకు అందరూ సహకరిస్తున్నప్పుడు ఈ అంశం మీద ముఖ్యమంత్రిగారు ఆ విషయాన్ని వదలివేద్దామని అనుకున్నప్పుడు ఒక సభ్యుడు ఉండి కేవలం ఆయన ఆవేదనను రెండు మాటలలో వినిపించాలంటే it is the management of the House. ఒక రెండు నిమిషాలు సమయం ఇస్తే సభ అంతా సజావుగా జరగడానికి అవకాశం ఉంటుంది.

మిస్టర్ స్పీకర్ః ఆ విధంగా అందరూ ఆవేదన వ్యక్తం చేస్తారు.

డా. కె.లక్ష్మణ్ః ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా రైతుల మీద పూర్తి స్థాయి చర్చ జరగాలని నిన్న మేము అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వలేదు. సలహాలు ఇచ్చాము, సద్విమర్శ చేశాము. రైతుల సమస్యలపై చర్చ చేశాము. నిన్న డిబేట్‌లో రైతుల అంశాలే చర్చించాము. రెండవ రోజు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము, అనుమతి ఇవ్వలేదు, దాని మీద మాట్లాడుతామంటే మైకు ఇవ్వలేదు. మంత్రిగారు మేము ఏదో అడ్డుకుంటున్నామని, రైతులకు వ్యతిరేకమని, ఆత్మహత్యలను ప్రోత్సహిస్తున్నామంటే పద్ధతి కాదు. నిన్న మేము సహకరించాము. మీరు జవాబు చెప్పిన తరువాత ప్రశ్నలు వేస్తాము, జవాబు ఇవ్వండి. రైతులకు భరోసా కల్పించడమే మా ఉద్దేశ్యము. సభను అడ్డుకోవాలని, మాకు పేరు రావాలని, పత్రికలలో మా పేరు రావాలనే ఉద్దేశ్యముతో ఏనాడు మాట్లాడలేదు. కనీసం మీరు అయినా మా రెస్క్యూకు వచ్చి మాట్లాడండి. మంత్రిగారికి అవకాశం వచ్చిందని మీరంతా రైతులకు వ్యతిరేకమని అంటే ఎలా? రోజంతా మాట్లాడండి. అడ్జర్న్‌మోషన్‌కు ఎందుకు అవకాశం ఇవ్వలేదని అడగడానికి లేచాము.

హైదరాబాదులో నిన్న ఒక్క రోజు 13 చైన్ స్నాచింగ్స్ జరిగాయి. ఇది ఇంపార్టెంట్ అని పంపించాము. చెబితే సరిపోతుంది. ఒక పార్టీ ప్రతినిధికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వకపోతే ఎలా? చర్చ జరపండి. మేము సిద్ధంగా ఉన్నాము. రైతులకు భరోసా కల్పించాలి. భవిష్యత్తులో ఆత్మహత్యల నివారణకు చర్యలు తీసుకోవాలి. లేకపోతే మేము ఖచ్చితంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ ఇ. దయాకర్ రావు (పాలకుర్తి)ః బిఎసి మీటింగులో నిన్న ఒక్క రోజే రైతుల సబ్జక్టు ఇంపార్టెంట్ అని, నిన్న వాయిదా తీర్మానం ఇవ్వవద్దని అనుకున్నాము. క్వశ్చన్ అవర్ తరువాత అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇవ్వాలంటే మేము వ్యతిరేకించాము. ఇంపార్టెంట్ ఇష్యూస్ ఉంటే, క్వశ్చన్ అవర్‌కు ముందు ఇస్తాము. హరీష్‌రావుగారు మాట్లాడిన తీరు మీకు నచ్చిందా? చెప్పండి సర్. నిన్న అందరం సహకరించాము. మేము మాట్లాడుతుంటే మమ్ములను ఎట్లా పడితే అలా అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలో వామ పక్షాల వారిని, ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థులను అక్రమ అరెస్టులు చేస్తున్నారు.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : ఒక్క మాటలోనే అర్థం అవుతుంది కదా. తమరే సాక్షి, పెద్దలు జానారెడ్డిగారు సాక్షి. రెండు రోజులూ రైతు సమస్యలు తప్ప ఇంకేమి మాట్లాడవద్దని అనుకున్నాము. టెక్నికాలిటీస్ మాట్లాడాలంటే చాలా మాట్లాడవచ్చు. నిన్న స్పీకర్‌గారు హౌస్‌లో చెప్పారు. నిన్నటి సబ్జక్టే రేపు కంటిన్యూ అవుతుందని చెప్పారు. ఈ రోజు కూడా క్వశ్చన్ అవర్ లేదు. సేమ్ సబ్జక్టు కంటిన్యూ అవుతుంది కాబట్టి లేదని చెప్పారు. సమస్యల గురించి మాకు పట్టనట్టు, మీరొక్కరే ప్రపంచంలో ఉన్నట్టు ఇదేమి పద్ధతి అధ్యక్షా? ఇదేంటి మీరే చెప్పండి? వారు ఏమి మాట్లాడుతున్నారు? నా రెక్వెస్ట్ ఒకటే. We are ready to discuss each and every thing threadbare. Government is fully prepared. We are not running away. బిఏసిలో చాలా స్పష్టంగా 20 రోజులు కాదు, 25 రోజులు అయినా సభ జరుపుతామని చెప్పాము, జరిపి తీరుతాము. మేము చేసినవి చాలా ఉన్నాయి. మేము చెప్పుకోవడానికి శాసనసభ ఒక వేదిక. సభ్యులు చెప్పే విషయాలన్నీ నోట్ చేసుకొని, సమాధానం చెప్పాలని అనుకుంటున్నాము. సభ ద్వారా, తమరి ద్వారా ప్రజలకు చెప్పాలని అనుకుంటున్నాము. We are ready to discuss. దయచేసి ముందుకు వెళదాము ఎజెండా కొనసాగించండి.

10.20 ఉ. శ్రీ ఆర్. రవీంద్రకుమార్ (దేవరకొండ) : అధ్యక్షా, నిన్న రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ సంక్షోభం మీద చర్చ జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు. మేము మాట్లాడిన విషయాలను నోట్ చేసుకున్నారు. సావధానంగా సభ నడిచింది. వరంగల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్ .....

(ట్రెజరీ బెంచ్ నుండి అంతరాయం)

మిస్టర్ స్పీకర్ : మీరు వేరే రూపంలో రండి. ఆ విషయంపై చర్చకు ప్రభుత్వం రెడీగా ఉంది.

(అంతరాయం)

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ : నేను ఏమి మాట్లాడాలో వాళ్లే చెప్పాలా? మేము వాయిదా తీర్మానం ఇచ్చాము. ఈరోజు కూడా రైతు ఆత్మహత్యలపై చర్చ కొనసాగుతుంది. మేమిచ్చిన వాయిదా తీర్మానాలను తిరస్కరించినా ఫరవాలేదు. ఆ విషయంపై ఒక మాట చెబుతారేమోనని మేము వాయిదా తీర్మానం ఇచ్చాము. మా వాళ్లను అరెస్ట్ చేశారు, జైల్లో వేశారు. ఇంటి దగ్గర ఉన్న వాళ్లను తీసుకెళ్లి మరీ మా వాళ్లను అరెస్ట్ చేశారు. ఇది ఎక్కడి న్యాయం?

శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు చెప్పిన విషయంతో మేము పూర్తిగా ఏకీభవిస్తున్నాము. రైతు ఆత్మహత్యలపై చర్చ కొనసాగుతుంది. మేము వరంగల్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌పై వాయిదా తీర్మానం ఇచ్చాము. ఆ విషయమై ఎప్పుడు, ఏ టైంలో చర్చిస్తారో ఒక మాట చెప్పమనండి. రాష్ట్రం అల్లకల్లోలం అయ్యింది. ప్రజా సంఘాల నాయకులను, మేధావులను, విద్యావేత్తలను అరెస్ట్ చేశారు. ఆ విషయం గురించి వాయిదా తీర్మానం ఇచ్చాము. ఈ విషయంపై ఎప్పుడు చర్చను చేపడతారో ప్రభుత్వం స్పష్టంగా చెప్పాలని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : అన్ని విషయాలపై తప్పకుండా చర్చిద్దాము.

## లఘుచర్చ

## నైరుతి ఋతుపవనాల వైఫల్యం మరియు రైతుల సంక్షేమం కొరకు తీసుకున్న చర్యల గురించి

శ్రీ ఎస్. రామలింగారెడ్డి : అధ్యక్షా, వాస్తవంగా మాకున్న అనుభవం మేరకు, ఇప్పటివరకూ భారతదేశంలో ఎక్కడా జరగని విధంగా, రైతు సమస్యలపై ఇంత గంభీరమైన చర్చ మన తెలంగాణ శాసనసభలో జరుగుతుందటే ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ముఖ్యంగా, రాజకీయలకు, పార్టీలకు, ప్రాంతాలకు అతీతంగా, దేశ వ్యాప్తంగా జరుగుతున్న రైతుల ఆత్మహత్యలపై ప్రతి ఒక్కరూ కంటతడి పెట్టే పరిస్థితి ఏర్పడింది. రైతు సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత మన సభకు ఉంది. ముఖ్యంగా, స్వయంగా, ఈరోజు రైతు ఆత్మహత్యలపై చెలించే వ్యక్తి, రైతు ఆత్మహత్యల గురించి సమాచారం తెలియగానే కళ్లలో నీళ్లు సుడులు, సుడులుగా తిరిగిన వ్యక్తి ఎవరయ్యా అంటే మన ముఖ్యమంత్రి గారని నేను ఘంటాపథంగా చెబుతున్నాను. నాకున్న అనుభవం మేరకు చెబుతున్నాను. స్వయంగా దుక్కి దున్ని, బురదలో నాగలి దున్ని అదే మాదిరిగా వ్యవసాయ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాలని, ఆధునిక వ్యవసాయాన్ని మన ప్రజానీకానికి తెలియజేస్తున్న ముఖ్యమంత్రిగారు, రైతుల ఆత్మహత్యలు జరిగితే చెలించని సంఘటన లేదు, కంటతడి పెట్టని సంఘటన లేదు. మనం ఒక విషయం గమనించాలి. రైతుల సమస్యలు చూసి చెలించిన ముఖ్యమంత్రి గారు ఉన్నారు కాబట్టి ఈరోజు మన సభలో ఇంత పర్‌ఫెక్ట్‌గా చర్చ జరుగుతుంది. గతంలో ఎప్పుడూ ఈ విధంగా చర్చ జరగలేదు. ముఖ్యమంత్రికి, రైతుకు ఏ

విధమైన సంబంధం ఉందంటే, చేపకు, నీళ్లకు ఉన్న సంబంధం ఉంది. కాబట్టి ఈరోజు ఈ చర్చ, ఇంత సాఫీగా, గంభీరంగా, బేషజాలకు పోకుండా అన్ని వర్గాలకు అవకాశం ఇస్తూ, ప్రాంతాలకు పార్టీలకు సంబంధం లేకుండా జరుగుతుంది. ఈ విషయం మనం గమనించాలి. ముఖ్యమంత్రి గారు, వారు శాసనసభ్యుడిగా లేనప్పుడు కూడా వ్యవసాయాన్ని నమ్ముకున్నారు. తెలంగాణ వ్యక్తిగా, రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కొనసాగుతున్న వ్యక్తి అయినప్పటికీ స్వయంగా వ్యవసాయాన్ని నమ్ముకున్నారు. చిన్న సమస్యలపై ఒక జర్నలిస్ట్‌గా వారి స్వగ్రామానికివెళ్లినప్పుడే వారికి వ్యవసాయం అంటే ప్రాణప్రదం అనుకున్నాను .

ఈ సభలో ఉన్న ప్రతి ఒక్కరూ గుండె మీద చేయి వేసుకొని చెప్పాలి. కృష్ణా, గోదావరి జలాలకు సంబందించి తెలంగాణ వాటా ఎంత, ఎన్ని టీఎంసీల నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయని వాపోయిన వ్యక్తి మన ముఖ్యమంత్రి గారు. ఈ సభలోనే కాదు, ఈరోజు గొర్రెలను కాచుకునే యాదవ మిత్రులు కావచ్చు, ఎవరైనా కావచ్చు, గోదావరి నీళ్ల సముద్రంలోకి వెళ్తున్నాయి, కృష్ణా నీళ్ల సముద్రం పాలవుతున్నాయి, తెలంగాణకు చుక్క నీరు కూడా అందడం లేదనే విషయాన్ని చర్చకు తెచ్చిన వ్యక్తి ఎవరో మనందరం గుండె మీద చేయివేసుకొని ఆలోచించాలి. భద్రాచలం, బాసర,ధర్మపురి గోదావరి పొంగు పొర్లుతుంటే నైవేద్యం సమర్పించి, రూపాయి నాణెం అందులో వేసి గోదావరి తల్లికి మొక్కుతాము. నీళ్ల ఎటుపోతున్నాయో మనకు తెలియదు. నీళ్ల ఆంధ్రాప్రాంతానికి పోతున్న సంగతి మనకు తెలియదు, సముద్రంలోకి పోతున్న సంగతి మనకు తెలియదు. ఇన్ని నీళ్ల మన తెలంగాణ నుండి ఎందుకు అటు పోతున్నాయి? తెలంగాణలోని బీడు పొలాలకు ఎందుకు రావడం లేదు, ఆ విధంగా వస్తే తెలంగాణ ప్రాంతం సస్యశ్యామలం అవుతుందనే అంశాన్ని ఈ రాష్ట్ర ప్రజలల్లో దేశ వ్యాప్తంగా చర్చనీయాంశం చేసిన వ్యక్తి మన ముఖ్యమంత్రి గారు. ముఖ్యమంత్రి గారు స్వయంగా రైతు కాబట్టే, మనది రైతు ప్రభుత్వం కాబట్టే రైతన్నల ఆత్మహత్యలు జరుగకూడదని కోరుకుంటున్నారు. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ఆదుకుంటూనే, ఆత్మహత్యలను నివారించడానికి, రైతులను చైతన్యవంతులుగా చేయడానికి ఈ ప్రభుత్వం ముందుకు అడుగులు వేస్తుందనే విషయాన్ని తెలుసుకోవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు ప్రతిరోజూ రైతాంగ సమస్యలపై సంబంధిత అధికారులతో, మంత్రులతో చర్చించి సమస్యను ఎట్లా పరిష్కరించాలి, రైతులను ఏ విధంగా ఆదుకుందాము, ఏ కార్యక్రమాలు చేపడితే రైతాంగాన్ని ఆదుకోగలమని చర్చిస్తున్నందుకు వారిని ఈ సభ ద్వారా హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. గతంలో ఎన్నోసారు పంట నష్టం జరిగింది. వడగండ్ల వాన, తుఫానులు వచ్చాయి. చెరువులు, కుంటలు తెగిపోయి, ఇసుకమేటలతో పంటకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆ విధంగా ఎన్నో సంఘటనలు జరిగినప్పుడు కేవలం మనకు వచ్చిన నష్టపరిహారం రూపాయి పావలా, రెండు రూపాయల ఇరవై అయిదు పైసలు, తొంభై పైసలు మాత్రమే. దానికి రూ.500, రూ. 1000 లతో బ్యాంకు ఖాతాలు తెరవాలి. చాలా వంది రైతులు వ్యవసాయాధికారులకు చెక్కులను రిటర్న్ ఇచ్చారు. మీ తొంభై పైసలకు, రూపాయి పావలాకి మేము వెయ్యి రూపాయలతో బ్యాంకు ఖాతా తెరవాలా అని చెక్కులను రిటర్న్ చేశారు. గత ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వలేదు. ఈ రాష్ట్ర ప్రజానీకానికి పైసా పోకుండా, రూ. 480 కోట్ల నష్టపరిహారాన్ని అందించిన ఘనత ఈ ప్రభుత్వానిది, అందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందించలేకుండా ఉండలేకపోతున్నాను. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన మేరకు, వ్యవసాయ రుణాలకు సంబంధించి రూ.17000 కోట్లు విడుదల చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కుతుంది. రాష్ట్రం సంక్షోభంలో ఉంది. ఎవరూ ఊహించని కరవు పరిస్థితులు ఏర్పడ్డాయి. దేశంలో కరవు పరిస్థితులున్నాయి. ఇంతటి ప్రతికూల పరిస్థితులలో, ఇచ్చిన మాట మేరకు రైతాంగాన్ని ఆదుకోవాలని రూ.17,000 కోట్ల పంట రుణాలను విడుదల చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది. అందుకు ఈ ప్రభుత్వాన్ని నేను హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

**10.30 ఉ.** గతంలో మేము శాసనసభ్యులుగా ఉన్నప్పుడు చూశాం, గౌరవ మంత్రులు హరీష్‌రావు గారు, ఈటెల రాజేందర్ గారు మరియు ఇతరత్రా తెలంగాణ శాసనసభ్యులందరూ నష్టపరిహారం కోసం ముఖ్యమంత్రుల చుట్టూ తిరిగి ఎంత బతిమిలాడినా, డిమాండ్ చేసినా, ధర్నాలు చేసినా, రాస్తా రోకోలు చేసినా అప్పటి పాలకులు వారి మీద నుంచి నడుచుకుంటూ వెళ్లారు తప్ప ఏ ఒక్కరూ తెలంగాణ ప్రజలను ఆదుకోలేదు. వాస్తవానికి మన ముఖ్యమంత్రి గారు వారి ప్రమాణ స్వీకారోత్సవంలో తెలంగాణ ప్రాంతానికి సోయాబిన్ విత్తనాలకు సబ్సిడీ, పంట నష్టపరిహారం, మరియు ఎరువులు అందడం లేదని చెప్పారు.

గతంలో ఎరువుల కోసం భార్య ఒక లైను, భర్త ఒక లైనులో నిలబడేవారు. కనీసం అప్పుడప్పుడు వచ్చే కరెంట్‌తో ఉన్న నీటిని పారించుకోవడానికి కూడా అవకాశం లేని పరిస్థితి ఉండేది. ఇప్పుడు ఏ ఒక్క వ్యక్తి కూడా నాకు ఎరువులు అందడం లేదు అనే కంప్లైంట్ లేకుండా విత్తనాలను, ఎరువులను సరఫరా చేసిన ఘనత ఈ ప్రభుత్వానికి దక్కింది. ముఖ్యమంత్రి గారు స్వయంగా ప్రమాణ

స్వీకారోత్సవ సందర్భంగానే మా మంత్రివర్యులు జోగు రామన్న గారు ముఖ్యమంత్రి గారి దగ్గరికెళ్లి సోయాబీన్ విత్తనాలను ప్రజలందరికీ అందుబాటులోకి తేవాలని చేసిన ఒక విజ్ఞప్తిని పరిగణలోనికి తీసుకొని తెలంగాణ ప్రజలకు ఎరువులతోబాటు సోయాబీన్ విత్తనాలను సబ్సిడీపై సరఫరా చేసిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదే. అదే మాదిరిగా నకిలీ విత్తనాలను సరఫరా చేసిన వ్యక్తుల విషయంలో కఠినమైన చర్యలు తీసుకున్న సందర్భాలు కూడా చాలా ఉన్నాయి. కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలు మిత్రులు నిన్న, మొన్న సభలో చూపించారు. అవి వాస్తవాలు కాదు. దయచేసి క్షేత్ర స్థాయిలో మేం కూడా ఉంటాము కాబట్టి వెళ్లి పరిశీలిద్దాం, ఎక్కడ చిన్న పొరపాటు జరిగిందని మన దృష్టికి వస్తే వాటిని అక్కడే పరిష్కరించుకునే అవకాశం ఉంటుంది. కానీ కేవలం పత్రికలలో వచ్చిన వార్తలను ఆధారం చేసుకొని మా ప్రభుత్వం మీద అభాండాలు వేయడం కరెక్ట్ కాదు. వాస్తవానికి మేం క్షేత్ర స్థాయిలో పర్యవేక్షిస్తున్నాం కాబట్టి ఎక్కడైనా ఎవరైనా నకిలీ విత్తనాలను సరఫరా చేస్తున్నారని ప్రభుత్వం దృష్టికి వస్తే ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకుంటున్నది.

కరెంట్ విషయానికొస్తే వాస్తవంగా టాన్స్‌ఫార్మర్ కాలిపోయినా, వ్యవసాయ మోటార్లు కాలిపోకుండా ఏడు గంటల నిరాటంకమైన నాణ్యమైన విద్యుత్ సరఫరా చేసిన ఘనత ఈ ప్రభుత్వానిది. అదే మాదిరిగా గ్రామీణ ప్రాంతంలో 24 గంటలు విద్యుత్ సరఫరా చేయగల్గుతున్నాం. ఇంత పర్‌ఫెక్ట్‌గా తెలంగాణ ప్రజానీకానికి విద్యుత్ సరఫరా అందించిన ప్రభుత్వం మా ప్రభుత్వం. వచ్చే సీజన్ నుంచి తొమ్మిది గంటల ఉచిత విద్యుత్‌ను నిరాటంకంగా పట్టపగలు అందిస్తామని ముఖ్యమంత్రి గారు స్వయంగా ప్రకటించారు. అందుకు సభాముఖంగా ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. గతంలో రాత్రి ఒంటి గంటకు విద్యుత్ సరఫరా చేస్తే రైతులు అక్కడే పడుకుంటే పాము కాటు, తేలు కాటుతో ఎంతో మంది రైతులు మృత్యువాతకు గురైన సంగతి మనకందరికీ తెలిసిందే. వచ్చే సీజన్ నుంచి తొమ్మిది గంటల ఉచిత విద్యుత్‌ను పట్టపగలు సరఫరా చేస్తామని ప్రకటించిన ముఖ్యమంత్రి గారిని నా హృదయపూర్వకంగా మరొక్కసారి అభినందిస్తున్నాను. రాష్ట్రరైతాంగం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నదని చెబుతుంటే అది చర్వితచర్వణంగా చెప్పినట్లు కొందరు మిత్రులు భావిస్తున్నారు.

పత్తి కొనుగోలుకు సంబంధించి గత అయిదు సంవత్సరాలలో ఎంత కొనుగోలు చేశారో అంత మొత్తం కేవలం గత సంవత్సరమే సి.సి.ఐ ద్వారా 84 సెంటర్లను ఏర్పాటు చేయించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు ధరతో పత్తిని కనీవినీ ఎరుగని రీతిలో రైతుల నుంచి కొనుగోలు చేసిన ఘనత కూడా ఈ ప్రభుత్వానిదే. రాష్ట్రంలో కరవు పరిస్థితులు ఉన్నప్పటికీ పత్తి పంట పరిస్థితి కొంత మెరుగ్గా ఉన్నది కాబట్టి అవసరమైతే కొనుగోలు సెంటర్లను పెంచి టన్ను పత్తి కూడా మధ్య దళారుల చేతుల్లోకి వెళ్లకుండా ప్రభుత్వమే రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసే విధంగా చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

గతంలో ఒక ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే రూ.50,000 నుంచి రూ.1,00,000 వరకు వసూలు చేసేవారు. ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే దానిని రిపేర్ చేయించి తీసుకొచ్చి బిగించడానికి సుమారు నెల రోజుల సమయం పట్టేది. కానీ ఇప్పుడు ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే ఒక్క రూపాయి ఖర్చు లేకుండా 24 గంటలలోపే కాలిపోయిన ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో కొత్త ట్రాన్స్‌ఫార్మర్‌ను బిగిస్తున్న ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాను. అంతే కాకుండా ఎక్కడైనా అలసత్వం జరిగితే ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తే వెంటనే సమస్య పరిష్కారం అవుతుందని తెలియజేస్తున్నాను.

ఏ ప్రభుత్వమైనా కొత్త స్కీములు గానీ పథకాలు గానీ ప్రవేశపెట్టినప్పుడు వారి పేరు రావాలని చూస్తారు. కానీ ఎప్పుడో వెయ్యి సంవత్సరాల క్రితం మన తెలంగాణ ప్రాంతంలో కాకతీయ రాజులు చెరువులు తవ్వించారని చరిత్ర మనకు చెబుతున్న అక్షర సత్యం. కాకతీయ రాజులు నిర్మాణం చేపట్టిన చెరువులను గత పాలకులు కనీసం పట్టించుకోలేదు. ఎక్కడైనా ఏ చెరువుకైనా మరమ్మత్తులు చేయించడానికి రూ.5 లక్షలు మంజూరు కావాలంటే సంబంధిత ఎమ్మెల్యేకు మోకాళ్ల వరకు అరిగిపోయే పరిస్థితి ఉండేది. మంత్రులు, ముఖ్యమంత్రి చుట్టూ తిరగంగ, తిరగంగ ఒక్క చెరువు మంజూరైతే అది పూర్తిగా అంచనా వేసి పని ప్రారంభించడానికి మూడు సంవత్సరాల కాల వ్యవధి పట్టేది.

మిషన్ కాకతీయ ప్రోగ్రాం కింద ముప్పై వేల కోట్ల రూపాయలు వెచ్చించి చెరువుల ఆధునికీకరణ పేరుతో చరిత్రలో ఎన్నడూ జరగని విధంగా చెరువుల మరమ్మత్తులు చేపట్టిన ఘనత కూడా మా ప్రభుత్వానికే దక్కింది.

వాస్తవంగా మనకు ఎరువుల కొరత కొంతమేర ఏర్పడింది. అదే విధంగా మార్కెట్లలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిలువ చేసుకుందామన్నా నిలువ చేసుకునే సామర్థ్యం ఉన్న గోదాములు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నాం. గోదాముల నిర్మాణం చేపట్టాలనే సోయి గత పాలకులకు లేదు. మా ప్రభుత్వం రూ.1 వెయ్యి 24 కోట్లు వెచ్చిస్తూ సుమారు 17 లక్షల మెట్రిక్ టన్నుల నిలువ సామర్థ్యం గల గోదాముల నిర్మాణాలను చేపడుతున్నది. నాకున్న సమాచారం ప్రకారం రాజకీయాలకు అతీతంగా ప్రతి

నియోజకవర్గంలో ఎక్కడ ఎంత సామర్థ్యం గల గోదాములు అవసరమో అంత సామర్థ్యం కలిగిన గోదాముల నిర్మాణాలు చేపడుతున్నందుకు హృదయపూర్వకంగా ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను.

మిషన్ కాకతీయ విషయంలో గానీ వాటర్ గ్రిడ్ విషయంలో గానీ ఎరువుల విషయంలో గానీ సబ్సిడీ విషయంలో గానీ పంట నష్టం పరిహారం విషయంలో గానీ ఎక్కడ కూడా రాజకీయ జోక్యం లేకుండా రాజకీయాలకు అతీతంగా చేపట్టిన కార్యక్రమాలకు వాస్తవంగా మనందరం ప్రభుత్వాన్ని అభినందించాల్సిన అవసరమున్నది.

అంతే కాకుండా వ్యవసాయ రంగాన్ని యంత్రాలతో ఆధునీకరణ చేయాలనే సత్‌సంకల్పంతో చాలా మంది ఎమ్మెల్యేలు రాజకీయాలకు అతీతంగా ముఖ్యమంత్రి గారిని అడిగిన వెంటనే ఒప్పుకొని ఎస్.సి, ఎస్.టి రైతులకు సబ్సిడీ కింద డ్రిప్‌లు, స్ప్రింక్లర్లు అందించిన ఘనత మా ప్రభుత్వానికే దక్కింది. గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయాన్ని సాంకేతిక రంగంతో అనుసంధానం చేయాలనే లక్ష్యంతో మా ప్రభుత్వం పెద్దఎత్తున నిధులను మంజూరు చేసి నిజమైన లబ్ధిదారులకు అందజేసిన ఘనత మా ప్రభుత్వానికే దక్కిందని ఈ సభ ద్వారా గుర్తు చేస్తున్నాను.

**10.40 ఉ.** రైతాంగానికి సంబంధించిన సమస్యే ఈ రోజు చాలా ప్రధాన సమస్య. ఇంటి దరిద్రం కోడి గుడ్డుతో పోదన్న చందంగా రైతులకు ఎంత చేసినా కూడా తక్కువే. గత 60 సంవత్సరాల నుంచి నిరాదరణకు, నిర్లక్ష్యానికి గురైన రైతాంగాన్ని ఒక సంవత్సర కాలంలో, 15 నెలల కాలంలో ఏదో చేస్తామంటే, ఎంత ప్రయత్నం చేసినా కూడా తక్కువగానే ఉంటుంది. రైతులకు ఇంకను ఎంతో చేయాల్సిన అవసరం ఉన్నది.

ప్రభుత్వానికి అన్ని వర్గాలు నిర్మాణాత్మక సహకారం చేసి, రాజకీయ విమర్శలకు అతీతంగా మన అందరం కలిసి ఒక నిర్ణయం తీసుకొని మంచి సంకల్పంతో రైతులను ఆదుకోవడానికి ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉన్నది. చాలా మంది చాలా రకాలుగా విమర్శలు చేసినప్పటికి, ఇది విమర్శలు చేసే తరుణం కాదనీ, కష్టాల్లో ఉన్న రైతుని ఆదుకోవడానికి ముందుకు వెళ్లాలనే అభిప్రాయంతో ఉన్నాము. నిజామాబాద్ జిల్లాలోని ఎర్ర జొన్నల రైతుల విషయంలో ఏం జరిగిందనే విషయం అందరికి తెలుసు.

ఎర్రజొన్నల కంటె ఎరుపైన రక్తాన్ని పారించిన సంగతి కూడా అందరికి తెలుసు. ఎర్రజొన్న రైతులకు బకాయిలు చెల్లించడానికి గత ప్రభుత్వానికి చేతులు రాలేదని చెప్పడానికి ఒక సభ్యుడిగా నేను బాధపడుతున్నాను. ఈ ప్రభుత్వం, ఈ ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత ఎర్రజొన్న రైతులకు 11కోట్ల రూపాయల బకాయిలను చెల్లించడం జరిగింది. నీవు మనుషులను చంపడమైతే ఈజీగా చంపగలగావు. కానీ, ఆ ఎర్రజొన్న రైతులకు నష్టపరిహారం ఇచ్చినట్లైతే చంపావన్న ఆ అపవాదు నీ మీద ఉండకపోయేది. చనిపోయిన రైతు కుటుంబాల వాళ్లు అనాథలుగా మిగిలి ఉండకపోయే వారనే విషయాన్ని కూడా గమనించాల్సిన అవసరం ఉన్నది.

గౌరవ సభ్యులు ఈ.దయాకర్ రావు నిన్న సభలో మాట్లాడుతూ, జాతీయ ఉపాధి హామి పథకాన్ని వ్యవసాయానికి అనుసంధినించేలా ఒక తీర్మానం చేస్తే బాగుంటుందని చెప్పడం జరిగింది. అవును. మీరు చెప్పకముందే గత సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గౌరవ ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో ఈ నిండు సభలో ఈ తీర్మానాన్ని చేసిన సందర్భం అందరికి తెలిసిన విషయమే. కానీ, సభ్యులు దయాకర్ రావు గారు, ఆ విషయాన్ని మరచిపోయినట్లుగా ఉన్నారు.

ఇప్పటికైనా ।జాతీయ ఉపాధి హామి। పథకాన్ని వ్యవసాయానికి అనుసంధినించేలా ఒక తీర్మానం చేయడంతోబాటుగా, లోపాభూయిష్టమైన " పంటల బీమా " పథకాన్ని సవరించి తెలంగాణ రైతాంగానికి పనికివచ్చే విధంగా కేంద్రం నిర్ణయం తీసుకోవాలని తీర్మానం చేయడం జరిగింది. ఈ రెండు సమస్యలపై తీర్మానం చేసినట్లైతే మాతో కేంద్రంలో, ఆంధ్రప్రదేశ్‌లో అధికారం పంచుకుంటున్న తెలుగు దేశం సభ్యులతో మేము కలిసి కేంద్రంతో ఈ సమస్యలను పరిష్కరిస్తామని ఆరోజు బిజేపి సభ్యులు డా.లక్ష్మణ్ గారు చెప్పడం జరిగింది. వారు ఆ విధంగా చెప్పి కూడా ఇప్పటికి ఒక సంవత్సరం కాలం దాటిపోయింది. కేంద్రంలో మీరే అధికారంలో ఉన్నారు. "జాతీయ ఉపాధి హామి పథకాన్ని" వ్యవసాయానికి అనుసంధానం చేయించేలా ప్రయత్నం చేయాలని ఇక్కడ ఉన్న బిజేపి నాయకులకు, తెలుగుదేశం పార్టీ నాయకులను కోరుతున్నాను.

తెలంగాణలో రైతాంగం పండించే పంట ఒకటి ఉంటే బ్యాంకులు వసూలు చేసే ఇన్స్యూరెన్స్ ప్రీమియం ఒక రకంగా ఉంటుంది. మండల యూనిట్, గ్రామ యూనిట్‌గా, రైతు పొలాన్ని యూనిట్‌గా కాకుండా, రైతుకు మూడెకరాల పొలం ఉంటే అందులో కొంత భాగంలో రాళ్ల వర్షం పడితే, మరికొంత భాగంలో రాళ్ల వర్షం కురవదు. ఒక మడిలో సగభాగం వర్షం వస్తే మరో సగ భాగం వర్షం కురవదు. కావున, "రైతు పొలంలో నష్టపోయిన పంట భాగాన్ని ప్రాతిపదికగా తీసుకొని పంటల బీమా పథకాన్ని అమలు చేయాలని" కోరుతున్నాను.

కేంద్రంలో బిజేపి పార్టీ అధికారంలో ఉన్నది. కావున, బిజేపి నాయకులు గతంలో చెప్పిన విధంగా ఈ సమస్యను మీ మిత్ర పక్షమైన

తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలని కోరుకుంటున్నాను. నిన్న చెరుకు రైతుల సమస్యల గురించి సభ్యులు ప్రస్తావించడం జరిగింది. ఆ రైతులను ఆదుకోవడానికి మా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉన్నది. క్వింటాల్ చెరుకు కు కంపెనీ రూ.2260 చెల్లిస్తే, మరో 340 రూపాయలు కలిపి 2600 రూపాయలు రైతుకు చెల్లించే విధంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది మరియు ఇప్పటికే ఆ మేరకు ప్రభుత్వం ఆదేశాలు కూడా జారీ చేయడం జరిగింది.

కేవలం ఇది రైతు సమస్య అంటే, మరుటివాడ ప్రాంతాన్ని, గత చరిత్రను పరిశీలిస్తే, ఇటీవలి కాలంలో ఆ ప్రాంతంలో ఒక హిందీ సిని హీరో నానాపాటేకర్ చేసిన కామెంట్‌లను పరిశీలించాలి. చనిపోతున్నరైతులు కనుక తిరుగుబాటు చేస్తే మరో తీవ్రమైన ఉద్యమం లేస్తదనీ, చనిపోతున్న రైతులే పోరాడితే మరో నక్సలైట్ ఉద్యమం కూడా వస్తుందనే విషయాన్ని ప్రభుత్వాలు గమనించాలని మరుటివాడ ప్రాంతంలో జరిగిన రైతు ఆత్మహత్యలపై మాట్లాడారు. మరుటివాడ ప్రాంతంలో ఏ పార్టీ అధికారంలో ఉంది, కేంద్రంలో ఏ పార్టీ అధికారంలో ఉంది. ఈ మాటలు విమర్శించడానికి మాట్లడటం లేదు. కేంద్రం అనుకుంటే తెలంగాణ రైతాంగ సమస్యల పరిష్కారం ఒక నిమిషంలో అయిపోతాయి. తెలంగాణ రైతు సమస్యలు పరిష్కరించే అవకాశం మీ దగ్గర పెట్టుకొని అనవసరమైన విమర్శలు చేయడమనేది సరైనది కాదనే విషయాన్ని మీకు హృదయ పూర్వకంగా మనవి చేస్తున్నానే కానీ విమర్శించడం కోసం మాట్లడటం లేదని తెలియజేస్తున్నాను. కేంద్రం చేయాలనకుంటే ఇది చాలా చిన్న విషయం.

ఈ రాష్ట్రంలో "జాతీయ ఉపాధి హామి పథకాన్ని" వ్యవసాయానికి అనుసంధానం చేస్తామని,"పంటల బీమా పథకాన్ని" సవరిస్తాం అని, ఆ విషయాలపై తీర్మానం చేసి పంపించమని మీరు చెప్పడం జరిగింది. ఆ తీర్మానం చేసి కూడా ఒక సంవత్సరం కాలం అయింది. ఇక్కడ మీరు ప్రతి పక్షంలో ఉన్నప్పటికీ, కేంద్రంలో, చాలా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నారు. వాస్తవంగా ఈ విధంగా తెలంగాణలోనే జరిగినట్లు, మేము తడక అడ్డం పెట్టుకునో, పాత గుడ్డ అడ్డం పెట్టుకునో పేదరికాన్ని దాచలేము. పేదరికం పేదరికమే. కడుపు కాలే వ్యక్తికి పిడికెడు అన్నం పెట్టగలగాలి. అధికార పార్టీ సభ్యుడిగా నేను, మా ముఖ్యమంత్రి గారు, మంత్రులందరూ కూడా గతం నుంచి ఇంకనూ ఆత్మహత్యలు జరుగుతున్నాయనీ, వీటిని ఇప్పటికైనా బ్రేక్ చేయాల్సిన బాధ్యత మా మీద ఉందని ఘంటాపథంగా చెబుతున్నాము. ఆ విధంగా చెబుతున్న పార్టీ కూడా టీఆర్ఎస్ పార్టీ అనే విషయాన్ని గమనించాలని కోరుతున్నాను. మేము తీర్మానం చేయకపోతే, మీరు తీర్మానం చేసినట్లైతే సమస్యను ఎప్పుడో పరిష్కరించే వాళ్లమని మీరు చెప్పేవారు. తీర్మానం చేసి కూడా ఒక సంవత్సరం దాటిందనే విషయాన్ని కూడా గౌరవసభ్యులు ఒకసారి దృష్టికి తెచ్చుకోవాలని మనవి చేస్తున్నాను.

మేము ఎక్కడ కూడా రాంగ్ కామెంట్స్ చేయలేదు. చనిపోయిన రైతు కుటుంబాలను పరామర్శించాం. మొదటగా మేము మనుషులం. ఆ తరువాతనే ఎమ్మెల్యేలము అవుతాం, వివిధ పదవులు వస్తాయి, పార్టీలు ఉంటాయి. ఒక మనిషిగా చలించిపోయాం. ఒక శాసనసభ్యుడిగా, ఒక మంత్రిగా, క్యాబినెట్ మంత్రిగా స్వయంగా చనిపోయిన రైతు కుటుంబాలతోబాటు, అప్పుల అంచున, రుణాల అంచున, ఆత్మహత్యల అంచున ఉన్న రైతులతో మీటింగ్‌లు కండక్ట్ చేసి వాళ్ల సమస్యలు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నాము, ఇంకా చేస్తాము. ఇలాంటి అంశాలలో రాజకీయాలకు అతీతంగా నిర్దిష్టమైన సూచనలు ఇస్తే బాగుంటుంది. కానీ, పనిచేసే వ్యక్తికి కాళ్లల్లో కట్టెలు పెట్టే సంస్కృతి మంచిది కాదని గౌరవ సభ్యులందరకి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ రైతు కుటుంబాలను కూడా పరామర్శించలేదని మీరు మమ్మల్ని అన్నారు. గత ఐదారు సంవత్సరాల క్రితం నుంచి ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాల సభ్యులందరిని పిలిపించి వాళ్ల జీవితం ఏవిధంగా నడుస్తోందనీ, వాళ్ల కష్టసుఖాలు ఏమిటనీ, వాళ్లకేమీ సమస్యలున్నాయని తెలుసుకోవాలనీ, వాళ్లని పరామర్శించడానికి స్వయంగా క్యాబినెట్ మంత్రి హరీష్‌రావు గారు మెదక్ జిల్లా మెరుదొడ్డి మండలానికి హాజరైన సంగతి తెలుసు.

**10.50 ఉ.** కరీంనగర్ జిల్లాలో ఈటెల రాజేందర్ గారు సమావేశాలు ఏర్పాటు చేసారు. రైతు ఆత్మహత్యలు జరుపుకుంటున్నారు, వెంటనే ఆత్మహత్యలు ఆపే బాధ్యత మన మీద ఉందని వాటిని నివారించడానికి మరియు వారి బ్రతుకులకు భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు, చేస్తున్నారు. నిజామాబాద్ జిల్లాలో వ్యవసాయ శాఖ మంత్రి పోచారం శ్రీనివాస రెడ్డి గారు స్వయంగా సమావేశాలు ఏర్పాటు చేసి ఆత్మహత్యలు చేసుకున్న రైతాంగం పిల్లలను చదివించడానికి అన్ని సౌకర్యాలు సమకూర్చి, ప్రభుత్వ పరంగా మాట్లాడి ఎక్కడిక్కడ పాఠశాల యజమానులతో మాట్లాడి ఉన్న సమస్యలను పరిష్కారం చేసిన చరిత్ర ఈ ప్రభుత్వానికే ఉంది. అనవసరమైన రాద్ధాంతం, విమర్శలు చేయడం కరెక్ట్ కాదు. గౌరవ సభ్యులు దయాకర్ గారు జాతీయ ఉపాధి హామీలకు సంబంధించి ఒక తీర్మానం చేయమని చెప్పారు. గతంలోనే తీర్మానం చేసిన సందర్భంగా ఆ తీర్మాన కాపీని గౌరవ సభాపతి ద్వారా వారికి అందజేయడానికి సిద్ధంగా ఉన్నాను.

మిస్టర్ స్పీకర్ : రామ లింగా రెడ్డి గారు ముగించండి. సబ్జెక్ట్ రిపిటేషన్ వస్తుంది కాబట్టి ఇక పూర్తి చేయమంటున్నాను.

శ్రీ ఎస్. రామలింగా రెడ్డి : అధ్యక్షా, అబద్ధాలు మాట్లాడి మాట్లాడి వారుఅరితేరిపోయారు. వాస్తవాలు కొంత నిష్టూరంగానే ఉంటాయి. ఈరోజు ఈ ప్రభుత్వానికి నా వైపు నుండి కొన్ని సూచనలు చేస్తున్నాను. వాస్తవంగా రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయి. వాటిని ఆపాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది. ముఖ్యంగా ప్రతి నాయకుడు రైతు కుటుంబం నుండి వచ్చిన వారే. రైతు ఆత్మహత్యలను నివారించాల్సిన బాధ్యత ఏ వృత్తి వారి పైన అయినా ఉంటుంది. ఒక్క ఎమ్.ఎల్.ఏ పదవే ఉండనక్కరలేదు. ఆత్మహత్యలు చేసుకున్న కుటుంబాలకు ఆరు లక్షల రూపాయలు ఏక్స్‌గ్రేషియా ప్రకటించడం అభినందనీయమైనప్పటికీ నూటికి నూరు శాతం పరిష్కారం కాదు. ఈ విషయం నేను చెప్పినది కాదు. స్వయంగా ముఖ్య మంత్రి గారే చెప్పారు. ఈరోజు ఆత్మహత్యల అంచుల్లో ఉన్న కుటుంబాలను మనం ఆదుకోవాల్సిన బాధ్యత ఉంది. అసలు ఆత్మహత్యల అంచుల్లో ఉన్న కుటుంబాలకు ఉన్న సమస్యలు ఏమిటో తెలుసుకోవాలి. వారి సమస్యలు వినడానికి ఒక వ్యవస్థ ఏర్పడాలి. నా సూచన ఏమిటంటే గ్రామంలో ఒకపంచాయతీ సెక్రెటరీ, రెవెన్యూ సెక్రెటరీ, వార్డు మెంబరు, ఉప సర్పంచ్ నుండిమొదలుకుంటే సర్పంచ్, ఎమ్‌పిటిసి, ఎమ్‌పిపి, జెడ్‌పిటిసి, తహసీల్దారు, ఎమ్‌పిడిఓ, ఎస్‌ఐ, మెడికల్ ఆఫీసర్, అగ్రికల్చర్ ఆఫీసర్ ఉంటారు. ఆపైన ఎమ్‌ఎల్‌ఏ, ఏమ్‌పిలు ఉంటారు. కలెక్టరేట్‌లో ఒక టోల్‌ఫ్రీ నెంబరు పెట్టి ఎవరైనా ఇబ్బంధి ఎదుర్కొంటున్నప్పుడు, ఆత్మహత్యల అంచుల్లో వారు ఉన్నప్పుడు ఖచ్చితంగా అక్కడ ఉన్న మహిళా సంఘాల ద్వారా కూడా సమస్యను పరిష్కరించుకోవచ్చు. మహిళా సంఘ సభ్యురాలు కూడా ఏదో ఒక రైతు కుటుంబానికి సంబంధించిన మహిళే కాబట్టి, వారి ద్వారానైనా సరే ఈ సమాచారాన్ని ప్రభుత్వానికి తెలియజేస్తే ప్రభుత్వం వెంటనే స్పందించి, ఆ రైతు కుటుంబాన్ని సంప్రదించి వారి సమస్యను పరిష్కరించడానికి ఒక నూతన సంస్థను ఏర్పాటు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అని సూచిస్తున్నాను. రైతు కుటుంబాలకు సంబంధించి ప్రైవేటు వ్యాపారస్తులు రక రకాల వేదింపులకు గురి చేస్తున్నారు. వారిని కట్టడి చేయడానికి ప్రభుత్వ పరంగా కఠినమైన చర్య తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇష్టమొచ్చినట్లు అప్పులిచ్చి వేదించే వాళ్లను కంట్రోల్ చేయడానికి అందరం చర్చించి ఒక పటిష్టమైన చర్య తీసుకోవాల్సిన బాధ్యత మన మీద ఉంది. ఆత్మహత్యలు చేసుకున్న మరియు ఆత్మహత్యల అంచుల్లో ఉన్న కుటుంబాలను కూర్చోపెట్టి ఒక రైతు చనిపోతే ఆ కుటుంబం ఎంత ఇబ్బంది పడుతుందో వారికి తెలియపరిచి వారిని చైతన్య పరచాల్సిన అవసరం ఉంది. ఎక్కడ రైతుకు కష్టం వచ్చినా వ్యవస్థ ఆ కష్టాన్ని తెలిసుకుని మనమందరం ఒక నూతన వ్యవస్థ కోసం ప్రయత్నం చేయాల్సిన అవసరం మనందరిపైన ఉంది. ఆ మేరకు చర్చ జరగాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ ఏదేమైనా రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ ప్రాంతాన్ని తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. ఆ లక్ష్యంలో భాగంగానే ముఖ్య మంత్రి గారు ముందుకు పోతున్నారు కాబట్టి మనమందరం కూడా సహకరించి రైతులను కాపాడే ప్రభుత్వమని, జీవం పోసే ప్రభుత్వమని తెలుపుతూ నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ఇస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి (హుజూరాబాద్): అధ్యక్షా, ఋతుపవనాల వైఫల్యం, రైతుల సంక్షేమం కోసం తీసుకున్న చర్యలకు సంబంధించి షార్ట్ డిస్కషన్‌లో మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ, తెలంగాణ ఏర్పాటైన తర్వాత తెలంగాణ రాష్ట్రంలో గత 16 నెలలుగా వ్యవసాయంలో తీవ్ర సంక్షోభం నెలకొని రైతాంగ పరిస్థితి చాలా దయనీయంగా మారింది. ఏ కారణంగానైనా ఈ షార్ట్ డిస్కషన్ సబ్జెక్ట్‌లో ఋతుపవనాల వైఫల్యంతో సహా ప్రభుత్వ వైఫల్యం అంటే బాగుండేది. 16 నెలలుగా రకరకాల వ్యవసాయం, రైతాంగానికి సంబంధించిన అంశాలలో ప్రభుత్వం కొంత నిర్లక్ష్య దోరణితో ఉండడం ప్రజలందరు గుర్తిస్తున్నారు. ఈ పరిస్థితుల్లో 14వందల మంది ఆత్మ హత్యలు చేసుకుంటే మాకు తెలిసి ముఖ్య మంత్రి గారు గాని, మంత్రి గాని ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాలను ఎవరూ పరామర్శించలేదని మనవి చేస్తున్నాను. ఈ వైఖరి సరైనది కాదని మేము భావిస్తున్నాము. వ్యవసాయ సంక్షోభం, రైతుల ఆత్మహత్యల సందర్భంగా కొన్ని విషయాలు స్పష్టంగా కనబడుతున్నాయి. పెద్దలు వ్యవసాయ శాఖ మంత్రి గారు ఈ అంశాన్ని రాజకీయం చేయొద్దు అనుకున్నాను. కానీ, తెలంగాణలో జరుగుతున్నవి రైతు ఆత్మహత్యలు కావని, గత పాలకుల నిర్లక్ష్యం వలన జరుగుతున్న హత్యలని పోచారం శ్రీనివాస రెడ్డిగారు స్వయంగా 28వ తేదీన స్టేట్‌మెంట్ ఇచ్చారు. నాలుగు సంవత్సరాల తరువాత జరిగే ఆత్మహత్యలకే మా బాధ్యతనీ, ప్రస్తుత మరణాలకు గత ప్రభుత్వాలే కారణమని మంత్రి లక్ష్మా రెడ్డి గారు స్టేట్‌మెంట్ ఇచ్చారు. కే.టి. రామారావు గారు కూడా జరుగుతున్న ఆత్మహత్యలకు గత పాలకులే బాధ్యులని మూడున్నర సంవత్సరాల తర్వాతనే మా బాధ్యత అని స్టేట్‌మెంట్ ఇచ్చారు. రైతు ఆత్మహత్యల మీద మాట్లాడే ప్రతిపక్షాల మూతి మీద కొట్టండని పెద్దలు రాష్ట్ర మంత్రులు

మంత్రులు లక్ష్మారెడ్డి, జగదీష్‌రెడ్డి కోరారు. కాంగ్రెస్, టిడిపి విధానాల వల్లనే రైతు ఆత్మహత్యలని మరొక టిఆర్ఎస్ ఎమ్‌పి అన్నారు. ఈరోజు తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయంలో ఉన్న ఎన్నో సమస్యల వలన రైతాంగం దయనీయ పరిస్థితిలో ఉండి ఆత్మహత్య చేసుకుంటే అధికారంలోను, బాధ్యత గల పదవుల్లో ఉన్నవారు ఈ విధంగా బాధ్యత లేకుండా మాట్లాడడం చాలా బాధాకరమైన విషయం. ఋణ మాఫీ విషయంలో బ్యాంకులు వడ్డీ మాఫీ గాని, సర్దుబాటు గాని చేయడం లేదు. వాయిదా పద్ధతుల్లో మీరు ఇచ్చే మొత్తంలో ఎక్కువ శాతం వడ్డీకే సర్దుబాటు చేయడం జరుగుతోంది.

11.00 ఉ. అధ్యక్షా, గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు రైతు ఆత్మహత్యలు జరిగినప్పుడు Andhra Pradesh Farmers' Agriculture Death Mortality Act, 2004 ఒక ప్రత్యేక చట్టం తీసుకు రావడం జరిగింది. ఈ చట్టం ద్వారా ప్రభుత్వం బ్యాంకు రుణాలకు ఏదైతే రిలీఫ్ ఇస్తోందో, అదే విధంగా ప్రైవేట్ మనీ ల్యాండర్స్‌కి కూడా ఈ చట్టము ద్వారా ఆరు నెలల్లో మారటోరియమ్ ఆనాటి ప్రభుత్వం విధించిందనే విషయం మనవి చేస్తున్నాను. అధికార పార్టీలో బాధ్యత గల పదవిలో ఉన్నవారు మీరు. పదే పదే కాంగ్రెస్ పార్టీ తప్పుల వల్లనే రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయని, గత పాలకుల వల్లనే రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయంటున్నారు. గతాన్ని కొంత జాతీయ స్థాయిలో పరిశీలించినట్లయితే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన కొన్ని సంవత్సరాల్లో దేశంలో చాలా చోట్ల దుర్భిక్షక్షామ పరిస్థితుల్లో లక్షలాది మంది ఆకలి చావులతో చచ్చేవారు. భారతదేశంలో ఎక్కువ శాతం వ్యవసాయం సరిగా లేక ఆహారధాన్యాలు, పాల పొడి ఇంపోర్ట్ చేసుకుని జనాభాకు డిస్ట్రిబ్యూట్ చేసేశారు. 36 కోట్ల మంది జనాభాకు సరిపోయే ఆహార ధాన్యాలు పండించలేని పరిస్థితి. సుమారు 1970 వరకు ఇండియన్ అగ్రికల్చర్‌ని "షిప్ట్ మోడ్" అని పిలిచేవారు. వేరే దేశాల నుంచి షిప్‌ల ద్వారా, ఓడల నుంచి ఆహారధాన్యాలు తెచ్చి జనాభాకు డిస్ట్రిబ్యూట్ అయ్యేవి. ఆ పరిస్థితి నుంచి చాలా కాలంపాటు కేంద్ర ప్రభుత్వాలు హరిత విప్లవం అనే శాస్త్ర సాంకేతికతను డా.నార్మన్ బోర్లాగ్ వ్యవసాయ శాస్త్ర విజ్ఞానాన్ని తీసుకు వచ్చి హై ఎల్డింగ్ వైర్స్‌ను ఇన్‌ట్రడ్యూస్ చేశారు. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిననాడు 36 కోట్ల జనాభాకు ఆహారధాన్యాలు పండించలేని పరిస్థితి. ఈ రోజు 120 కోట్ల జనాభాకు ఫుడ్‌గ్రైన్స్ ప్రొడక్షన్‌లో సెల్ఫ్ సఫిషియంట్‌గా కాకుండా వంద దేశాలకు పైగా భారతదేశం నుండి వ్యవసాయ ఉత్పత్తిలో ఎక్స్‌పోర్టు అవుతున్నాయి. వరి ఉత్పత్తిలో ప్రపంచ దేశాల్లో భారతదేశం రెండవ స్థానంలో ఉంది. గోధుమల ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉంది. అమెరికా నుంచి దిగుబడి చేసుకుని ఆధారపడ్డ మనదేశం అమెరికా కన్నా రెండింతల గోధుమల ఉత్పత్తి చేస్తోందని మనవి చేస్తున్నాను. పత్తి ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉంది. రాగులు, సజ్జలు, జొన్నలు, వంటి వాటి ఉత్పత్తిలో, పప్పుదినుసుల ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారతదేశం అగ్ర స్థానంలో ఉంది. ప్రపంచ దేశాల్లోనే చెరుకు ఉత్పత్తిలో మనం రెండవ స్థానంలో ఉన్నాము. కూరగాయలు, పండ్ల ఉత్పత్తిలో, ఇంకా మరిన్ని వాటిలో కూడా భారతదేశం మొదటి, రెండవ స్థానాల్లో ఉంది. ఈ విషయాలన్నిటినీ ఎందుకు తెలియచేశానంటే గత పాలకుల వల్ల, గతంలో అధికారంలో ఉన్న వారి వల్ల వ్యవసాయ సంక్షోభం ఉందంటే నిజంగా భారతదేశంలో ఇంత గణనీయమైన అభివృద్ధి వ్యవసాయంలో జరిగింది, కాంగ్రెస్ పార్టీ వల్లనే అనే విషయాన్ని మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత చాలా సంవత్సరాలు తెలుగు మాట్లాడే ప్రాంతాల్లో క్షామ దుర్భిక్ష పరిస్థితుల్లో గంజి కేంద్రాలను ఏర్పాటు చేసేవారు. 1950లో మన మొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ గారు కూడా వచ్చారు. అక్కడున్న పరిస్థితులను పరిశీలించి మొదటి పంచవర్ష ప్రణాళికలో ఏ విషయానికైనా తక్కువ ప్రాధాన్యం ఇవ్వచ్చు కానీ, వ్యవసాయానికి, సాగు నీటికి అధిక ప్రాధాన్యాన్ని ఇవ్వాలనే ఉద్దేశంతో భారీ నీటి పారుదల ప్రాజెక్టులను మొదలు పెట్టారు. ఆనాడు ఇంత సాంకేతిక పరిజ్ఞానం లేనప్పటికీ, క్వాలిఫైడ్ ఇంజనీర్స్ లేనప్పటికీ, ఎర్త్ మూవింగ్ ఎక్విప్‌మెంట్స్ లేనప్పటికీ, నాగార్జున సాగర్, శ్రీశైలం, పోచంపాడు, సీలేరు, తుంగభద్ర వంటి భారీ ప్రాజెక్టులు మొదలుపెట్టి పూర్తి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్యం తరువాత రెండు, మూడు సంవత్సరాల కొత్త ఆయకట్టు కింద కోట్ల విలువైన వ్యవసాయ భూమిని తీసుకోవడం జరిగింది. 2014,2015 సంవత్సరాల్లో యూ.పి.ఏ. ప్రభుత్వం ఉన్నప్పుడు వందకు పైచిలుకు దేశాలకు లక్షముప్పై ఆరు వేల కోట్ల రూపాయల వ్యవసాయ ఉత్పత్తులను ఎగుమతి చేసుకున్నాము. స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఇంపోర్టెడ్ పాల పొడిపైనే ఎక్కువగా ఆధార పడేవాళ్లం. 1950-51లో పదిహేను మిలియన్ టన్నుల పాల పొడి ఉత్పత్తి జరుగగా, 2014 నాటికి 140 మిలియన్ టన్నుల పాల పొడి ఉత్పత్తిని సాధించి, ప్రపంచంలోనే భారతదేశం మొదటి స్థానంలో ఉందని మనవి చేస్తున్నాను. స్వాతంత్ర్యం వచ్చినప్పుడు మనదేశంలో జనం ఆకలి కేకలతో చనిపోతుంటే, ప్రస్తుతం 25కోట్ల టన్నుల ఆహార ధాన్యాలు, 14కోట్ల టన్నుల పాల పొడి ఉత్పత్తులు సాధించే స్థితికి చేరుకున్నామంటే కాంగ్రెస్ పార్టీ చేసిన కృషి అని గమనించాలి. 2004 సంవత్సరంలో

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఆహార ధాన్యాల ఉత్పత్తి తెలంగాణలో 1956 సంవత్సరంలో 16లక్షల టన్నులు ఉంటే, 2004 సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 57 లక్షల టన్నులకు చేరింది. 2014 సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 107లక్షల టన్నులకు చేరింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన మొదటి సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి 66లక్షల టన్నులకు పడిపోయిన విషయాన్ని మనవి చేస్తున్నాను. ఆనాడు యూ.పి.ఏ. కేంద్ర ప్రభుత్వం వ్యవసాయాన్ని అభివృద్ధి చేయడానికి పంట రుణాలపై వడ్డీని తొలుత తొమ్మిది శాతం తగ్గించింది. ఆ తరువాత ఏడు శాతం, తరువాత నాలుగు శాతం తగ్గించిన విషయాన్ని సభకు గుర్తు చేస్తున్నాను. 2004 సంవత్సరంలో ఆనాటి యూ.పి.ఏ. ప్రభుత్వం ఉన్నప్పుడు వ్యవసాయ పంట రుణాలు 80వేల కోట్ల రూపాయలు ఉంటే, యూ.పి.ఏ. ప్రభుత్వ పాలన చివరి సంవత్సర నాటికి ఆ పంట రుణాలు 6లక్షల కోట్లకు పెంచడం జరిగింది. 2004 నుంచి 2014 వరకు కోట్లాది మంది రైతులకు కొత్తగా బ్యాంకు రుణాలు అందించడం జరిగింది. ప్రధానమంత్రి డిస్ట్రెస్ ప్యాకేజ్ క్రింద 2004 సంవత్సరంలో 8 జిల్లాల్లో వడ్డీ మాఫీ చేయడం జరిగింది. ఎన్.డి.ఏ. ప్రభుత్వం 1998-2004 వరకు క్వింటా వరికి వంద రూపాయలు కనీస మద్దతు ధర పెంచగా, 2004 నుంచి 2014 వరకు యూ.పి.ఏ. ప్రభుత్వం క్వింటాకు ఎనిమిదివందల రూపాయలు పెంచిన విషయం గుర్తు చేస్తున్నాము. ఈనాడు కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం కనీస మద్దతు ధర కనీసం యాభై రూపాయలు పెంచిన విషయాన్ని గమనించాలి. ఆనాటి ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 2004 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు స్వతంత్ర భారతదేశంలో మొట్టమొదటిసారిగా ఏ చేయని విధంగా వ్యవసాయానికి ఉచిత విద్యుత్తును ఇవ్వడం జరిగింది.

**11.10 ఉ.** అనాటి నుంచి పదేళ్ల వరకు ప్రతి సంవత్సరం రూ.1500 కోట్ల ఉచిత విద్యుత్‌ను సరఫరా చేయడం జరిగింది. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1200 కోట్ల రూపాయలతో అప్పుడున్న విద్యుత్ బకాయిలు పూర్తిగా మాఫీ చేయడం జరిగింది. పశుక్రాంతి పథకం ద్వారా లక్ష పశువులను రైతులకు ఇవ్వడం జరిగింది. చేపలు అభివృద్ధి చేయడానికి చేపలు పెంపకం వంటి ఎన్నో చర్యలను కాంగ్రెస్ పార్టీ హయాంలో చేశాము. 2004 సంవత్సరంలో పంట రుణాలు రూ.3500 కోట్లు ఉంటే తెలంగాణలో 2014 వరకు అది రూ.25000 కోట్లకు చేరిందని ఈ ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మనవి చేస్తున్నాను. రైతులకు వడ్డీలేని రుణాలు భారతదేశంలో మొట్టమొదటిసారి అందచేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మనవి చేస్తున్నాను. గ్రామీణ బ్యాంకింగ్ సిస్టమ్ పూర్తి గందరగోళంగా ఉన్నది. మీరు ఇచ్చే వాయిదాలు వడ్డీకే సర్దుకుపోయి, రైతులు ఆర్థిక సంక్షోభంతో చాలా ఇబ్బంది పడుతున్నారు. 2008లో కేంద్రంలో కాంగ్రెస్‌ప్రభుత్వం రుణమాఫీ చేసినప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 66 లక్షల రైతులకు రూ.12వేల కోట్ల రుణాలు పూర్తిగా ఒకే కాలంలో మాఫీ చేసిన విషయం మీకు ఒకసారి గుర్తు చేస్తున్నాను. మాఫీ పథకం వర్తించని 36 లక్షల రైతులకు ఒక్కొక్కరికి రూ.5వేలు చొప్పున రూ.18వేల కోట్లు ఇన్‌సెన్టీవ్‌గా ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ హయాంలో 20లక్షల మంది కొత్త రైతులు లోన్ కోసం వచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బిటి కాటన్ సీడ్ కాటన్ ధరను 50శాతం కంటే ఎక్కువగా తగ్గించింది. అదే విధంగా వ్యవసాయానికి ఇన్‌పుట్ కాస్ట్ పెరుగుతూ ఎమ్ఎస్‌పి చాలా తక్కువగా ఉండడం శోచనీయం. వరికి రూ.50లు, మొక్కజొన్నకు రూ.15లు, ప్రత్తికి రూ.50 చొప్పున ఎమ్ఎస్‌పి పెరిగింది. మీ ప్రభుత్వం కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకొచ్చి ఎమ్ఎస్‌పి పెంచడానికి ప్రయత్నం చేసినట్లు దాఖలాలు లేవు. మా సలహా ఏమంటే మీరు కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తెస్తే తప్పకుండా రైతులను ఆదుకోవచ్చును. వరికి రూ.200లు, మొక్కజొన్నకు రూ.200లు, పత్తికి రూ.500లు బోనస్ ఇస్తే రైతులకు ఇన్‌సెన్‌టీవ్‌గా ఉంటుంది. నేటి ఎన్‌డిఏ ప్రభుత్వం శాంతకుమార్ కమిటీని వేసి క్రమక్రమంగా ఈ వ్యవసాయ ఉత్పత్తులను ప్రొక్యూర్‌మెంట్‌ను ఇకముందు చేయమని ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియాకు తెలియజేశారు. ఈ ప్రొక్యూర్‌మెంట్ అనేది మనలాంటి రాష్ట్రాలలో చాలా ప్రమాదకరమైన విషయమని మనవి చేస్తున్నాను. రాష్ట్రంలో వ్యవసాయ విషయంలో జీవన్ రెడ్డిగారు మనవి చేసినట్లుగా మెదక్, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాలలో చెరకు రైతుల పరిస్థితి ఏ విధంగా ఉందంటే వారు 28 కోట్ల బకాయిలతో ఇబ్బందిపడుతున్నారు. ఈ బకాయిలు చెల్లించడం ప్రభుత్వానికి సాధ్యమవుతుంది. ఈ మొత్తాన్ని తప్పనిసరిగా విడుదల చేయాలనీ మేము విజ్ఞప్తి చేస్తున్నాము. అదే విధంగా చెరకు ఫ్యాక్టరీలు క్రషింగ్ మొదలు పెట్టడానికిసిద్ధంగా లేవు. ప్రభుత్వం ఒకవార్‌ఫూటింగ్ బేసిస్‌లో చర్యలు తీసుకోకుండా క్రషింగ్ మొదలు పెట్టకుండా ఉంటే వేలాది,లక్షలాది మంది చెరకు రైతుల పరిస్థితి చాలా తీవ్రంగా ఉంటుంది. రైతులందరికి లక్షరూపాయలు రుణమాఫీ చేస్తామని చెప్పారు , కానీ చేయలేదు. గ్రామీణ బ్యాంకింగ్ సిస్టమ్ పూర్తి గందరగోళంగా ఉన్నది. ఈ రోజు ప్రభుత్వం వారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో మిగిలిన 50శాతం రుణమాఫీకి సంబంధించి ప్రభుత్వం

సానుకూలంగా ప్రయత్నిస్తున్నదని చెప్పారు. గౌరవ వ్యవసాయమంత్రి గారికి మేము విజ్ఞప్తి చేయడమేమనగా తప్పనిసరిగా మీరు ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకొని అతి త్వరలో రుణమాఫీ చేయండి. ఒక నెల రోజులలో మిగిలిన 50శాతం రుణమాఫీని చేస్తామని మీరు శాసనసభలో ప్రకటిస్తే రైతులకు మేలు జరుగుతుందని మేము భావిస్తున్నాము. మీ మానిఫెస్టోలో రైతులు అధికంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రాంతాలు గుర్తించి వారిని ఆ పంటల నుంచి మళ్లించేందుకు లేదా సమర్థవంతంగా పంటలను పండించేందుకు వ్యవసాయ నిపుణుల ద్వారా సహాయాన్ని అందిస్తామని, వ్యవసాయం గిట్టుబాటు అయ్యే విధంగా తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. మీరు ఇన్ని చెప్పారు కానీ ఏ కార్యక్రమము చేయలేదు. ఈ 14 నెలల్లో ఎక్కువ ఆత్మహత్యలు ముఖ్యమంత్రిగారి నియోజక వర్గంలోనే జరిగాయి. మీరు రైతులు అధికంగా ఆత్మహత్యలు చేసుకుంటున్న ప్రాంతాలను గుర్తించి చర్యలు తీసుకోవలసినదిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ప్రస్తుతం సభలో లేరు. అందుకు నేను వ్యవసాయశాఖమంత్రిగారికి విజ్ఞప్తి చేయునదేమనగా పదేపదే సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా అని మీరు ప్రకటిస్తున్నారు. మొత్తం భారతదేశంలో సీడ్‌వ్యాపారం రూ.14వేల కోట్లు ఉన్నది. తెలంగాణలో సమారు రూ.7వేల కోట్లు ఉన్నది. గద్వాల్ ప్రాంతంలో ప్రత్తి విత్తనాల రైతులు సుమారు రూ.100కోట్ల రూపాయలు నష్టపోయారనే విషయాన్ని మీ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఈ సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా చేయడానికి మీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నట్లు మాకు కనిపించడం లేదు. అదే విధంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ విషయంలో ప్రభుత్వం చాలా నిర్లక్ష్యం వహిస్తున్నదని చెబుతున్నాను. అక్కడ వైస్ ఛాన్సలర్, బోర్డు డైరెక్టర్ మరియు కావలసినంత స్టాఫ్ లేరు. ఈ విశ్వవిద్యాలయానికి సంబంధించిన ఫండ్స్ కూడా సరిగా అందడం లేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ విశ్వవిద్యాలయంలో చాలా రిసర్చ్ కార్యక్రమాలు జరిగేవి. మాకు వచ్చిన సమాచారం ప్రకారం గత 14 నెలల్లో రిసర్చ్ కోసం ఫండింగ్ లేదని చెబుతున్నారు. పెద్దలు శ్రీనివాస్ రెడ్డి గారిని ఒక విషయం క్లారిఫై చేయమని అడుగుతున్నాను. ప్రత్తి రైతుకు బీమా పథకం వర్తించే విధానం అమలు చేయబోతున్నామని మీరు చెప్పారు. అంటే రైతుకి జీవిత బీమా అమలు చేయబోతున్నారా లేక క్రాప్ బీమా అమలు చేయబోతున్నారా అనే విషయం మీద వివరణ ఇవ్వవలసినదిగా కోరుతున్నాను. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత వ్యవసాయశాఖలో ఎక్స్‌టెన్షన్ కార్యక్రమాలు సరిగా జరగడం లేదు.

11.20 ఉ. చివరగా రైతులందరూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొని తెలంగాణ రాష్ట్రం రావాలని కోరుకొని పోరాడారు. కొత్తగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వ్యవసాయం తీవ్ర సంక్షోభంలో నెట్టబడింది. రైతాంగం పరిస్థితి చాలా ఇబ్బందికరంగా మారిందనే విషయం అందరం గమనిస్తున్నాము. విద్యుత్ మంత్రిగారు వచ్చారు. మీరు ఏమో విద్యుత్ బాగా సప్లై జరుగుతుందని స్టేట్‌మెంట్ ఇస్తారు. నిన్న మొన్న నా నియోజకవర్గానికి వెళితే పగటిపూట మూడు గంటలు, రాత్రి పూట మూడు గంటలు వ్యవసాయానికి విద్యుత్ సప్లై చేస్తున్నారని రైతుల నుండి మాకు వస్తున్న సమాచారం . వచ్చే సంవత్సరం తొమ్మిది గంటలు విద్యుత్ ఇస్తారా అనేది తరువాత విషయం. వ్యవసాయానికి, కొత్త కనెక్షన్సుకు అదే విధంగా మీరు ఇచ్చే ఆరేడు గంటల కరెంటు నిరంతరాయంగా పగలు పూట ఇవ్వాలని కోరుకుంటున్నాము. ఈ చర్చ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ తరపు నుండి వ్యవసాయం విషయంలో, రైతాంగం విషయంలో మా విజ్ఞప్తి ఏమిటంటే, ఏ కారణంగానో ఆత్మహత్య చేసుకున్న రైతుల సంఖ్య తగ్గించి చూపించాలనే ప్రయత్నం ప్రభుత్వం చేస్తుంది.

రైతు స్వరాజ్య వేదిక అనే ఎన్‌జిఒ పత్రిక ద్వారా పేర్లతో, ఊర్లతో, ఏ కారణాలతో ఆత్మహత్య చేసుకున్నారనే వివరాలతో లిస్టు తయారు చేశారు. అది మీకు లిస్టు పంపిస్తాను. వారందరికీ రూ. 6 లక్షలు చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ముందు చెప్పిన విధంగా రుణమాఫీ విషయంలో 50 శాతం రుణమాఫీని నెల రోజుల లోపల పూర్తి చేసి, రైతులకు మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. బోనస్ విషయంలో , కేంద్ర ప్రభుత్వం ఎమ్ఎస్‌పి పెంచే లోపల చాలా టైమ్ ఉంటుంది. కాబట్టి వరికి రెండు వందల రూపాయలు, మొక్కజొన్నకు రెండు వందల రూపాయలు, పత్తికి ఐదు వందల రూపాయలు పెంచాలని మనవి చేస్తున్నాను.

వ్యవసాయ శాఖమంత్రి శ్రీనివాస్‌రెడ్డిగారు పదే పదే మేము ఫార్మర్ యూనిట్‌గా క్రాప్ ఇన్స్యూరెన్స్ ఉండాలని కేంద్రానికి తీర్మానం పంపించామని అంటున్నారు. నేను కొన్ని కాగితాలు పంపిస్తాను. రంగారెడ్డి జిల్లా నుండి, చుట్టు పక్కల జిల్లాల రైతు సంఘాల నాయకులు క్రాప్ ఇన్స్యూరెన్స్ విషయంలో గత సంవత్సరం కట్టిన ప్రీమియంకు సంబంధించిన చెక్కులు ఒకసంవత్సరం దగ్గర పెట్టుకొని, ఇప్పుడు చెక్కులు వాపస్ ఇచ్చారని తెలంగాణలో లక్షన్నర మందికి చెక్కులు రిటర్న్ చేశారని నాకు కంప్లైంట్ చేశారు. ప్రభుత్వం క్రాప్ ఇన్స్యూరెన్స్ విషయం సీరియస్‌గా తీసుకోవాలని కోరుతున్నాను. ఈ

చర్చ విషయంలో తెలంగాణ రాష్ట్రంలో చాలా ఆసక్తిగా కోట్లాది మంది ప్రజలు ప్రత్యేకంగా రైతులు ఈ చర్చను ఆసక్తిగా చూస్తున్నారు. ఈ చర్చ అర్థవంతంగా జరగాలని, ఈ చర్చ అయిపోయిన తరువాత ప్రభుత్వం నుండి రైతులకు, వ్యవసాయానికి మేలు జరిగే విధంగా చర్యలు ప్రకటించాలని కోరుతూ ముగిస్తున్నాను. ధన్యవాదాలు.

శ్రీ రసమయి బాలకిషన్ (మానుకొండూర్)ః ధన్యవాదాలు అధ్యక్షా. అరవై దశాబ్దాలలో అభివృద్ధి చెందిన దేశాలలో కూడా వ్యవసాయం ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నటువంటి సందర్భంలో దేశవ్యాప్తంగా రైతులందరూ అగౌరవనీయమైన దుస్థితిలో ఉన్న సందర్భంలో ఈ రోజు తెలంగాణ ప్రాంతంలో ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులకు భరోసా ఇచ్చే విధంగా , ఓదార్పునిచ్చే విధంగా ఈ రోజు శాసనసభ చరిత్రలోనే తమకు తాముగా ఈ చర్చ జరగాలి, ఈ చర్చ ప్రజలకు భరోసా ఇవ్వాలని చర్చను ప్రారంభించిన ముఖ్యమంత్రిగారికి తొలి శాసనసభ్యుడిగా ధన్యవాదాలు తెలియ చేస్తున్నాను.

తెలంగాణ రాష్ట్రసాధనలో ఒకరైతు విముక్తి సాధనగా నడిపిన వారు ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు. రైతుల మీద బషీర్‌బాగ్‌లో కాల్పులు జరిగినప్పుడు, తెలంగాణ ప్రజలందరూ కూడా రైతుల కళ్లలో కన్నీళ్లు ఉబికి వస్తున్నప్పుడు ఎద్దు ఏడ్చిన చోట వ్యవసాయం నిలవదు, రైతు ఏడ్చిన చోట రాజ్యం నిలవదన్నటువంటి విధానాన్ని తీసుకొని తన పదవికి రాజీనామా చేసి తెలంగాణ రైతుల పక్షాన నిలబడిన వ్యక్తి కెసిఆర్‌గారు. ఆ విషయం మనం ఎవరూ మరచిపోకూడదు. ఎందుకంటే రైతుల మీద, ప్రజల మీద ఉన్నటువంటి ప్రేమ అటువంటిది. తను స్వతహాగా ఒక రైతు బిడ్డ. తన తండ్రి నాగలి దున్నుతున్నప్పుడు, నారుమళ్లలో నారు వేసిన వ్యక్తి ముఖ్యమంత్రి కెసిఆర్‌గారు. ఎన్ని పదవులు వచ్చినా, ఉద్యమం ఎంత నడుస్తున్నా రైతు మీద అనేక సందర్భాలలో రాజోలి బండ తూములు పగుల గొట్టినప్పుడు, రాజోలి బండ తూములు పగుల గొట్టి నీళ్లు తీసుకుపోతున్నప్పుడు అధికార పక్షంలో ఉన్న వాళ్లంతా అటువైపు చప్పట్లు కొడుతుంటే 102 డిగ్రీల జ్వరంతో పాదయాత్ర చేసి రైతుల పక్షాన నిలబడ్డ నేత కదా మన ముఖ్యమంత్రిగారు. రైతుల పట్ల వారికున్నటువంటి ప్రేమ గురించి ఇతరులు మాట్లాడవలసిన అవసరం ఉంటుందా? ఒకటి గుర్తు పెట్టుకోవాలి.

(ఈ సందర్భంలో శ్రీ ఇ. దయాకర్‌రావుగారు వహ్వా అని అన్నారు.)

నాకు ఇబ్బంది ఏమి లేదు నాకు నవ్వాలో ఏడ్వాలో అర్థం కావడం లేదు. గౌరవనీయమైన ప్రతిపక్షపాత్ర పోషిస్తున్నారు. అధికార పక్షంలో ఉన్నప్పుడు తెలంగాణ ప్రాంతం మీద ప్రతిపక్ష పాత్రనే, ప్రతిపక్షంలో ఉన్నప్పుడూ వాళ్లకు ప్రతిపక్ష పాత్రనే. తెలంగాణ ప్రాంతం మీద ఎన్నడన్నా కన్నతల్లి ప్రేమ ఉన్నదా? సవతి తల్లి ప్రేమనే కదా. ఈరోజు ఎవరి మెప్పు కోసమో కాదు. మీరు విమర్శ చేస్తున్నారని, జవాబు చెప్పుకునే పద్ధతి కాదు. రైతులు ఎదురు చూస్తున్నారు. వారికి కావలసింది భరోసా, ఆత్మస్థైర్యం . నడిచేవాడి కాళ్లలో కట్టె పెడితే ఎల్లకిలపడితే కిల కిల నవ్వుతామంటే నడుస్తుందా అధ్యక్షా? కొట్టుకుపోతున్నవారిని ఆదరించాలి. వారికి భరోసాను ఇవ్వడానికే కదా ఈ చర్చ. ఒక్కటి గుర్తు పెట్టుకోవాలి .

తెలంగాణ ఉద్యమంలో జలసాధన అనే ఒక క్యాసెట్ చేశాము. ప్రతిపక్షాలకు చెందిన వారి కార్లలో కూడా ఆ క్యాసెట్ ఉంటుంది. ఎందుకంటే అది తెలంగాణ దుఃఖానికి సంబంధించింది. కొంతమంది పెద్దలు నేను పాట పాడితే పాట అన్నారు. హిందీ మాట్లాడేవారు హిందీ మాట్లాడవచ్చు, ఇంగ్లీషు మాట్లాడేవారు ఇంగ్లీషు మాట్లాడవచ్చు. పాట వచ్చిన వాడిని పాట పాడితే ధూమ్‌ధామ్ అంటారు. నాకు పాటల భాష తప్ప ఇంకొక భాష రాదు. కష్టాలను, కన్నీళ్లను పాటల రూపంలో పంచుకున్నవాడిని నేను. ఒక రోజు నేను వేదిక మీద 2007లో కరీంనగర్ జిల్లాలో ధూమ్‌ధామ్ చేసినప్పుడు నిప్పులు కక్కుతున్న ఎండను చూస్తూ నేను ఒక పాట పాడాను.

చేలలో నీళ్లు లేవు, చెలకలలో నీళ్లు లేవు, వాగుల్లో నీళ్లు లేవు, వంపుల్లో నీళ్లు లేవు

నిన్ను నమ్మిన రైతు కళ్లలోనీళ్లు లేవు, వానమ్మా వానమ్మా ఒకసారన్నా వచ్చిపోవే అని పాడాను.

ఇంటికి వెళ్లిన తరువాత రూమ్‌లో కూర్చుంటే ముఖ్యమంత్రిగారు ఫోన్ చేసి నవ్వి అందరూ పాట బాగుందన్నారు కదా అని అన్నారు. నీ పాట ఫలించి చినుకులు పడతాయి, ఆ చినుకులతో ఏమి లాభం ఉందో చెప్పు అన్నారు. చినుకులు పడితే చెరువులు నిండుతాయి కదా అని అన్నాను.

నేను ఉపాధ్యాయుడిగా ఉన్నప్పుడు మూడవ తరగతి పిల్లలకు చెరువులలో ఏమి ఉంటాయి అనే ప్రశ్నకు జవాబు వ్రాయమంటే చెరువులలో చెట్లు, లొట్టపీసులు, తుమ్మ చెట్లుంటాయని ఒక పిల్లవాడు వ్రాశాడు. పుట్టి పెరిగినప్పటి నుండి చెట్లనే చూశాడు కాని నీళ్లను చూడలేదు అందుకని ఆ పిల్లవాడు ఆ విధంగా జవాబు వ్రాశాడు. చెరువులలో చెట్లు కాదు, చెరువులలో ఉండవలసినవి నీళ్లు. ఈ నీళ్లు ఉండాలంటే తెలంగాణ రాష్ట్రసాధనే ఏకైక మార్గంగా రైతు ఉద్యమాన్ని నడిపిన వాడు మన ముఖ్యమంత్రి. ఈ రోజు అధికారంలోనికి రాగానే మొట్టమొదటిసారిగా ప్రపంచం అంతా ఆశ్చర్యపోయింది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో వేల

కోట్ల రూపాయలు ఎలా పెడుతున్నారని , తాము అధికారంలో ఉండి. తట్టెడు మట్టి కూడా తీయలేదు ఏమి చెరువులో కాని ఈయన మొత్తం చెరువులను మరమ్మత్తు చేపిస్తనంటున్నాడని చాలామంది ఆశ్చర్యపోయారు. మా ముఖ్యమంత్రిగారు 47వేల చెరువులకు ఈ రోజు మరమ్మత్తులు చేయాలని సంకల్పంతో ఉన్నారు. ఇప్పటి వరకు 7 వేల చెరువులు పూర్తి చేశాము. కాలం కలిసి వస్తే దయాకరన్న చెరువు వద్దకు వెళ్లి నీళ్లలో తన ముఖం చూసుకుంటాడు. అద్దంలో చూసుకోకుండా చెరువులోని నీళ్లలో తన ముఖం చూసుకుంటాడు. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఈ రోజు చెరువులలో నీళ్లు రాకపోవడం జరిగింది. ఇప్పటికి వరంగల్ ఆదిలాబాద్, కరీంనగర్‌లో కొంత భాగం నిండైన చెరువులను చూసి ప్రజలు మురిసిపోతున్నారు.

**11.30 ఉ.** మనం చేసిన పని గురించి చెప్పుకోవాలి, కృతజ్ఞత ఉండాలి. ప్రతిపక్షాలు, మీరు ఈ పని చేశారు, ఇది చేయమని చెప్పాలి. ఇదంతా రైతుల కోసం కాకపోతే ఎవరి కోసం? చెరువు నిండితే రైతులు లాభపడతారు. చెరువును నమ్ముకున్న ముదిరాజులు బాగుపడతారు. చెరువును నమ్ముకుని అనేక జీవరాశులు జీవిస్తున్నాయి. అందరికి ఉపయోగపడే విధంగా ఉంటుంది కాబట్టి దానికోసం ప్రయత్నం చేశాము. మనం ఉన్నది ఉన్నట్లు చెప్పుకోవాలి. కడుపులో నెలలు నిండని పసిగుడ్డు ఉన్నప్పుడు, అన్నం పెట్టి పాలు పోసి, గుడ్డు పెడుతూ కడుపులో ఉన్న పిండం గురించి ఆలోచించే మన ముఖ్యమంత్రి గారు రైతుల గురించి ఎంత ఆలోచిస్తున్నారో మనం ఒకసారి గమనించాలి. ఎవరి ప్రయోజనాల కోసం మనం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాము, ఎవరి పునిర్మాణాన్ని, నవనిర్మాణంగా భావించుకున్నామో మనకు తెలియదా? పంట రుణమాఫీపై చాలా చర్చ జరిగింది. గతంలో అధికారంలో ఉన్న వాళ్లకు, మంత్రులుగా పనిచేసిన వారికి, ఎంఎల్ఏలుగా పనిచేసిన వారికి తెలుసు కదా. నేను గోచిగాడిని, గొంగడి గాడిని, నాకు తెలియదు, వారికి తెలుసు కదా అధ్యక్షా. పంట రుణ మాఫీ విషయంలో ఎవరి చిత్తశుద్ధి ఏ విధంగా ఉందో వారికి తెలియదా? గతంలో కేంద్రం నుండి వచ్చినటువంటి మూడు వేల రూపాయలను, మీరు పంట రుణం కింద ఇచ్చారు. ఇవ్వాళ కేంద్ర సహాయం లేకుండా పదిహేడు వేల కోట్ల రూపాయల రుణమాఫీ భారాన్ని మోసి రైతులకు సహాయం చేసిన చరిత్ర ఉన్నప్పుడు మీరు ఎందుకు మాట్లాడడం లేదు? యస్, కొత్త రాష్ట్రం ఇది. అనేక అవసరాలున్న రాష్ట్రంలో, కొంత భాగాన్ని రైతాంగానికి పెట్టుకొని, కొంత భాగాన్ని ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాలకు పెట్టుకొని నడిపిస్తున్న కాలంలో, కాస్త భరోసా కల్పించివలసిన వ్యక్తులే, రైతులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడుతున్నారు. నాకు ఆశ్చర్యంగా ఉంది. ఈరోజు చాలా మంది మాట్లాడారు. రైతులపై ప్రేమ ఎవరికి ఉంది? గతంలో రైతు చనిపోతే, రైతు మరణిస్తే ఒక్క రోజైనా వెళ్లి పలకరించారా? ఈరోజు మాట్లాడుతున్నారు. ఏ పత్రికనైనా తియ్యండి, ఏ చరిత్రనైనా తెప్పించుకోండి. రైతు మరణించిన ప్రాంతానికి వెళ్లి, వారి ఇంటికి వెళ్లి వాళ్లతో కలసి భోజనం చేసి వాళ్ల పిల్లల బాధ్యతలను దత్తత తీసుకున్న మా మంత్రుల లిస్ట్‌ను తియ్యండి. ఎంఎల్ఏలుగా మేము కూడా వెళ్లాము. రైతు ఆత్మహత్యల కోసం మనం తెలంగాణ రాష్ట్రాన్ని తీసుకురాలేదు. రైతు ఆత్మహత్యలు ఆగిపోవాలి. ఎక్కడైతే రైతు కళ్లలో ఆనందం ఉంటుందో అక్కడ సౌభాగ్యం వర్ధిల్లుతుందని చెప్పారు మన ముఖ్యమంత్రి గారు. ఆ విషయాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఒక ఉద్యమకారుడైన ముఖ్యమంత్రి గారికి, తనకు మమకారమైన వాడు, మొదట ఇష్టమైన వాడు ఎవరని అడిగితే, ఆయన మొదటిగా చెప్పేది రైతనే అధ్యక్షా. అందుకే మనం రైతుల కోసం ఇన్ని కార్యక్రమాలను చేసుకున్నాము. వానలు వచ్చి ఉంటే ఈరోజు ఈ చర్చకు అవకాశం ఉండేది కాదు. గతంలో గిట్టుబాటుధర కోసం పోట్లాడిన రోజులను మనం మరచిపోలేము. గతంలో మార్కెట్‌లో రైతు పంటలను విడిచిపెట్టి ఆత్మహత్యలు చేసుకున్న చరిత్రను ఒకసారి తియ్యండి. ఇప్పుడు రైతుకు ఎక్కడా నష్టం జరగదు. రైతుకు గిట్టుబాటు ధర ఎవరు ప్రకటిస్తారో మీకు తెలియదా? రైతుకు గిట్టుబాటుధర, రైతు బీమా పథకం, పంట బీమా పథకం ఎవరు ప్రకటిస్తారో మీకు తెలియదా? రైతుకు పంట బీమా పథకం, గిట్టుబాటుధరను నిర్ణయించవలసిన కేంద్రప్రభుత్వం ఇప్పటివరకూ ఒక ప్రకటన కూడా చేయలేదు. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని అక్షరాల రూపంలో పత్రికలు పట్టుకొని చూపిస్తున్న వారు, కేంద్రంలో అధికారంలో ఉన్నటువంటి వారు, అధికార పార్టీ భాగస్వామ్యంలో ఉన్నటువంటి వారు ఎందుకు ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను పలకరించడం లేదు, ఎందుకు రైతుకు భరోసా ఇవ్వడం లేదు? సాక్షాత్తు కేంద్ర మంత్రి అన్నారు. రైతు ఆత్మహత్యలన్నీ ప్రేమ విఫలమై చేసుకున్నవని, నపుంసకత్వంతో చనిపోయారని, కేంద్రంలో ఉన్నటువంటి మంత్రులు సాక్షాత్తు అక్కడ చెబితే, ఇక్కడ చప్పట్లు కొట్టారు. మా ముఖ్యమంత్రి ఎక్కడా అధైర్యపడలేదు. తెలంగాణ ప్రభుత్వం ఎక్కడా వెనక్కిపోలేదు. ఎంత భారమైనా సరే, రైతుల పక్షాన నిలబడడం కోసం, రూ. 17000 కోట్లు భారాన్ని మోసాము. రైతుల కోసం ఎంత వీలైతే అంత చేశాము. ముఖ్యమంత్రి గారి మేనిఫెస్టో ఉందా మీ దగ్గర? రైతులపై వారికి ప్రేమ ఉంది. మార్కెట్ల కోసం, గిట్టుబాటు ధర కోసం ముందుగానే రైతుకు పంట రేటు చెప్పి, పంటను కొనుగోలు చేయించిన ఘనత

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానిది. మీరు పంటను బయట అమ్మకండి, ఖచ్చితంగా మార్కెట్‌కు తీసుకురండి అని పంట రేటును ప్రకటించి, రైతుల పంటను కొనుగోలు చేయడం జరిగింది. మార్కెట్‌కు వెళ్లిన రైతు నిరాశనిస్పృహలతో ఇంటికి తిరిగి రాలేదు. రైతులకు మేలు చేస్తున్నాము. వాళ్లకు గిట్టుబాటుధర అందించే విధంగా చర్యలు తీసుకొని, సుమారు వెయ్యి కోట్ల రూపాయలతో గోదాముల నిర్మాణానికి శ్రీకారం చుట్టుకుంటున్నాము. దేనికోసం అధ్యక్షా? వాళ్ల భరోసా కోసమే కదా. పండించిన పంటకు గిట్టుబాటు ధర రాకపోతే, గిట్టుబాటు ధర వచ్చేవరకు కన్నబిడ్డలాగ వాళ్ల పంటను సాకాలని రైతు మార్కెట్లను మనం నెలకొల్పుతున్నాము. రైతుకు భరోసా ఇవ్వడం కోసమే ఇవన్నీ చేస్తున్నాము. ఎన్నో విషయాలలో మనం జాగ్రత్తలు తీసుకుంటున్నాము. హరితహారం విషయంలో కూడా అలాగే అన్నారు. చెట్లు మొలుస్తాయి, అవి పెరుగుతాయి, వానలు వస్తాయి తియ్ అన్నారు. పువ్వు పుట్టగానే పరిమళించదు అధ్యక్షా. విత్తనం వెయ్యగానే పంట చేతికి వస్తుందా, సమయం పడుతుంది. మా ముఖ్యమంత్రి గారికి ముందు చూపు ఉంది. నవనిర్మాణంలో పిల్లల పట్ల , తల్లుల పట్ల ఎట్లాంటి భరోసా తీసుకుంటున్నారో అదే విధంగా హరితాహారం కార్యక్రమం కూడా రైతుల ఎదుగుదలలో భాగమే. చెట్లు ఉంటే వానలు వస్తాయి. ఇక్కడ అడవులను నరుక్కుపోయారు తప్ప ఒక్క చెట్టు పెట్టిన పాపాన పోలేదు. ఎవరిది ఈ పాపం? 8 సంవత్సరాలు సుదీర్ఘకాలం అధికారంలో ఉన్న వాళ్లు నిజంగా, పచ్చని చెట్టు పెడితే, వానలు కోసం ఈరోజు నెత్తి, నోరు కొట్టుకునే పరిస్థితి మనకు ఉండేదా? ముఖ్యమంత్రి గారు భవిష్యత్ గురించి ఆలోచించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకల్లో ఒక మాట చెప్పారు. తెలంగాణ ప్రజలారా, రేపు తెలంగాణ భవిష్యత్తు మీ చేతుల్లో ఉంది, మీ కోసమే కాబట్టి రేపటి ప్రణాళికలు రూపొందిస్తున్నాము, అది జరగాలని కోరుకుంటున్నాము అన్నారు. హరితహారంలో భాగంగా పెరిగే మొక్క రేపు మహా వృక్షమైతే, రేపటి వానలకు అది శుభసూచికం. ఇది రైతుల కోసం కాదా అధ్యక్షా. మనం గుర్తుపెట్టుకోవాలి. నాకు చాలా బాధ అనిపించింది. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారంటే నాకు గౌరవం. వారు కూడా రైతు బిడ్డ. ప్రతిపక్షంగా ఉండొచ్చు కాని ఆంధ్రా పక్షంగా ఆంధ్రా పత్రికల పక్షపాతంగా ఉంటే నాకు కొంచెం బాధ అనిపించింది. ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారికి అది తెలియదా? ఇక్కడ మంత్రి జగదీశ్‌రెడ్డి గారున్నారు. మా ఎంఎల్‌ఏ సునీత గారున్నారు. నల్గొండ జిల్లాలో రైతు చనిపోతే, వీరు ఆ రైతు ఇంటికి వెళ్లిన విషయం మీరు పత్రికలలో చూడలేదా అన్నయ్యా. మీరు కూడా చూశారు అన్నయ్య. రైతులకు భరోసా కావాలి. మాకు కడుపునొప్పి ఉంటుంది. ఎందుకంటే • ★మొదటి నుండీ వారిపై మాకు ప్రేమ ఉంది. వాళ్లతో మేము మమేకమయ్యాము. రైతులు, తెలంగాణ ఉద్యమం కోసం ముందుకు నడిచినప్పుడు, మేము వాళ్లతో కలసి నడిచాము. మా ముఖ్యమంత్రి చెప్పినట్లు రైతు పుణ్యమా అని తెలంగాణ నవనిర్మాణం సాధ్యమవుతుందని చెప్పిన విషయాన్ని మేము ఎప్పుడూ విస్మరించలేదు. రైతుకు భరోసా కావాలి. ఇది ఒక్క రోజులో అవుతుందా? మహారాష్ట్రలో ఎందుకు రైతు ఆత్మహత్యలు జరుగుతున్నాయి, కర్నాటకలో ఎందుకు రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి? ఫ్రాన్స్ దేశంలో కూడా వ్యవసాయ సంక్షోభం ఉంది. 15 నెలలు నిండని పసి గుడ్డును చంకను వేసుకొని నడుస్తున్నాము. అరవై సంవత్సరాలు దోపిడీకి గురైన తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వానికి ఎట్లాంటి సహకారం అందించాలి? దయచేసి ఒక్కటి గుర్తుపెట్టుకోవాలి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, నేను వారి మాటలపై అభ్యంతరం తెలుపుతున్నాను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పాత్ర కన్నతల్లి పాత్ర అంట, కాంగ్రెస్‌ది •★★★ ఇతనిది ఏమి పాత్ర? అర్థంపర్థం లేనటువంటి, అవగాహన లేనటువంటి వ్యాఖ్యలు చేస్తున్నారు. యాభై సంవత్సరాలుగా భారతదేశాన్ని పోషించి, స్వయంసమృద్ధికి బాటలు వేసి అంతర్జాతీయ ఖ్యాతికి మూలమైనటువంటి పార్టీ కాంగ్రెస్ పార్టీ. కాంగ్రెస్ పార్టీది కన్నతల్లి పాత్ర. తెలంగాణ రాష్ట్రాన్ని, తెలంగాణ ఆకాంక్షలను నెరవేర్చినటువంటి కన్నతల్లి పాత్రను ★★★ అంటున్నారు. నీది ★★★, నాది కన్నతల్లి పాత్ర. ★★★ నువ్వు ఉండి నువ్వుపడిగాపులు కాస్తే, నేను కన్నతల్లిగా తెలంగాణ రాష్ట్రాన్ని విభజించి, బిడ్డనిచ్చాను. బిడ్డనిచ్చింది మా కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తూ నేను వారి మాటలకు అబ్జక్ట్ చేస్తున్నాను. Let him withdraw the words or otherwise we don't allow to continue it.

11.40 ఉ. శ్రీ రసమయి బాలకిషన్: అధ్యక్షా, నాకు జానారెడ్డి గారికున్నంత అనుభవం నాకు లేదు. నేనొక కళాకారుడిని కాబట్టి నాకు ఆవేశముంటుంది. నేను మాట్లాడింది కరెక్ట్ కాదని అనుకున్నప్పుడు వెనక్కి వెళ్లడం నాకు పెద్ద సమస్య కాదు. ఎందుకంటే నా లక్ష్యం ముందు ఈ అవమానాలు, అసహనాలు ఎదుర్కొన్నవాడిని. తెలంగాణ రాష్ట్ర సాధన గురించి పదిహేను సంవత్సరాలు మా ముఖ్యమంత్రి గారు ఎన్నో అవమానాలు, అసమానతలను ఎదిరించి విజయ తీరాలను చేరారో మనకందరికీ

* Withdrawn by the Member

* Expunged as ordered by the chair.

తెలుసు. కాబట్టి నాకు ఎలాంటి అభ్యంతరం లేదు. కానీ ఒక్కటి మాత్రం చెప్పదల్చుకున్నాను.

SRI T. JEEVAN REDDY(without mike): Speaker Sir, Let him withdraw his words first.

శ్రీ రసమయి బాలకిషన్: అధ్యక్షా, విత్‌డ్రా అని చెప్పడానికి నాకు ఇంగ్లీష్‌రాదు కాబట్టి ఉపసంహరించుకుంటున్నానని చెప్పాను.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ టి. హరీష్‌రావు: గౌరవ సభ్యులు జానారెడ్డి గారూ, జీవన్ రెడ్డి గారూ! మా సభ్యుడు చాలా స్పష్టంగా ఉపసంహరించు కుంటున్నానని చెప్పారు. కాబట్టి అనవసరమైన రాద్ధాంతం వద్దు. మీరు ఎన్ని విషయాలు మాట్లాడినా మేం మధ్యలో ఆబ్జెక్ట్ చేయలేదు. కొత్త సభ్యుడు మాట్లాడుతున్నాడు, దయచేసి సహకరించండి. మనం రైతులకు సంబంధించిన అంశం గురించి చర్చించుకుంటున్నాం. రైతుల అంశం మీద గంభీరంగా జరుగుతున్న చర్చ పక్కదారి పట్టకుండా చూడాలని కోరుతున్నాను. గౌరవ సభ్యుడు తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నానని చెప్పిన తరువాత మీరు కూర్చుంటే బాగుంటుంది.

(కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: I request all the Members to maintain silence. Please maintain silence. జానారెడ్డి గారు సూచించిన విధంగా సభ్యుడు స్పందిస్తూ తనకు విత్‌డ్రా అనే పదం తెలియదు కాబట్టి ఉపసంహరించుకుంటున్నానని చాలా స్పష్టంగా చెప్పారు. Let us close the matter. Bala Kishan Garu please conclude.

శ్రీ రసమయి బాలకిషన్: అధ్యక్షా, నేను మొదటిసారి శాసనసభకు ఎన్నికై వచ్చాను. కాబట్టి దయచేసి సహనంతో వ్యవహరించాలి, ఎందుకంటే మేం పిల్లలం. మీరు చెప్పినట్లుగా గౌరవ కాంగ్రెస్ సభ్యులు కూడా మంచిగా చెబితే బాగుంటుంది. 2004 నుంచి 2013 వరకు ఎంత మంది రైతులు చనిపోయారనేది నేను లెక్కలు కట్టదల్చుకోలేదు. ఎందుకంటే రైతులకు మా ప్రభుత్వం భరోసానివ్వాలని అనుకుంటున్నది. రైతులకు సంబంధించిన ప్రతి విషయంలో కూడా ఎలాంటి ఇబ్బందులు రావద్దని గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచించి పంట దున్నే సమయంలోనే ఎరువులను సరఫరా చేయాలని ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నారనే విషయం ప్రతిపక్ష సభ్యులకు తెలియనిది కాదు. గతంలో ఎరువుల కోసం క్యూలైన్‌లో నిలబడలేక చెప్పులు పెట్టుకొని వెళ్లేవారు. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి గారు రైతులకు సకాలంలో ఎరువులను, నాణ్యతతో కూడిన విత్తనాలను అందించిన విషయం కూడా ప్రతిపక్ష సభ్యులకు తెలుసు. ఈ సభలోనే వ్యవసాయం దండగ అని చెప్పిన వారు కూడా ఉన్నారు. ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం చెల్లించాల్సి వస్తుందని రైతు ఆత్మహత్యలు ఒక హిస్టీరియా అని అన్న వారు కూడా ఉన్నారు. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో మమ్మల్ని నమ్మకంతో గెలిపించిన మా ప్రజలకు, రైతులకు నిండు శాసనసభలో భరోసా కల్పించే ఉద్దేశంతో ఈ చర్చలో మమ్మల్ని కూడా భాగస్వాములను చేసినందుకు మా ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే మొదటి నుంచి కూడా ముఖ్యమంత్రి గారికి రైతుల పట్ల ప్రేమ మరియు విశ్వాసమున్నది. అట్లాగే రైతులకు కూడా ముఖ్యమంత్రి గారి పట్ల నమ్మకమున్నది కాబట్టి ఆ నమ్మకాన్ని మా ప్రభుత్వం నిలబెట్టుకుంటుంది. ఆ విధంగా రైతులను భవిష్యత్ తరాలకు నవ నిర్మాతలుగా రూపొందించుకుంటాం.

MR.SPEAKER: Now, Tea break for 10 minutes.

(Then the House adjourned at 11.44 A.M., for 10 minutes Tea break.)

(The House re-assembled at 12.13 pm with the Hon'ble Speaker in the Chair)

12.10 మ.

MR.SPEAKER: Please resume your seats. Now reply by the Hon'ble Chief Minister.

## లఘుచర్చ (కొనసాగింపు)

## నైరుతి ఋతుపవనాల వైఫల్యం మరియు రైతుల సంక్షేమం కొరకు తీసుకున్న చర్యల గురించి – ముఖ్యమంత్రిగారి సమాధానం

శ్రీ కె.చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, తమ ఆధ్వర్యంలో జరిగిన బి.ఏ.సి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు సీజనల్ కండీషన్స్, తద్వారా ఉత్పన్నమయ్యే సమస్యలు, రైతుల ఆత్మహత్యల అంశాలపై నిన్నటి నుంచి ఇప్పటి వరకు సభలో చర్చ జరిగింది. గౌరవసభ్యులు జీవన్ రెడ్డి గారు, దయాకర్ రావు గారు, లక్ష్మణ్ గారు, అక్బరుద్దీన్ ఓవైసీ గారు, మిత్రులు రామలింగారెడ్డి గారు, సున్నం రాజయ్య గారు, రవీంద్ర కుమార్ గారు, ఉత్తమ్ కుమార్ రెడ్డి గారు, బాలకిషన్ గారు తదితర సభ్యులందరు చర్చలో పాల్గొని అనేక విషయాలను సభ దృష్టికి తేవడం తోబాటు కొన్ని డిమాండ్‌లను ప్రభుత్వం ముందు ఉంచారు. చర్చలో పాల్గొన్న సభ్యులందరికి నేను ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఇంత తీక్షణమైన సమస్య గురించి ఈ సందర్భంలో సభ్యుల నుంచి కొన్ని చాలా ఉత్తమమైన, మౌలికమైన

గొప్ప సలహాలు వస్తాయని ఆశించాను. కానీ, నాకుకొంత నిరాశే కలిగిందని మనవి చేస్తున్నాను.

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలలో రైతాంగ సమస్యలు, రైతు ఆత్మహత్యలు, వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ఒడిదొడుకులపై మన రాష్ట్రహైకోర్టులో ఒకవ్యక్తిపిల్‌దాఖలు చేయడం జరిగింది. మన తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి గారి ఆధ్వర్యంలో ఉన్న ధర్మాసనం చాలా చక్కటి కామెంట్ చేయడం జరిగింది. హైకోర్టు అబ్జర్వేషన్‌ను నేను స్వాగతిస్తున్నాను. ఈ సమస్యకు మీరు ఎక్స్‌గ్రేషియాలు ఇవ్వడమో, ఉపశమన చర్యలు చేపట్టడమో కాదు, రెండు ప్రభుత్వాలు కూడా సమస్య మూలాల్లోకి, లోతుల్లోకి వెళ్లండని వారు చాలా చక్కగా, చాలా బాధ్యతయుతమైన మాటను ప్రభుత్వానికి తెలియజేశారు. అందుకు సంబంధించిన కార్యాచరణ ఏమిటో, ఏమి చేస్తున్నారనే విషయాలను న్యాయస్థానానికి తెలియజేయాలని వారు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఆ ఆదేశాలను ప్రభుత్వం గౌరవంతో స్వీకరిస్తుంది. ీఫ్ జస్టిస్ గారికి, ధర్మాసనానికి నేను ధన్యవాదములు తెలియజేస్తున్నాను. ఈ క్రమంలో సభ్యుల నుంచి, వివిధ పార్టీల నుంచి ఆమూలాగ్రంగా ఈ సమస్యను పరిష్కరించడానికీ, దీర్ఘకాలికమైన చర్యలు చేపట్టే మార్గనిర్దేశం వస్తుందని నేను ఆశపడ్డాను. కానీ, కొంత నిరాశే కలిగిందని నేను మరల మనవి చేస్తున్నాను. ఈ దురదృష్టకరమైన పరిస్థితి ఒక తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా, భారత దేశంలోని అనేక రాష్ట్రాల్లో ఈ సమస్య ఉంది. మన పొరుగు రాష్ట్రంలో కూడా ఇబ్బడిముబ్బడిగా ఆత్మహత్యలు జరుగుతున్నట్లుగా ఎన్.సి.ఆర్.బి, వార్తా పత్రికలు, ఇతర సంస్థలు, రైతుల శ్రేయస్సు కోరే వివిధ ఎన్‌జీవోలు ఎప్పటికప్పుడు ఈ విషయాలను వెల్లడి చేస్తున్నాయి. మనలోని ఒకరిద్దరు యువకులను మినహాయిస్తే మిగిలిన సభ్యులందరు వ్యవసాయ, గ్రామీణ నేపథ్య కుటుంబాల నుంచి వచ్చినవారే. అందరికి సొంత అనుభవంతోబాటుగా, సామాజిక అనుభవం కూడా ఉంది. ప్రజాప్రతినిధులుగా సుదీర్ఘ కాలంగా పనిచేస్తున్న కాలంలో ఎదురైన అనుభవాలు ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి 15 నెలలు గడిచి 16వ నెలలోకి అడుగుపెడుతోంది. 1969వ సంవత్సరం నుంచి గత సంవత్సరం 2జూన్ 2014 వరకు ఉద్యమిస్తూనే ఉంది. అందులో ఏ సందర్భంలో ఏ నాయకుడు మాట్లాడిన, ఏ కవి పాట వ్రాసిన, ఏ గాయకుడు పాడిన ప్రధానంగా చేసిన డిమాండ్‌లు, చెప్పిన మాటలు "నిధులు, నీళ్లు, నియామకాలు". ఈ నీళ్ల విషయంలో సమైక్య రాష్ట్రంలో తెలంగాణాకు అతి భయంకరమైన దగా జరిగింది. అప్పుడు ఏ ప్రభుత్వం, ఏ వ్యక్తి ఉన్నారనే అంశాల జోలికి నేను వెళ్లడం లేదు. 58 సంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రం అతి భయంకరమైన దాడికి, దారుణమైన దోపిడికి, వివక్షతకు గురైందనే మాటను వేలాది ఉద్యమ సభల్లో నేనే చెప్పడం జరిగింది.

12.20 మ. అధ్యక్షా, 58 సంవత్సరాల పరిపాలనలో అతి భయంకరమైన దాడికి, దోపిడీకి వివక్షకు తెలంగాణ గురైందన్న మాట ఉద్యమంలో కొన్ని వేల సభలలో నేనే చెప్పాను. ఉద్యమ సంస్థకు మేము తీసిన సీరియల్‌లో గాని, కరపత్రాల్లో గాని, ఉద్యమ సంస్థలు సూచించిన లిటరేచర్‌లో గాని క్షుణ్ణంగా వివరాలన్నీ పేర్కొన్నాము. భారత పార్లమెంట్‌లో నేను ఆనాడు ఎమ్‌పి గా ఉండి ప్రసంగంలో ఆ డిమాండ్‌ను దేశం ముందు కూడా పెట్టడం జరిగింది. ఎందుకు తెలంగాణ సమాజం తెలంగాణను కోరుతుందనే నేపథ్యంలో, 2001 సంవత్సరంలో "ఎరుగన్నం తెనే రైతు పురుగు మందు తాగుతున్నాడు" అనే పాట నేనే వ్రాశాను. ఈ సమస్య ఈరోజు కొత్తగా వచ్చిన సమస్య కాదు. దీనికి అనేక మూలాలు ఉన్నాయి. రాత్రికి రాత్రే ఈ సమస్య పోదని నేను ఖచ్చితంగా బలంగా చెబుతాను. పోతుందని అనుకుంటే అది బేలతనం అవుతుంది. అటువంటి నమ్మకం పిచ్చి నమ్మకమే తప్ప వాస్తవం కాదు. గౌరవ సభ్యులందరినీ నేను ప్రార్థిస్తున్నాను. చాలా మంది మంత్రులుగా పని చేసిన వారు ఉన్నారు. అనేక సంవత్సరాలు సుధీర్ఘ అనుభవం ఉన్న వారు ఈ సభలో కొలువు తీరి ఉన్నారు. మన రాష్ట్ర రైతాంగాన్ని ఏ విధంగా మనం కాపాడుకోవాలి, స్వల్ప కాలిక వ్యూహం ఏమై ఉండాలి, మధ్య కాలిక వ్యూహం ఏమై ఉండాలి, దీర్ఘ కాలిక వ్యూహం ఏ విధంగా అవలంభించాలి. ఆ దిశగా మన కార్యాచరణ చేయాల్సి ఉంటుంది. నీళ్ల విషయంలో దశాబ్దాల తరబడి నిలబడిన ప్రాజెక్టులు మనల్ని వికృతంగా వెక్కిరిస్తున్నాయి. ఎస్.ఎల్.బి.సి, కల్వకుర్తి, నెట్టంపాడు మరియు బీమా ఎప్పుడు ప్రారంభమయ్యాయి. ఇంకా అనేకానేక ప్రాజెక్టులు ఇప్పటికీ పూర్తి కాలేదు. 1960 సంవత్సరంలో ప్రారంభమైన ఎస్.ఆర్.ఎస్.పి. నుండి సెకెండ్ స్టేజికి నీళ్లు రావు. దీనికి ఫలానా వాళ్లు బాధ్యులని నేను అనడం లేదు. 58 సంవత్సరాల సమైఖ్య రాష్ట్రంలో జరిగినటువంటి ప్రాంతీయ వివక్ష వలనే ఇవన్నీ మనల్ని వెంటాడాయి. అనేక విపరీతాలు మనం చూశాము. అనుకున్న ప్రాజెక్టులు కట్టక పోవడం, విచక్షణా రహితంగా అడవులను నరికి వేయడం, రెయిన్ షాడో ప్రాంతాలు రాష్ట్రంలో విస్తరించడం, తీవ్రమైన కరువు, వర్షాభావ పరిస్థితులు రావడం, బావులు ఎండి పోవడం, బోర్లు వేస్తే 1000ఫీట్ల లోతు వరకు వెళ్లి నీటిని తీసే దుస్థితి రావడం, అంతే కాకుండా ఒక బోర్ వేసినప్పుడు ఆ బోర్‌లో నీరు రాకపోతే ఆ రైతు మరో బోరు వేయడం. నల్గొండ జిల్లా మూసంపల్లిలో బైరా రామి రెడ్డి అనే రైతు 54 బోర్లు వేశారు. అప్పటి నుండి ఆయన పేరు బోర్‌వెల్ రెడ్డిగా మారిపోయింది.

ఈ విధంగా భూగర్భ జల మట్టం దారుణంగా పడిపోవడం దానికి తోడు మూలిగే నక్క పైన తాటికాయ పడ్డట్టు కరెంటు కోతలు, బిల్లుల మోతలు. అవన్నీ నేను కూడా శాసన సభలో చర్చలు చేసాను. I was also part of this august House. ఆలపాటి ధర్మారావు గారు డిప్యూటి స్పీకర్‌గా ఉన్నప్పుడు నేనే అప్పటి సభలో 80నిమిషాల పాటు మాట్లాడాను. నలుగురికి ఇచ్చే సమయం నాకే ఇచ్చారు. హౌస్ రికార్డులో కూడా ఉంటుంది. Rice bowl of India అని ఒకప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌కు పేరు ఉండేది. అగ్రికల్చర్ యూనివర్సిటి ఉస్మానియా యూనివర్సిటీకి అటాచ్ అయి వైభవోపేతంగా ఉన్నటువంటి యూనివర్సిటీని ఉస్మానియా యూనివర్సిటీ నుండి విడదీసి సర్వం ధ్వంసం చేశారు. ఒకప్పుడు అగ్రికల్చర్ యూనివర్సిటీ రీసెర్చ్ చేసి పండించినటువంటి, రైతులకు అందించినటువంటి సీడ్ ఐఆర్6 వరి వంగడాన్ని రైతులు క్యూలో నిలబడి కొనుక్కునేవారు. ఈ రోజు మన అగ్రికల్చర్ యూనివర్సిటిలో రీసెర్చ్ ఉందా అధ్యక్షా. రాష్ట్రం మొత్తం మీద ఒక్క ఆగ్రానమిస్ట్ ఉన్నాడా, పరిశోధన మొత్తం కష్టతరమైపోయింది. నేను వ్యక్తులనో పార్టీలనో అనదలచుకోలేదు. నేను ఆరోపణ చేస్తే చేసానని అంటారు. కానీ, ఇదంతా జరిగిన చరిత్ర. 13వేల పైచిలుకు ఉద్యోగస్తులుంటే దాదాపు 5000 ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయి. దీనికి ఎవరు బాధ్యులు, ఎవరు సమాధానం చెప్తారు. ఈరోజు జరిగే మారణకాండ, దారుణమైన పరిస్థితి వీటన్నిటి సమాహారంగా మన నెత్తిన వచ్చి పడిన సమస్య. ఏ ఒక్క వ్యక్తో, ప్రభుత్వమో, ఏ ఒక్క రోజో చేసిన తప్పు కాదు. నిరంతరాయంగా జరిగినటువంటి తప్పులు. తెలంగాణలో మనం ఎంతో గర్వంతో చెప్పుకొనేది కాకతీయ రెడ్డి రాజుల వంశం. ఆ కాకతీయ రెడ్డి రాజులు పుణ్యం కట్టుకుని 75వేల చెరువులు త్రవ్వించారు. కాకతీయ రెడ్డి రాజుల శిలా శాసనం ప్రతి చెరువు కట్ట మీద మరియు కట్ట మైసమ్మ ప్రక్కనే ఉన్న విషయం మనందరికి తెలిసిందే. ఈరోజుకి కూడా తమరి సొంత జిల్లాలో 11వందల శతాబ్దంలో కట్టిన లక్నవరం రామప్ప, పాకాల చెరువులు 50వేల ఎకరాలకు నీరు అందిస్తున్నాయి. నేను సిద్ధి పేట శాసన సభా సభ్యునిగా ఉన్న సమయంలో ఒక్క ఆర్థిక సంవత్సరంలో మైనర్ ఇరిగేషన్ వ్యవస్థకు ఒక్క రూపాయి విడుదల కానివి అనేక సంవత్సరాలు చూసాము. శాసన సభ్యునిగా నేను ప్రయత్నం చేశాను. 10వేల రూపాయల పని కేటాయింపు చేయించుకుందామన్నా దిక్కు మొక్కు లేని పరిస్థితి ఉండేది. మొత్తం మైనర్ ఇరిగేషన్ వ్యవస్థ, కాకతీయ రెడ్డి రాజులు మనకు ఇచ్చి పోయిన సంపద సర్వ నాశనం అయిపోయింది. ఆ తరువాత వచ్చిన కులీ కుతుబ్‌షాహి నిజామ్ రాజులు కూడా దానిని కంటిన్యూ చేసారు. కోయిల్‌సాగర్, కరీమ్ నగర్ జిల్లా అప్పర్‌మానేరు, నల్గొండ జిల్లా డిండి, ఆర్‌డిఎస్ ప్రాజెక్ట్, మెదక్‌లో ఘణ్‌పూర్ ఆనకట్టు వంటి మధ్య తరహా ఇరిగేషన్ ప్రాజెక్ట్‌లన్నీ నిజామ్ నవాబుల కాలంలో కృషిచేశారు. తెలంగాణకు ఇవన్నీ ఆస్తులు ఉండేవి. నిజాం సాగర్ మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (Worlds largest first major irrigation project) ప్రపంచంలోనే మొట్టమొదటి భారీ నీటి పారుదల ప్రాజెక్ట్ 1890 సంవత్సరంలో ఆలోచించి కట్టినటువంటి వాటి గతి ఈరోజు ఏమైంది. వీటన్నింటినీ 15నెలల టిఆర్ఎస్ ప్రభుత్వం ధ్వంసం చేసిందా. వీటన్నింటికీ ఎవరు బాధ్యులు? తాత్కాలికంగా ఉపశమన చర్యల గురించి, పరిహారాల గురించి దేశానికి అన్నం పెట్టే వారు రైతులు కాబట్టి తప్పకుండా వారిని ఆదుకోవాలి. ఆదుకోవాల్సిందే. దీనిలో భేషజాలకు, పంతాలకు తావు లేదు. అవసరమొస్తే కొన్ని పద్దులను బడ్జెట్ కట్ చేసైనా సరే రైతాంగాన్ని ఆదుకోవాలని మిత్రులు దయాకర్ రావు గారు అన్నారు. ఆ సూచనకు స్వాగతం చెప్తున్నాం. కారణమేమంటే అది మన విధి. శాసన సభ్యులుగా, శాసన సభగా, ప్రభుత్వంగా రాష్ట్ర ప్రజా ప్రతినిధులుగా నిర్ణయాలు తీసుకోవాల్సిందే. తప్పకుండా తీసుకుందాము. ప్రభుత్వం కూడా చిత్తశుద్ధితో ఉంది. నా ప్రార్థన ఒకటే. ఇదంతా దశాబ్దాల తరబడి జరుగుతూ మన ముందుకు వచ్చిన ఈ సమస్యను పరిష్కరించడానికి ఒక్క రోజులోనో, రెండు రోజుల్లోనో పరిష్కారము వ్వాలంటే అవుతుందా? అవుతుందని నమ్ముదామా, జరిగే పనేనా. దీనికి ఖచ్చితంగా తక్షణ ఉపశమన చర్యలు ఏమి చేపడదాము, మధ్యకాలిక, దీర్ఘకాలిక వ్యూహం ఏమి అవలంబిద్దాం, మన రైతాంగానికి భరోసా ఏమి ఇద్దాం అనేది ఈరోజు మన ముందున్న ప్రధాన అంశం. ఈ విషయంపైనే చాలా సూచనలు వస్తాయని అనుకున్నాను. కానీ, రాలేదు. కారణాలేవైనా ఉండవచ్చు. వాటి జోలికి నేను పోదలుచుకోలేదు. కానీ, తప్పకుండా వాటన్నింటినీ .. .. ..

శ్రీ కె. జానా రెడ్డి : అధ్యక్షా, ఉన్న వాటిలో కొన్ని సూచనలు మీరు గమనింపదగ్గవి, పరిశీలించదగ్గవి ఉండవచ్చును. మేము సూచనలు ఇవ్వడానికే ఉన్నాము. కానీ, ఈ సభ సాయంత్రం వరకు జరుగుతుంది అనుకొంటున్నాను. ఒకట్రెండు సూచనలు నేను ఇవ్వదలుచుకున్నాను. ఒకవేళ తమరి ప్రసంగం అయిపోయిన తరువాత అయినా లేక ముందైనా మా సూచనలు ఇస్తాను. కానీ, సూచనలు లేవు అనే విషయాన్ని ప్రక్కన పెట్టండి. ఒక దీర్ఘ కాలిక సూచన ఇవ్వడానికి తయారుగా నేను ఉన్నాను. మీరు మాట్లాడడానికి ముందైనా తీసుకోండి లేక తర్వాత అయినా తీసుకోండి.

12.30 మ.

శ్రీ. కె. చంద్రశేఖర్ రావు : జానారెడ్డి గారు అనుభవజ్ఞులు, పెద్దలు, వారు సమస్యలను ఎన్నింటినో ఎదుర్కొన్నారు,

వ్యవసాయ శాఖా మంత్రిగా పని చేశారు. మేము ఇద్దరం కలిసే పని చేశాము.

(అంతరాయం)

(ఈ సందర్భంలో కొంతమంది సభలో ఉన్న సభ్యులు నవ్వినందున.....)

వాస్తవం చెబుతున్నాను. ఎందుకు ప్రతి విషయానికి నవ్వడం. ఒకటి, రెండు మినహాయించి జానారెడ్డి గారు చేయని పోర్ట్‌పోలియో ఏదిలేదు. కొన్ని సందర్భాల్లో 7 నుంచి ఎనిమిది పోర్ట్‌పోలియోలు కూడా నిర్వహించారు. వారు అన్ని విషయాల్లో అనుభవం ఉన్నవారు. మీరు ఏ సూచనలు, సలహాలు ఇచ్చినా తప్పకుండా వాటిని ప్రభుత్వం శిరోధార్యంగా తీసుకుంటుంది. వ్యవసాయంపై సూచనలు ఇచ్చినా కూడా తీసుకుంటాము. బాధ్యతా రహితంగా నేను చెప్పడం లేదు. ఈ విషయం ప్రభుత్వం చేపట్టిన వెంటనే నేను గమనించాను. నేను స్వయంగా రైతుని. నా సంగతే చెబుతున్నా, నాకున్న భూమిలో 34 ఎకరాల్లో అల్లం పంట పెట్టాను, వర్షాభావ పరిస్థితుల వల్ల ఆ అల్లం పంట ఎండుతుందో, పండుతుందో కూడా నాకే తెలియని పరిస్థితి. మన తెలంగాణ రైతు బ్రతుకు ఇలా ఉందని అక్కడున్న రైతులతో చెప్పాను.

ప్రాజెక్టుల నుంచి నీళ్లు రావడమే దీర్ఘకాలిక పరిష్కార మార్గం. ఎర్రబెల్లి దయాకర్‌రావు గారి గ్రామ రైతులు నా పొలం వద్దకు వచ్చినప్పుడు నేను కొన్ని విషయాలను వారితో షేర్ చేసుకున్నాను. కొన్ని ప్రాంతాలను మినహాయిస్తే యావత్తు తెలంగాణ ప్రాంతం అంతా ఆకాశం వైపు చూస్తూ వర్షం వస్తుందా, రాదా, పంట పండుతుందా, లేదా అనే పరిస్థితి. నేను వ్యవసాయ యూనివర్సిటీ పరిశోధన కేంద్రానికి వెళ్లి చూసిన తరువాతనే మాట్లాడుతున్నాను. గౌరవ సభ్యులందరూ సూచన చేయనక్కర్లేదని నేను భావిస్తున్నాను. మేము ఒక నిర్ణయం తీసుకుని, చట్టం తెచ్చే అక్కర కూడా ఉందని తెలియచేస్తున్నాను. ఈ విషయాలు ఒకవైపైతే, మరొకవైపు విచిత్రమేమంటే భారతదేశంలో ఎక్కడా లేని విత్తన కంపెనీలు మన తెలంగాణలో ఉన్నాయి. నిన్న సభ తరువాత నేనూ, వ్యవసాయ శాఖా మంత్రి శ్రీనివాస రెడ్డి గారు మేమందరం కలసి వెళ్లి మొత్తం విషయాలను ఆకళింపు చేసుకోవడానికి ముఖ్య కార్యదర్శితో సహా అందరం చర్చ జరిపాము. వీటిపై ఒక పటిష్టమైన అడుగులు పడవలసిందేనని భావించి, ప్రతిపక్షాలు ఏ విషయాలపై విమర్శించారో వాటిపై తీసుకోవలసిన చర్యలు, ప్రతిపక్షం అన్న తరువాత విమర్శలుంటాయి. నిజంగా మా పొరపాటేదైన ఉంటే సవరించుకోవడానికి ప్రయత్నం చేస్తాము. మేము ఏమైనా తప్పు చేస్తే తప్పు జరిగిందని చెప్పాలి. సభలో ఎటువంటి గందరగోళం చేయకూడదని నిన్న మంత్రులందరికీ చెప్పాను. నేను, మంత్రులు అన్ని విషయాలను నోట్ చేసుకున్నాము. మంత్రి గారు జవాబు చెప్పడానికి సంసిద్ధంగా ఉన్నారు.

నిన్న చాలా మంది సభ్యులు మాట్లాడుతూ, ముఖ్యమైన సమస్య కాబట్టి, ముఖ్యమంత్రి గారు స్పందిస్తే బాగుంటుందన్నారు. నేను ఈ విషయంపై మాట్లాడితే బాగుంటుందని పూనుకున్నాను. మన కర్తవ్యం ఏంటి, మనం చేయవలసిన పనులేంటనే సమాచారం నావద్ద వద్ద కంటే మంత్రి గారి వద్దనే ఎక్కువ ఉంది. మీరు సమయం తీసుకుని సలహాలు చెప్తుతామంటే సమయం తీసుకోండి, లేదు ఇప్పుడే మాట్లాడతానంటే మాట్లాడండని జానారెడ్డి గారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారాలు చెప్పే చర్యలపై అందరి వద్ద కొన్ని ఆలోచనలు, సలహాలు, సూచనలు ఉంటాయి కనుక వాటిని కూడా పరిగణలోనికి తీసుకుందాము. క్లారిఫికేషన్స్‌కి కొంత సమయం కావాలంటే పొడిగించుకుందాము. ఓపెన్ మైండ్‌డ్‌గా డిబేట్ జరిగి మొత్తం ప్రజాప్రతినిధులందరం ఒక పట్టు పడితే కానీ ఈ విషయం పూర్తవదు. రైతుల కన్నీళ్లు తుడిచే ప్రక్రియకు పటిష్టమైన అడుగులు వేసే పనికి శ్రీకారం చుట్టవలసిన అగత్యం ఉందని నా భావన. ఒకవైపు ఈ దుస్థితి.

మరొవైపు ఇండియాలోనే ఎక్కడా లేనన్ని కంపెనీలు, 364 విత్తన కంపెనీలు తెలంగాణలో ఉన్నాయి. విత్తన కంపెనీ వారు ఇచ్చిన అస్యూరెన్స్ పుస్తకం. ఏ.ఎస్.ఎస్. రెడ్డిగారు జనరల్ సెక్రటరీ, Seeds Industry of Hyderabad is recognized as Seed Capital of India all over the Globe. The Headquarters of Major Seed Companies are located in Hyderabad and the total number of such Seed Companies located in Hyderabad are 364. They supply 60 per cent of seed requirement of India. They export to 26 other Countries. The Warehousing Godowns here have the capacity of 45 lakhs sft. and the Cold Storage facility is 60 lakh cubic feet. Seed Processing capacity is 650 Million tons per hour. It is the highest location at one place in the World. ఒకచోట గంటకు 650 మెట్రిక్ టన్నుల సీడ్ ప్రాసెసింగ్ చేయగలిగిన కెపాసిటీ మన తెలంగాణ చుట్టూ ఉంది. 17వేల మంది ఉద్యోగస్థులు ఈ కంపెనీల్లో పనిచేస్తున్నారు.

ఒకవైపు రైతుల ఆత్మహత్యలు, మరొవైపు "సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా" ఈ అంతరం ఎక్కడ ఉందో తెలియట్లేదు. నిన్న ఏ.ఎస్.రెడ్డిగారితో మాట్లాడితే స్పష్టంగా ఆయన నాతో శాసన సభలో చర్చ జరుగుతోంది. మేము మీకు హామీ ఇస్తున్నాము. మీరు సభకు హామీ ఇవ్వండన్నారు. మొత్తం శాసన సభ్యులు అవకాశం ఇస్తే

తెలంగాణను బంగారు తెలంగాణ చేస్తామన్నారు. 5వ తేదీనాడు పోచారం శ్రీనివాస రెడ్డి గారు మీటింగ్ పెడుతున్నారు. అన్ని పక్షాల నాయకుల్ని ఈ సమావేశానికి ఆహ్వానించమని, వారిని కూడా ప్రెజెంటేషన్ ఇవ్వమనండి. నేను కూడా వీలు చేసుకుని ఆ సమావేశానికి హాజరవుతాను. కూర్చొని మాట్లాడి ఆ దిశలో ఏమి చేయాలో కంకణ బద్ధులమై కదులుదాము. అన్నింటినీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఒకవైపు ఆత్మహత్యలు, మరొవైపు వేల కోట్ల రూపాయల సీడ్ ప్రొడ్యూస్ అయి పక్క రాష్ట్రాలకు వెళుతోంది. ఇలా అనేకమైన విషయాలు గతంలో కూడా జరిగాయి, నేను వాటిని కాంట్రవర్సీ చేయదలచుకోలేదు. నేను చెప్పాలంటే చాలా విషయాలు ఉన్నాయి. కాని ఆ విషయాలన్నీ అవసరం లేదు.

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో న్యాయం జరగదని ప్రజలు గమనించే ఉద్యమం చేశారు. ఈ ఉద్యమాన్ని ప్రారంభించిందే నేను. మొదట్లో చాలా మంది అపహాస్యం, ఎగతాళి చేశారు. కానీ ప్రజల పోరాటం ఫలించింది. చివరికి తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నాము. రాష్ట్రం వచ్చి 15 నెలలు మాత్రమే అయింది. ఈ 15 నెలల్లో బడ్జెట్టు పెట్టింది కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వం. తదనంతరం రాష్ట్రపతి పాలన, ఎన్నికలు జరిగాయి. జూన్ రెండవ తేదీ సపరేట్ తెలంగాణ. అంతకు మునుపు తెలంగాణ రాష్ట్రమే లేదు. ఒక ప్రాతిపదిక లేదు, ఎకానామిక్ ట్రెండ్స్ గురించి తెలియవు. ప్రొఫెసర్ జీ.ఆర్. రెడ్డి గారు మన తెలంగాణ బిడ్డ, హుజూరాబాద్ వాసి, ఆయన ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియాకు సలహాదారుగా వ్యవహరించారు. చాలా గొప్ప ఆర్థిక మేధావి, వీరు ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు అడ్వైజర్‌గా, ప్రొఫెసర్ వేణుగోపాల్ రెడ్డి గారు ఫైనాన్స్ కమీషన్ ఛైర్మన్‌గా మొన్నటి దాకా కొనసాగారు, హనుమంత రావు గారు వంటి పెద్దల సలహాలు తీసుకుని మన ఛీఫ్ సెక్రటరీ గారు, అప్పుడున్న ఫైనాన్స్ సెక్రటరీ నాగి రెడ్డి గారు ఏ విధంగా మనం బడ్జెట్ పెట్టాలని ఆలోచించి, బడ్జెట్టును పెట్టాము. ఆ సందర్భంలో ఆరేడు మాసాలపాటు గజిబిజిగా, గందరగోళంగా ఉంది. రాష్ట్రం విడిపోయిన సందర్భం కాబట్టి, ఐ.ఏ.ఎస్., ఐ.పి.ఎస్ అధికారుల విభజన గురించి ఢిల్లీలో డి.ఒ.పి.టి. వారు డెసిషన్ తీసుకోలేదు కనుక అధికారుల కేటాయింపుకే ఏడు మాసాల సమయం పట్టింది. అటువంటి పరిస్థితులలో కొనసాగుతూ బడ్జెట్టును ప్రవేశ పెట్టడం జరిగింది. ఈ సంవత్సరం బడ్జెట్ అంత రియలిస్టిక్‌గా ఉండకపోవచ్చని శాసన సభలో తమరి ముందే చెప్పాను.

12.40 మ. ఎందుకంటే తెలంగాణ కొత్త రాష్ట్రంగా ఏర్పడింది. ఒక రాష్ట్రం ఏర్పడిన తరువాత ఒక సంవత్సరం 31 మార్చి నుంచి మరో సంవత్సరం 31 మార్చి వరకు వెళితే తప్ప, ఆర్థిక ప్రాతిపదిక పూర్తిగా తెలియదు. ఒక్క తెలంగాణ ప్రాంతంలోనే కాదు గతంలో ఏర్పడ్డ చత్తీస్‌ఘడ్, జార్ఖండ్ ఉత్తరాంచల్ రాష్ట్రాలలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. అక్కడ ప్రభుత్వాల ప్రధానకార్యదర్శులతో కూడా నేను మాట్లాడాను. ఒక ఆయిదారు సంవత్సరాలు ఈ బాధలు తప్పవని వారు చెప్పారు. అయినా కూడా మేము కొంత ప్రయత్నం చేశాము. గతప్రభుత్వం పెండింగ్ పెట్టిందా, ఈ ప్రభుత్వం పెండింగ్ పెట్టిందా అనే బేషజాలకు పోకుండా వ్యవసాయరంగానికి ప్రాధాన్యం ఇస్తూ కొంత పని చేశాము. మాకు తోచినంతలో శాస్త్రవేత్తలు, ఉన్నతాధికారుల సలహా సూచనలు తీసుకుంటూ ఇతర రాష్ట్రప్రభుత్వాల అనుభవాలు గ్రహిస్తూ కొంత ప్రణాళిక వేసుకున్నాము. ఎన్నికల ప్రణాళికలో ప్రొఫెసర్ వి.ఆర్. రెడ్డిగారు వెంకటేశ్వర విశ్వవిద్యాలయంలో వైస్ చాన్స్‌లర్‌గా ఉన్నారు, వారు ఎన్నికల ముందు నాతో ఏమన్నారంటే, చంద్రశేఖర రావు గారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే సీడ్ బౌల్ ఆఫ్ వరల్డ్‌ని తయారు చేయడానికి ఆస్కారం ఉన్నది. ప్రపంచంలోనే అత్యుత్తుత్తమ విత్తన అభివృద్ధి క్షేత్రంగా తెలంగాణ భూములు ఉన్నాయి. దాన్ని మీరు అభివృద్ధి చేస్తే మీ రైతులందరూ లక్షాధికారులవుతారని చెప్పగా అందుకు నేను పొంగిపోయాను. సీడ్ బౌల్ ఆఫ్ వరల్డ్‌ని తీసుకొని రావడానికి నేను వ్యవసాయమంత్రిగారు అనేక పర్యాయాలు వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులతో మాట్లాడాము. ఈ కార్యాచరణ ప్రారంభమైనది. రైతులకు కావలసినటువంటి కరెంట్ సదుపాయం గురించి ప్రభుత్వం మొట్టమొదటి చర్య తీసుకుంటున్నది. పవర్ డెఫిసిటీగా ఉన్నప్పుడే తెలంగాణ రాష్ట్రం వచ్చింది. అందులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు కేంద్ర యాక్ట్ ప్రకారం నిర్ణయించిన విధంగా పవర్‌ను పంపిణీ చేయలేదు. సీలేరు విద్యుత్ ప్లాంట్‌తో సహా మనకున్న ఏడు మండలాల్లో ఇవ్వవలసిన విద్యుత్‌ను వాళ్లు ఇవ్వలేదు. మేము కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేయగా, కేంద్ర ప్రభుత్వం నీరజా మాథూర్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఆదేశం ఇచ్చింది. అయినా వారు పట్టించుకోలేదు. అప్పటికప్పుడు మేము విద్యుత్‌ను కొనుగోలు చేశాము. కేరళ రాష్ట్రం నుంచి కొంత పవర్‌ను కొన్నాము. ఆ తరువాత పరిస్థితులను గమనించి చత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రిగారితో సంప్రదింపులు జరిపి వెయ్యి మెగా వాట్ల విద్యుత్‌ను కొన్నాము. దయాకర్ గారు కట్టెపోల్స్‌తో విద్యుత్‌ని తెస్తానని నేనన్నానన్నారు. వెయ్యిమెగా వాట్ల విద్యుత్‌శక్తి కట్టెపోల్స్‌తో తెస్తామని ఏ ముఖ్యమంత్రి అయినా చెబుతారా. దయాకర్‌గారు నేను అనని మాటను అన్నట్టుగా చెబుతున్నారు. చత్తీస్‌ఘడ్ నుంచి మన తెలంగాణకు కారిడార్ లేదు. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు షోలాపూర్, రాయచూర్ కారిడార్ వచ్చినప్పుడు టిఆర్ఎస్

తరువున నేను 9సార్లు డెలిగేషన్స్‌ను పంపాను. ఒక వెయ్యి మెగా వాట్ల స్లాట్‌ను పిజిసిఐల్ అనే భారత సంస్థ ద్వారా కొనమని ముఖ్యమంత్రిగారిని కోరాము. ఈ కారిడార్‌లను నార్త్, సౌత్ ఇండియాలకు మరియు వెస్ట్,ఈస్ట్ ఇండియాలకు సంబంధించిన ప్రధానమైన లైన్లను ఈ సంస్థ వారు నిర్మిస్తారు. పిజిసిఐల్ వారికి కొన్ని నిబంధనలు ఉంటాయి. ఏ రాష్ట్రమైతే ముందుగానే డబ్బును కట్టి స్లాట్ బుక్ చేసుకుంటారో వాళ్లకు మాత్రమే విద్యుత్‌ను ఇస్తారు. మిగిలిన వారికి ఇవ్వరు. మనము ప్రక్క రాష్ట్రంలో నుండి పవర్‌ను కొనుగోలు చేయాలన్నా ముందుగా పిజిసిఐల్ నుంచి స్లాట్ కొనుక్కోని ఉండాలి. ఆనాడు ముఖ్యమంత్రిగారిని వెయ్యి మెగా వాట్లకు స్లాట్ కొనమని అడిగాము. కానీ వారు మా మాట వినకుండా పెడచెవిన పెట్టారు. మేము ప్రస్తుతం త్వరగా పవర్‌ను కొన్నదెందుకంటే పిజిసిఐల్ దగ్గర నుంచి మనము స్లాట్ అప్లై చేసుకోవాలనుకుంటే మనకు పిపిఏ ఉండాలి. భారతప్రభుత్వ నిబంధన ప్రకారం ఎవరితోనైనా ఒక అగ్రిమెంట్ ఉంటే మనము స్లాట్ బుక్ చేసుకోవచ్చును. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు కూడా ఇదే చట్టం వర్తిస్తుంది. ప్రస్తుతం పిజిసిఐల్ నుంచి పవర్‌ను రెండు వేల మెగా వాట్లకు స్లాట్‌ను కొన్నాము. గౌరవసభ్యులందరకి ఒక్క విషయము చెబుతాను. ఈ మధ్య నాకు పవర్ ఫైనాన్స్ కార్పోరేషన్ అధ్యక్షులు శర్మ గారు చెక్ ఇవ్వడానికి వచ్చారు. వారు ఏమన్నారంటే మేము చాలా పెద్ద లోన్ ఏ రాష్ట్రానికి ఇవ్వలేదు. మీకే మొదట 25వేల కోట్లు ఇస్తున్నాము. అందులో ఒక 16వేల కోట్ల చెక్‌ను ముఖ్యమంత్రి గారి చేతికి ఇస్తానని చెప్పి వారు చెక్ ఇచ్చారు. ఆ సందర్భంలో నేను వారిని శర్మగారు, మీరు దేశమంతా పవర్ సంస్థలకు ఫైనాన్స్ చేస్తారు కదా, దేశంలో కరెంట్ పరిస్థితి ఎలా ఉందని అడిగాను. భారతదేశం యొక్క స్థాపిత విద్యుత్‌శక్తి సామర్థ్యం ఎంత ఉంది అని అడగాను అందుకు వారు దేశంలో రెండున్నర మెగావాట్ల స్థాపిత విద్యుత్‌శక్తి ఉందని చెప్పారు. కానీ దేశం వాడుతున్నది మాత్రం కేవలం లక్షా యాభైవేల మెగా వాట్లు. ఈ విషయాన్నీ చత్తీస్‌ఘడ్ పవర్ సప్లై వాళ్లు కూడా చెప్పారు. చత్తీస్‌ఘడ్‌లో వాళ్లు వాడుతున్నది ఇతర రాష్ట్రాలకు అమ్ముతున్నది కాకుండా ఇంకా ఇరవై వేల మెగా వాట్ల విద్యుత్‌ను కంపెనీ స్థాపించింది. ప్రొడక్షన్ అయిపోయినా కూడా కొనేవాళ్లు లేక మూసివేశారు. పవర్ సెక్టార్‌లో ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, తమిళనాడు మొదలగు రాష్ట్రాలు క్రైసిస్‌లో ఉన్నాయి. అక్కడ పది గంటలు కోతలు విధిస్తూన్నారే కానీ కొనడం లేదు. ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉన్న సంస్థలు ఉండి కూడా ప్రొడక్షన్ చేయడం లేదు. మనకు ఎంత కావాలంటే అంత పవర్‌ను చత్తీస్‌ఘడ్ నుంచి కొనుక్కునే అవకాశం ఉంది. కరెంట్ సమస్య పోగొట్టాలని కొన్ని నెలల్లోనే స్లాట్ కొందామని నిర్ణయించుకొన్నాము.

12.50 మ. అధ్యక్షా, గత ముప్పై సంవత్సరాలుగా నేను కూడా శాసన సభలో డైరెక్టుగానో, ఇన్‌డైరెక్టుగానో ఉన్నాను. పెద్దలు జానారెడ్డి గారు, జీవన్ రెడ్డి గారు కూడా ఉన్నారు. సభ్యులు సభలోకి ఎండిపోయిన వరి కంకులు పట్టుకునివచ్చుడు, ఎండిపోయిన మక్కకంకులు పట్టుకొనొచ్చుడు, కరెంటు కోతల వల్ల ఎండిపోయిన పంటలు పట్టుకునొచ్చుడు లాంటి సంఘటనలు లేకుండా ఏ ఒక్క శాసన సభ సమావేశమైనా జరిగేదా? అలాంటిది మొట్టమొదటి సారిగా కరెంటు సమస్యలు లేకుండా ఈ సభ జరుగుతోంది. It is a fact. నేను మొన్న చైనాకు పెళ్లినప్పుడు, ప్రతి బిజినెస్ మీటింగ్‌లోనూ చెప్పాను. దాదాపు గత సంవత్సర కాలంగా ఈ రాష్ట్రంలోని పరిశ్రమలకు 24x7 గంటల పాటు విద్యుత్‌ని సరఫరా చేస్తున్నావము. పారిశ్రామికవేత్తలంతా సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వారిలో ఈ ప్రభుత్వంపై విశ్వాసం కలుగుతోంది. రైతులకు ఎన్ని గంటల పాటు విద్యుత్‌ని ఇస్తామని చెప్పామో, అన్ని గంటల పాటు ఇస్తున్నాము.

అధ్యక్షా, ఇవాళ తెలంగాణాలో ట్రాన్స్‌ఫార్మర్లు రిపేరు చేసే సెంటర్లు మూతపడ్డాయి. కరెంటు మోటార్లు రిపేరు చేసే సంస్థలు మూతపడ్డాయి. పవర్ సప్లై మాత్రమే కాదు, క్వాలిటీ పవర్ సప్లై చేస్తున్నాము. It is on record. ఇవాళ రైతుల మోటార్లు కాలడం లేదు. ట్రాన్స్‌ఫార్మర్లు కాలడం లేదు. Yes, I can say that. ముప్పై ఏళ్లు ఈ సభలో నేను కూడా ఉన్నాను. ముప్పై సంవత్సరాలు కరెంటు కోతలతో, పరిశ్రమల మూతతో, బిల్లుల మోతతో, బషీర్‌బాగ్‌లో తుపాకుల మోతతో జరిగిన అన్ని సీన్లు కూడా చూశాము. కానీ, ఈ రోజు వస్తదనుకున్న కాడికి ఏడు గంటలో, ఆరు గంటలో ఖచ్చితంగా క్వాలిటీ పవర్ వస్తోంది. రైతు ఇవాళ సంతృప్తిగా ఉన్నాడు. కరెంటు సప్లై విషయంలో రాష్ట్ర ప్రజలకు భయం తీరిపోయింది.

ఇదే సందర్భంలో నేను తెలంగాణా రైతాంగానికి ఇంకొకహామీ కూడా ఇస్తున్నాను. రాష్ట్ర సంక్షేమాన్ని, రాష్ట్ర అభివృద్ధిని, రైతుల సంక్షేమాన్ని కాంక్షించి 100 శాతం మేం మాట ఇచ్చి ఉన్నాం. 2018 ముగిసేనాటికి, చెప్పిన మాట మీద నిలబడి వచ్చే మార్చి నుండి .. almost from the month of April.. రైతులు రాత్రిపూట పొలాల దగ్గరకు పోయే పని లేకుండా, ఉదయం పూటనే 9 గంటలకు కరెంటు సప్లై చేసి తీరుతాం. 100% we ensure that. 2018 నాటికి త్రీ ఫేజ్ పవర్ 24 గంటల పాటు రైతాంగానికి సప్లై చేస్తామని నేను రైతు సోదరులకు మనవి చేస్తున్నాను. దయచేసి, ఆత్మహత్యలు చేసుకోకండి. మీకోసం మేమంతా పని చేస్తున్నాము. కృషి చేస్తూనే ఉన్నాము. ఇవాళ తెలంగాణా తెచ్చుకున్నది మీ చావులు చూడ్డానికి కాదు. మేమొక కార్యక్రమం మొదలు పెట్టినం. అది మీరిచ్చిన ఆశీర్వచనంతోనే, మీరు

ప్రభుత్వానికిచ్చిన అధికారంతోనే. పనులు జరుగుతున్నాయి. 25 వేల మెగావాట్ల విద్యుత్‌ని అందుబాటులోకి తీసుకురావడానికి కావాల్సిన పనులు సాకారమయ్యాయి. 40 వేల కోట్ల రూపాయల లోను మంజూరైంది. అందులో 6 వేల కోట్ల రూపాయల వరకు మన ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి ఖర్చుపెడుతోంది. 24 వేల కోట్ల రూపాయలతో 8x200 = 1600 మెగావాట్ల పవర్ ప్రొడక్షన్ పనులు ఎన్టీపీసీ ఆధ్వర్యంలో రామగుండంలో ప్రారంభమయ్యాయి. నల్గొండ జిల్లా దామెరచర్లలో గానీ, మణుగూరు దగ్గర 4x270 పనులు టేకప్ చేశాము. పర్యావరణ అనుమతులు లభించాయి. కావాల్సిన మేరకు డబ్బులున్నాయి. మొత్తం రూ.91,500 కోట్ల మేర పెట్టుబడులు ప్రాజెక్టు హైపోథీకేషన్ క్రింద రాష్ట్రప్రభుత్వం ఇంత షార్టెస్ట్ పీరియడ్‌లో సమకూర్చుకోగలిగింది. డెఫినెట్‌గా మీ కలలు నెరవేరతాయి. కాబట్టి, దయచేసి రైతులెవ్వరూ ఆత్మహత్యలు చేసుకోకండి. ఈ కరెంటు బాధలు, కరెంటు కోతలు తెలంగాణాలో ఉండవని మనందరి తరఫున రైతులకు హామీ ఇస్తున్నాను. ఈ రోజున క్వాలిటీ పవర్ సప్లై చేసే పరిస్థితి ఉంది. బంగారు తెలంగాణాని సంతరించుకునే పని మేం సాధించాము. ఈ 16 నెలల్లో మీరేం చేశారనంటే, ఇదిగో ఇది చేశాం అని చెబుతున్నాను.

అధ్యక్షా, ఇందాకే నేను ప్రస్తావించాను. మన తెలంగాణా ప్రాంతంలో కాకతీయ రాజులది అతి గొప్ప రాజవంశం. వారు త్రవ్వించిన చెరువులు సమైక్య పాలనలో మొత్తం సర్వనాశనం అయిపోయాయి. పూడికలు వచ్చేసి, తంబేళాలు పళ్లాలైపోయినయి. అనేక ట్యాంకులు వదిలేయబడ్డాయి. కొన్ని చెరువులైతే ఇక్కడ చెరువు ఉండెనా, లేదా అన్నట్లు అయిపోయినాయి. ఇవన్నీ పోగా మిగిలిన వాటిని పునరుద్ధరించుకుందామని చెప్పి ఆ కాకతీయ రెడ్డి రాజుల పేరే ఉండాలని చెప్పి, "మిషన్ కాకతీయ" అని పేరుపెట్టి, ఇప్పటికే గుర్తించినటువంటి 46,500 చెరువుల్లో, ప్రతి ఏటా 900 చెరువుల పునరుద్ధరణ చేపట్టాలని అనుకున్నాము. బహుశా 6000 చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టి చాలా వరకు జరిగాయి. ఎక్కడైతే పూర్తిగా చెరువు పనులు జరిగాయో అక్కడ చెరువులన్నీ నిండాయి. వరంగల్ తూర్పు ప్రాంతంలో చెరువులు ఎలా నిండాయో చెప్పేందుకు పరకాల ఎమ్మెల్యే, ధర్మారెడ్డి గారు నా దగ్గరకొచ్చి నేను చాలా ఆనందంగా ఉన్నానన్నారు. ఎందుకు మీరు ఆనందంగా ఉన్నారంటే – మిషన్ కాకతీయ కార్యక్రమం క్రింద మీరు తవ్విన చెరువులు బ్రహ్మాండంగా నిండాయి సార్. I am very happy అని చెప్పాడు.

శ్రీ ఇ. దయాకర్ రావు: మీ పార్టీలోకి వచ్చిన తరువాతనే........

శ్రీ కె. చంద్రశేఖర రావు: మా పార్టీలోకి వచ్చాడు కాబట్టే చెరువులు నిండాయి.

మిస్టర్ స్పీకర్: ప్లీజ్.. ప్లీజ్..

శ్రీ కె. చంద్రశేఖర రావు: నిజంగానే మా పార్టీతో రాసుకున్నందుకే ఆయన బాగుపడ్డడు. మా పార్టీలోకి వచ్చారా, లేదా అన్నది తరువాత విషయం గానీ, చేయిద్దాం. దయాకర్ అంత తొందరెందుకు? అంత అసహనమెందుకు? నిన్న నువ్వు మాట్లాడుతుంటే మధ్యలో నేను ఇంటరప్ట్ చేయలేదు. ఒక్క మాట మాట్లాడినానే! మీకు వినే సంస్కారం లేకపోతే ఎట్లనే? సొంతం విను. చాలా మందికి అయిపోయినాదిప్పుడు. నేను జర్ర షురూ చేస్తి. జరిగిందే చెబుతున్నాను. ఒక్క మాట తప్పు చెబుతున్నానా? అధ్యక్షా, జరిగింది జరిగినట్టే చెబుతున్నాను. ఒక్కమాట అబద్ధం చెప్పడం లేదు. నేను మాట్లాడేది ప్రజలు వింటలేరా? బోగస్ మాటలు మాట్లాడితే వాళ్లు నాకు కర్రు కాల్చి వాతపెట్టరా! లైవ్ టెలికాస్ట్ పోతోంది. నేను ఒళ్లు దగ్గర పెట్టుకునే మాట్లాడుతున్నాను. అంత సోయి తప్పి మాట్లాడతానా?

అధ్యక్షా, వంద శాతం మిషన్ కాకతీయ క్రింద అద్భుతంగా పనులు జరిగాయి. విచిత్రమేమందంటే ఈ ట్రెండ్స్ చాలా విచిత్రం అనిపిస్తాయి. రాజకీయాల్లో ఇంత అసహనం ఉంటుందా? మిషన్ కాకతీయ కార్యక్రమాన్ని మేము అనౌన్స్ చేశాము. ఒకపక్క సర్వేలు జరుగుతున్నాయి. మంత్రులు, అధికారులు జిల్లాలు పట్టుకుని తిరుగుతున్నారు. టెండర్లు పిలిచే దశలో ఉన్నది. అలాంటి సమయంలో ఇది మిషన్ కాకతీయ కాదు– కమిషన్ కాకతీయ అని ఒకాయన అంటడు.

శ్రీ ఇ. దయాకర్ రావు: ఎవరన్నరు?

శ్రీ కె. చంద్రశేఖర రావు: అసలు స్టార్టే కాకపోయే కదా? వర్క్ స్టార్ట్ కాకముందే ఇంత అసహనమెందుకండీ? ఎట్లయితది అని ఒకాయన అన్నడు. అధ్యక్షా, ఊహించిన దానికంటే ఎక్కువ మంది రైతులు స్పందించారు. క్యూలు కట్టి, డిమాండ్ చేసి లక్షల ట్రిప్పుల ట్రాక్టర్లతో మట్టిని తీసుకుపోయి, వాళ్ల పొలాల్లో పోసుకున్నారు. At their own cost. నేను కూడా పోయాను. తమరు కూడా తమ నియోజకవర్గంలో వంద చెరువులు తిరిగారు. వంద ట్యాంకులు తిరిగారు. ఎండాకాలంలో తిరుగుతుంటే తమరికి ఆరోగ్యం కూడా చెడిపోయింది. నేను ఫ్యాక్ట్స్ చెబుతున్నానయ్యా బాబూ!

శ్రీ ఇ. దయాకర్ రావు: ఆయన గట్టిగనే ఉన్నడు.

శ్రీ కె. చంద్రశేఖర రావు: గట్టిగా లేకపోతే బక్కగుంటడా? ఆయన మన స్పీకర్ గారు. ఆయనెంత మోతుబరి ఉంటే మనమంత మోతుబరి. ఆయన మంచిగుండాలని మనం కోరుకోవాలె. ఎట్లయితదయ్యా నాకర్థం కాదు. మీరంతా సీనియర్లు..

(సభ్యుల హర్షధ్వానాలు)

అధ్యక్షా, నేను చెబితే ఒక తరీకా అనిపిస్తది. ఒకాయనకి ఈ దేశంలో మెగసేసె అవార్డు వచ్చింది. వాటర్ బాడీస్ పరిరక్షించాలని పోరాటాలు చేసి, అనేక రకాల కృషి చేసినటువంటి వ్యక్తి రాజేందర్ సింగ్ అనే ఆయనకు మెగసేసే అవార్డు " వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియా" అని బిరుదు కూడా ఉంది. ఆ మెగసెసే అవార్డీ అయిన రాజేందర్ సింగ్ గారికి మిషన్ కాకతీయ సమాచారం తెలిసి, తమరి జిల్లా అయిన వరంగల్ జిల్లాకు వచ్చి ఒక చెరువు కట్ట మీద ఆయన జన్మదినం జరుపుకున్నాడు. వరంగల్ జిల్లాలోని చెరువు కట్ట మీద నేను హ్యాపీగా నా జన్మదినం జరుపుకుంటున్నాను, ఈ రాష్ట్రప్రభుత్వం మంచి పని చేసిందన్నారు. అధ్యక్షా, ఎవ్వరితో మాట్లాడినా కూడా అందరూ ఈ కార్యక్రమాన్ని హర్షిస్తున్నారు.

మొన్ననే నేను చైనాకు వెళ్లినప్పుడు, బ్రిక్స్ బ్యాంక్ ఛైర్మన్ కామత్ గారిని కలిశాను. ఇఎన్‌డిపి, వరల్డ్ బ్యాంక్, మొన్న లేటెస్ట్‌గా బ్రిక్స్ బ్యాంక్ ఛైర్మన్ గారు కూడా This retention of water bodies scheme is a long lasting scheme.. దీర్ఘకాలిక ప్రయోజనాలను ప్రజలకు సమకూరుస్తుంది, this is the best way of harvesting the rain water అని వాళ్లంతా కితాబిచ్చారు. మేము కూడా భాగస్వాములవ్వడానికి సిద్ధంగా ఉన్నామని చెబుతున్నారు. ఈ విధంగా బయట అంతర్జాతీయ స్థాయి సంస్థలు, వాటర్ మ్యాన్ ఆఫ్ ఇండియాలు సైతం మా ప్రయత్నాన్ని గుర్తిస్తున్నారు గానీ, మన రాష్ట్రంలో ఏందో మనకొకటి పట్టుకుంది.

అధ్యక్షా, మేము అప్పులు మాఫీ చేస్తామని ఎన్నికల మ్యానిఫెస్టోలో చెప్పాము. ఒక లక్ష రూపాయల వరకు రుణాలు మాఫీ చేస్తామని చెప్పాము. We are committed to do that. డెఫినెట్‌గా అప్పులు మాఫీ చేస్తాము. రూ.8,300 పైచిలుకు కోట్లు ఇప్పటికే రిలీజ్ చేశాము. ఇంకొక మాట కూడా చెబుతున్నాను. 36 లక్షల మంది రైతుల రుణ ఖాతాలకు సంబంధించిన వ్యవస్థ ఇది. ఇద్దిరికో, ముగ్గురికో, నలుగురికో కాదు. దాదాపు 22 వేల హ్యాబిటేషన్లలో, 8,700 గ్రామ పంచాయతీల్లో, కొన్ని మున్సిపల్ ఏరియాస్‌లో రైతులు ఉన్న దగ్గర మొత్తం రాష్ట్రంలో ఉన్న 36 లక్షల మంది రైతులకు సంబంధించిన వ్యవహారం ఇది. అధ్యక్షా, వ్యవసాయ శాఖ మంత్రిగా ఇంత పెద్ద స్కీముని ఇంప్లిమెంట్ చేస్తున్నప్పుడు, కొన్ని చిన్న, చిన్న సమస్యలు అక్కడక్కడా వస్తాయి.

**1.00 మ.** ఇంత పెద్ద స్కీమ్‌ను ఇంప్లిమెంట్ చేసేటప్పుడు చిన్న సమస్యలు అక్కడక్కడా వస్తుంటాయి. ప్రభుత్వం ఒక పథకాన్ని తీసుకొచ్చినప్పుడు, ఎంఎల్ఏలు, స్థానిక నాయకులు ఇంప్లిమెంట్ చేయించుకోవాలి. చాలా మంది ఎంఎల్ఏలు ఇప్పటికే చేయించుకున్నారు. వ్యవసాయ శాఖామంత్రి గారు లెటర్స్ రాసి, ఎంఆర్ఓ సర్టిఫికేట్, లోన్ వేయివర్‌కి సంబంధించి బ్యాంకర్స్ ఇచ్చిన సర్టిఫికేట్లు తెప్పించారు. ఈ సంవత్సరం ఇప్పటికే వ్యవసాయ శాఖామంత్రి గారు 24 లక్షల మంది రైతులకు సర్టిఫికేట్లు తెప్పించారు. మిగిలిన వారి విషయం కూడా ప్రాసెస్‌లో ఉంది. బ్యాంకులకు కొన్ని మొండి ఖాతాలుంటాయి. గవర్నమెంట్ ప్రకటన చేసినప్పుడు, వాళ్ల అకౌంట్స్ క్లీన్ చేసుకోవాలని, వాళ్లు కొన్ని చిన్న తప్పులకు పాల్పడతారు. అది నా దృష్టికి వచ్చింది. నేను ఫైనాన్స్ సెక్రటరీని పిలిచి బ్యాంకర్లు ఈ విధంగా బిహేవ్ చేస్తున్నారు, కరెక్ట్‌గా ఉండాలి, ఇప్పుడు మొత్తం కంప్యూటరైజేషనే కదా, ఏటీఎంలున్నాయి, ఆన్‌లైన్ ఉంది కాబట్టి దయచేసి మీరు వెళ్లి, మొత్తం ఎన్ని ఖాతాలు ఉన్నాయో పూర్తి వివరాలు తీసుకొని దానిని సెటర్రైట్ చేయండి అని చెప్పాను. అది ఆల్మోస్ట్ సెటిల్ అయ్యింది. చిన్న సమస్యలు ఎక్కడైనా ఉంటే దయచేసి వ్యవసాయ శాఖామంత్రి గారి దృష్టికి తీసుకురావాలని నేను సభ్యులను స్వయంగా రిక్వెస్ట్ చేస్తున్నాను. వ్యవసాయ శాఖా మంత్రి గారు కూడా రైతే, వారికి కన్సర్న్ ఉంది. వారు ఇమ్మీడియేట్‌గా అధికారులకు చెప్పి సార్టవుట్ చేయిస్తారని చెప్పాము. స్కీమ్ ఇంప్లిమెంట్ అవ్వడం లేదన్నట్లుగా కొంత మంది సభ్యులు మాట్లాడారు. ఇప్పటికే 24 లక్షల మంది రైతులకు, ఎంఆర్ఓల సంతకంతో లెటర్లు అదే విధంగా బ్యాంకర్లు, your loan is waived of అని సంతకం పెట్టిచ్చిన సర్టిఫికేట్లు వ్యవసాయ శాఖాధికారుల దగ్గర ఉన్నాయి. ఆ విషయమై డిపార్ట్‌మెంట్ అధికారులు, వ్యవసాయ శాఖామంత్రి గారు ఎస్యూర్ చేస్తున్నారు. ఎక్కడైనా లోపాలుంటే చెప్పండి, డెఫినెట్‌గా వాటిని సరిదిద్దాలి. రైతులకు లాభం జరిగేటట్లు చెయ్యాలి. అధ్యక్షా, ఇంకా రెండు విడతలున్నాయి. ప్రపంచంలో ఎవరూ ఆ విధంగా చెయ్యలేరు, కష్టం అవుతుంది. జీవనరెడ్డి గారు, జానారెడ్డి గారు, కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి గారు, గీతారెడ్డి గారు, చిన్నారెడ్డి గారు, ఉత్తమ్‌కుమార్ రెడ్డి గారు, డి.కె. అరుణ గారు మంత్రులుగా పనిచేశారు. కాంగ్రెస్ పార్టీలో అపార అనుభవం ఉన్నవారున్నారు. గవర్నమెంట్ ఏ విధంగా నడుస్తుందో జానారెడ్డి గారికి తెలియనిది కాదు. సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చే గ్రాంట్, సెంట్రల్ గవర్నమెంట్ నుండి వచ్చే మన ట్యాక్స్

షేర్, రాష్ట్రప్రభుత్వం నుండి వచ్చే ట్యాక్స్ షేర్, రాష్ట్రప్రభుత్వానికి వచ్చే నాన్ ట్యాక్స్ రెవెన్యూ ఏ నెలకానెల వస్తే ఆ నెల ఖర్చుకు సరిపడా నిర్వహణ జరుగుతుంది. నువ్వు ఎనిమిది వేల కోట్ల రూపాయలు ఒకేసారి అక్కడ పెట్టు అంటే ఇదేమి లాజిక్, ధర్మముందా? నేను నిన్ననే మంత్రి గారి ద్వారా సభలో చెప్పించాను. నేను ప్రయత్నం చేస్తాను అని ఆ అంశం రెయిజ్ చేసిన సభ్యులకు చెబుతున్నాను. బడ్జెట్‌లో చెప్పిన దాంట్లో మూడు, నాలుగు ఐటమ్స్ ఉన్నాయి. ఎట్లా ప్రయత్నం చేస్తానో చెబుతాను. ఎందుకంటే, I want to be on record. తీవ్రమైన ప్రయత్నం చేస్తాను. ఆషామాషీగా చెయ్యము. తెలంగాణ రాష్ట్రానికి రావలసిన వాణిజ్య పన్నుల ఆదాయం అంటే వాణిజ్య శాఖ నుండి రావలసిన ట్యాక్స్ బకాయిలు రూ. 4500 కోట్లు. నేను డిపార్ట్‌మెంట్ అధికారులను, మినిస్టర్‌గారిని కూర్చోబెట్టి రెవ్యూ చేశాను. మనకు రూ. 300 కోట్లు వచ్చింది, ఇంకా రూ. 4200 కోట్లు రావాలి అని చెప్పాను. అడ్వొకేట్ జనరల్ గారికి చెప్పాను. అవసరమైతే సుప్రీంకోర్టు లాయర్‌ని తెచ్చి పెట్టైనా సరే, రెండు ట్రిబ్యునల్స్‌ను పెట్టైనా సరై, ఎక్స్‌పిడీషియస్‌గా ఆ లిటిగేషన్ నుండి బయటపడాలని చెప్పాను, ఆ డబ్బు రాబట్టే ప్రయత్నం చేస్తాము. 14th Finance Commission of India, మనకు, గుజరాత్ రాష్ట్రాలకు వెసులుబాటునిచ్చింది. కేంద్రప్రభుత్వం, ఎఫ్ఆర్‌బిఎం రుణపరిమితి భారతదేశంలోని అన్ని రాష్ట్రాలకు మూడు శాతాన్నిచ్చారు. భారతదేశంలో ఎలిజిబుల్ స్టేట్స్ రెండున్నాయి, అవి గుజరాత్ మరియు తెలంగాణ రాష్ట్రాలు. వాళ్ల లెక్క ప్రకారం, 3.5 శాతం ఇవ్వాలన్నారు. అడిషనల్‌గా 0.5 శాతం మనకు రావాలి, అది వస్తే దాదాపు రూ. 2800 కోట్లు అంటే సుమారు మూడు వేల కోట్ల రూపాయలు మనకు వస్తాయి. ఆ ఫెసిలిటీ మనకుంది. ఆ విషయమై నేను ఢిల్లీ వెళ్లి స్వయంగా ఆర్థిక శాఖామంత్రి గారితో, ప్రధాన మంత్రి గారితో మాట్లాడాను. ఆర్థిక మంత్రి గారు, మీకు ఎలిజిబిలిటీ ఉంది, తప్పకుండా, నేను సానుభూతితో పరిశీలిస్తానని చెప్పారు. మధ్యప్రదేశ్‌లో నీతి ఆయోగ్ సబ్ కమిటీ సమావేశం జరిగినప్పుడు, నేను భోపాల్ వెళ్లి చెప్పాను. సబ్‌కమిటీ రిపోర్ట్‌లో పెట్టమని చెప్పాను. సబ్‌కమిటీ కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి రికమండ్ చేసింది. తప్పకుండా ఆ డబ్బు కూడా వస్తుందని నేను ఆశిస్తున్నాను. మన బీజేపి మిత్రులు లక్ష్మణ్ గారు కూడా పర్స్యూ చేస్తానని ఆశిస్తున్నాను. అవొక మూడు వేల కోట్ల రూపాయలు వస్తాయి. మొత్తం ఏడు వేల కోట్ల రూపాయలవుతుంది. అదే విధంగా మేము 58,59 జీఓలను తీసుకొచ్చాము. మనం ఈ హౌస్‌లో కూడా చర్చించబోతున్నాము. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలలో లక్ష మందికి మనం పట్టాలు ఇచ్చాము. జీఓ 59 క్రింద వెయ్యి కోట్ల రూపాయలు రాబోయే అయిదు నెలల్లో అంటే, ఈ ఆర్థిక సంవత్సరంలోనే వచ్చే అవకాశం ఉంది. అదే విధంగా కొన్ని భూములను అమ్మడం ద్వారా మనకు డబ్బు వస్తుంది. ఆ విషయమై కూడా చర్చ పెట్టాలి, ప్రభుత్వం ఏమేమి చేసిందో అన్ని వివరాలు బయటకు రావాలి. ప్రభుత్వం రక్షించలేని విలువైన భూములుంటే వాటిని అమ్మే ప్రయత్నం చేస్తామని బడ్జెట్‌లోనే పొందుపరిచాము. ఆ ప్రక్రియను కూడా మన ప్రభుత్వాధికారులు చేపడుతున్నారు. తొలివిడతగా, కొద్ది రోజులలో బిడ్స్ పిలిచే అవకాశం ఉందని నాకు సమాచారం ఉంది. ఆ విధంగా రెండు, మూడు వేల కోట్ల రూపాయలు వచ్చే అవకాశం ఉంది. నిన్న గౌరవ సభ్యులు సభలో చెప్పిన తరువాత, నేను కూడా కన్సర్న్‌తో, యస్, చేయగలిగితే ఎందుకు చేయకూడదని అని ఫ్ సెక్రటరీ గారిని, ఫైనాన్స్ సెక్రటరీ గారిని పిలిచి మాట్లాడాను. మనం విమర్శను సద్విమర్శగా తీసుకుందాము అని అన్నాను. If this can provide some relief to the farmer, I will be the happiest person అని మీరు సీరియస్‌గా ప్రయత్నం చేయండని చెప్పాను. Now, they are looking at it. మేము సానుభూతితో ఉన్నాము. మనం శాసనసభకు లెక్క ఇవ్వాలి, తప్పించుకోడానికి అవకాశం లేదు. ఎఫ్ఆర్‌బిఎం అడిషినాలిటీ సఫలీకృతం అయినా, భూముల అమ్మకం ద్వారా డబ్బు వచ్చినా, జీఓ నెం. 59 కి సంబంధించి డబ్బు వచ్చేలా సిన్సియర్ ఎఫర్ట్స్ పెడతాము. I am not going that. తప్పకుండా అన్నీ చేస్తాము. మినిస్టర్లుగా పనిచేసిన వారికి అన్నీ తెలుసు. గవర్నమెంట్ దగ్గర సూట్‌కేసుల్లో డబ్బు ఉండదు. ఎకనామిక్ ఎఫైర్స్ గురించి జానారెడ్డి గారికి బాగా తెలుసు. ప్రతి నెల, ప్రతి క్వార్టర్‌లో డబ్బులు వస్తుంటాయి, పోతుంటాయి. ప్రభుత్వ ఖజానాలో వేస్ అండ్ మీన్స్ కోసం కొంత డబ్బు ఉంటుంది, నిలువ ఉండదు. మనం ambitious plans పెట్టుకున్నాము కాబట్టి నిలువ ఉండదు. దేశంలోని 29 రాష్ట్రాలలో కూడా ఆ విధంగా జరగదు. సెంట్రల్ గవర్నమెంట్ పరిస్థితి కూడా అంతే. సిన్సియర్ ఎఫర్ట్ చేస్తామని మనవి చేస్తున్నాను. రవీంద్ర కుమార్ గారు మాట్లాడుతూ, నేను ఎంఎల్ఏగా స్వయంగా బ్యాంకుకు వెళ్తే నాకే దిక్కులేదు అన్నారు. ఆ విషయంలో నాకు కూడా బాధ అనిపించింది. నల్గొండ జిల్లా కలెక్టర్ గారికి ఫోన్ చేసి వివరాలను పంపమని చెప్పాను. వారికి ఏ బ్యాంకులో ఖాతా ఉంది, ఏం జరిగిందనే వివరాలు పంపమన్నాను. ఇక్కడొక చిన్న విషయం ఉంది. ఇంట్రస్ట్, అసలు మొత్తం కలిపి లక్ష రూపాయల వరకూ రుణమాఫీ చేస్తామని చెప్పాము. రుణమాఫీ చేసే సీలింగ్ ఏమిటంటే..... ప్రభుత్వం తీసుకున్నటువంటి నిర్ణయం, మేనిఫెస్టోలో కూడా చెప్పింది ఏమిటంటే లక్ష రూపాయల వరకూ రుణాన్ని మాఫీ చేస్తామని చెప్పాము.

1.10 ప. అక్కడక్కడ కొంత కన్ఫ్యూజన్ క్రియేట్ అయింది. ఒకాయన లక్ష రూపాయల రుణం తీసుకున్నాడు. ఆ లక్ష రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుంది. దానికైన వడ్డీ ఆరువేల రూపాయలను అతను చెల్లించాలి. మేం చెప్పింది కూడా అదే. That is the spirit of the scheme. వారి అనుభవం ఎలా ఉందో నాకు తెలియదు. మొత్తం అప్పు వడ్డీతో కలిపి రూ.70వేలు, రూ.80వేలు, రూ.90వేలు లేదా రూ.99వేలున్నా మొత్తం ప్రభుత్వమే భరిస్తుంది. అలాగే ఏమైనా చిన్నచిన్న లోపాలుంటే నూరుశాతం వ్యవసాయశాఖమంత్రిగారి దృష్టికి తీసుకురండి. అవసరమైతే బ్యాంకర్లతో మాట్లాడతాం, ఇంకా అవసరమైతే రాష్ట్రస్థాయి బ్యాంకర్ల సమావేశంలో మాట్లాడతాం, సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేస్తున్నాం. ఇంకా కొన్ని చర్యలు తీసుకొంటున్నాం. మన రాష్ట్రంలో మూడు లక్షలకు పైగా ట్రాక్టర్లున్నా అందులో లక్షా ఎనిమిదివేల వ్యవసాయ ట్రాక్టర్లున్నాయి. లక్షా ఎనిమిదివేల ట్రాక్టర్ల యజమానులు రవాణాశాఖకు సుమారు రూ.70కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉంది. ఆ బకాయిలను మొత్తం రద్దుచేస్తూ వ్యవసాయం కోసం వాడే ట్రాక్టర్లకు పన్ను లేకుండా చేశాం. తెరాస ప్రభుత్వం వచ్చిన తర్వాతనే వ్యవసాయం కోసం వాడే ట్రాక్టర్లకు రవాణా పన్ను రద్దుచేశాం. ఇది వాస్తవం, పూర్తిగా అమలవుతోంది.

(బిజెపి సభ్యులు శ్రీ జి.కిషన్‌రెడ్డి అవకాశం కోరసాగారు)

కిషన్‌రెడ్డిగారూ, మీరు నోట్ చేసుకొని తరవాత అడగండి. తప్పకుండా మీకు సమాధానం చెబుతాను. గతంలో సమైక్యాంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉన్నప్పటినుంచి బకాయిలున్నాయి. హార్టీకల్చర్‌లో రూ.65కోట్లకు పైచిలుకు, అగ్రికల్చర్‌లో రూ.400కోట్ల పైచిలుకు మొత్తం కలిపి సుమారు రూ.600కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా గత అయిదు సంవత్సరాలుగా ఉన్న బకాయిలను మేం అధికారంలోకి వచ్చాక చెల్లించాం. తెరాస ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇన్‌పుడ్ సబ్సిడీ బకాయిలన్నింటినీ చెల్లించాం. జీవన్‌రెడ్డిగారు జగిత్యాలలో ఇవ్వలేదని చెబుతున్నారు కానీ ఇది వాస్తవం. ప్రభుత్వం ఉత్తర్వులు విడుదల చేసింది కాబట్టి దాని మీద చర్చకు ఆస్కారం లేదు.

గతంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు కూడా పరిహారం అందించడానికి కన్సిడర్ చేయాలని జీవన్‌రెడ్డిగారు కోరుతున్నారు. గత ప్రభుత్వ హయాంలోనే రైతులు ఆత్మహత్య చేసుకుంటే ఎలా చేయాలి, ఏమి చేయాలని నియమించిన కమిటీ ఒకటి ఉంది. ఆ మెకానిజాన్ని మేం పెట్టలేదు. నల్గొండ, మెదక్ జిల్లాలలో కూడా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. మేమేమీ కొత్త మెకానిజాన్ని పెట్టలేదు. ఆ విధానం ప్రకారం ఆత్మహత్య చేసుకున్న 239 మంది రైతులకు పరిహారం అందించాం. Yes, we have paid and we have the records. జిల్లాల వారీగా ఎక్కడ ఎవరెవరికి చెల్లించామో ఆ రైతుల పేర్లు, గ్రామం వివరాలు సభ్యులు కావాలంటే పంపిస్తాను. మేం రైతులకోసం చాలా చేశాం, కానీ మేమేమీ చేయలేదన్నట్లు కొంతమంది సభ్యులు చెబుతున్నారు. గతంలో రైతులు విత్తనాల కోసం, ఎరువుల కోసం కొట్టుకున్నారు. విత్తన షాపుల దగ్గర, ఎరువుల షాపుల దగ్గర రైతులు ఎనిమిది, తొమ్మిది గంటలు వేచి ఉండి అన్నం తినడానికి, నీరు తాగడానికి చెప్పులను క్యూలో పెట్టివెళ్లారు. రైతులపై లాఠీఛార్జీలు చేసిన విషయం మనం గతంలో చూశాం. పేపర్లలో అలాంటి ఫోటోలు కూడా వచ్చినవి.

(శ్రీ ఎర్రబెల్లి దయాకర్‌రావు నుంచి అంతరాయం)

అధ్యక్షా, ఈ విధంగా రన్నింగ్ కామెంటరీ చేయడం సంస్కారం కాదు. అది మీ సంస్కారం. ప్రపంచమంతా చూస్తుంది.

మిస్టర్ స్పీకర్ః సైలెన్స్ ప్లీజ్.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, మీరు తెలుగుదేశం పార్టీ శాసనసభాపక్ష నాయకులుగా ఉండి సభా నాయకుడు లేచి మాట్లాడుతుంటే మీరు ఈ విధంగా రన్నింగ్ కామెంటరీ చేయడం మంచిది కాదు. మీరేమైనా నా దృష్టికి తీసుకురావాలంటే క్లారిఫికేషన్స్ సమయంలో చెప్పవచ్చు. ఇంత సీరియస్ సమస్య మీద మాట్లాడుతుంటే మీరు జోక్‌లాగా చేస్తున్నారు.

మిస్టర్ స్పీకర్ః దయాకరరావుగారూ, సైలెన్స్ ప్లీజ్.

శ్రీ కె. చంద్రశేఖర్ రావుః (శ్రీ ఎర్రబెల్లి దయాకరరావునుంచి ఉద్దేశించి) మీరు మాట్లాడుతుంటే నేనేమైనా డిస్టర్బ్ చేశానా? అధ్యక్షా, నేను స్వయంగా సమీక్షించి అలా ఎందుకు జరుగుతుంది, విత్తనాలను, ఎరువులను సరఫరా చేయలేని దుస్థితిలో ఎందుకు ప్రభుత్వముందని, అధికారులను ఏమయ్యా మీ సమస్యలేమిటి, గోడౌన్లు లేవా, స్టాక్ చేయలేరా, ప్రతి సంవత్సరం ఇలా ఎందుకు జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కూడా సమావేశానికి పిలిచి సమీక్షించాను. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రిగారితో, వ్యవసాయశాఖ కార్యదర్శిగారితో నేనే స్వయంగా మాట్లాడాను. వ్యవసాయశాఖ కాని, మార్కెటింగ్ శాఖ కానీ బఫర్ స్టాక్ పెట్టడంలో గత ప్రభుత్వాలు సరిగా పనిచేయలేదు, మంచి విధానాలు రూపొందించకుండా తప్పు చేశాయి. కాబట్టి దేశంలో ఎక్కడా డిమాండ్ లేనపుడు ఏప్రిల్, మే నెలలోనే ఎరువులు, విత్తనాలు సేకరించి నిల్వ చేయమని, అదనంగా బఫర్ స్టాక్ పెట్టుకోమని ఆదేశించాను.

(శ్రీ ఎర్రబెల్లి దయాకరరావు నుంచి అంతరాయం)

This is not the way. అధ్యక్షా, నేను చేప్పే విషయాలను బయట ప్రజలు వింటున్నారు. ఎలా పడితే అలా చెప్పడానికి నాకు వీలుండదు. ఈ సంవత్సరం ఎక్కడా ఎవరికీ ఇబ్బంది లేకుండా విత్తనాలు, ఎరువులు సరఫరా చేశాం .

(అధికారపక్ష సభ్యుల చప్పట్లు)

It is a fact, which is on record. మేం చర్యలు తీసుకొని బఫర్ స్టాక్ ఎక్కువ పెట్టాం. రబీ పంటకోసం లక్షా యాభైవేల మెట్రిక్ టన్నుల యూరియా బఫర్ స్టాక్ సిద్ధంగా ఉంచాం. విత్తనాలు, ఎరువుల కొరత రానీయవద్దని మేం స్టాక్ చేశాం. 58 ఏళ్ల సమైక్య రాష్ట్రంలో తెలంగాణ మొత్తంలో ప్రజాపంపిణీ వ్యవస్థలో వచ్చే బియ్యం గానీ, ఎరువులు గానీ, రైతులు పండించిన ధాన్యం నిల్వ చేసుకోవడానికి గానీ, రైతుభద్రత పథకం కింద మార్కెట్ యార్డులలో నిల్వ చేసుకోవడానికి గానీ ఉన్న గోడౌన్ల సంఖ్య 176. నిల్వ సామర్థ్యం నాలుగు లక్షల టన్నులు. రైతుల కోసం గతంలో ఎంత ఆలోచించారో, ఏమి చేశారో, ఎంత గొప్ప గొప్ప మేధావులున్నారో ఈ ఒక్క విషయం చూస్తే అర్థమవుతుంది. గోడౌన్లను టాప్ ప్రయారిటీగా గుర్తించి నాబార్డు నుంచి రూ.1000కోట్లు రుణం తీసుకొని తెలంగాణ రాష్ట్రంలో 176కు అదనంగా 330 గోదాములలో అదనంగా 17లక్షల టన్నులు నిల్వ చేసుకోవడానికి గోదాముల నిర్మాణం శరవేగంగా జరుగుతోంది.

(అధికారపక్ష సభ్యుల చప్పట్లు)

ఆ విషయం సభ్యులందరికీ తెలుసు. రెవెన్యూ డివిజన్‌లో కాకుండా రైతులు ధాన్యం నిల్వచేసుకోవడానికి, ఎరువులు నిల్వ చేసుకోవడానికి ప్రతి మండల కేంద్రంలో గోదాములు నిర్మించమని ఆదేశించాను. ఇవన్నీ ఎవరికోసం కడుతున్నాం? రైతులకోసం కాదా? ఏజెన్సీ ప్రాంతాలైన ఆరేడు మండలాలలో మాత్రం స్థల సేకరణ ఇబ్బందిగా ఉంది కాబట్టి గోదాములు నిర్మించడంలేదు. ఆ విషయంలో జిల్లా కలెక్టర్లకు కూడా గట్టిగా చెప్పాను. వాటిని కూడా నిర్మించడానికి చర్యలు వేగవంతం చేస్తున్నాం. రాష్ట్రంలోని పదిలోపు మండలాలు తప్ప తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి మండల కేంద్రంలో వచ్చే మార్చినాటికి గోడౌన్ల నిర్మాణం పూర్తవుతుంది.

(అధికారపక్ష సభ్యుల చప్పట్లు)

అధ్యక్షా, రైతులు తమ పంటలకు మార్కెట్‌యార్డులలో గిట్టుబాటు లభించకపోతే రైతుబంధు పథకం కింద అక్కడున్న గోదాములో నిల్వ చేసుకుంటే పంట విలువలో 75 శాతం రుణం గరిష్టంగా రెండు లక్షల రూపాయలవరకు మార్కెట్ కమిటీలు ఇచ్చే ఏర్పాటు చేశాం. మంచి ధర వచ్చిన తరువాత ఆ రైతు వచ్చి గౌరవంగా అమ్ముకొని ఆ రుణం చెల్లించి వెళ్లవచ్చు. ఈ సదుపాయం ఇంతకు ముందు లేదు. దీనిని తాత్కాలిక చర్య కింద తీసుకున్నాం, ఇది వాస్తవం.

1.20 మ. అన్నింటిలో జరిగిందో లేదో అనే సమాచారం నాకు తెలవదు. మార్కెట్ యార్డుల్లో రైతులకు మధ్యాహ్నం పూట భోజనం పెట్టే పథకం కొన్ని మార్కెట్ యార్డుల్లో ప్రారంభమైంది. మార్కెట్ కమిటీల దగ్గర ఉన్న నిధులతో యార్డులకు వచ్చే రైతులకు శుభ్రమైన ఆహారాన్ని పెట్టాలనే ఆలోచనతో ఈ పథకాన్ని ప్రారంభించడం జరిగింది. త్వరలోనే ఈ పథకాన్ని అన్ని మార్కెట్ యార్డులకు విస్తరించే ప్రయత్నం చేస్తాము.

( ట్రెజరీ బెంచీల నుంచి చప్పట్లు )

తెలంగాణలో ఉన్న పరిస్థితుల దృష్ట్యా మైక్రో ఇరిగేషన్‌కు గతంలో చాలా తక్కువగా సబ్సిడీ ఇవ్వడం జరిగింది. ఈ రెండు సంవత్సరాల్లో డ్రిప్ ఇరిగేషన్ కోసం దళిత, గిరిజన రైతులకు వంద శాతం సబ్సిడీ ఇస్తున్నాం. వాళ్లు ఒక రూపాయి కూడా కట్టాల్సిన పని లేదు. బీసిలకు 90శాతం సబ్సిడీ, ఓసి అంటే సాధారణ రైతులకు 80శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతోంది. గతంలో ఈ పథకంలో ఒక హెక్టారుకే సీలింగ్ ఉండగా దానిని 5 హెక్టారులకు చేయడం జరిగింది. మన దగ్గర దాదాపుగా 70-80 శాతం చిన్న సన్నకారు రైతులు ఉన్నందున దళిత, గిరిజన రైతులకు వంద శాతం సబ్సిడీ, బీసిలకు 90శాతం సబ్సిడీ, ఓసీల్లో కూడా చిన్న సన్నకారు రైతులైతే వాళ్లకు కూడా 90శాతం సబ్సిడీని ఇస్తున్నాము. మిగిలిన పెద్ద రైతులకు కూడా మైక్రో ఇరిగేషన్‌ను ప్రమోట్ చేయాలని, ప్రొడక్టివిటిని పెంచాలని, పంటల దిగుబడి పెంచాలనే ఉద్దేశంతో సబ్సిడీలను ఇస్తున్నాము.

అంతకు ముందు ఉన్న 58 సంవత్సరాల ఆంధ్రప్రదేశ్‌లో ఒక హెక్టారుకే సబ్సిడీ ఇస్తే ఈ రోజు 5 హెక్టార్లకు సబ్సిడీ ఇస్తున్నాము. ఈ రోజు ఈవిధంగా గ్రౌండ్‌పై ఇంప్లిమెంట్ అవుతున్నది. This is the experience of the farmers. సిసిఐ పత్తి కొనుగోళ్లగురించి మిత్రులు మాట్లాడటం జరిగింది. 2009-14 వరకు దాదాపుగా 5 సంవత్సరాల కాలంలో ఒక కోటి ముప్పై ఎనిమిది లక్షల క్వింటాళ్ల పత్తిని సిసిఐ తెలంగాణలో కొనుగోలు చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో ఒకే ఒక సంవత్సర కాలంలో తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ శాఖ తీసుకున్న చర్యల వల్ల, వ్యవసాయ శాఖ మంత్రి గారు కేంద్ర మంత్రి గారితో మాట్లాడి చేసుకున్న సమన్వయం, కృషివల్ల గతంలో

75 సిసిఐ కేంద్రాలుండగా ఒక్క తెలంగాణలోనే 84 సిసిఐ కేంద్రాలు ఏర్పాటు చేయించి ఒకే ఒక్క సంవత్సరంలో కోటి ఎనభై లక్షల క్వింటాళ్ల పత్తిని సిసిఐ సేకరించడం జరిగింది.

పండిన పంటలో 91% CCI ప్రొక్యూర్ చేసింది. భారతదేశంలోనే అత్యధికంగా సిసిఐ ద్వారా పత్తిని ప్రొక్యూర్ చేసిన రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమే. ఈ రికార్డులు సిసిఐ దగ్గర కూడా ఉంటాయి. వీటిని ఎలా పడితే అలా చెప్పడానికి వీలు లేదు. Cotton Corporation of India ప్రభుత్వ రంగ సంస్థ. వాళ్ల దగ్గర కూడా ఈ లెక్క ఉండదా? గత ఐదు సంవత్సరాల్లో ఒక కోటి 38 లక్షల ప్రొక్యూర్‌మెంట్ ఉండగా మీరు ఒకే ఒక సంవత్సరంలోనే ఇంత పెద్దఎత్తున ఒక కోటి ఎనభై లక్షల క్వింటాళ్ల పత్తిని ప్రొక్యూర్ చేయించుకున్నారని, సిసిఐ వాళ్లు మన ప్రభుత్వాన్ని అభినందించి పోవడం జరిగింది. ఇంకా ఏర్పాట్లు చేయలేదు, పట్టించుకోలేదనే వక్రభాష్యాలు చెబితే దానిని సభ్యుల విజ్ఞతకే వదిలేస్తాను. కేంద్ర ప్రభుత్వం వద్ద కూడా ఈ రికార్డులు ఉంటాయి. మొక్కజొన్నకు కూడా ఎమ్.ఎస్.పి వచ్చే విధంగా ఏర్పాటు చేశాము. క్వింటాల్ మొక్కజొన్నకు రూ. 1350 చెల్లించి మక్కలను కొనుగోలు చేయడం జరిగింది. తడిసిపోవడం, ఇతరత్ర కొన్ని ఇబ్బందుల వల్ల కొంత inferior crop ఉన్నప్పటికి, కూడా దానిని కూడా ఏ1 గ్రేడ్‌కు ఇచ్చే ధరను ఇచ్చి మక్కలను కొనుగోలు చేయడం జరిగింది. ఆ విధంగా రైతులకు కొంత మేలు చేసే ప్రయత్నం చేశాము.

నిజామాబాద్ జిల్లాలోని ఎర్ర జొన్న రైతులకు గత ప్రభుత్వం 11 కోట్ల రూపాయలు బకాయిలు ఉండగా వాటిని సాంక్షన్ చేసి ఇంప్లిమెంట్ కూడా చేశాము. ఆ రైతులందరు ఇప్పుడు సంతోషంగా ఉన్నారు. ఇంత స్వల్ప కాలంలో ఈ చర్యలు తీసుకోవడంతోబాటుగా దీర్ఘకాలిక రైతు సమస్యలను పరిష్కరించడానికి ఏమీ చేయాలనే మథనం చేయడం జరిగింది. ఊరుకోలేదు.

రైతుల సమస్యలకు మించిన పెద్ద సమస్య ఏమి ఉండదు. భారతదేశంలో విస్తీర్ణం పెరిగింది. కానీ, ప్రొడక్టివిటి పెరగలేదు. గత ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోకపోవడమే దీనికి గల కారణం. గత ప్రభుత్వాలు సరిగా కాన్సన్‌ట్రేట్ చేయలేదు. యూనివర్సిటీలో ఉన్న రిసెర్చ్ మొత్తం కూడా క్లోజ్ అయింది. యూనివర్సిటికి ఉండే సిబ్బంది కూడా లేరు. Best countries అంటే ఇజ్రాయేల్ తో పోల్చితే మన దేశం ఉత్పాదకతలో 1/3గా ఉన్నది. ప్రపంచంలోని టాప్ కంట్రీస్‌తో పోల్చితే ప్రొడక్టివిటిలో ఇండియా 1/3 ఉన్నది. ఓవర్‌ఆల్‌గా చూస్తే భారతదేశం ఏవరేజ్‌గా బిలో 50% శాతంగా ఉన్నాము. ఒక్క తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కాక మొత్తం భారతదేశం యొక్క statistics high productivity ఉన్న కంట్రీస్‌తో పోల్చితే ఇండియా ఉత్పాదకత 1/3గా ఉన్నది. ప్రపంచ ఏవరేజ్ గా చూస్తే 50శాతమే ఉన్నాను. గతంలో మూడువందల కోట్లుగా ఉన్న ప్రపంచ జనాభ ప్రస్తుతం 700 కోట్లు దాటింది. మనుషులు పెరుగుతారు. కానీ భూమి పెరగదు. కావున, ఉన్న భూమిలోనే ఉత్పాదకత పెరగాలి. అది అవసరం. రైతుల దిగుబడి పెరగాలి. నిజాం షుగర్ ఫ్యాక్టరీ గురించి నిన్న సభ్యులు జీవన్ రెడ్డి గారు మాట్లాడటం జరిగింది. పోచారం శ్రీనివాస రెడ్డిగారిని, ఆ ఫ్యాక్టరీ కింద ఉన్న మూడు ప్రాంతాల్లోని 400 మంది రైతులను మహారాష్ట్రకు పంపించడం జరిగింది. మన చెరుకు రైతులు, అక్కడ విజయవంతంగా చెరుకు పంట పండించిన రైతులతో ఇంట్రాక్ట్ అవగా మన రైతుకు వింత అనుభవం ఎదురుకావడం జరిగింది. ఆ అనుభవాన్ని వచ్చిన తరువాత ఆ రైతులే నాకు చెప్పడం జరిగింది. ఇక్కడి రైతులు అక్కడికి వెళ్లి ఆ రైతులను మీరు ఏ విత్తనం పెడ్తారు, మీలాగా మేము కూడా అభివృ ద్ధి చెందలాని వచ్చామని వారితో మాట్లాడటం జరిగింది.

1.30 మ. మీరు చెరకు పంట పండిస్తారా అని మహారాష్ట్ర రైతులు అడిగినప్పుడు, అవును కొన్ని ప్రాంతాల్లో పండిస్తామని చెప్పినప్పుడు, ఎంత పండిస్తున్నారు అని వారు అడిగినప్పుడు, 30-35 టన్నులు పండిస్తున్నాము. బాగా పండిస్తున్నాము 40 టన్నులు అని మన రైతులు చెప్పారు. వెంటనే మహారాష్ట్ర రైతులు పంట ఎందుకు పండిస్తున్నారు మీ కాలం వృధా చేసుకోడానికా కూలి పనులు చేసుకుంటే ఆ డబ్బులు రావా అని అడిగినప్పుడు మన రైతులు కొంత అవమానానికి కూడా గురయ్యారు. మేము రైతులమని వస్తే మమ్మల్ని కూలి వాళ్లమని అంటున్నారు అన్నప్పుడు

మహారాష్ట్రలో ప్రభుత్వం ఇచ్చిన ప్రోత్సాహం మరియు చెరకు రైతుల సొసైటీ పటిష్టంగా నిర్వహించుకున్న విధానం వలన ఒక ఎకరానికి 100 టన్నుల వరకు చెరకు పండుతుంది. అంతే కాకుండా ఎకరానికి 130, 140 టన్నులు కూడా పండిస్తారు. ఎకరానికి 100 టన్నుల కన్న తక్కువ పండించిన రైతు మూడవ తరగతి రైతు క్రిందకి వస్తారు. కొత్త వంగడాలు, పరిశోధనలు ఎప్పటికప్పుడు సొసైటీల వారీగా అప్‌డేట్ చేసుకుని ఒక ఎకరంలో 100 టన్నులకు పైగా వారు పండిస్తుంటే మనమేమో 35 టన్నులు మాత్రమే పండిస్తున్నాము. మరి ఏ విధంగా గిట్టుబాటు అవుతుంది. ప్రభుత్వ ప్రోత్సాహం

ఉండదు, ఉన్న షుగర్ ఫ్యాక్టరీని కూడా అమ్మేశాము. మా ప్రభుత్వం వచ్చిన తరువాత 15 నెలల్లో పరిశోధనలు చేసి ఇంత అర్జెంట్‌గా మాయ మశ్చింద్ర చేసి 300 టన్నులు పండించగలమా, ఇది సాధ్యమేనా? 50 సంవత్సరాల పెద్దమనిషి వచ్చి 15 సంవత్సరాల పిల్లవాణ్ణి అన్నీ చేయమంటున్నారు. అయితే తప్పకుండా చేయాల్సిందే, వారు కూడా అడగాల్సిందే. కాని, దానికి సమయం సందర్భం, ప్రారంభం, ప్రయత్నం, సహకారం, స్కేల్ ఆఫ్ యాక్షన్ తప్పకుండా రైతుల కోసం కావాలి. నేను మొట్ట మొదట చెప్పింది వట్టిగా చెప్పలేదు. ఇన్ని కారణాల సమాహారంగా మన రైతు ఇబ్బందులు పడుతున్నాడు. ఈ విషయమై అందరం బాధ పడాల్సిందే. ఈ దుస్థితి నుండి రైతును ఏ విధంగా బయట పడేయాలి, వ్యూహం ఏమిటి? ఒకటి, ఖచ్చితంగా వ్యవసాయంలో తీవ్రాతి తీవ్రమైన పరిశోధనలు పెంచడం. ఈ విషయమై మేము చర్యలు తీసుకున్నాము. ఈ మధ్యనే వ్యవసాయ శాఖకు 1500 పోస్టులను మంజూరు చేశాము. ప్రతి 5వేల ఎకరాలకు ఒక అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ అధికారి ఉండే విధంగా ఆదేశాలు జారీ చేశాము. ఈ విషయమై రిక్రూట్‌మెంట్ జరుగుతోంది. మండల కేంద్రాల్లో ఉన్న ఎఓలకు సంబంధించి నిన్న ఓ మిత్రులు మాట్లాడుతూ వ్యవసాయ శాఖాధికారులు కనపడుటలేదని అన్నారు. ఔను ఇది నిజమే. వాళ్లు కనిపించే పరిస్థితి లేకుండా పోయింది. ఒక వైపు 5000 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రెండవది సబ్సిడీ మీద ఇచ్చే కిట్లు, విత్తనాలు పంచే వరకే సరిపోతోంది. Extension is dead. ఎప్పటి నుండి ఈ నెగ్లిజెన్స్ ఉంది, ఎన్ని దశాబ్దాలుగా జరుగుతోంది, వచ్చిన Deteriorated condition దేని పుణ్యమని వచ్చింది, ఈ సందర్భం ఎక్కడి నుండి ఉత్పన్నమైంది? యూనివర్సిటి ఖాళీ, డిపార్ట్‌మెంట్ ఖాళీ, ఎక్స్‌టెన్షన్ వర్క్ లేదు, రీసెర్చ్ లేదు, కొత్త వంగడాలు రావు, డిపార్ట్‌మెంట్‌లో ఒక్క ఆగ్రానమిస్ట్ కూడా లేరు. మరి ఏ విధంగా ఉత్పత్తులు జరుగుతాయి. గాలిలో వస్తాయా. ఈ విషయమై మేము కొంత మందిని ఇజ్రాయిల్ పంపించడమా లేక ఇజ్రాయిల్ నుండే ప్రొఫెసర్లను పిలిపించి ఇక్కడే అగ్రికల్చర్ యూనివర్సిటీలో ట్రెయినింగ్ ఇప్పించడమా అని యూనివర్సిటీ శాస్త్రజ్ఞులను రిక్వెస్ట్ చేశాము. వారు షెడ్యూల్ రూపకల్పన చేస్తామని అన్నారు. ఎక్కడికక్కడ రైతులకు సలహాలు, సూచనలు ఇవ్వడానికి మండల ఏఓలుగా ఉన్న 438 మంది అగ్రికల్చర్ అధికారులను ఆగ్రానమిస్టులుగా తయారు చేయబోతున్నాము. ప్రతి 5వేల ఎకరాలకు ఒక ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ ఉండడంతోబాటు, ప్రతి మండలంలో ఉన్న అగ్రికల్చర్ ఆఫీసర్‌ను ఆగ్రానమిస్ట్‌గా తయారు చేస్తున్నాము. రైతులు లోన్లు తీసుకునేందుకు ఇబ్బందులు ఉన్నాయి. లోన్ తీసుకునే ప్రతిసారి పైన నకలు తీసుకోవాలి. అది కొంత ఇబ్బందిగా ఉంటుంది. నిన్న చాలా మంది సభ్యులు చెప్పిన తరువాత సమావేశంలో నిర్ణయం తీసుకున్నాము. అది రాబోయే రెండు నెలల తరువాత మొత్తం అంతా అనుసంధానం చేసి రైతు ప్రతి సారి ఎమ్ఆర్ఓ ఆఫీసుకు వెళ్లి పాస్ పుస్తకాలు తీసుకునే ఖర్మ లేకుండా ఈ-పాస్ బుక్ తీసుకునే విధంగా ఏర్పాటు చేయబోతున్నాము. రైతులకు ఇంకొక దుస్థితి కూడా ఉంది. ఈ విషయమై నేను గతంలో మంత్రిగా ఉన్నప్పుడు క్యాబినెట్‌లో పోరాటం చేశాను. కానీ అప్పుడు జరగ లేదు. అది వేరే విషయం. ముఖ్యంగా దళిత రైతులు, గిరిజన రైతులు, బలహీన వర్గాల రైతులు ఉండే ఊళ్లకు పోయినప్పుడు, ఏమయ్యా భూమి ఎంత ఉంది అని వారిని అడిగినప్పుడు ఎకరంన్నర ఉంది సార్ అంటారు. ఎక్కడ ఉందయ్యా అంటే మూడు దిక్కుల ఉంటుంది. ఇనామ్ దోయాలో రెండు దోయలుంటాయి, సర్కార్ వారు ఇచ్చింది ఒక పాలెడంత ఉంటుంది, ఇంటెనక ఒక పాలెడు పెరడు ఉంటుంది, మరొక 5గుంటలు ఎక్కడో ఉంటుంది. ఈ విధంగా మూడు లేక నాలుగు వేర్వేరు ప్రదేశాల్లో ఉంటుంది. ఉన్న ఎకరంన్నరలో మూడు లేక నాలుగు కమతాలుగా ఉంటే రైతు ఎక్కడ వ్యవసాయం చేయాలి. ఈ విషయమై నిన్న జరిగిన చర్చే కాదు. నేను రెవెన్యూ శాఖతో రెండు మూడు నెలల క్రితమే రివ్యూ జరిగినప్పుడల్లా ఉప ముఖ్యమంత్రి గారిని, ఛీఫ్ సెక్రెటరీ గారిని, రెవెన్యూ ముఖ్య కార్యదర్శిని నేను కోరిన ప్రకారం వారు కార్యక్రమానికి సంబంధించి అంతా తయారు చేశారు. ఒకటి తెలంగాణలో భూములు కొనడం అమ్మిన వాళ్లు మోసం చేయరు అనే ఒక విశ్వాసం దీనిని తెలంగాణలో సాదా బైనామా అంటారు. తెల్ల కాగితం మీద వ్రాసుకుని భూమి కొంటారు. ఈ సాదా బైనామాలు జెన్యూన్ ఉన్న వారికి రిజిస్ట్రేషన్ ఫీజు మినహాయించి వారందరికి ఆర్ఓఆర్ చేసి ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా రిజిస్ట్రేషన్ చేసేందుకు ప్రకటన ఇవ్వబోతున్నాము. రెండవది కమతాల ఏకీకరణ తెలంగాణ భాషలో చెప్పాలంటే దీనిని రద్దు బదులు అంటారు. జీవన్ రెడ్డి గారికి నాకు ప్రక్కప్రక్కనే ఒక అర ఎకరం ఉండొచ్చు. దానిని ఇక్కడ నేను రద్దు చేసుకోవడం, అక్కడం జీవన్ రెడ్డి గారు రద్దు చేసుకోవడం చేయడం వలన వారిది ఒక ఎకరం అవుదుంది. నాకు కూడా ఒక ఎకరం అవుతుంది. ఈ విధంగా కమతం పెరిగే ఆస్కారం ఉంటుంది. ఈ కమతాల ఏకీకరణకు రద్దు బదులు చేసుకోడానికి కూడా చిన్న రైతు పెద్ద రైతు అనకుండా అందరికీ వెసులుబాటు ఉండాలి కాబట్టి, దానికి కూడా రిజిస్ట్రేషన్ ఫీజు మాఫీ చేస్తూ అవకాశం ఇస్తున్నాము. ఈ విధంగా ఎంతో కొంత రైతుకు మేలు చేసే ఆస్కారం ఉంటుంది. కమతం విస్తీర్ణం పెరిగితే

ఆర్థికంగా ఉపయోగపడే ఆస్కారం ఉంటుంది. కాబట్టి, వంద శాతం అమలు చేస్తాము. ఈ విధంగా రెండు కార్యక్రమాలు చేయబోతున్నాను. ఇంతకు ముందే చెప్పినట్లు రైతు రాత్రి పూట పొలానికి పోతే పాములు, తేళ్లు కరిచే అవస్థలు తప్పాలని మార్చ్ మాసం తరువాత నుండి 9 గంటల పాటు విద్యుత్ సరఫరా ఖచ్చితంగా చేస్తాము.

మని లెండింగ్ యాక్ట్ గురించి మిత్రులు మంచి సలహా చెప్పారు. ఇంతకు ముందు మనకు మని లెండింగ్ యాక్ట్ ఉండేది. కానీ అది ఇప్పుడు లాప్స్ అయింది. అది సన్ షైన్ యాక్ట్ లాగా పెట్టారు. ఖచ్చితంగా తమరి అనుమతితో ఇదే సెషన్‌లో మని లెండర్ యాక్ట్ బిల్ పాస్ చేస్తాము.

కరువు మండలాల ప్రకటనకు సంబంధించి పెద్దమహా సభకు వచ్చినట్లుగా ఉంటుంది. రెండు విషయాలు మాత్రం చాలా బాధాకరంగా ఉన్నాయి. ఒకటి పంటల బీమా. ఇది దేశంలో ఒక పెద్ద జోక్. రెండవది కరువు మండలాల ప్రకటన. నిన్న జీవన్ రెడ్డి గారు, ఇంకా మిత్రులు చాలా మంది చెప్పారు. నూటికి నూరు శాతం నేను వారి మాటలను అనుసరిస్తాను. ఎందుకంటే ఇది నిజము కాబట్టి. ఈ కరువు మండలాల కథ ఎలా ఉంటుందంటే నా పొలంలోనే జూన్ మొదటి వారంలో ఆరు, ఏడు రోజులు భయంకరమైన వర్షాలు కురిసాయి. విత్తనం పెట్టగలుగుతామా, లేదా అని భయపడేంత వర్షాలు పడ్డాయి. విత్తనం నేను పెట్టాను, అన్ని గ్రామాల్లో ఆయా ప్రాంత రైతులూ పెట్టారు. తరువాత 23, 24 రోజులు ఒక్క చుక్క వర్షం లేదు. వర్షం లేకపోగా వేడి ఎక్కువగా ఉంది. విత్తనం మొలకెత్తలేదు, మొలకెత్తిన విత్తనం మాడిపోయింది. నేను ప్రాతినిధ్యం వహించిన నియోజక మండలం గజ్వేల్. మొత్తం మెదక్ జిల్లాలో రెండే మండలాలకు ఎక్కువ వర్షపాతం ఉంది. ఒకటి ఉప సభా పతి గారిది రామాయం పేట, రెండవది నాది గజ్వేల్. దాని అర్థమేమంటే పంటలేమో పోయాయి. వర్షపాత సమాచారం ఎక్కువ చూపిస్తుంది.

1.40 మ. అధ్యక్షా, 25 రోజుల తరువాత పడ్డ వర్షాల్ని పెద్ద వర్షం క్రింద లెక్కకడితే, వేసిన పంట పోతుంది. ఈ విషయానికి ఇంకేమి చెబుతాము. పంటల బీమా కానీ, డేటా తీసే పద్ధతులు కానీ పూర్తిగా అన్ సైన్టిఫిక్‌గా ఉన్నాయి. గ్రౌండ్ రియాలిటీకి ఏ మాత్రము పొంతన లేకుండా ఉన్నది. క్రైటీరియా ఈజ్ బెటర్. అది కొత్తకేంద్ర ప్రభుత్వం పెట్టినటువంటిది కాదు, గతంలో నుంచి ఈ పద్ధతి ఉంది. ఈ విధానాన్ని మార్చాలని పంటల బీమాను గ్రామ యూనిట్‌గా, రైతు యూనిట్‌గా చేయాలని శాసన సభలో తీర్మానం చేశాము. నిన్న దయాకర్ రావు గారు, లక్ష్మణ్ గారు మాట్లాడుతూ, తీర్మానం పెట్టండి, మేము కొట్లాట చేస్తామన్నారు. ఇప్పుడు వారిని ఈ విషయమై కేంద్రంపై కొట్లాడమని నేను కోరుతున్నాను. వీరి వెంట మిగిలిన శాసన సభ్యులందరూ వెళతారు. అన్ని పార్టీలు కలసి వెళ్లి కేంద్రాన్ని కలవాలి. రైతుల బాదే మన బాధ. రెజొల్యూషన్‌ను చేసి ఆల్‌రెడీ కేంద్రానికి పంపాము. కేంద్ర వ్యవసాయ మంత్రి గారు రెజొల్యూషన్ గురించి ఆలోచిస్తామన్నారు. రెజొల్యూషన్‌పై కృషి చేస్తే మనకు మనదేశానికి లాభము వచ్చే ఆస్కారం ఉంది. కనుక ఆ కృషిని అందరు కలసి చేద్దాము. నియోజకవర్గాల్ని రెఫర్ చేద్దాము. డెఫినెట్‌గా మార్పు రావాలని నేను కోరుకుంటున్నాను. నిన్న మేము లెక్కలు చూస్తే, ఈ సంవత్సరం దాదాపు 170 నుంచి 200 మండలాలు కరవు మండలాలుగా ఉన్నట్లు తెలిసింది. వీటిలో క్రాప్ కటింగ్ ఎక్స్‌పర్మెంట్ చేయాలంటారు. క్రాప్ కటింగ్ ఎక్స్‌పర్మెంట్ అంటే మొక్కను ఒకసారి, పంటను ఒకసారి, ప్రతి పంటైతే జనవరి నెలలో చేయాలి. ఈ ఎక్స్‌పర్మెంట్స్ ఎప్పుడు సబ్మిట్ చేయాలి. మూడు సంవత్సరాల లెక్కలు చూడాలంటారు. కరువు మండలాలను ప్రకటించాలంటే ఖచ్చితంగా మైనస్ 9శాతం రైన్ ఫాల్ ఉండాలి. నల్గొండ జిల్లా విషయం చాలా విచిత్రంగా ఉంటుంది. నల్గొండ జిల్లాలో యాభై శాతం పంటలు పోయాయి. రేగడి నేలల్లో అక్కడక్కడా మొక్కలు బతికాయి. ఆగష్టు, సెప్టెంబరు వరకు రెండుసార్లు వర్షాలు పడ్డాయి. కొన్ని చెరువులకు నీళ్లు వచ్చాయి. వర్షం పడ్డ దాని ప్రకారం లెక్క చూస్తే ప్లస్ 6శాతం ఉంది. నల్గొండ జిల్లా ఇప్పుడు కరువు జిల్లాకి ఫిట్ కాదు. కాదంటే కోమటి రెడ్డి వెంకట రెడ్డి గారు గొడవ చేస్తారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నిబంధనలు అలా ఉన్నాయి. కరువు జిల్లా అయినా కూడా ఎందుకు పంపలేదని కొంత మంది మిత్రులు తెలియకుండా అడుగుతున్నారు. కేంద్ర ప్రభుత్వం విధించిన గైడ్‌లైన్స్‌లో, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమైనా only after September 30th పంపమని, Standing instructions by the Government of India that we cannot send it before. ఈ మధ్య కేంద్రం వారు సెక్రటరీ గారికి టైమ్ టు టైమ్ రికార్డ్ చేసిన రైన్ ఫాల్ ప్రిలిమినరీ రిపోర్ట్స్‌ను పంపాలని అడిగారు. మెథడాలజి, రెవెన్యూ డిపార్ట్‌మెంట్స్ వారు పంపుతూ ఉంటారు. కేంద్రం వారు ఉత్తరం వ్రాశారు మరియు ్ఫ్ సెక్రటరీ గారితో మాట్లాడారు. మీ వద్ద తక్కువ వర్షపాతం నమోదవుతున్నట్లు వాతావరణ శాఖ నుంచి, మీ ప్రభుత్వం తరఫు నుంచి కూడా రిపోర్ట్స్ వస్తున్నాయి, ఎన్ని రిపోర్ట్స్ ఉంటే అన్నీ పంపితే ఒక వెసులుబాటు ఇస్తామన్నారు. ఎన్.ఆర్.జి.ఎస్. క్రింద వంద రోజులు మాత్రమే ఉంది, దాన్ని ప్రస్తుతం మరో యాభై రోజులకు పెంచుతామని

ఇండికేషన్ చేయమని చెప్పారు. జిల్లాల వారిగా చూస్తే ఖమ్మం, ఆదిలాబాద్, జనగామ రెవెన్యూ డివిజన్ మినహాయించి వరంగల్ జిల్లాల్లో ఎక్కువ వర్షపాతం ఉంది. ఈ జిల్లాలు కరువు జిల్లాల క్రిందకు రావు. అదిలాబాద్ జిల్లా అర్బన్ జిల్లా. ఈ జిల్లాకి పంటలకి సంబంధం లేదు. మిగిలిన ఆరు జిల్లాల గురించి పంపమని ఛీఫ్ సెక్రటరీ గారికి, రెవెన్యూ మంత్రి గారికి చెప్పాను. కేంద్రం అక్కడ మాత్రమే మనకు సహాయం చేస్తోంది. వీటికి కరువు నిబంధనలు పెట్టడం లేదు. తక్కువ వర్షపాతం ఉంటే చాలు పంపమన్నారు. మండలాలుగా పంపితే నల్గొండ జిల్లాల్లో కొన్ని పంపే ఆస్కారం ఉంది. ఈ జిల్లా, ఆ జిల్లా అని కాకుండా కొన్ని జిల్లాలను పంపితే కరువు జిల్లాలుగా ఇచ్చే అవకాశం ఉంది. నిన్న అధికారులతో సమావేశం పెట్టినప్పుడు వారు ఇచ్చిన సలహా ప్రకారం ఖచ్చితంగా మండలాల వారిగా పంపడమే మంచి పనని, అలాగే పంపాలనుకున్నాము. వీటన్నిటినీ ఇమిడియట్‌గా పంపుతాము. కేంద్రం ఇచ్చే సహకారంతో ఎన్.ఆర్.జి.ఎస్. ఇచ్చే సహకారంతో 150 రోజులు అయ్యే అవకాశం ఉంది. దేశంలోనే పెద్ద జోకు ఏమంటే, మనం కరువు మండలాలను పంపుతాము, కేంద్ర బృందం వచ్చేలోపు పుణ్యకాలం వెళ్లిపోతుంది. పెద్ద వర్షం పడితే మొత్తం పంటలన్నీ పచ్చగా కనిపిస్తాయి. వారు వచ్చే లోపు పరిస్థితులన్నీ మారిపోయి ఉంటాయి. కరువు అంటారు కానీ పంటలు ఇంత బాగా పండాయిగా అంటారు. మనమేమి చెప్పే పరిస్థితులుండవు. ఇంకా కొన్ని ధర్మ సంకటనలున్నాయి. గడిచిన సంవత్సరం పరిస్థితి ఏమంటే కొంత డెఫిసిట్ రైన్ ఫాల్ కొన్ని మండలాల్లో ఉంది. మనకు కొంత నష్టం జరిగింది. కానీ గ్రాస్ ప్రొడక్షన్ చూసుకుంటే ఎక్కువగా ఉంది. మాములు సీజన్ కంటే కూడా మార్కెట్‌లో ఎక్కువ విలువ వచ్చింది. ఇవన్నీ బహిరంగంగా చెప్పేవి కావు. మన రైతులకు లాభం జరగాలని తపనతో మన అధికారులు కానీ, మంత్రి గారు కానీ ఎంత సహాయం రాబట్టాలో వివరించి చెప్పి తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు. మన రైతులకు కొంత లాభం జరగాలనే తపనతో మన అధికారులు, మంత్రి గారు కానీ గరిష్టంగా ఎంత సహాయం రాబట్టుకోవాలో స్ట్రాటిజిక్‌గా వ్యవహరించి తెచ్చే ప్రయత్నం చేస్తారు. ఏర్పాట్లమైన చేస్తుంది. మనము కూడా చేస్తాము. అది రొటీన్ ఫీచరే. కానీ, మిత్రులు నిన్న చెప్పినట్లుగా ఈ సంవత్సరం దాదాపు ఇంచుమించు 200 మండలాలు కరువుదాటి కిందకు వచ్చే అవకాశం ఉంది. అప్పుడు కేంద్రం కూడా కొంత సహాయం చేస్తుంది. మనం కూడా వారికి ఇన్‌పుట్ సబ్సిడి ఇవ్వాల్సి ఉంది. వాటి కోసం దాదాపు రూ.1000-1500 కోట్లు అవసరమవుతాయని చెప్పడం జరిగింది. వాళ్లకు తప్పకుండా ఇచ్చి వాళ్లను నిలబెట్టుకుందాం. ఇవన్నీ చేస్తామని నేను మనవి చేస్తున్నాను. కొందరు మిత్రులు నిన్న కౌలు రైతుల గురించి చెప్పడం జరిగింది. ఇందులో రెండు రకాలుగా ఉంది. సభ్యులకు కూడా ఈ విషయాలపై క్లారిటి వస్తే మంచిగా ఉంటుందని చెబుతున్నాను. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలోని Telangana Tenancy Act is a very powerful Act. హైలీ పవర్ ఫుల్ యాక్ట్. మన దగ్గర జాగీరుదారులు, జమీందార్లు, భూస్వాములు ఎక్కువగా ఉండి వెట్టి చాకిరి చేయించుకున్న సందర్భాలు ఎక్కువగా ఉన్నాయి. కాబట్టి టెనెన్సీ యాక్ట్‌ను చాలా పవర్‌ఫుల్ గా పెట్టుకున్నాము. దీని ప్రకారం కౌలుకోసం భూమిని లీజుకు ఇస్తే కనీసం 5 సంవత్సరాల పాటుగా ఇవ్వాలి. ఆవిధంగా చాలా కఠినంగా ఉంది. సాధారణంగా రైతులు తమ భూమిని కౌలుకు ఇవ్వడానికి ఇష్టపడరు. కానీ ఎట్లా ఇస్తున్నారంటే ఒక్కొ క్రాప్‌కి ఇంత మొత్తం ఇవ్వాలని, సంవత్సరానికైతే ఇంత మొత్తం డబ్బులు ఇవ్వాలని చెప్పి నెట్ క్యాష్‌కు కౌలుకు ఇస్తున్నారు. అగ్రిమెంట్ లేకుండా సంవత్సర కాలానికి ఎకరానికి 10 వేల లేదా 20 వేల రూపాయల చొప్పున మాట్లాడుకొని, కొంత అడ్వాన్సు తీసుకొని కౌలుకు ఇస్తున్నారు. ఒకవేళ అగ్రిమెంట్ జరిగితే టెనెంట్ యాక్ట్ ప్రకారం మినిమమ్ 5 సంవత్సరాలపాటు లీజుకు ఇవ్వాలి. 6వ సంవత్సరం కూడా అగ్రిమెంట్ జరిగితే అతడికి భూమి మీద హక్కులు వస్తాయి. ఆ విధంగా స్ట్రాంగ్ యాక్ట్ ఉన్నది. రైతు కౌలుదారుడిని తీసేయడానికి హక్కు ఉండదు. ఈ టెనెన్సీ యాక్ట్ వల్ల సాధారణంగా రైతులు భూమిని కౌలుకు ఇవ్వరు. దీని వల్ల ఉత్పన్నమైన సమస్య ఏమిటంటే మన రాష్ట్రంలో ఎక్కడైతే బ్లాక్ కాటన్ సాయిల్స్ ఉన్నాయో, నిజామాబాద్ జిల్లాకు వెళ్తే ఆ ప్రాంతాల్లో బటాయికి ఇచ్చామని అంటారు. జిల్లాల్లో లోకల్ మాండలికం ప్రకారం రకరకాలుగా మాట్లాడుతారు. డబ్బులు తీసుకొని కౌలుకు ఇచ్చే పరిస్థితి ఉంది. మన పొరుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ నుంచి కూడా కొంత మంది వ్యక్తులు క్యాష్ మీద భూములను లీజ్‌కు తీసుకుంటారు. ఒకసంవత్సరం 10ఎకరాలను లీజ్‌కు తీసుకున్నాడు. అతడికి అప్పుడు లాభం రావడంతో అక్కడితో ఆగకుండా 20 ఎకరాలను, 30 ఎకరాలను లీజ్‌కు తీసుకుంటున్నాడు. ఒక సంవత్సరం దెబ్బ కొడితే పెద్ద ఎఫెక్ట్ అవుతుంది. ఆవిధంగా వాళ్లు ఆత్మహత్య చేసుకుంటున్నారు. అలాంటి వాళ్లను ఏవిధంగా ప్రొటెక్ట్ చేయాలనేది ఒక సమస్య. ఈ విధంగా కౌలు రైతుల సమస్య ఉంది. ఈ సమస్యపై మనం సమగ్రంగా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉంది. ఈ విధమైన సమస్యలు మనకు ఉన్నాయి. మనకు స్టేట్ సీడ్ యాక్ట్ ఉన్నది. సభ్యులు నిన్న

నకిలీ విత్తనాల గురించి కూడా ప్రస్తావన చేయడం జరిగింది. నకిలీ విత్తనాలను అమ్మే వారిపై ఖచ్చితంగా 100 శాతం కఠినమైన చర్యలు తీసుకుందాం. ఇప్పుడు నకిలి విత్తనాలు గతంలో ఉన్నంతగా లేవు. నకిలి విత్తనాల విషయంలో కఠినంగ వ్యవహరిస్తామని మనవి చేస్తున్నాను.

1.50 ప. అధ్యక్షా, ఒక మాట మనవి చేసి నేను ముగిస్తాను. నేను నిన్న సీడ్ కంపెనీ వాళ్లతో మాట్లాడాను. మనకు 364 సీడ్ కంపెనీలు, 438 వ్యవసాయ మండలాలు ఉన్నాయి. నేను నిన్న ఆ కంపెనీ వారిని కోరినదేమనగా ఒక్కొక్క కంపెనీ ఒక్కొక్క మండలాన్ని దత్తత తీసుకోండి. రైతులకు బైబ్యాక్ అగ్రిమెంట్ ఇవ్వండి. టెక్నాలజి నోహౌ మీ దగ్గర ఉన్నది. దానిని రైతులకు ఇవ్వండి. మీరే సీడ్ సప్లై చేయండి. మేము మొత్తం రైతులకు మేము సీడ్స్‌ను సప్లై చేస్తామని చెప్పగా వారు దానికి అంగీకరించారు. వారు ఏమన్నారంటే, సార్ ఇవాళ మేము 20 నుంచి 24 దేశాలకు సీడ్స్‌ను సప్లై చేస్తున్నాము. పొటెన్షియల్ ఉంది. 100 దేశాలకు కూడా మేము సప్లై చేయగల్గుతాము. ఎందుకంటే అంత క్వాలిటీ సీడ్ తెలంగాణలో పండుతుందని వారు చెప్పారు. దానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పాము. ఆ కార్యక్రమానికి తప్పకుండా శ్రీకారం చుడతాము.

(అధికార పార్టీ సభ్యులు సభలో హర్షధ్వానాలు చేశారు)

వచ్చే జనవరి కల్లా కనీసం సగం మండలాలను విత్తనకంపెనీలు దత్తత తీసుకునేట్లు, తెలంగాణ రైతులు సీడ్ ప్రొడక్షన్ మాత్రమే చేసేటట్లు చర్యలు తీసుకొని ఈ విషయంపై నేను కూడా వ్యక్తిగతంగా పరిశీలన చేస్తానని సభకు, సభ్యులకు రైతులకు హామీ ఇస్తున్నాను. గౌరవ ప్రతిపక్షనాయకులు ఇతర పక్షనాయకులు కూడా అక్టోబర్,5నాడు అగ్రికల్చర్ యూనివర్సిటీలో మధ్యాహ్నం 2.20 గంటలకు సమావేశం జరుగుతుంది. దానికి అందరం హాజరై ఆ కంపెనీల వారితో మాట్లాడుదాము.

సభ్యులు నిన్న విమర్శనాత్మకంగా మాట్లాడారు. అందులో కొన్ని సద్విమర్శలు కూడా ఉన్నాయి. వాటిని స్వాగతిస్తున్నాము. కొన్ని అనవసర విమర్శలు ఉంటే అది సభ్యులకే వదిలేస్తాము. ప్రస్తుతం నేను ఇరిగేషన్ గురించి మాట్లాడడం లేదు. ఎందుకంటే రాబోయే 4,5 రోజులలో ఇరిగేషన్ విషయం గురించి స్పీకర్ గారి అనుమతితో సభకు వివరిస్తాము. చివరగా నేను చెప్పేదేమనగా దీర్ఘకాలికంగా రైతుల ఆత్మహత్యలు చేసుకోకుండా ఆపడం కోసం అవసరమైన ప్రణాళికలు రూపొందిస్తాము. రెండవది రైతులకు కావలసినటువంటిది సాగునీరు. గత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మనకు గోదావరి, కృష్ణా రెండు నదుల ద్వారా 1280 టిఎమ్‌సిల సాగునీటిని కేటాయించారు. లోక్‌సభలో తెలంగాణ బిల్లును ప్రవేశపెట్టే సందర్భంలో మన శాసనసభకు చర్చకు వచ్చినప్పుడు నాటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిగారు శాసనసభకు సమర్పించినటువంటి వివరాలు మా దగ్గర ఉన్నాయి. అందులో వారు చెప్పిన అంశాలేమంటే ప్రాజెక్టు వారిగా లెక్క చూసుకుంటే 1280 టిఎమ్‌సిల నీటిని కేటాయించామని చెప్పారు. రాబోయే 3 సంవత్సరాలలో ప్రతి సంవత్సరం ఇరిగేషన్ మీద రూ.25 కోట్లు ఖర్చు పెట్టాలని నిర్ణయం తీసుకున్నాము.

(అధికార పార్టీ సభ్యులు సభలో హర్షధ్వానాలు చేశారు)

రాబోయే 3 సంవత్సరాలలో ప్రతి సంవత్సరం రూ.25 కోట్లు ఇరిగేషన్ మీదనే ఖర్చు పెట్టి వీలైనంత త్వరగా ఇటు కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కానీ, పాలమూరు ఎత్తిపోతల పథకం కానీ, ప్రస్తుతం పనులు జరగుతున్న 25 స్కీములను పూర్తి చేసి రైతులకు నీటిని అందజేస్తాము. ఈ విధంగా రిసెర్చ్‌లను, ఉత్పాదకతను పెంచుతాము. 5000 ఎకరాలకు ఒక ఆఫీసర్‌ను నియమిస్తాము. అదే విధంగా కడుపు నిండా కరెంట్ ఇస్తాము. వచ్చే మార్చి నుంచి మీటిని మీరు చూడబోతారు. దినంలోనే పగటి పూట 9 గంటల కరెంటును ఇస్తాము. తప్పకుండా విత్తన అభివృద్ధి క్షేత్రంగా, తెలంగాణ యావత్ రైతాంగం విత్తనాలను పండించే రైతులుగా రాబోయే 3 సంవత్సరాలలో అందరిని కూడా మారుస్తాము. కాబట్టి రైతు సోదరులారా, ప్రభుత్వం మీకు అండగా ఉంటుంది. మీరు ఆత్మహత్య చేసుకోవద్దని నేను మనవి చేస్తున్నాను. నా పక్షాన, ప్రభుత్వ పక్షాన మన శాసనసభ అందరి పక్షాన కూడా రైతులకు నేను మనవి చేసేదేమనగా టైం టు టైం సమస్యలుంటే తెలియజేయండి. మీరు బ్రతికి ఉండడం కోసం, బంగారు తెలంగాణ చూడడం కోసం తెలంగాణాను తెచ్చుకున్నాము తప్ప చావడం కోసం కాదు. దయచేసి ఎవ్వరూ కూడా ఆత్మహత్య చేసుకోవద్దని చెబుతున్నాను. మీకు అన్ని విధాల ప్రభుత్వం అండగా ఉంటుందని నా హృదయపూర్వకంగా తెలియజేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు సభలో హర్షధ్వానాలు చేశారు)

శ్రీ కె.జానా రెడ్డి : అధ్యక్షా, సభ్యులందరూ అంగీకరిస్తే నా ప్రసంగాన్ని కొనసాగిస్తాను. లేకపోతే భోజనం చేసి వచ్చి కూర్చుందామంటే తర్వాత ప్రసంగిస్తాను. అదే విధంగా ముఖ్యమంత్రిగారు ఒప్పుకుంటే నేను ఎక్కువ సేపు మాట్లాడకుండా కొన్ని విషయాలపై క్లారిఫికేషన్‌ను అడుగుతాను.

శ్రీ కె.చంద్రశేఖర రావు : సార్, నేను అంగీకరిస్తున్నాను, నాకు ఏమి ఇబ్బంది లేదు. భోజనం తర్వాత మళ్లీ చర్చిద్దాము.

శ్రీ కె.జానా రెడ్డిః భోజనం తర్వాత అయితే కాస్త సీరియస్‌గా చర్చించవచ్చును.

శ్రీ కె.చంద్రశేఖర రావు ః తప్పకుండా సార్, మీరు కోరుతున్నారు కాబట్టి let us break for lunch.

శ్రీ కె.జానా రెడ్డిః నేను భోజనం తర్వాత మట్లాడాలా? ఇప్పుడే మాట్లాడాలా? మీ నిర్ణయం చెప్పండి.

శ్రీ కె.చంద్రశేఖర రావు ః భోజనానికి వెళ్లి వస్తే ఇంకా బాగా మాట్లాడవచ్చును.

MR. SPEAKER : Now the House is adjourned for one hour for lunch break.

(The House then adjourned at 1.58pm)

(భోజన విరామానంతరం సభ మ. 3.24 నిమిషాలకు ప్రారంభమైంది.)

3.20 మ.

(మిస్టర్ స్పీకర్ అధ్యక్షస్థానంలో ఉన్నారు. )

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, పంటల పరిస్థితులు, రోజు రోజుకు పెరుగుతున్న రైతుల ఆత్మహత్యలు, వారి ఈతిబాధలపై సమీక్షించడంతోపాటు ప్రభుత్వం తరపున తీసుకోవలసిన నిర్ణయాలు, తీసుకున్న విషయాలు ఇవన్నీ సభలో చర్చించి ఆత్మహత్యలు సమాప్తి ఎలా చేస్తాము, ఈ రాష్ట్రంలో రైతాంగానికి ఏ విధంగా ప్రభుత్వం తరుపున, ప్రతిపక్షాల తరుపున మొత్తం సమాజానికి ఒక భరోసా కలిగించే విధంగా సభలో చర్చించాలనే సదుద్దేశంతో మనందరం ఉన్నాము. . దాని ప్రకారంగా నిన్నటి నుండి ఇప్పటి వరకు ఆ అంశాలపై ప్రభుత్వం తీసుకున్న కొన్ని విషయాలు చెప్పారు. ప్రతిపక్షాల తరుపున రైతులకు కావలసిన విషయాల గురించి అడిగారు. ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా ఇది ఒక్క రోజుది కాదు, ఒక్క రోజులోనే ఎండ్ చేయలేము. అయినా దీనిని ఎక్కడో ఒక చోట నిలిపి వేయడానికి నిరంతరంగా కృషిచేయడం, ఆ దిశగా పయనిస్తున్నారనే భరోసా కలిగించాలి. సమాజానికి ఉపయోగపడే ప్రభుత్వాలు, సమాజం కావాలని ప్రజలు ఆశించడం సహజం . ఈ సందర్భంగా నేను చాలా విషయాలు చర్వితచరణంగా, విమర్శలు చేయాలని కాని ఇప్పుడు ఈ గంటలో చేయాలని నేను అనడం లేదు. ముఖ్యంగా ఇక్కడ గమనించవలసిన అంశం ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు చెప్పిన విధంగా అనేక విషయాలను సరిచేయాలని, సమస్యలను పరిష్కరించాలనే ఆవేదనతో ప్రభుత్వం చాలా తీవ్రంగా ఉన్నదనేటువంటి ప్రభుత్వ ఆలోచనను తెలియ చేసింది. మేము మొదటి నుండి చెబుతున్న విషయాన్ని కూడా ప్రభుత్వం ముఖ్యమంత్రిగారు కూడా గమనించాలి. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో, ప్రజాస్వామ్యంలో ఒక్కోసారి ఒక్కో పార్టీ ఇచ్చిన నినాదం ఒక పార్టీ కల్పించిన విశ్వాసం, ఒక పార్టీ పైన ఉన్నటువంటి అభిమానం విశ్వాసంతో ప్రజలు ఒక్కో పార్టీని నెగ్గించి ప్రభుత్వంలోకి తీసుకువస్తారు. ఆ విధంగా వచ్చిన ప్రభుత్వాలు, ఆ విశ్వాసాన్ని చూరగొనాలని తప్పకుండా ప్రయత్నం చేస్తూనే ఉంటాయి. అందులో భాగంగా మీరు చేస్తూనే ఉన్నారని మేము భావిస్తున్నాము. అది ఎంత వరకు నెరవేరుతుంది, నెరవేరుతుందా లేదా అనే అంశం ప్రజాస్వామ్య పద్ధతులలో ఉన్నటువంటి విపక్షాలు, ప్రతిపక్షాలు ప్రభుత్వాలకు గుర్తు చేస్తూంటాయి. ఆ విధంగా ఆ సమస్యను పరిష్కరించే దానిలో ప్రజల వైపు నుండి ప్రభుత్వం ఏవిధంగా పని చేస్తుందో ప్రజల కొరకు ప్రతి సమస్యకు పరిష్కారంలో భాగంగా తమ పాత్ర నిర్వహించడం ప్రతిపక్షాల యొక్క పాత్ర. ఆ పాత్రలో మనం ముందుకు సాగుతున్నాము. దీనిలో ఇది మేమూ, మీదా అనే అంశం కంటే ఎవరి పాత్ర వారు నిర్వహిస్తున్నామని, సభ నడుపుకుంటూ, ఈ సభలో ఆ సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నం చేయాలి. లేదా ఆ సమస్యను పరిష్కరించి ప్రజలకు విశ్వాసాన్ని కలుగ చేయడానికి ప్రజాస్వామ్యంలోని ప్రభుత్వాలు ప్రయత్నం చేయాలి. అప్పుడప్పుడు ఇతర డిబేట్సులో మాట్లాడిన అంశాల జోలికి పోను. నేను అన్ని సబ్జక్టులోకి పోను. మీరు చెప్పిన విద్యుత్ మరియు ఇతర సబ్జక్టు వచ్చినప్పుడు తెలపడానికి ప్రయత్నం చేస్తాను. ఇప్పుడు మన ముందున్నటువంటి వర్షాభావ పరిస్థితులు, రైతుల దీనస్థితి, ముఖ్యంగా వ్యవసాయానికి సంబంధించిన అంశాలకు మాత్రమే పరిమితమవుతాను.

ముఖ్యమంత్రిగారికి ఒక మాట మనవి చేస్తున్నాను. ఆరు నెలల్లో, సంవత్సరంలో ప్రణాళికలు పూర్తి కావు. వెంటనే అనుకున్నవన్నీ పూర్తి చేయలేము. కాని అనుకున్నవి పూర్తి చేయడానికి ఆ దిశలో పయనిస్తున్నారు. ఆ సమస్యను పూర్తి చేసేటువంటి పరిస్థితి ప్రభుత్వానికి ఉన్నదనేటువంటి విశ్వాసాన్ని కలుగ చేయవలసిన పరిస్థితి ఈ ప్రభుత్వానికి ఉంది. అదే విధంగా ఈ ప్రభుత్వానికే కాక, ప్రతిపక్షంగా కేవలం విమర్శించడమే కాదు, సూచించడమే కాదు, అటువంటి పరిస్థితులలో పయనిస్తున్న ప్రభుత్వానికి సహకరించడం, నిర్మాణాత్మకంగా అన్ని విధాల సహకరించడం ప్రతిపక్షాల, విపక్షాల వంతు. ఆ భాగంగా మేము మా ప్రయత్నం చేస్తూనే ఉన్నామని నేను అనుకుంటున్నాను.

3.30 మ.

నేను మొదటి సమావేశంలోనే ఒకటి, రెండు విషయాలు నా సలహాలుగా, సూచనలుగా ప్రభుత్వానికి చెప్పాను.

ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు, హామీలను నెరవేర్చగలమా లేదా అనే విషయమై కొంత ఎక్సర్‌సైజ్ చెయ్యాలి. ఆ విధంగా ఎక్సర్‌సైజ్ చేసిన తరువాత, ధైర్యంతో, విశ్వాసంతో ప్రజలకు మేలు చెయ్యాలనే దీక్షతో ముందుకు వెళ్లడంలో తప్పు లేదు. మీరిచ్చిన హామీలకు సంబంధించి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చెయ్యండి. అందుకు కావలసిన సమయం తీసుకోండి. తొందరపడనవసరం లేదు. సంయమనం పాటించండి, మీకు సహకరిస్తామని మొదటి సమావేశంలో చెప్పాను. ఇందాక మీరు లెక్కలు చెప్పారు. లెక్కలు పూర్తిగా రాలేదు, సంవత్సరం పూర్తయితే లెక్కలు వస్తాయి, ప్రణాళిక వస్తుందని అన్నారు. మీరు కొంత సమయం తీసుకోండి, తొందరపడకండి. మీరు రెండు విషయాలు చెప్పారు. ఎఫ్ఆర్‌బిఎం చట్టం విషయం గురించి చెప్పారు. 3.5 శాతం అదనపు అప్పును తీసుకురావడానికి ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ఆ అప్పు తేవడం సాధ్యమా కాదా అనేది త్వరగా తేల్చుకోండి. సాధ్యం కాదని ప్రభుత్వంలో లేని మనిషిగా గుర్తు చేస్తున్నాను. నీతి ఆయోగ్ సమావేశంలో చెప్పిన విషయం ఏమిటంటే, మన జీఎస్‌డీపి 25 శాతం లోపుంటే మనకు 0.25 అప్పు వస్తుంది. ఆ విధంగా మనకు లేదు. నేను అదే విషయాన్ని చెప్పాను.

శ్రీ కె. చంద్రశేఖర్ రావు : అధ్యక్షా, నేను ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. భారతప్రభుత్వానికి, రాష్ట్రప్రభుత్వాలకు ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా అనేది స్టాట్యుటరీ బాడీ. 14th Finance Commissionకి, పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రఐఏఎస్ అధికారి అయిన వేణుగోపాల్‌రెడ్డి గారు అధ్యక్షులుగా ఉన్నారు. వారు హైదరాబాదుకు వచ్చారు. ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా ఛైర్మన్ వచ్చినప్పుడు, వారి గౌరవార్థం డిన్నర్ హోస్ట్ చేస్తాము, ఆ విషయం మనకు తెలియనిది కాదు. ఆ సందర్భంలో వారితో నేను ప్రత్యేకంగా మాట్లాడాను. వారు చెప్పిందేమిటంటే, మేము ఏమి చేసినా ఒక క్రైటీరియా పెట్టుకొని చేస్తాము, because that is implementable for the whole country, ఒక రాష్ట్రానికి ఒక విధానం, మరొక రాష్ట్రానికి మరొక విధానమని ఉండదు, కాబట్టి మేము ఫైనాన్స్ కమీషన్ వ్యూ తీసుకుంటాము, ఆ వ్యూని రికమండేషన్ రూపంలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకి ఇస్తాము, ఆ రికమండేషన్‌ని అవసరమనుకుంటే యాక్సెప్ట్ చేయవచ్చు లేదంటే దాంట్లో కొన్ని మార్పులు చేయవచ్చని చెప్పారు. అందులో భాగంగా, దేశంలో రెండు రాష్ట్రాలకు, అంటే గుజరాత్, తెలంగాణ రాష్ట్రాలకు అదనంగా అప్పు వచ్చే అవకాశం ఏర్పడింది. జానారెడ్డి గారు చెప్పిన విషయం నాకు అర్థం అయ్యింది. మనం తీసుకునే అప్పులు ప్రధానంగా మూడు రకాలుగా ఉంటాయి. ఎఫ్ఆర్‌బిఎం చట్టానికి లోబడి అప్పు తీసుకోవచ్చు, ప్రాజెక్ట్ హైపోతికేషన్ లోన్, సావరిన్ గ్యారెంటీపై వివిధ ప్రభుత్వ కంపెనీలు అప్పు తీసుకోవచ్చు. ఈ మూడు రకాల అప్పులు తప్ప ఇంకొక ఆస్కారం మనకు లేదు. ఫారెన్ ఫండ్ అయినా వీటికి లోబడి ఉండవలసిందే. విద్యుచ్ఛక్తి విషయంలో తీసుకునే లోన్ ప్రాజెక్ట్ హైపోతికేషన్ లోన్ క్రిందకి వస్తుంది. మన దేశంలో, రీజనల్ ఎలక్ట్రికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా అని రెండు పెద్ద సంస్థలు ఉన్నాయి. ఇవి చాలా పెద్ద కంపెనీలు. వాళ్లను సంప్రదించి, మనం ప్రాజెక్ట్ హైపోతికేషన్ లోన్ తీసుకున్నాము. డ్రింకింగ్ వాటర్, గ్రిడ్, ఇతర విషయాలు కావొచ్చు, వాటికి సంబంధించి గవర్నమెంట్ కంపెనీలు లోన్ తీసుకోవచ్చు. మనం బయట లోన్ తీసుకోవడం లేదు, చాలా తగ్గిస్తున్నాము. నాబార్డ్, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్, ఎక్స్‌టర్నల్ ఎయిడ్ వంటి సంస్థలు కూడా ఉన్నాయి. మనం వేస్ అండ్ మీన్స్ చూసుకొని ముందుకు వెళ్లాలి. ఈ మధ్య ఆర్‌బీఐ, అన్ని రాష్ట్రాలకు ఒక వెసులుబాటు కల్పించింది. మనం వారం రోజుల ముందు చెబితే, ఆర్‌బిఐ, బ్యాంకర్స్ మధ్య ఆక్షన్ కండక్ట్ చేసి వారం, పది రోజులలో మనం కోరుకున్న డబ్బు రిలీజ్ చేస్తారు. ప్రభుత్వాలు ఫిస్కల్ ప్రూడెన్స్ మెయింటెయిన్ చేస్తూ ముందుకు వెళ్తాయి. 3.5 శాతం అప్పు తెచ్చుకోవచ్చని మనం నిర్ధారణ చేయలేదు. దానిని నిర్ధారించింది ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా. మన లెక్కలు, అప్పులు, వనరులు చూసిన తరువాతే వాళ్లు నిర్ధారణ చేశారు. ఆ విషయమై నేను ప్రధాన మంత్రి గారికి, కేంద్ర ఆర్థిక శాఖామంత్రి గారికి పర్సనల్‌గా రిక్వస్ట్ చేశాను. నీతి ఆయోగ్ ఉపసంఘంలో నేను సభ్యుడిగా ఉన్నాను, మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి దానికి ఛైర్మన్‌గా ఉన్నారు. ఆ కమిటీ స్ట్రాంగ్‌గా రికమండ్ చేసింది. నీతి ఆయోగ్ ఉపాధ్యక్షులు హైదరాబాద్ వచ్చినప్పుడు నేను లంచ్‌కి మా ఇంటికి ఆహ్వానించి, వారికి ఎక్స్‌ప్లెయిన్ చేశాను. నీతి ఆయోగ్ ఉపసంఘం కూడా రికమండ్ చేసింది. ప్రధాన మంత్రి గారు, ఫైనాన్స్ మినిస్టర్ గారు పాజిటివ్‌గా ఉన్నారు కాబట్టి, నీతి ఆయోగ్ సబ్ కమిటీ రికమండ్ చేసింది కాబట్టి నేను కాన్ఫిడెంట్‌గా ఉన్నాను. వారికి నేను ఢిల్లీకి వెళ్లినప్పుడు చెప్పాను. That is awaited.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, ఇందులో డిస్‌ప్యూట్ ఏమి లేదు. డబ్బు రావాలని మేము కోరుకుంటున్నాము. ఆ డబ్బు రావడానికి మా వంతు సహకారాన్ని అందిస్తాము. అధికారులు అధ్యయనం చేసి ప్రభుత్వానికి చెబుతారని నేను గుర్తుచేశాను. ఇంట్రస్ట్ మరియు ఇతర అప్పు బేస్ చేసుకొని నేను మాట్లాడుతున్నాను. అది వాస్తవం. ఈ రెండు రాష్ట్రాలకు అప్పు రావచ్చన్న మాట వాస్తవం. కేవలం 25 శాతం మాత్రమే వచ్చే అవకాశం ఉంది. 0.25 శాతం

అదనంగా అప్పు రావడం కష్టం. మీరు దీర్ఘంగా ఆలోచించండి. ఆ అప్పు రాకపోతే ఇబ్బంది పడతారని చెబుతున్నాను. ఆ విషయంలో డిస్ప్యూట్ లేదు. ఎలక్ట్రికల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విషయం గురించి నేను మాట్లాడలేదు. ఆ కంపెనీ అప్పు ఇస్తుంది, అప్పు తీసుకుంటుంది. అందులో ఇబ్బంది లేదు. ఆ విషయం వచ్చినప్పుడు మాట్లాడతాను. మీకు మా సహకారం ఉంటుంది. వస్తుందనుకున్న అప్పుల విషయంలో ఆదాయం, గత అనుభవాలను బట్టి, అప్పు వచ్చే పరిస్థితి కనిపించడం లేదని నేను గతంలో చెప్పాను.

3.40 మ. అది మళ్లీ మళ్లీ అధ్యయనం చేసి సాధ్యాసాధ్యాలను కనిపెట్టి మన హామీలను ఎలా పూర్తి చేయాలి, పూర్తి చేయాలంటే ప్రయారిటీలో ఏవి ముందు చేయాలి, తరవాత ఏమి చేయాలి, రాకుంటే తరవాత దానికి కారణం చెబుతూ నేనొకవిధమైన విధానంతో ప్రజలకు అందిద్దామనుకున్నాను, కానీ ప్రస్తుత పరిస్థితులవలన పని కాలేదు అని ప్రజలకు ప్రభుత్వం చెబితే తప్పులేదని నేను ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాను. దానిని గమనించి ప్రజలు గందరగోళానికి గురికారు. లేకపోతే పని అవుతుందని ఆశించి పని కాకపోవడంతో ఆందోళన పడకుండా అయినా ఉంటారు. ప్రభుత్వం ఇస్తుంది కదా తీసుకురమ్మని శాసనసభ్యులుగా మమ్మల్ని, ఇస్తామని చెప్పి ఇవ్వనందుకు ప్రజలు మిమ్మల్ని కూడా గుంజుతుంటారు, వత్తిడి చేస్తుంటారు. ఈ విధంగా చేయకపోతే ఇన్ని విషయాలుంటాయని మాత్రమే నేను చెబుతున్నాను.

రుణమాఫీ విషయంలో చాలా గందరగోళం ఉందని నేను గతంలో ఒక్కమాట చెప్పాను. అపుడు నేను మాట్లాడుతూ రుణమాఫీ చేస్తున్నందుకు సంతోషమే కానీ రుణమాఫీ ఒకేసారి చేయకపోవడంవలన రాష్ట్ర ఆర్థికపరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వాయిదా పద్ధతిలో రుణమాఫీ చేయడంమూలాన ప్రభుత్వంతోబాటు ప్రజలు కూడా గందరగోళంలో పడతారు, రుణగ్రహీతలకు ఒక బాధ ఉంటే ప్రభుత్వ ఎక్స్‌చెకర్‌కు మరొక బాధ ఉంటుంది. ఇద్దరికీ నష్టం జరుగుతుంది కానీ చివరికి కావలసినది కూడా కాదని చెప్పాను. ఆ విషయాలన్నీ సభలో చర్చించలేము. నేను ఒక కాగితం పంపిస్తున్నాను. దానిమీద కూడా వివరణ ఇస్తాను. ఆ కాగితాన్ని మీరు అధికారులకు పంపించండి.

ఆర్‌బీఐ రూల్స్ ఒక విధంగా ఉంటే బ్యాంకర్లు ఒకవిధమైన రూల్స్ పాటిస్తున్నారు. అదే విధంగా ఒక్కో బ్యాంక్ మేనేజర్ ఒక్కోరకంగా వ్యవహరిస్తున్నారు. ఆ వివరాలన్నీ మనం ఇక్కడ చర్చించలేం. ఒకవేళ చర్చిస్తే అది ఫిర్యాదు అవుతుంది, తద్వారా అనేక చిక్కుముడులు ఏర్పడతాయి. ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ స్పిరిట్‌తో చేస్తామన్నారు. ఆ స్పిరిట్‌తో కొంతమందికి లాభం జరిగింది, మరి కొంతమందికి నష్టం జరిగింది. రెండు, మూడు సంవత్సరాలనుంచి రుణం చెల్లించనివారిని వదిలివేయండి. చాలామంది రైతులు గత ఎన్నికల సమయంలో రుణమాఫీ జరుగుతుందనే ఆశతో బ్యాంకులకు సకాలంలో రుణాలు తిరిగి చెల్లించలేదు. అప్పుడు వడ్డీలేని రుణం ఉంది. కానీ రుణమాఫీ ప్రకటించేనాటికి సంవత్సరం దాటిపోయింది. సంవత్సరం దాటితే మూడు సీజన్లుగా ఆ రుణాన్ని ప్రకటించడంతో ఒకటిన్నర సంవత్సరంకన్నా తక్కువగా ఏ ఒక్కరికీ పడలేదు. కిందిస్థాయిలో బ్యాంక్ మేనేజర్లను కూడా అడగనవసరం లేదు. మీరు బ్యాంకర్ల సమావేశంలో అడగండి. చాలామందికి ఒకటిన్నర సంవత్సరంగా పడింది, కొంతమందికి రెండు సంవత్సరాలు, మరికొంత ఆలస్యమైనవారికి మూడు సంవత్సరాలుగా పడింది. లక్ష రూపాయల రుణం తీసుకొన్నవారికి ఒకటిన్నర సంవత్సరం అయినదంటే సకాలంలో రుణం తిరిగి చెల్లించనందుకు పదకొండు శాతం పీనల్ వడ్డీ కట్టాలి. ఆ విధంగా లక్ష రూపాయలకు పదకొండు వేల రూపాయల వడ్డీ పడుతుంది. మూడో సీజన్‌కు కూడా రుణం తిరిగి చెల్లించకపోతే ఒకటిన్నర సంవత్సరానికి వడ్డీ కట్టాలి. అంటే సంవత్సరానికి లక్షకు రూ.10,000 చొప్పున ఒకటిన్నర సంవత్సరానికి రూ.16,500 వడ్డీ అవుతుంది. రుణమాఫీ వర్తింపచేయకపోవడంతో రైతు రూ.16,500 వడ్డీ కట్టాలి. రైతు రూ.16,500 వడ్డీ కట్టకపోతే ప్రభుత్వం మాఫీ చేసే లక్ష రూపాయలు వృథా అవుతుంది.

నేను భూపాలపల్లికి వెళుతూ ఒక బ్యాంకుకు స్వయంగా వెళ్లి ఆ బ్యాంకు మేనేజర్‌తో గంటసేపు కూర్చుని ఒక్కొక్క రైతు ఎంత రుణం తీసుకున్నారని అడిగి తెలుసుకున్నాను. వడ్డీ రూ.16,500 రైతులు తిరిగి చెల్లిస్తే వాయిదాలలో ప్రభుత్వం లక్ష రూపాయలు చెల్లిస్తుందని బ్యాంకు మేనేజర్ చెప్పారు. అది పోగా రవీంద్రకుమార్‌లాంటి వారికి ఎనిమిదిన్నర వేలు ఇచ్చారు. రవీంద్రకుమార్ లేవనెత్తిన విషయంలో నేను బ్యాంకు మేనేజర్‌కు కూడా ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్నాను. ప్రభుత్వం చెప్పిన లెక్క ప్రకారం ఆయన ఖాతాలో రూ.16,500 ఉంటే ఆయన తీసుకోలేదు. ఆయన తీసుకుంటే ఆయనకు రూ.16,500 అప్పు ఇచ్చేవారు. ఇవన్నీ లక్షకు పైగా రుణం తీసుకున్నవారి గురించి చెబుతున్నాను. కానీ రైతుల, ప్రభుత్వ అదృష్టం బాగుండి బ్యాంకుల నుంచి రుణం తీసుకున్నవారిలో 85శాతం మంది లక్ష రూపాయలలోపు రుణం తీసుకున్నారు. అందుకని ప్రభుత్వం బతికిపోయింది. లక్షకు పైగా రుణం తీసుకున్నవారివలన మీరు బతికిపోయారని అర్థం చేసుకోండి. రూ.50వేల నుంచి రూ.70వేల లోపు రుణం తీసుకున్నవారు చెల్లించక

మూడేళ్లు దాటిపోయినా వారికి ఇబ్బంది ఏమీ లేదు. ఎందుకంటే ఆ రుణం లక్ష దాటదు కాబట్టి ప్రభుత్వమే కడుతుంది కాబట్టి ఆ రైతులు బతికిపోయారు. ఆ విధంగా లక్ష రూపాయలలోపు రుణం ఉంది కాబట్టి పీనల్ వడ్డీ కూడా ప్రభుత్వమే చెల్లించింది. కానీ అందులో ఎలిజిబిలిటీ ఉపయోగించుకోలేదు. లక్ష రూపాయలు బాకీ ఉండి పీనల్ వడ్డీ పోతే అందులో మొదటివిడతగా ప్రభుత్వం రూ.25వేలు బ్యాంకులకు చెల్లిస్తే ఇంకా రూ.75వేలు బాకీ ఉంటుంది. ఆ విధంగా రుణం పూర్తిగా చెల్లించనందున రైతుకు అర్హత లేదు కాబట్టి మరలా రుణం మంజూరు చేయడంలేదు. అప్పుడు రుణం నాలుగు సంవత్సరాలలో తీరుతుంది కానీ రైతుకు మాత్రం మరలా రుణం పొందడానికి అర్హత లేదు. గతంలో స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ రూ.20వేలు ఉండేది. అపుడు రూ.80వేలు రుణం ఇచ్చారు. ఇపుడు స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ రూ.25వేలు ఉంటే మరొక రూ.20వేలు అదనంగా వచ్చేది. కొంతమంది రూ.15వేలు, కొంతమందికి రూ.20వేలు ఇచ్చారు కానీ కొంతమందికి అసలే ఇవ్వలేదు.

వడ్డీలేని రుణంగా ఇచ్చినందుకు బ్యాంకులకు కేంద్ర ప్రభుత్వం మూడు శాతం చెల్లించేది, రాష్ట్రప్రభుత్వం నాలుగు శాతం చెల్లించేది. రవీంద్రకుమార్‌గారు చెప్పినట్లుగా రూ.75వేలు రుణం తీసుకుంటే కేంద్ర ప్రభుత్వం మూడు శాతం చెల్లిస్తుంది, రాష్ట్ర ప్రభుత్వం నాలుగు శాతం చెల్లిస్తుంది. కానీ ఆయన ఉపయోగించుకోవడంలేదు కాబట్టి ప్రభుత్వమే ఉపయోగించుకొంటోంది. 7శాతం వడ్డీ మాఫీ అయితేనే రూ.75వేలు తగ్గుతుంది. అంతకు ముందు ఆ విషయం తెలియక రైతులు ఉపయోగించకపోవడంతో ప్రభుత్వమే దానిని ఉప యోగించుకొంటోంది. లక్ష రూపాయల లోనులో లక్ష రూపాయలు ప్రభుత్వం చెల్లించినా, వడ్డీగా రైతు రూ.16,500 చెల్లించినా నాలుగు సంవత్సరాలకు ఆ మొత్తానికి రూ.10వేలు వడ్డీ అవుతుంది. ఆ విధంగా రూ.10వేలు రైతుకు నష్టం కలుగుతుంది. నేను లెక్కవేసిన ప్రతులను మీద్వారా ముఖ్యమంత్రిగారికి పంపుతున్నాను. అధికారులకు ఇచ్చి అధ్యయనం చేయమనండి. లక్షరూపాయలలోపు రుణం ఉన్నవాడికి రూ.58వేలే మాఫీ అయినట్లు లెక్క. రూ.42వేలు రైతుకు భారం పడినట్లు లెక్క. ఎందుకంటే మరలా బ్యాంకులో రుణం దొరకదు కాబట్టి ఆ రైతులు బయట రుణం తీసుకోవాలి. అదే విధంగా లక్ష రూపాయలు తీసుకున్నవారికి కేవలం రూ.35వేలు మాత్రమే మాఫీ అవుతుంది. రెండు లక్షల రుణం ఉంటే కేవలం రూ.15వేలు మాత్రమే మాఫీ అవుతుంది. మూడు లక్షల రూపాయల రుణం ఉంటే వాటికి మైనస్ రూ.5వేలు ఉంటుంది కాబట్టి వారు తిరిగి బ్యాంకుకు కట్టాలి. కేవలం మొదటి ఒకటిన్నర సంవత్సరానికి అనగా మూడు సీజన్లలో రుణం తిరిగి చెల్లించనివారికి సంబంధించి మాత్రమే లెక్క వేశాం. రెండు, మూడు సంవత్సరాలు దాటితే చాలా ప్రమాదం. ఈ విధంగా రూ.లక్షలోపు రుణం తీసుకున్న రైతులు ఎనభై శాతం ఉన్నారు కాబట్టి పరవాలేదు. నేను ఎక్సర్‌సైజ్ చేసి లెక్కలు వేసిన పేపరును గౌరవ ముఖ్యమంత్రి గారికి పంపిస్తున్నాను.

3.50 మ. ఒక మాటలో చెప్పాలంటే ఈ రుణమాఫీ కాస్త గందరగోళంగా ఉంది. ఆఖరికి ఎక్స్ఛేక్కర్ నుంచి డబ్బు పోతుంది కానీ ఎవరికి ఎలా ముడుతుందో అర్థం కావడం లేదు. ఆ తరువాత ఒకరికి వచ్చిందని, రాదని, ఈ విధంగా మన శాసనసభ్యుడి లాంటి వారే కన్‌ఫ్యూజ్ అయిన పరిస్థితి ఉంది. నేను అరగంట సమయం పాటు వారిని నీకు బ్యాంకు ఎంత డబ్బు ఇచ్చింది, అప్పు ఎప్పుడు తీసుకున్నారు, నీవు ఏమిచేశావనే విషయాలను వారిని అడిగి చాలా కౌన్సిలింగ్ చేయడం జరిగింది. సంబంధిత బ్యాంకు మేనేజర్‌తో కూడా ఇప్పుడే మాట్లాడటం జరిగింది. ఆ మేనేజర్ కొత్తగా వచ్చినందున ఆ వివరాలు చెప్పడానికి కొద్దిగా కంగారు పడుతున్నాడు అదో కన్‌ఫ్యూజన్. అదేవిధంగా వారి అకౌంట్‌లో డబ్బులు ఉన్నాయని కూడా తెలుసుకున్నాను. ముఖ్యంగా ఈ రుణ మాఫీ గందరగోళంగా ఉన్నదని చెప్పదల్చుకున్నాను.

(అంతరాయం)

ఈ లెక్కను అసెంబ్లీలో సభ్యులకు, ఎవరెకి చెప్పిన అర్థం కాదని ముందుగానే నేను చెప్పాను. కానీ, పాయింట్‌ను రెయిజ్ చేయాలనే ఉద్దేశంతో చెబుతున్నాను. ఈ అంశం పై డిబేట్ చేయాలంటే క్షేత్ర స్థాయిలో మనం రెండు,మూడు గంటల పాటు అవునా కాదా అనే శిక్షణ చేస్తేనే గానీ వీలు కాదు. ఇప్పుడు ముఖ్యమంత్రి గారు లెక్క చూపిస్తానంటే నేనట్ల అర్థం చేసుకోగలను. దీంట్లో నట్‌షెల్ ఏమంటే .....

(ముఖ్యమంత్రి గారు జానారెడ్డి గార్కి, రవీంద్రకుమార్ గారి అప్పు పట్టిని పంపించారు)

మీరు పంపిన పట్టికను నేను అర్థం చేసుకోవాలంటే మీ దగ్గర రెండు గంటలు కూర్చోవాల్సి ఉంటుంది.

( సభలో నవ్వులు )

శ్రీ కె. చంద్ర శేఖర్ రావు : అధ్యక్షా, ఆ పత్రం రవీంద్ర కుమార్ గారి అప్పుకు సంబంధించిన బ్యాంకు స్టేట్‌మెంట్. వారి ఖాతాలో రెండు సార్లు 25వేల రూపాయల చొప్పున జమ కావడం జరిగింది.

శ్రీ కె. జానారెడ్డి : మీ దగ్గర నుంచి రెండు సార్లు ¼ th డబ్బు , కలవడం జరిగిందని నేను కూడా చెబుతున్నాను. ఎవరికైన ఆవిధంగా రీచ్ కాకపోతే మార్గమధ్యంలో ఉన్నదనే విషయాన్ని కూడా మీ తరఫున వాళ్లకు నేనే చెబుతున్నాను. ఇంతకు క్రితమే జీవన్ రెడ్డి గారు ఆవిధంగా డబ్బు రాలేదని చెప్పగా మీకు వస్తుంది వెళ్లి అకౌంట్‌లో చూసుకోమని చెప్పాను. రుణమాఫీ మూలానా లాభమెక్కువగా జరగలేదనే వాస్తవాన్ని మీకు చెప్పదల్చుకున్నాను. అదే సారాంశం. రెండోది రుణమాఫీ విషయంలో కన్ఫ్యూజ్ ఎక్కువ అవడం. అదేవిధంగా 50వేల లోపు ఉన్న వాళ్లను తీసేస్తామంటే సగం మంది రుణవిముక్తులు అయ్యేవారు. మిగిలిన ఆ సగం మందికి ఇస్తే సరిపోయేది. అఖరుగా ఈ ఆత్మహత్యలకు వివిధ రకాల కారణాలు ఉన్నాయి. ఈ కారణాలన్నింటికి రైతుల బాధలే అనే చెడ్డ పేరు ప్రభుత్వానికి ఎందుకు, అయితే కష్టం అయింది మిగిలిన సగాన్ని సాధ్యమైనంత త్వరలో చెల్లించి చేసిన వాగ్దానం చెల్లిందని లేదా రైతు విముక్తి చెందిండనే విశ్వాసాన్ని, భరోసాని కలిగించడమనేది ఈ పరిస్థితుల్లో చాలా అవసరం.

రుణమాఫీ 4 ఇన్‌స్టాల్‌మెంట్స్‌లో అయిపోతుందని మొన్నటివరకు కూడా ఈ విషయాన్ని ఇంత గట్టిగా అడగదల్చుకోలేదు. కానీ, రోజురోజుకు ఉన్నటువంటి ఈ పరిస్థితిని చూస్తే, రైతులకు వెంటనే రుణమాఫీ చేసి రైతులను రుణ విముక్తులను చేయండి, ఆ విధంగా ప్రభుత్వాన్ని విశ్వసించే ప్రయత్నం చేయండి. ప్రతిపక్షాలు మిమ్మల్ని పదేపదే విమర్శించకుండా, అడగకుండా విశ్వాసంలోకి తీసుకోమని ఈ ప్రభుత్వానికి నేను పదేపదే విజ్ఞప్తి చేస్తున్నాను. దీర్ఘకాలిక సజెషన్స్ ప్రభుత్వానికి కావాలనే విషయానికి వస్తే ముందుగా మీకొక అంశాన్ని గుర్తు చేస్తున్నాను. నీరు చాలా అత్యవసరం అని కూడా మీరు చెప్పడం జరిగింది.

ఈ రోజు మన రాష్ట్రంలో 86శాతం సన్నచిన్న కారు రైతులున్నారు. ఇంకో 7.5 ఎకరాల భూమి ఉన్నవారిని కలిపితే మొత్తం 96శాతం రైతులు ఉన్నారు. 7.5 ఎకరాల మెట్ట భూమి ఉన్నప్పటికి సగటున లక్ష రూపాయల ఆదాయం వచ్చే విధంగా లేదు. కొన్ని చోట్ల అంతగా వస్తుంది, మరికొన్ని చోట్ల రాదు. అదే విధంగా ఆల్ ఇండియా ఆవరేజ్‌లో కూడా అదే పరిస్థితి ఉన్నది. ఈ రోజు ఆల్ ఇండియాలో ఆర్థిక, సామాజిక కులగణన తీసుకున్న విషయం మీకు తెలుసు. దీనిలో 24కోట్ల 39 లక్షల కుటుంబాలు ఉండగా సుమారుగా 18కోట్ల మంది గ్రామీణ కుటుంబాలు ఉన్నాయి. ఈ 18కోట్ల గ్రామీణ కుటుంబాల్లో నెలకు 5వేల రూపాయల ఆదాయం లోపుగా ఉన్న కుటుంబాలు 74.5 శాతం, నెలకు 5-10 వేల రూపాయల వేల లోపు ఆదాయం గల కుటుంబాలు 16.5శాతం ఉన్నాయని లెక్కలు తేల్చడం జరిగింది. 91 శాతం గ్రామీణ కుటుంబాలకు నెలకు 5-10వేల రూపాయల లోపు మాత్రమే ఆదాయం ఉన్నది. మిగతాది ఆకుటుంబం ఏవిధంగా బ్రతుకున్నాదంటే రెండుమూడొందలు అటుఇటుగా ఉండవచు. దానికి సంబంధించి మీరు చేసిన house hold సర్వే కూడా ఉన్నది. దానికి కూడా **Corroborate** చేయవచ్చు.

ఈరోజు 90శాతం మంది గ్రామీణ కుటుంబాలకు నెలకు 5-10 వేల రూపాయల ఆదాయం కంటే ఎక్కువగా లేదనే విషయాన్ని ఈ గణంకాలు తెలియజేస్తున్నాయి. అందులో గ్రామీణ ప్రాంతాల్లో 90శాతం మంది వ్యవసాయదారులే ఉన్నారు. కాబట్టి గ్రామీణ కుటుంబాల స్థితి ఈవిధంగా రోజురోజుకు పెరుగుతున్న ఖర్చులు, రోగాలు, తదితర అంశాలన్నింటిని కూడగట్టుకున్నప్పుడు ఒకవేళ 5-6 ఎకరాల భూమి ఉన్న రైతుకు నీళ్లుంటే ఆవరేజ్ గా 15వేలు, నీళ్ల లేకపోతే ఆవరేజ్‌గా 10వేలు ఆదాయంగా ఉంది. పత్తి, మిరప వేసిన రైతుకు ఇరవై, ముప్పై వేలు వస్తే రావచ్చు. It is a different matter. That is 10 percent. రైతు ఈరోజు ఒక విద్యార్థిని చదివించాలన్నా, ఏదైనా జబ్బును నయం చేయించుకోవాలన్నా చాలా డబ్బు ఖర్చౌతుంది. ప్రజలు వ్యవసాయం మీద ఆధారపడినందున ఇతరత్ర ఎన్నో కారణాలతో ఆత్మహత్యకు బలైనప్పటికీ అది రైతు ఆత్మహత్య అని మన ముందర కూర్చుంది.

గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ కూలీలకు, రైతులకు కూడా మేలు చేయాల్సిన అవసరం ఉన్నది. వ్యవసాయాన్ని ఆదుకున్నట్లైతే ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడిన వ్యవసాయ కూలీలకు మేలు జరిగినట్లు అవుతుంది మరియు వారి అభివృద్ధి చెందడానికి కొంత వీలు ఉంటుంది. ఈ విధమైన పరిస్థితులను అధిగమించడానికి దీర్ఘకాలిక ప్రణాళిక అవసరం. ప్రతి వ్యవసాయ కుటుంబానికి కనీసం అటెండర్‌కు వచ్చే ఆదాయం వచ్చేలా చూడాలి. కొత్తగా ఉద్యోగం పొందిన అటెండర్‌కు నెలకు రూ.18 వేల నుంచి 20 వేలు, సంవత్సరానికి సరాసరిగా 2.5లక్షల రూపాయలు వచ్చే అవకాశం ఉంది. 5 ఎకరాల లోపు భూమి ఉన్న 86 శాతం వ్యవసాయ కుటుంబాలకు కూడా వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల నుంచి, ప్రభుత్వం ద్వారా, సమాజం ద్వారా అభివృద్ధిలో భాగంగా అటెండర్‌కు వచ్చే ఆదాయాన్నైనా వాళ్లకు వచ్చేలా అధ్యయనం చేయించాల్సిన అవసరం ఉన్నది.

4.00 సా. అందుకని, దానికి 2,3 ప్రధానంగా ప్రాజెక్టులు నీళ్ల ఇవ్వాలనే విషయాన్ని, తరువాత మీరు వ్యక్త పరచింది కూడా నాకు

గుర్తు ఉంది. 7వేల రూపాయల ఆదాయం వస్తున్న సీడ్ ప్రొడక్షన్ నుండి రైతులందరిని బృందాలుగానో లేక ప్రభుత్వమే దానికి అటాచ్ చేసో 7వేల రూపాయల ఆదాయాన్ని అందులోనే సభ్యులుగా చేస్తే తలొక 20, 30 వేలు కలిపి కొన్ని వందల వేల కుటుంబాలకు జత చేయడం గురించి మనం ఎందుకు ఆలోచించ కూడదు. దీర్ఘకాలంగా అంటే విత్తనాలు తప్పదు, వ్యవసాయం తప్పదు అనేది ముఖ్యం. ఈరోజు ప్రాజెక్ట్ నుండి నీళ్లు వచ్చే గ్యారంటీ వ్యవసాయానికి ఉండాలి. ప్రాజెక్ట్‌ల్లో నీళ్లు రావాలంటే, ఏ ప్రాజెక్ట్ చేపట్టినా మీరు వ్యక్త పరచినటువంటి శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ 30 సంవత్సరాల క్రితం మొదలైంది. కానీ, ఇప్పటి వరకు పూర్తి కాలేదు. ఈ పరిస్థితి వాస్తవమని మీకు, మాకు కూడా తెలుసు. ఆరోజు నేను ఉండి మొదలు పెట్టాను, తరువాత మీరు మొదలు పెట్టారు. నేను మొదలు పెడితే అయింది మీరు మొదలు పెడితే కాదా అని నా అనుభవం ప్రకారం అడగాల్సి వస్తుంది. ఇది సందర్భం కాదు, అవసరం కూడా లేదు. అయినా ముఖ్యమంత్రి గారికి నాకు గతంలో ఉన్న సన్నిహితత్వాన్ని బట్టి నేను ఆయనకు గుర్తు చేస్తున్నాను. ఎన్నికలకు ముందు బ్రదర్ కొత్తగా వచ్చే రాష్ట్రంలో మొత్త అసెంబ్లీ ఏకగ్రీవంగా ఏకతాటి పైన 10 సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని నడిపితే తప్ప అభివృద్ధి పథంలో పోవడం అతి కష్టం అవుతుందేమో ఆలోచించమని చెప్పాను. సరే అది ఏదో మార్గంలో అనుకోండి. ఇప్పుడు కూడా అనేక అవగాహనతోనైతేనే సాధ్యమౌతుందని గుర్తు చేస్తున్నాను. ఏ ప్రాజెక్ట్ కట్టాలన్నా 25వేల రూపాయలు సమకూరుస్తామని అన్నారు. సాధ్యాసధ్యాలను బట్టి ఏది చేయాలన్నా మీరు 10 సంవత్సరాలకు చేస్తామని అంటున్నారు. నేను 15 సంవత్సరాలకు చేయండని అంటున్నాను. కానీ, ఈ పరిస్థితిలో ప్రాజెక్టులను 10, 20 సంవత్సరాల వరకు పోయే పరిస్థితి ఉంటే ప్రజలు భరిస్తారా? మన ధర్మమేమిటని నేను ఆలోచించినప్పుడు నాకు ఒక ఆలోచన తట్టింది. మొదటి అంశం కరువు కాటకాలకు నీళ్లు లేని పరిస్థితులను, వర్షాభావ పరిస్థితులను తట్టుకునే పరిస్థితి రావాలి. ఈ మధ్యే కొంత మంది ఇంజనీర్లు కొంత మంది వాల్‌కు అడ్డంగా కందకాల్లాగా ఎకరానికి 3 నుండి 4వేల రూపాయలు ఖర్చు పెట్టి వాటిని తీస్తే సగం వర్షం వచ్చినా భూగర్భ జలాలు ఉంటాయి, వేసిన బోర్లు కూడా ఎండి పోకుండా ఉంటాయి. ప్రతి వాని పొలంలో నీళ్లు ఉంటాయి అని నేను జిస్ట్ మాత్రమే చెబుతున్నాను. నిజంగా అది 3-4వేల రూపాయలతోనే అయితే ఈరోజు మన రాష్ట్రంలో ఒక లక్షా ఇరవై ఐదు వేలకు పైన సోయింగ్ ఏరియా ఉంటే అందులో 20-30 లక్షల ఎకరాలే కెనాల్స్ క్రింద ఉంటే, బోర్లు అన్ని మెట్టవే.

అంటే సుమారు 70-80 వేల లక్షల మెట్ట భూమి వర్షానికి ఆధారపడి ఉంది. లేక బోర్ల మీద ఆధార పడినా వర్షాల మీద ఆధార పడినట్లే. వీటిని ఆ కంధకాలలో పెడితే ఎకరానికి నిజంగా 3వేల రూపాయలే అయితే ఒక లక్ష ఎకరాలకు 30కోట్ల రూపాయలు మాత్రమే. 80లక్షల ఎకరాలకు 24వందల కోట్ల రూపాయలు మాత్రమే. 24వందల కోట్ల రూపాయలు 30వేల రూపాయలు పెట్టి ప్రాజెక్ట్ అయ్యే 30 సంవత్సరాల లోపల ఏ సంవత్సరానికి ఆ సంవత్సరం, ఏ గంటకు ఆ గంటకు ఆదుకునేటటువంటిది నిజంగా ఫెయిల్యూర్ అయిందనుకోండి లక్ష ఎకరాలకు నీరు ఇస్తే 30వేలు వృధా అయిపోయింది. ఆ రకంగా 24వందల కోట్ల రూపాయలు ఈ రాష్ట్రం కోల్పోతే ఏమీ కాదు. కానీ, దీనిని ప్రయోగం చేసి ఫైలెట్ ప్రాజెక్ట్‌గా చేయడానికి ప్రయత్నం చేయకండి. 24వందల కోట్ల రూపాయలను రెండు మూడు సంవత్సరాల్లో పూర్తి చేయవచ్చు. ఒక ప్రక్క వర్షపు నీటిని ఆపుకుంటుంది. రేప్పొద్దున్న ప్రాజెక్ట్ వస్తే ఉపయోగించుకుంటుంది. ఆ విధంగా 24వందల కోట్లతో చేస్తున్నటువంటి ఖర్చు తగ్గించుకోవాలన్నా తగ్గించుకోవచ్చు. అంతెందుకు మన ప్రాజెక్టుల్లోనే స్లోగా పోదాము. ప్రాణహిత చేవెళ్లకు 16లక్షల ఎకరాలకు నీళ్లు ఇవ్వాలి. దానికి ఏ 20సంవత్సరాలు పడుతుందో. ఒక సంవత్సరంలో మొత్తం భూమికి ఈ కందకాల నిర్మాణం చేసుకోమంటే, నా సలహా మేరకు అది కూడా మనం చేయనక్కరలేదు. ఏ రైతుకారైతుకి టెక్నికల్ నోహౌ ఇచ్చి రైతుకు నువ్వు చేసుకుని రా, నేను వచ్చి మెజర్‌మెంట్ చేసుకుని పేమెంట్ చేస్తాను. రూ.2లక్షలు ఖర్చు పెట్టి కెనాల్స్ త్రవ్వుతున్నాము. రూ.3-4వేలు పెద్ద లెక్క కాదు కదా. ఎవరైనా త్రవ్వుకోండి మేము ఇచ్చేస్తాము. మెజర్‌మెంట్ చేస్తూ టెక్నికల్‌గా ఇస్తాము. అంటే తక్షణమే వర్షాభావ పరిస్థితిని తట్టుకోడానికి దీర్ఘకాలికంగా వచ్చే వరకు భరోసా ఇవ్వడానికి ఒక ఆస్కారం అవుతుంది. దీనికి హరితహారం అని పేరు పెట్టాము. హరితహారంలో మనం పెట్టిన చెట్లు సంగం కూడా ఉంటాయో ఉండవోనన్న విషయం తెలిసిందే. దీనికి సంబంధించి నాకు కూడా కొంత అనుభవం ఉంది. నేను ఫారెస్ట్ మినిస్టర్‌గా నేను చాలా ప్రయత్నాలు చేసాను. డబ్బాలు పెట్టి, బండ్లు పెట్టి నీరు పోయించాను. మా ఊరులోనే పది మంది కూలీలను కూడా పెట్టాను.

ఈ కందకాలకు గట్ల వెంబడి మట్టి త్రవ్వి కందకం చేస్తారు కాబట్టి, ఆ రైతుకు ఒక్కొక్కరికి 10 చెట్లు ఇచ్చి, చెట్టుకు రూ.500-1000 లెక్క గట్టి, అతనికే సంవత్సరానికి ఇద్దాము. వారికి అదొక ఆదాయం అవుతుంది. అదే విధంగా విత్తనాల విషయంలో గాని, మరేవిషయంలో గాని జత చేసి సన్న చిన్నకారు రైతాంగానికి ఆదాయం వచ్చే ఉపాయం దీర్ఘకాలికంగా చూడాల్సిన అవసరం ఉంది.

ఈలోపల 70-80శాతం పూర్తి అయినటువంటి ప్రాజెక్టులన్నింటినీ యుద్ధ ప్రాతిపదిక మీద ఒకట్రెండేళ్లలో ఆ ప్రాజెక్టులు పూర్తి చేసి, లక్షలాది ఎకరాలకు ప్లాన్ చేస్తున్న వాటిలో భాగంగానే ముఖ్య మంత్రి గారికి వివరిస్తున్నాను. సుమారు రూ.7లక్షల నెట్టంపాడు, కల్వకుర్తి, బీమా ప్రాజెక్టులకు సంబంధించి మహబూబ్ నగర్ జిల్లా వారిని ఒక సంవత్సరం ఆగమనండి. 7లక్షలు సంవత్సరానికి ఇస్తే చలా సంతోషం ప్రజలకు కాదా, ప్రభుత్వానికి కాదా. ఎక్కడెక్కడ 70-80 ఎకరాల ప్రాజెక్ట్ అప్పట్లో రైతుకు భరోసా ఇవ్వలేదా అంటే అది ఇప్పుడు మానేసారు కాబట్టి అవసరం లేదు. అంటే కాంగ్రెస్‌ను తిట్టడం మొదలు పెట్టినప్పుడు ఆ మాట చెప్పారు గాని, ఇప్పుడు తిట్టేది లేదు కాబట్టి, వాస్తవాన్ని మాట్లాడుకుందాం.

**4.10 సా.** అధ్యక్షా, పశు క్రాంతి పథకం క్రింద లక్షపశువులను మేము ఆనాడు కొనుగోలు చేసి రైతాంగానికి అందచేశాము. ఆ పథకం వల్ల రైతాంగానికి కొంత మేలు జరిగిందని కొందరు సలహా ఇస్తున్నారు . కనుక ఇటువంటి పథకాలను మీ పథకాలతో తోడు చేద్దామని అంటున్నాను. ఇటువంటి పథకాలతో ఆ రోజుల్లో రైతులకు భరోసా ఇచ్చామని తెలియచేస్తున్నాను. మూడు, నాలుగు విషయాలపై మాట్లాడితే నేను, ముఖ్యమంత్రి గారు మాట్లాడుకుని, ఈ సభలో మాట్లాడుతున్నాననే అపవాదు సభ నుంచి చర్చకు రాకూడదనుకుంటున్నాను. నేను ముఖ్యమంత్రి గారికి ప్రోత్సాహాన్ని, స్పిరిట్‌ని, అందించి ఆ ఆలోచనల వైపు మనం అణుక్షణం అడుగులు వేసే విధంగా ముందుకు వెళ్దామని గుర్తు చేస్తున్నాను. అధ్యయనాలు చేసి ప్రభుత్వానికి సలహాలని అందచేస్తున్నాను. ముఖ్య మంత్రి గారు యూనివర్సిటీలో సమావేశాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇటువంటి సమావేశాలను ఏర్పాటు చేస్తూ ఉంటే వ్యవసాయం ఒక పండుగలా, ప్రజలకు న్యాయం జరిగే విధంగా ఉంటుంది. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత ఎవరూ మరచి పోని విధంగా, ఈ తెలంగాణ ప్రభుత్వం అగ్రభాగాన ఉండే విధంగా మేము సహకరిస్తామని తెలియచేస్తున్నాను. సమయం కొద్ధిగా ఉన్నది. మా ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, ఎక్కువ కాలంపాటు పరిపాలించామని, మా ఆకాంక్షలు తీరలేదని అనకుండా, మమ్ములను ఇక్కడ ఉంచారు. కనుక మిమ్ములను తొందరపెడుతున్నాము. కానీ మిమ్ములను విమర్శిస్తున్నట్టుగా అనుకోవద్దని తెలియచేస్తున్నాను. ఆకాంక్షలు ఎదురు తిరిగితే మీ మీదకు వస్తాయో, మా మీదకు వస్తాయో, లేక ఇద్దరికి కలిపి వస్తాయో అన్నది మా భయం. సంవత్సరంన్నరా పూర్తి కావస్తోంది. ప్రాముఖ్యత ఉన్నటువంటి వ్యవసాయానికి ఒక వి.సి., పరిశోధకులు, ఎక్స్‌టెన్షన్ అధికారులు లేరు. కనుక ఈ విషయాన్ని పర్సనల్‌గా కానీ తీసుకోవలసిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా మీరు పయనించాలని చెబుతున్నాము. వి.సి.లు లేరంటే మీరు వెంటనే నియమించుకుంటారని మీ ప్రభుత్వాన్ని పెట్టుకున్నాము. కె.సి.ఆర్. గారైతే ఈ ప్రక్రియలను తొందరగా పూర్తి చేస్తారని ప్రజలు విశ్వసించారు. అందుకే ఆ విశ్వాసాన్ని వమ్ముచేయవద్దని గుర్తు చేయడానికి మాట్లాడుతున్నాను. మీరు, మేము చేసిన లోపాలను మాకు చెప్పడంతోపాటు, అటువంటి లోపాలు మీ దగ్గర నుంచి జరుగకుండా చూసుకోవడం మంచిది. మా లోపాలను మేము ఆత్మవిమర్శ చేసుకుంటాము. అటువంటి లోపాలు మీరు చేయకుండా సలహాలు ఇవ్వడం మావంతు బాధ్యత. ఆ ప్రక్రియలో భాగంగానే మేము పని చేస్తున్నాము. ఈ విషయాలను మీరు స్వీకరించాలని మనవి చేస్తున్నాను. అప్పుడప్పుడు కాంగ్రెస్ పార్టీ ఏమి చేసిందంటున్నారు. కొన్ని విషయాల్లో ఏ పార్టీ అయినా తప్పు, చేయవచ్చు ఒప్పు చేయవచ్చు. 2004వ సంవత్సరంలో 56 టన్నులు ఫుడ్ గ్రైన్స్ ఉంటే ప్రస్తుతం 107 టన్నులు ఫుడ్ గ్రైన్స్ తెలంగాణ ప్రభుత్వంలో ఉన్నాయి. 57 సంవత్సరాల్లో ఇంక్రీజ్ అయిన పరిస్థితిని గమనించాలి. నేషనల్ ఆవరేజ్ కంటే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ గ్రోత్ 5శాతం ఎక్కువగా ఉన్నది. ఎక్కడైనా కర్షప్షన్ జరిగాయి అంటే అవి వ్యక్తి గతమైన విషయాలు. ఇటువంటి ఆరోపణలు ఎవరిపైన ఉంటే వారిపై ఎప్పుడైనా చర్యలు, ఎంక్వైరీలు, య్యాక్షన్ ఉంటాయి. ఒకవేళ ఇప్పుడు దొరకక పోయినా, ఎప్పుడు దొరికినా చర్యలు ఉంటాయి. ఇటువంటి విషయాలను పదే పదే చెప్పుకుంటూ దాటవేయడమనేది పద్ధతి కాదు. ఇటువంటి విషయాలపై తీవ్రంగా చర్యలు తీసుకునే విధంగా ఉండాలని తెలియచేస్తున్నాను. నిజాం షుగర్ ఫ్యాక్టరీలో బోనస్‌లు ఇచ్చే విషయాలను గుర్తు చేస్తున్నాను. ఏదైనా రైతుకు ఉపయోగపడే కొన్ని సజెషన్స్‌ను ఇచ్చాము. ఇటువంటి విషయాలు అన్నింటినీ కలుపుకుని రైతుని స్థిరంగా నిలబెట్టే విధంగా మీరు అధ్యయనం చేయాలి.

రుణ మాఫీ విషయాన్ని one time settlement చేసి రైతులను రుణ విముక్తులను చేసి గందరగోళ పరిస్థితుల నుంచి తప్పించి, కొత్త రుణాలను ఇప్పిస్తే వారు లక్ష యాభై వేల దాకా వడ్డీ లోను తీసుకోవచ్చు. వడ్డీతో వారు పంటలను పండించుకుంటారు. సగ భాగం ఇబ్బందులు తొలుగుతాయి. రైతులు ప్రైవేటు అప్పులకు వెళ్లకుండా ఉంటారు. ఈ విషయాన్ని చాలా క్షుణ్ణంగా ఆలోచించమని గుర్తు చేస్తున్నాను. ఈ ప్రభుత్వానికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు మరే ఏ ఇతర అంశాలపై అయినా డిబేట్‌పై సమయం తీసుకుంటాను. వ్యవసాయాన్ని బాగు చేయడానికి, సలహాలు,

సూచనలు, ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలియచేస్తున్నాను. మన ముఖ్య మంత్రి గారు నిరాశ పడ్డారు. నిరాశ పడకుండా ప్రోత్సహించి ముందుకు సాగేందుకు కొన్ని సలహాలను ఇవ్వాలని కొద్ది సమయాన్ని తీసుకున్నాను. పర్సనల్‌గా మాట్లాడి ఉంటే ఇంకా రెండు మూడు గంటలు మాట్లాడేవాణ్ణి.

శ్రీ ఇ. దయాకర్ రావు : అధ్యక్షా, ముఖ్య మంత్రి గారు చాలా విషయాలు చెప్పారు. మొదటి శాసనసభలో కూడా వీరు రైతుల గురించి అనర్గళంగా మాట్లాడారు. ఇప్పుడు 15 నెలల తరువాత కూడా అదే విషయాలపై లోతుగా చెప్పడం జరిగింది. జానారెడ్డి గారు రుణ మాఫీ గురించి కొంత క్లారిటీ ఇవ్వడం జరిగింది. ఈ సభ ద్వారా మేమందరం విజ్ఞప్తి చేసేది ఒకటే, రుణ మాఫీని one time settlement చేయండి. 50 రైతులు ఆత్మహత్య చేసుకోకుండా ఆగుతారు. ఎంత ఆలస్యం చేస్తే ఆత్మ హత్యలు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుంది. దీనిపై పూర్తి భరోసా ఇవ్వాలి. ప్రభుత్వ విధానాల వల్ల ఆత్మహత్యలు జరిగాయి. గడిచిన కరీఫ్ సీజన్‌కు మనం కరెంటు ఇస్తామన్నారు, ఇవ్వలేకపోయాము. రైతులు పంటలు వేసుకున్నారు, పంటలు ఎండిపోయాయి. రబీలో మనం పంటలు వేయవద్దని చెప్పాము. రైతులు పంటలు వేయలేదు, కానీ మీరు కరెంటు ఇచ్చారు. కానీ రైతులకు కరెంటు ఉపయోగపడలేదు. గత సంవత్సరం కరీఫ్ లోపు ఎంత కరెంటు ఇచ్చారు. రబీలో చాలా తగ్గిపోయింది. వర్షాలు పడకపోతే చాలా ఇబ్బందికర పరిస్థితులు ఉంటాయి.

4.20 సా. ఇప్పుడు సీజన్ దగ్గరకు వస్తోంది. వర్షాలు పడకపోతే రైతులు చాలా ఇబ్బందికరమైన పరిస్థితులు ఎదుర్కోవలసి ఉంటుంది. కరెంట్ మీద ముందుగానే చర్యలు తీసుకుంటే కొన్ని ఆత్మహత్యలైనా జరగకుండా ఉండేవి. మీరు అశ్రద్ధ చేశారు. కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రస్తుతం ఉన్న ముఖ్యమంత్రి గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. దాన్ని స్పీకర్ గారికి నేను పంపిస్తున్నాను. మరొక స్టేట్‌మెంట్‌లో ఒక నది మీద పోల్ వేస్తే చాలు అని, ఇంకో స్టేట్‌మెంట్‌లో కట్టేలు వేస్తే చాలు అని వార్తాపత్రికలలో వచ్చినది. కిరణ్ కుమార్ రెడ్డి గారు 1000,1500 మెగా వాట్లు కరెంట్‌ను తేవడానికి కనీసం రెండు మూడేళ్ల సమయం పడుతుందని చెప్పారు. రెండు నెలల లోపటనే చత్తీస్‌ఘడ్ నుంచి సమారు 1000,1500 మెగా వాట్లు మనం తీసుకొచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి కెసిఆర్ గారే స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఈ స్టేట్‌మెంట్‌ను కూడా స్పీకర్ గారికి పంపిస్తున్నాను. మరొక స్టేట్‌మెంట్‌లో ఏముందంటే గోదావరికి మోకాలు అడ్డం పెడితే తెలంగాణ అంతా పారుతుందని చెప్పారు. మీరు ఇవన్నీ స్టేట్‌మెంట్స్ ఇచ్చి అధికారంలోకి వచ్చారు. వాటిలో కొన్నింటినైనా అమలు చేయండి. మీరు ప్రతిపక్షాల మీద వివిధ స్థాయిలలో దాడి చేశారు. నాకు బాగా జ్వరం, దగ్గు ఉన్నది. కానీ, రైతుల అంశం కాబట్టి ప్రభుత్వానికి కొన్ని సూచనలు ఇవ్వాలన్న ఉద్దేశంతో నేను ఉండటం జరిగింది. హరీష్‌రావు గారు, నేను మీకు మనవి చేసుకునేదేమనగా, ఈ రోజు వరంగల్ మార్కెట్‌లో పత్తి క్వింటా రూ.4000లు ఉంటే రూ.1200 వందలకి అమ్ముడుపోయింది. ఇది ఎంత ఘోరమో ఒకసారి మీరు ఆలోచించండి. మీకు ఈ విషయం తెలిసిందో లేదో రైతులు మార్కెట్ ఆఫీస్ దగ్గరకు వెళ్లి అక్కడున్న అద్దాలు, బెంచీలు, కుర్చీలు మొత్తం బల్లలన్నీ పగలకొట్టారు. కాటన్‌ను సిసిఐ ద్వారా కొంటామని ఇంతకు ముందు ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఆ విషయం వాస్తవమే. గతసంవత్సరం సిసిఐ ద్వారా ఎక్కువ పత్తిని కొన్నారు. కానీ, గతపరిపాలనలో మార్కెట్‌లో సిసిఐ రేటు కంటే బయట రేటు ఎక్కువగా ఉన్నది. మీరు ఆ విషయం గురించి ఆలోచించలేదు. ఇప్పుడు మార్కెట్‌లో పత్తి పూర్తిగా పడిపోయింది కాబట్టి సిసిఐ పత్తిని కొన్నది. నేను సిసిఐ ద్వారా చరిత్రలో కొననంతగా పత్తిని కొనిపించానని ఇవాళ ముఖ్యమంత్రిగారు గొప్పగా చెబుతున్నారు.

శ్రీ టి. హరీష్‌రావు : పండిన పంటను ఆంధ్రప్రదేశ్‌లో 72 శాతం, తెలంగాణలో 91శాతం కొన్నాము.

శ్రీ ఇ. దయాకర్ రావు : ఈ రోజు మార్కెట్‌లో సిసిఐ కొంటుందా, మధ్యదళారులు కొంటున్నారా అన్న విషయం మీ దృష్టికి వచ్చింది. రైతులు ఖమ్మం, వరంగల్,అదిలాబాద్, కరీంనగర్ జిల్లాల్లో ధర్మాలు చేశారు. సిసిఐ ఎందుకు డైరెక్టుగా కొనడం లేదు. మధ్యదళారులు కొన్న తర్వాత సిసిఐ వారు రైతుల పేరు మీద డబ్బును ఇవ్వడం జరుగుతున్నది. గత సంవత్సరం ఈ విషయం మీ దృష్టికి తీసుకువస్తే సెక్రటరీ కూడా సస్పెండ్ చేశారు.

4.30 సా. మీ దృష్టికి వస్తే మీరు సెక్రటరీని కూడా సస్పెండ్ చేశారు. సస్పెండ్ చేసినంత మాత్రాన పరిష్కారం అయిందా? ఈ రోజు టెండర్ సిస్టమ్ పెట్టారు. రైతు అక్కడ అన్నా రైతుకు సంబంధం ఉండదు. ఆ విధంగా సీక్రెట్ టెండర్ పెడతారు. సరుకుని ఒకడు రూ.800లకు , మరొకడు రూ.1200లకు కొంటానని అంటాడు. వాడు సీక్రెట్ టెండర్ అయితే ఎలా? ఓపెన్ ఆక్షన్ అయితే రైతుకు నచ్చితే ఇస్తాడు, లేకపోతే లేదు. సీక్రెట్ టెండర్లు పెడితే ఎవరు ఎక్కువ రేటు పెడతారో తెలియదు. తమరి నాయకత్వంలో పెట్టారు. కొత్తగా మీరు ప్రవేశ పెట్టారు. మీరు తెప్పించుకోండి. దాని వల్ల రైతులు నష్టపోయే పరిస్థితి ఉంది. మార్కెట్‌కు పంపి తీసుకువచ్చిన తరువాత

మరల రైతు వాపస్ తీసుకువెళ్లాలంటే మీరొకసారి ఆలోచించండి. ఏదో ఖర్మ అని మార్కెట్‌లో ఏదో ఒకరేటుకు ఇచ్చిపోయే పరిస్థితి ఉంది. మిమ్ములను రిక్వెస్ట్ చేస్తున్నాను. మీరు ఎన్నో ఖర్చు పెడుతున్నారు. ఆ ఖర్చులో కొంత రైతులకు పెట్టమని రిక్వెస్ట్ చేస్తున్నాను. రైతులకు డైవర్ట్ చేయండి. ముఖ్యమంత్రిగారికి కూడా నిన్న చెప్పాను. వేరే వాటిలో తగ్గించినా బాధపడము. మార్కెటింగ్ ఫండ్ ఏర్పాటు చేయమని చెప్పాము. మీరు ఎన్నికల మ్యానిఫెస్టోలో పెట్టారు. గతంలో చాలా సందర్భాలలో పెట్టారు. మార్కెటింగ్ ఫండ్ పెడితే రైతులకు ఒక భరోసా వస్తుంది. మీరు అనుకొన్న రేటు వచ్చినప్పుడు అమ్మడానికి అవకాశం ఉంటుంది. మార్క్‌ఫెడ్ ఉంది, సెంట్రల్ గవర్నమెంట్‌కు సంబంధించిన సంస్థలు ఉన్నాయి. వాటన్నిటి నుండి కొనిపించే ఏర్పాటు చేయండి. కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్ వరంగల్ అన్ని జిల్లాలలో పత్తి వేశారు. మార్కెట్‌లో ఈ రోజు 12వేల క్వింటాల్ వచ్చింది. మార్కెట్‌యార్డ్‌లో ఒక్క ఫైల్ లేకుండా, ఒక్క బల్ల లేకుండా రైతులు పగుల కొట్టారు. పెద్ద ఎత్తున అక్కడ స్ట్రైక్ జరుగుతోంది. మీరు ఉపన్యాసాలు చెప్పడం కాదు. దయచేసి రైతులను ఆదుకునేందుకు మార్గాన్ని ఏర్పాటు చేయవలసిందిగా నేను మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. మార్కెటింగ్ ఫండ్‌ని ఎనౌన్స్ చేస్తే మీకు ఇబ్బంది ఏముంటుంది? ఇవాళ ఒడ్ల రేట్లు చూస్తే, ఇప్పటికే మార్కెట్‌లోకి ఒడ్లు వచ్చాయి. సీజన్ మొదట్లోనే వరి వేసుకున్నచోట్ల నుండి ఒడ్లు మార్కెట్‌కు వచ్చేశాయి. బావుల క్రిందనో, చెరువుల క్రిందనో వరి సాగు చేసిన వాళ్లకి ఒడ్లు కోతకు వచ్చాయి. ఆ ఒడ్లు క్వింటాలు ఎంత ధరకు అమ్ముతున్నారనే వివరాల్ని కనీసం జనగాం మార్కెట్ నుండి తెప్పించుకున్నా మీకు తెలుస్తుంది. క్వింటాలు రూ.1200/-కు అమ్ముతున్నారు. ప్రభుత్వం వారి రేటు రూ.1410/-, రూ.1450/- గా ఉంది. కానీ, మార్కెట్‌లో రైతులు రూ.1200 కే అమ్ముకుంటున్నారు. అయినా మీరు ఐకేపీలను ఇంకా మార్కెట్‌లోకి ఎందుకు దింపడం లేదు. మామూలుగా ఐకేపీలు ఇప్పటికే మార్కెట్‌లోకి దిగేవి. ఐకేపీలను మార్కెట్‌లోకి దింపుతామని అంటున్నారు గానీ, ఇంత వరకు దింపలేదు. రైతుల దగ్గరున్న సరుకు పోతోందనే విషయాన్ని మీకు తెలియజేస్తున్నాను.

ఇది వరకు ఒడ్లు కొనే రైస్ మిల్లర్లు ఇప్పుడు కొనడం లేదు. ఎందుకు కొనడం లేదని అడిగితే, ఎఫ్‌సిఐ వాళ్లు ఇది వరకు మా దగ్గర కొనేవాళ్లు, ఇప్పుడు కొనడం లేదు అందువల్ల మేం ఒడ్లు కొనడం లేదని వాళ్లు చెబుతున్నారు. మీరు ఎఫ్‌సిఐ వాళ్లతో మాట్లాడండి. ప్రభుత్వ అధికారులు, మంత్రులందరూ ఇక్కడ ఉన్నారు. ఎఫ్‌సిఐ వాళ్లు కొంటే రైస్ మిల్లర్లు కొనేందుకు అవకాశముంటుంది. దయచేసి, కొన్ని పనులన్నా మీరు చేసి రైతాంగాన్ని ఆదుకోండి.

ఉపాధి హామీ పథకం గురించి చెప్పారు. ముఖ్యమంత్రి గారిని మమ్మల్ని ఢిల్లీకి తీసుకువెళ్లమని చెప్పండి. మంచి స్కీము అది. దాన్ని వ్యవసాయంతో అనుసంధానం చేయండి. ఇప్పటికే రైతులతో అనుసంధానం ఉన్నది. కానీ, రాళ్లేరినందుకో, బావులు త్రవ్వినందుకో, గుంటలు పూడ్చేందుకో, గట్లు కట్టేందుకో, చెట్లు కొట్టేందుకో ఈ స్కీముని ఉపయోగిస్తున్నారు. దానికంటే ఉపాధి హామీ పథకం ద్వారా రైతు కూలీలను 50 శాతం పెట్టుకునే అవకాశం ఉంది. మనమంతా కలిసి కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళదాము. ముఖ్యమంత్రి గారిని నాయకత్వం వహించమని అంటున్నాము. మమ్మల్ని కేంద్రం వద్దకు తీసుకువెళ్లండి. మన రాష్ట్రానికి చెందిన మంత్రి శ్రీ బండారు దత్తాత్రేయ గారు, అలాగే, వెంకయ్యనాయుడు గారు వంటి వాళ్లందరూ కేంద్రంలో ఉన్నారు. వాళ్లందర్నీ తీసుకునిపోయి ఈ రాష్ట్రం..

మేడమ్ డిప్యూటీ స్పీకర్: దయాకర్ రావు గారూ.. దయచేసి, క్లారిఫికేషన్ అడగండి.

శ్రీ ఇ.దయాకర్ రావు: మాట్లాడొద్దంటే పూరకుంటాను మేడమ్.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: నిన్న మీరు మాట్లాడారు కదా?

శ్రీ ఇ.దయాకర్ రావు: ముఖ్యమంత్రి గారు మాట్లాడారు. జానారెడ్డి గారు మాట్లాడారు, నేను కూడా మాట్లాడాను.

శ్రీ టి.హరీష్‌రావు: క్లారిఫికేషన్ అడగండీ.

శ్రీ ఇ. దయాకర్ రావు: ఇది క్లారిఫికేషనే. నేనిచ్చేవి సూచనలే. ఉపన్యాసం కాదు. మీకిష్టం లేకపోతే పూరకుంటానయ్యా.

MADAM DEPUTY SPEAKER: Dayakar Rao garu.. Please address the Chair.

శ్రీ ఇ.దయాకర్‌రావు: మేడమ్.. క్లారిఫికేషనే నేను అడిగేది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్:దయాకర్‌రావు గారూ.. క్లారిఫికేషన్ అన్నప్పుడు సూటిగా అడగండి. మంత్రి గారు సమాధానం చెబుతారు.

శ్రీ ఇ.దయాకర్ రావు: పెద్ద ఎత్తున రెండు రోజులు చర్చ పెడతాము, మూడు రోజులు చర్చ పెడతాము అని చెప్పారు. మేము చెప్పే వాటిల్లో ఏమన్నా ఇబ్బందులున్నాయా?

మేడమ్ డిప్యూటీ స్పీకర్: ఇది క్లారిఫికేషన్ కదా. నిన్న మీరు ఈ అంశంపై మాట్లాడారు కదా?

శ్రీ ఇ.దయాకర్ రావు: మేడమ్, తెలంగాణాలో రైతుల ఆత్మహత్యలు ఎక్కువ అవుతున్నాయి. మహారాష్ట్రలో ముఖ్యమంత్రి గారు రైతు సభల్ని పెట్టి ప్రజల్ని చైతన్యవంతుల్ని చేస్తున్నారు. మనకంటే అక్కడ ఎక్కువ ఆత్మహత్యలు జరుగుతున్నాయి. మీరు కూడా ఆ

విధంగా రైతు సభల్ని ఏర్పాటు చేయొచ్చు. మంత్రులు మార్కెట్ యార్డుల్లోకి పోయి చూడండి. ప్రత్తి, ఒడ్లు, మొక్క జొన్నలు వస్తాయి. మంత్రులు పోయి మార్కెట్ యార్డులో కూర్చుంటే ప్రజలకు భరోసా వస్తుంది. ముఖ్యమంత్రి గారు కూడా జిల్లాల్లో రైతు సభలు పెట్టి, మార్కెట్ యార్డుల్లోకి వెళ్లండి. అక్కడ మహారాష్ట్రముఖ్యమంత్రి గారు కూడా జిల్లాల్లోని మార్కెట్ యార్డుల్లోకి పోతున్నారు. మమ్మల్ని అందర్నీ కేంద్రం దగ్గరకు తీసుకువెళ్లండి. సెంట్రల్ అగ్రికల్చర్ మినిస్టర్ గారు ఏమన్నారు? ఒక్కసారి మీరు ఆలోచించండి. అగ్రికల్చర్ మినిస్టర్ గారు మాకు ఒక్క రిపోర్టు రాలేదని ఓపెన్‌గా చెప్పాడు. 14 రాష్ట్రాల రిపోర్టులు వచ్చాయి గానీ, ఒక్క తెలంగాణా రాష్ట్రానికి సంబంధించిన రిపోర్టు రాలేదని కేంద్ర మంత్రే స్వయంగా చెప్పాడు. కాబట్టి, నేను ఒక్కటే అంటున్నాను. ముఖ్యమంత్రి గారు కూడా పెద్ద ఎత్తున చెప్పారు. వర్షాలు పడ్డా కూడా రైతులు సుఖంగా లేరన్నారు. వాస్తవమే. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, మీరు తీర్మానం చేసి, రాష్ట్రం నుండి కేంద్ర దగ్గరకు రిపోర్టు పంపించి ఒత్తిడి చేసే ప్రయత్నం చేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

గతంలోని ప్రభుత్వాలు మారటోరియం విధించాయి. మారటోరియం విధించే ప్రయత్నం చేయండి. కనీసం మూడేళ్లవరకు రైతులు చెల్లించాల్సిన అప్పులు ఎవ్వరూ అడగవద్దు అని ప్రభుత్వం నుండి ఒక్కసారి జీఓ ఇస్తే ప్రైవేటు అప్పులు అడిగేందుకు అవకాశముంటుంది, ఇంట్రస్ట్ కూడా పడదు. మారటోరియంకు సంబంధించి ఒక బిల్లు ప్రవేశపెట్టవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను. క్రాప్ ఇన్సూరెన్స్ విషయంలో కూడా గందరగోళమైన పరిస్థితి ఉన్నది. కేంద్రం మీద మనం నెట్టేసే బదులు రాష్ట్రప్రభుత్వం కూడా కేంద్రం మీద ఒత్తిడి చేసి, రాష్ట్రప్రభుత్వం నుండి చర్యలు తీసుకోవాల్సిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

అదేతీరుగా డ్రిప్, మైక్రో ఇరిగేషన్ విషయంలో మంచి స్పందన కనపరిచారు. సబ్సిడీ కూడా బాగానే ఇస్తున్నారు. కానీ, పాసుబుక్కులు కావాలని నిబంధనలు పెట్టేసరికి, తెలివున్న రైతుకే ఆ సబ్సిడీ అందుతోంది. అందువల్ల పాసుబుక్కులు లేనిచోట్ల, పహాణీ నఖలు ఇచ్చే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. మీరు పాసుబుక్కులు అనడిగితే అవి ఉండటం లేదు కాబట్టి, పహాణీ నఖలు ఉంటే ఇచ్చే ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. అదేతీరుగా, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలకు మీరు ప్రోత్సాహం ఇవ్వండి. మహారాష్ట్రలో విపరీతంగా ప్రోత్సాహమిస్తున్నారు. గొర్రెలు పెంపకం, డెయిరీ, ఫిషరీస్, పౌల్ట్రీ పరిశ్రమలకు చెందిన చిన్నచిన్న రైతులకు అనుబంధంగా ఇస్తే బాగుంటుంది. లేకపోతే ఆర్థిక బాధలతో చనిపోయిన కుటుంబాలకు సబ్సిడీ ద్వారా అందివ్వాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. అదే తీరుగా పెద్దలు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి గారు, ముఖ్యమంత్రి గారు పెద్ద ఎత్తున విత్తనాల గురించి చెప్పారు. చాలా సంతోషం. తెలంగాణా విత్తనాల హబ్ కావాల్సిందే. తెలంగాణాలో ఏ పంటలు తీసుకున్నా సంతోషమే. చాలా సంతోషం. అది మీరు మాటల్లో కాదు, చేతల్లో చూపెట్టండి. నేను మిమ్మల్ని ఒక్కటే కోరుతున్నాను. ఇప్పుడు విత్తనాల సబ్సిడీ ఎట్లాగయితే ఇస్తున్నారో అది గతంలో కూడా ఇచ్చారు. అది మీకు గుర్తున్నదా? గతంలో పరిపాలించిన వాళ్లు 50 శాతం సబ్సిడీ ఇస్తే, మీరు దాన్ని 33 శాతానికి పరిమితం చేశారు.

ప్రస్తుతం మార్కెట్‌లోకి పల్లీ వచ్చింది. పల్లీలు మార్కెట్‌లో ఒక క్వింటాలు రూ.5,200 లకు అమ్మడం జరుగుతోంది. మీరు ఆ వివరాలను తెప్పించుకోండి. కానీ, మీరు విత్తనాలను రూ.9 వేలకు కొని, 33 శాతం సబ్సిడీ కింద రూ.6,500 లు లేదా రూ.6,300 లకో ఇస్తూ ఉన్నారు. అంటే, బయట తక్కువ రేటుకు దొరుకుతోంది. కాంగ్రెస్ ప్రభుత్వంలో 50 శాతం విత్తనాలకు సబ్సిడీ ఇస్తే, మీరు 33 శాతం మాత్రమే తగ్గించారు. విత్తనాలకు సబ్సిడీ ఇస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పినపుడు విని సంతోషపడ్డాము. మీరు చేసిన దానిలో కూడా పొరపాట్లు ఉన్నాయి. ఎందుకు 50 శాతం నుంచి 33 శాతానికి తగ్గించారు? మార్కెట్‌లో రూ.5,200 లకు పల్లీలు అమ్ముతుంటే, మీరు రూ.6,300 లకు పల్లీ విత్తనాలు అమ్మితే అది ఎంతవరకూ న్యాయమో ఒక్కసారి మీరు ఆలోచించండి. ఇలాంటి చిన్న చిన్న పొరపాట్లు జరగడం వల్ల రైతుల ఆత్మహత్యలు జరుగుతున్నాయి.

డి.ఏ.పి., యూరియా వేల రూపాయల రేటు ఉన్నది. ఎకరానికి రెండు బస్తాలు ఒక బస్తా యూరియా, ఒక డి.ఏ.పి. సబ్సిడీ క్రింద ఇచ్చే ఏర్పాటు చేయండి. రైతులకు ఎంతో వూరట కలుగుతుంది. మనం అనవసరంగా వేలకోట్లు ఖర్చుచేస్తున్నాము. రైతులు అప్పులు తెచ్చుకుని ఇబ్బంది పడుతున్నారు.

నిజామాబాదు జిల్లాలో చెరకు రైతులకు చాలా చిన్న బాకీలున్నాయి. మీరు ఆ ప్రాంతంలో ఉండి కూడా ఈ సమస్య ఏర్పడటం అంటే ఇంతకంటే ఘోరం ఇంకేది లేదు. రైతుల కోసం కనీసం చిన్న చిన్న కార్యక్రమాలు చేయండి. 60 సంవత్సరాల రైతుకు రూ.1000 ల పెన్షన్ ఇవ్వండి. చిన్నచిన్న రైతులు అక్కడా, ఇక్కడా బంగారం తాకట్టు పెట్టి అప్పులు తెచ్చుకుని ఇళ్లు కట్టుకున్నారు. వారికి ఇళ్లు మంజూరైనా డబ్బులు రావడం లేదు. రూ.50,000/ లేదా రూ.1,00,000/ లు ఉన్న వాటికి ఆ డబ్బులు ఇప్పిస్తే రైతులకు ఎంతో ఊరట కలుగుతుంది. ఆ ప్రాజెక్టు నుంచి నీళ్లు తీసుకువస్తా,

ఇక్కడ నుంచి నీటిని తీసుకువస్తా అని పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇవ్వకుండా కనీసం ఇలాంటి చిన్న చిన్న కార్యక్రమాలు చేయడం వల్ల రైతులకు ఎంతో ధైర్యం కలుగుతుంది.

రైతులకు ఆరోగ్య కార్డులు ఇవ్వండి. వారికి డెంగీ జ్వరం వచ్చే అవకాశం చాలా ఎక్కువ. నేను ఒకరోజు పోలీసుస్టేషన్‌లో ఉంటే నాకు దోమ కుట్టడం వల్ల ఆ జ్వరం వచ్చింది. నాకు ఎమ్.ఎల్.ఏ. కార్డు ఉంది కాబట్టి ఆసుపత్రిలో వైద్యం నాకు ఉచితంగా దొరుకుతుంది. రైతుకు డెంగీ జ్వరం లేదా స్వైన్ ఫ్లూ జ్వరం వస్తే లక్ష నుంచి రెండు లక్షల రూపాయలు ఖర్చవుతుంది. ఒక్క ఊరిలో వంద మందికి జ్వరాలు వచ్చాయి. నేను ఫోన్‌చేసి చెప్పాను. లక్ష్మారెడ్డి గారికి కూడా తెలుసు. కలెక్టరు గారు ఫోన్‌చేశారు. ఒక్కొక్కరికీ రూ.3 నుంచి రూ.4 లక్షల ఖర్చయింది. అక్కడ నలుగురు చనిపోయారు.

ఇరిగేషన్ శాఖా మంత్రిగారిని నేను ఒక రిక్వెస్ట్ చేస్తున్నాను. ఒక ప్రాజెక్టు పూర్తయి నీరు పారాలంటే చాలా సమయం పడుతుంది. కొంత చేస్తున్నారు. కానీ, రాబోయే వేసవి కాలంలో చాలా ఇబ్బంది అవుతుంది. ఎస్.ఆర్.ఎస్.పి. గానీ, దేవాదుల ప్రాజెక్టులోగానీ నీటిని నింపితే రైతులకు ఊరట కలుగుతుందని నేను ఈ సందర్భంగా చెబుతున్నాను. రూ.1 లక్షరుణాల్ని వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయండి. మార్కెటింగ్ ఫండ్ క్రింది రూ.1000 కోట్లు పెట్టండి. ప్రత్తి ధర ఒక క్వింటాలుకు రూ.800 లు, లేదా రూ.1200 లుగా పెడితే, రైతుల ఆత్మహత్యలు జరగవా? ప్రభుత్వం నుంచి రూ. 500 లు సపోర్ట్ చేయండి. బోనస్ ఇవ్వండి. కేంద్రప్రభుత్వం వద్దకు వెళ్లి వారిని ఒప్పించే ప్రయత్నం చేయండి. ప్రత్తి ఒక క్వింటాలుకు రూ.5 వేలు వచ్చే విధంగా చేయండి. ఐ.కే.పీ.ని మార్కెట్‌లోకి దింపండి. రైతులను ఆదుకునే ప్రయత్నం చేయండి. పెద్ద పెద్ద ఉపన్యాసాలు చెప్పి చెవిలో పువ్వులు పెట్టే ప్రయత్నం చేయవద్దని ఈ ప్రభుత్వానికి నేను విజ్ఞప్తిచేస్తున్నాను.

4.40 సా. మంత్రుల స్టేట్‌మెంట్లను ఆపమనండి. లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి గార్ల స్టేట్‌మెంట్లు గందరగోళంగా ఉన్నాయి. ఆ స్టేట్‌మెంట్లను ఆపమనండి.

మేడమ్ డెప్యూటి స్పీకర్ : ఖాద్రీ గారు మాట్లాడండి.

శ్రీ ఇ. దయాకర్ రావు : మేడమ్ ఒక్క నిమిషం. మహబూబ్‌నగర్ జిల్లా శ్రీశైలం ప్రాజెక్టుకు సంబంధించినరైతుల సమస్య ఇది. 2000 మంది రైతులను అరెస్ట్ చేశారు. వాళ్ల కోరికలు మీకు తెలుసు. 1400 మంది రైతులు .....

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ ఇ. దయాకర్ రావు (మైక్ లేకుండా) : ఒక్క నిమిషం మేడమ్.

మేడమ్ డెప్యూటి స్పీకర్ : ఆ వివరాలను పంపించండి. రెండు సార్లు ఖాద్రీ గారిని పిలిచాను. వారిని అగౌరవపరచినట్లు అవుతుంది. నేను మీకు రెండు సార్లు అవకాశం ఇచ్చాను. మీరు దానిని వినియోగించుకోలేదు. మీరు సబ్జెక్ట్ డీవియేట్ అవుతున్నారు. మీరు చైర్‌ని డిక్టేట్ చేయకండి.

(అంతరాయం )

దయాకర్ రావు గారు, మీరు కంప్లీట్ చేసిన తరువాత మళ్లీ మైక్ అడిగితే ఎట్లా? అది పద్ధతి కాదు. సభా మర్యాదలను మీరు, నేను, అందరూ కాపాడాలి.

శ్రీ ఇ. దయాకర్ రావు : అధ్యక్షా, 1400 మంది రైతుల అడ్రెస్‌లు ఉన్నాయి. కోదండరామ్ గారు, రిటైర్డ్ జడ్జ్ అయిన చంద్రబోస్ గారు కూడా అప్రూవ్ చేశారు. ఎఫ్ఐఆర్ కాపీలతో వివరాలు ఉన్నాయి. ముఖ్యమంత్రి గారు లేరు కాబట్టి ఆ వివరాలను హరీష్‌రావు గారికి పంపిస్తున్నాను. వారికి సహాయం చెయ్యమని మనవి చేస్తున్నాను.



డా.జి. చిన్నారెడ్డి (వనపర్తి): అధ్యక్షా, లింగాయితులకు గురువైన బసవేశ్వర్ గారు రైతుల గురించి ఏమన్నారంటే, పవిత్రమైన రైతుల యొక్క పాదాలను నాకు చూపించండి, నేను ఆ రైతు

పాదాలకు దండం పెడతాను అని అన్నారు. రైతు దేహం చాలా పరిశుద్ధమైనది. రైతుల మైండ్ అంతకంటే పరిశుద్ధమైనది. అలాంటి పరిశుద్ధమైన మైండ్ నుండి చాలా పరిశుద్ధమైన ఆలోచనలు వస్తాయి, అలాంటి గొప్ప రైతు ఈరోజు కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో చాలా కష్టాలలో ఉన్నాడు. నాకంటే ముందు మాట్లాడిన గౌరవ సభ్యులందరూ మనవిచేశారు. దాదాపు 1200 మందికి పైగా రైతులు, జూన్ 2 వతేదీ నుండి ఈనాటి వరకూ ఆత్మహత్యలు చేసుకోవడం జరిగిందని ఎన్‌సిఆర్‌డి రిపోర్ట్ మనకు చెబుతుంది. అదే విధంగా కేంద్రప్రభుత్వంలో వ్యవసాయ శాఖామంత్రిగా పనిచేసినటువంటి భానుప్రతాప్ సింగ్ గారు అన్నది ఏమిటంటే, ఈనాడు ప్రపంచంలో ఉన్న ఏ అభివృద్ధి చెందిన దేశంలోనైనా చూడండి, అభివృద్ధి చెందిన దేశాలు మొట్టమొదటగా వ్యవసాయం పైన, అక్షరాస్యత పైన చాలా శ్రద్ధ పెట్టాయి అని చెప్పారు. వ్యవసాయం, అక్షరాస్యత ఎక్కడ అభివృద్ధి చెందుతాయో ఆ దేశం బాగా అభివృద్ధి చెందుతుందనే మాట చాలా కాలం క్రితమే వారు మాట చెప్పడం జరిగింది. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని నిర్లక్ష్యం చేయవద్దు, వ్యవసాయంపై ఎక్కువ శ్రద్ధ పెట్టమని సవినయంగా మనవిచేస్తున్నాను. కొత్తగా ఏర్పడిన రాష్ట్రం కూడా పది శాతం అభివృద్ధి సాధించాలి అనుకుంటే, వ్యవసాయంలో నాలుగు శాతం పైబడి అభివృద్ధి సాధిస్తే మనం ఓవరాల్‌గా పది శాతం అభివృద్ధి సాధించడానికి అవకాశం ఉంటుందని నేను సవినయంగా మనవిచేస్తున్నాను. మన తెలంగాణ సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా అవుతుందని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. తెలంగాణ ఒక డ్రై స్టేట్. ఇక్కడ విత్తనోత్పత్తికి అనుకూలమైన వాతావరణం ఉంది. కోస్తా ఆంధ్రాలో విత్తనోత్పత్తిని చేయలేము. గాలిలో తేమ శాతం ఎక్కువగా ఉంటుంది. మనం ఉత్పత్తి చేసే విత్తనాలను దాచుకోడానికి అక్కడ అవకాశం లేదు. తెలంగాణలో గాలిలో తేమ చాలా తక్కువగా ఉంటుంది. వాతావరణ పరిస్థితులు మనకు అనుకూలంగా ఉన్నాయి కాబట్టి విత్తనోత్పత్తికి అవకాశం ఉందని మనవిచేస్తున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు తెలంగాణ రాష్ట్రంలో 364 సీడ్ కంపెనీలు హైదరాబాద్, హైదరాబాద్ చుట్టూ ఉన్న ప్రాంతాలలో ఉన్నాయని ముఖ్యమంత్రి గారు చెప్పడం జరిగింది. 364 విత్తన కంపెనీలు ఈ 15 నెలల్లో వచ్చాయా? మీరు చేసిన విత్తనోత్పత్తి నినాదంతో ఈ కొత్త కంపెనీలు వచ్చాయా అని అడుగుతున్నాను. దేశానికి అవసరమైన అరవై శాతం విత్తనాలు, తెలంగాణలో ఉత్పత్తి అవుతున్నాయని చెబుతున్నారు. అవన్నీ ప్రైవేట్ సీడ్ కంపెనీలు. వాళ్లకు లాభాపేక్ష తప్ప సేవాభావం లేదని మనవి చేస్తున్నాను. రైతు సాధారణ ధాన్యాన్ని ఉత్పత్తి చేస్తే, మార్కెట్‌లో ధర తక్కువగా ఉంటుంది. అదే విత్తనోత్పత్తి చేసి, ఈ కంపెనీలకు ప్రొడ్యూస్ చేసిన విత్తనాలకు సప్లై చేస్తే, ఎక్కువ ధర పొందడానికి రైతుకు అవకాశం ఉంటుంది తప్ప లాభం మాత్రం ఆ విత్తన కంపెనీలకు పోతుందని నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

4.50 సా. అందుకనే మీరు కేవలం ఒక నినాదం మాదిరిగా దీనిని వాడుకోవద్దు. ఈ తెలంగాణ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ ఆఫ్ ఇండియా చేస్తామని చెప్పడం కాకుండా విత్తన ఉత్పత్తికి రైతులకు ఎక్కువ అవకాశం ఇవ్వండి. వ్యవసాయానికి సంబంధించి వ్యవసాయ శాఖ పరిధిలో, నియంత్రణలో వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉన్నది. విశ్వవిద్యాలయం కింద రీసెర్చ్ స్టేషన్‌లు ఉన్నాయి. డిపార్ట్‌మెంట్ కింద విశ్వవిద్యాలయమే కాకుండా విశ్వవిద్యాలయ కళాశాలల కింద అగ్రికల్చర్ ఫామ్స్ ఉన్నాయి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: మీరు కేవలం క్లారిఫికేషన్‌లు చెప్పండి.

డా.జి. చిన్నారెడ్డి: మేడమ్, నాకు ఇంకా కొద్ది సమయం ఇవ్వండి. మీరు డిపార్ట్‌మెంటు ద్వారా గానీ విశ్వవిద్యాలయం ద్వారా గానీ విత్తనోత్పత్తి చేయించి రైతుకు చాలా తక్కువ ధరకు సరఫరా చేసేందుకు ప్రయత్నం చేయాలి. తమిళనాడు రాష్ట్రంలో సీడ్ కార్పోరేషన్ లేదు. కేవలం తమిళనాడు అగ్రికల్చరల్ యూనివర్సిటీ మాత్రమే విత్తనోత్పత్తి చేసి రైతు ఒక పోస్టు కార్డు రాసినా కూడా ఆ రైతుకు ఆ విత్తనాలను పోస్ట్ ద్వారా పంపించే విధానం అమలుజరగడం చూస్తున్నాం. విత్తన కంపెనీలు మన రాష్ట్రంలో చాలా ఎక్కువగా ఉన్నాయని మనం మురిసిపోతే తెలంగాణ రైతాంగానికి ఎలాంటి లాభం జరగదు. రైతులు ఎక్కువగా ఆత్మహత్యలు చేసుకుంటున్న విషయాన్ని గమనిస్తే, ముఖ్యంగా ఎక్కడైతే సాగునీటి జలాలు నికరంగా అందుతున్నాయో ఆ ప్రాంతంలో రైతుల ఆత్మహత్యలు చాలా తక్కువగా ఉంటాయి. వర్షాధారం మీద ఆధారపడి పంటలువేసిన చోట రుతుపవనాలు రాకసకాలంలో వర్షాలు కురవకపోవడంతో రైతుల ఆత్మహత్యలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలియజేస్తున్నాను. ముఖ్యంగా నీరు, నిధులు, నియామకాలతో తెలంగాణ రాష్ట్రం కావాలని మనం పోరాడాం, కొట్లాడాం, సాధించుకున్నాం. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మన ప్రాంతానికి నీటి కేటాయింపు ఉన్నా కూడా ప్రాజెక్టులు నిర్మించకపోవడంవల్ల ఉమ్మడి రాష్ట్రంలో 40శాతం ప్రాంతానికి నీటిపారుదల సౌకర్యం ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత 20శాతం పంటలు పండే పొలాలకు కూడా నీటిసౌకర్యం లేదని మనవిచేస్తున్నాను. గత ప్రభుత్వాల కాలంలో నీటిపారుదల ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసి పనులు మొదలుపెట్టగా కొన్ని ప్రాజెక్టులలో

ఎక్కడెక్కడ 70, 80, 90 శాతం పనులు పూర్తయ్యాయో వాటిని మీరు ముందుగా పూర్తిచేయండి. కొద్ది డబ్బుతో ఈ ప్రాజెక్టులు పూర్తయితే తెలంగాణ రాష్ట్రంలో కూడా పొరుగున ఉన్న రాష్ట్రాలతో సమానంగా నీటిపారుదల సౌకర్యం వచ్చే అవకాశముంటుంది.

చాలామంది పెద్దలు చెప్పినట్లుగా మనకుండే భూకమతాల ఆధారంగా చూస్తే మన రాష్ట్రంలో 82శాతం మంది రైతులు చిన్న, సన్నకారు రైతులే. అలాంటి చిన్న, సన్నకారు రైతులకు తాము సొంతంగా పెట్టుబడి పెట్టి వ్యవసాయంచేసే పరిస్థితి లేదు. గతంలో ప్రధానిగా ఉన్న శ్రీమతి ఇందిరా గాంధీగారు బ్యాంకులను జాతీయం చేయడంవల్ల రైతులకు విరివిగా రుణాలు దొరికే పరిస్థితి చూస్తున్నాం. బ్యాంకు నుంచి తీసుకున్న రుణంలో పొలం సాగుచేసినా వర్షాలులేక పంటలు పండకపోతే ఆ సీజన్‌లో రుణం తిరిగి చెల్లించక మరుసటి సంవత్సరానికి కొనసాగితే వడ్డీపై వడ్డీ పెరిగి రైతులపై రుణభారం పెరిగి రైతుల ఆత్మహత్యలు ఈవిధంగా జరుగుతున్నాయని చెప్పక తప్పదు. దానిని గమనించే గౌరవ ముఖ్యమంత్రిగారు ఎన్నికలకు ముందే రైతులు తీసుకున్న లక్ష రూపాయలలోపు రుణాలను మాఫీ చేస్తామని చెప్పారు. వన్‌టైం సెటిల్మెంట్ మాదిరిగా రూ.15వేల కోట్లు ఇచ్చి ఉంటే ఇపుడు ఇంతమంది రైతుల ఆత్మహత్యలు జరిగి ఉండేవి కావు. మొదటి విడతలో రూ.4250కోట్లు, రెండో విడతలో మరో రూ.4200 కోట్లు ఇచ్చినా మిగిలిన యాభై శాతం చెల్లింపు గురించి ముఖ్యమంత్రిగారి ప్రకటన సభలో ఉంచినట్లుగా, ఆ విధంగా ఈ సీజన్‌లోనే మిగిలిన యాభై శాతం రుణాలను బ్యాంకులకు తిరిగి చెల్లించి రైతులకు ఏకకాలంలో రుణవిముక్తులను చేయమని కోరుతున్నాను. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. నా నియోజకవర్గంలోని పెదమందడి మండలం, చినమందడి గ్రామంలో లక్ష్మీకాంతరెడ్డి అనే చిన్నకారు రైతు ...........

మేడం డెప్యూటీ స్పీకర్ః చిన్నారెడ్డిగారూ, క్లారిఫికేషన్లలో ఉదాహరణలు సహా వివరిస్తే ఎలా?

డా.జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, ఎక్కువ సమయం తీసుకోను. మూడు, నాలుగు పాయింట్లే చెబుతాను. 17.2.2014 నాడు లక్ష్మీకాంతరెడ్డి రూ.92,217 అప్పు తీసుకున్నాడు. 20.11.2014 నాటికి ఆ అప్పు రూ.94,461 అయినది. ముఖ్యమంత్రిగారు ప్రకటించినట్లు ఆయనకు లక్షరూపాయల రుణ మాఫీ అయి ఉంటే మొత్తం రూ.94,461 మాఫీ జరగాల్సి ఉంది.

మేడం డెప్యూటీ స్పీకర్ః చిన్నారెడ్డిగారూ, మీరు వివరాలు పంపించండి. క్లారిఫికేషన్ అడగండి. ఉదాహరణలతో సహా చెబితే చాలా సమయం తీసుకుంటుంది.

డా.జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, నేను ప్రాక్టికల్‌గా ఎగ్జాంపుల్ చెబుతున్నాను. దానికి కూడా మీరు సమయం ఇవ్వకపోతే ఎలా?

మేడం డెప్యూటీ స్పీకర్ః చాలామంది సభ్యులు మాట్లాడాల్సినవారు ఉన్నారు. ప్రతి ఒక్కరూ ఉదాహరణలు చెబితే చాలా సమయం తీసుకుంటుంది. కాబట్టి ఆ వివరాలు పంపించండి.

డా.జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, నేను మాట్లాడినదానిలో విత్తనాలు, ఇన్సూరెన్స్, రుణమాఫీ, నీటిసరఫరా అంశాలు పూర్తయినాయి. ఆ తరవాత మార్కెటింగ్ మాత్రమే ఉంది. నేను ప్రభుత్వానికి నాలుగైదు సూచనలు చేస్తున్నాను.

మేడం డెప్యూటీ స్పీకర్ః చాలామంది సభ్యులు మాట్లాడాల్సినవారు ఉన్నారు. మీరు వివరాలు పంపించండి.

డా.జి. చిన్నారెడ్డిః అధ్యక్షా, లక్ష్మీకాంతరెడ్డి రుణం 29.3.2015 నాటికి రూ.99,936 అయింది. ఆయనకు రెండు పర్యాయాలు బ్యాంకుకు మరలా రుణానికి వెళ్లాడు. ఒకవేళ ప్రభుత్వం రుణమాఫీలో లక్షరూపాయలు బ్యాంకుకు చెల్లించి ఉంటే లేక ఆయన బాకీ ఉన్న రూ.99,936 చెల్లించి ఉంటే అతను మరలా లక్ష రూపాయలు రుణం పొందే అవకాశం ఉండేది. కానీ రెండు పర్యాయాలు బ్యాంకు చుట్టూ తిరిగినా రూ.29,381 మాత్రమే ఆ రైతుకు అందినదనే విషయాన్ని ఒక ఉదాహరణగా మాత్రమే తెలియజేస్తున్నాను. రైతుల ఆత్మహత్యలు నిలువరించాలనే కోరిక ప్రభుత్వానికుంటే ప్రభుత్వం రూ.15వేల కోట్లు ఇస్తామని చెప్పింది కాబట్టి రబీ సీజన్‌కు ముందే మిగిలిన 50శాతం రుణం బ్యాంకులకు చెల్లిస్తే రబీలో పూర్తిస్థాయిలో రైతులకు అందే విధంగా చేయాలి. కమర్షియల్ ట్యాక్సెస్‌లో ఎరియర్స్ రావాలి, ప్రభుత్వ భూములు అమ్మాలి, ఎఫ్ఆర్‌బిఎం నుంచి రావాలని చెబుతున్నా అవన్నీ అయ్యే మాటలు కావు. భారతదేశంలోనే ప్రభుత్వరంగ సంస్థ అయిన ఎల్ఐసి వద్ద లక్షల కోట్ల నిధులున్నాయి కాబట్టి బ్యాంకర్లకు ఎల్ఐసి ద్వారా ష్యూరిటీ ఇప్పించితే బాగుంటుంది. తర్వాత మీరు ఎఫ్ఆర్‌బిఎం ద్వారా తీసుకొస్తారా, ప్రభుత్వ భూములమ్మి తీసుకొస్తారా, కమర్షియల్ ట్యాక్సెస్ ఎరియర్స్ ద్వారా చెల్లిస్తారా, ఆ మొత్తాన్ని ఎల్ఐసి కట్టినచో బ్యాంకులనుంచి రైతులకు రుణం దొరికే అవకాశముంటుంది.

మార్కెటింగ్ వ్యవస్థ విషయంలో గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ మార్కెటింగ్ మంత్రిగారైన హరీశ్‌రావుగారిని ఒక విషయం గమనించమని కోరుతున్నాను. మార్కెటింగ్ వ్యవస్థ గుజరాత్ రాష్ట్రంలో చాలా చక్కగా పనిచేస్తుందని మనవి చేస్తున్నాను. రైతుల ఫ్రెండ్లీగా మార్కెట్ యార్డులు, మార్కెటింగ్ కమిటీలు ఉన్నాయంటే రైతులు తమ పంటలను మార్కెట్ యార్డులలో అమ్ముకొని సంతోషంగా

బయటికి వస్తున్నారు. మన తెలంగాణ రాష్ట్రంలో అటువంటి పరిస్థితి లేదు, రైతులు దోపిడీకి గురవుతున్నారు. రైతులతో ఎన్నుకోబడిన మార్కెట్ యార్డులు ఆ రాష్ట్రంలో ఉన్నాయనే మాట తమరి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను.

5.00 సా. అలాంటి పద్ధతిని తెలుసుకునేందుకు మీరు గతంలోనే అక్కడికి వెళ్లి అధ్యయనం చేశారని తెలుసు. అదే పద్ధతిని తెలంగాణలో ప్రవేశ పెడితే రైతులకు మేలు జరిగే అవకాశం ఉంది. మధ్యాహ్న భోజన పథకం సిద్దిపేట మరియు మరికొన్ని మార్కెట్లలో మాత్రమే ఉంది. ఫైవ్‌స్టార్ హోటల్స్‌లో ఎంత చక్కగా ఉంటుందో, ఆవిధంగానే అంత చక్కటి ఆహారాన్ని గుజరాత్‌లోని మార్కెట్ యార్డుల్లో రైతులకు అందిస్తున్నారు. టోటల్‌గా మెకనైజ్డ్ సిస్టమ్‌లో రైతులకు భోజనం పెట్టే పరిస్థితిని ఈ రోజు గుజరాత్‌లో చూస్తున్నాము. అక్కడ రైతుకు అంతగా గౌరవం దొరుకుతుంది.

ఈ రోజున ఇన్సూరెన్స్ ఒకటే రైతులను ఆదుకోగలదని మనవి చేస్తున్నాను. ఇన్సూరెన్స్ కంపెనీలు మాత్రం పెద్దఎత్తున రైతులను మోసం చేస్తున్నాయి. బ్యాంకుల నుంచి లోన్స్ తీసుకుంటున్న రైతుల దగ్గర నుంచి లోన్ అమౌంట్‌లో 10శాతం డబ్బుని ఇన్సురెన్స్ కింద బ్యాంకుల కట్ చేసుకుంటున్నాయి. అసెస్‌మెంట్‌సిస్టమ్ బాగలేనందున కరువు లేదా ।డుపీడలు వచ్చినప్పటికీ రైతుకు ఇన్సురెన్స్ కంపెనీల నుంచి డబ్బులు మాత్రం రావడం లేదు. ఒకచోట ఇన్సురెన్స్ కంపెనీ 50కోట్ల రూపాయాల పరిహారాన్నిరైతులకు చెల్లించగా అక్కడ వసూలు చేసిన ప్రీమియం మాత్రం రూ.150 కోట్లుగా ఉంది. లోన్ తీసుకున్న రైతులే కాకుండా, లోన్ తీసుకోని రైతులు కట్టే ప్రీమియంలో కూడా 50శాతం ప్రీమియాన్ని ప్రభుత్వం రాయితీగా ఇచ్చి, మిగిలిన ఆ 50శాతాన్ని రైతు కట్టుకోగలిగితే బాగుంటుంది. ఇన్సురెన్స్ చేయించుకున్న కారు గానీ, ఇల్లు కు గానీ నష్టం వాటిల్లినప్పుడు పూర్తి నష్టపరిహారం పొందే వీలున్నట్లుగా పంట నష్టం జరిగినప్పుడు కనీసం ఆ రైతు పెట్టిన పెట్టుబడైన తనకు తిరిగి వస్తుందనే నమ్మకం ఉన్నప్పుడు, రైతులకు కష్టాలు వచ్చినప్పుడు ఇన్సురెన్స్ కంపెనీలు పూర్తి పరిహారాన్ని ఇచ్చే విధంగా చేయగలిగితే, ఈ రైతులు ఆత్మహత్యలకు పాల్పడే అవకాశం ఉండదని మనవి చేస్తున్నాను.

డా.ఎం.ఎస్. స్వామినాథన్ 2007వ సంవత్సరంలో రైతు పెట్టిన అన్నిరకాల పెట్టుబడులను కలుపుకొని ఆ పంటకు పెట్టుబడిపైన మరో 50శాతాన్ని కలిపి ఎమ్.ఎస్.పిని నిర్ణయిస్తేరైతుకు లాభదాయకంగా ఉంటుదని చాలా గొప్ప రెకమండేషన్‌ను ఇచ్చారు. వారు రెకమండేషన్ ఇచ్చి కూడా 8 సంవత్సరాల కాలం గడిచిపోయింది. అధ్యక్షా, గతంలో నేను అధికార పార్టీలో ఉన్నప్పుడు, మీరు ప్రతిపక్షపార్టీలో ఉన్నప్పుడు తెలుగుదేశం పార్టీ తప్పు చేసినా, రాజశేఖర్ రెడ్డి గారు నిజాం ఫ్యాక్టరీని ప్రభుత్వమే టేకోవర్ చేయాలనే విషయంలో సుముఖంగా లేకపోయినా, రాజశేఖర్ రెడ్డి గారు నన్ను ఆయన చేంబర్‌లోకి పిలిపించుకొని ఈ ఎన్.ఎస్.ఎఫ్‌ఎలో యాక్టివ్ పార్ట్ తీసుకుంటున్నావు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నివేదికను ఇవ్వొదని చెప్పినా నేను రైతుల ఇంట్రెస్ట్‌కి ఎక్కడా కూడా కాంప్రమైస్ కాలేదనే విషయాన్ని నేను మీకు మనవి చేస్తున్నాను. కమిటీలో ఎవరొచ్చినా, రాకపోయిన చాలా స్పష్టంగా మీరు, నేను పండిత్ నారాయణ రెడ్డి గారి గైడెన్స్‌తో చాలా చక్కటి రిపోర్ట్‌ని ఇవ్వడం జరిగింది. ఆ రిపోర్ట్‌ని ఈ ప్రభుత్వం యాక్సెప్ట్ చేసింది. గతంలో కూడా గీతారెడ్డి గారు, శ్రీధర్ బాబు గారు ఈ విషయంపై సబ్‌కమిటిని వేసి టేకోవర్ చేయాలనే మాటను చెప్పడం జరిగిందని మీకు మనవి చేస్తున్నాను. మన ముఖ్యమంత్రి గారు కూడా ఎన్.ఎస్.ఎఫ్‌ని టేకోవర్ చేస్తామనే మాటను చెబుతున్నారు. సాధ్యమైనంత త్వరగా ఎన్.ఎస్.ఎఫ్‌ని ప్రభుత్వ పరం చేయాలి.

మెట్‌పల్లి, షక్కర్‌నగర్, మమ్మోజిపల్లి 3 యూనిట్స్ కింద చెరుకును పండించే రైతులకు ఈ రోజు స్టాండింగ్ క్రాప్ ఉంది, పంట హార్వెస్టింగ్‌కు సిద్ధంగా ఉంది. ఇప్పుడు మనం రైతులకు హార్వెస్టింగ్‌కు అవకాశం, క్రషింగ్ చేయడం ప్రారంభించక పోయినట్లైతే రైతులు నష్టపోతారనే మాటను మీకు మనవి చేస్తున్నాను. ఇప్పుడు క్రషింగ్‌ను ప్రారంభించాలంటే మొదటగా మిషనరీని ఓవర్‌హాలింగ్ చేయాలనే మాటను కూడా మీకు మనవి చేస్తున్నాను. రైతులకు రూ.27కోట్ల బకాయిలను చెల్లించాల్సి ఉంది. ప్రభుత్వం చక్కెర ఫ్యాక్టరీని టేకోవర్ చేసుకున్నప్పుడు మాత్రమే ఈ విధంగా సాధ్యపడుతుందని మనవి చేస్తున్నాను. మమ్మోజి పల్లి రైతులు మెదక్‌లో ధర్నా చేయడం, మెట్‌పల్లి రైతులు ఇంధిరాపార్కు దగ్గర ధర్నా చేయడం, గీతారెడ్డి మొదలైన నాయకులు వెళ్లి వాళ్లను పరామర్శించి రావడం జరిగింది. మీరు షుగర్ కేన్ ఫార్మర్ మీకు ఆ రైతులకు ఉండే కష్టాలు మీకు తెలుసు. మొన్న ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో చెరుకు పండించే రైతులు 30-40 టన్నులు మాత్రమే పండిస్తున్నారు, ప్రక్కనున్న మహారాష్ట్రలో 100-120 టన్నుల చెరుకును పండిస్తున్నారని చెప్పడం జరిగింది. ఈ విషయంలో ముఖ్యమంత్రి గారిని కరెక్ట్ చేయదల్చుకున్నాను. మెట్‌పల్లి ప్రాంతంలోని యాదగిరి రెడ్డి అనే రైతు కూడా 120 టన్నుల దిగుబడిని సాధించడం జరిగింది. మన దగ్గర ఉన్న రైతులు కూడా తక్కువేమి కాదు. మనకు కూడా డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ ఉంటే మనం కూడా ఆవిధంగా పండిస్తాము. మహారాష్ట్ర

రైతులకు అక్కడి ప్రభుత్వ పూర్తి సపోర్ట్ ఉన్నందున అక్కడ రైతులు అంతగా పండిస్తున్నారని ముఖ్యమంత్రి గారు మాట్లాడటం జరిగింది. మీరు కూడా ప్రభుత్వం తరపున రైతులకు పూర్తిగా సహకారం అందించండి. ఆ విధంగా చేసినట్లైతే మన రైతులు మహారాష్ట్రరైతుల కంటే అధికంగా పండిస్తారని మనవి చేస్తున్నాను. ఎవరికైనా బాధ కలిగినప్పుడు, కష్టం వచ్చినప్పుడు రాజుగారికి చెప్పాలనుకున్న సందర్భంలో రాజు గారి కోర్టుయార్డ్‌లోని గంటను మ్రోగించినట్లైతే రాజు గారు దిగి వచ్చేవారనే మాటను మనవి చేస్తున్నాను. .....

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

శ్రీ టి. హరీష్‌రావు : అధ్యక్షా, మంత్రి గారికి క్లారిఫికేషన్స్ కోసం రెండు గంటల సమయం కావాలి. This is only clarification అనే విషయాన్ని మీరందరు గుర్తుంచుకోవాలి. కాంగ్రెస్ పార్టీ తరపున ముగ్గురు సభ్యులు మాట్లాడారు. 4వ సభ్యుడిగా సీనియర్ శాసన సభ్యులైన చిన్నారెడ్డి గారు కూడా అరగంట సమయం పాటు మాట్లాడితే what is this? Is it clarification or discussion? Please try to cooperate with the Government. సూటిగా సూచనలు ఇవ్వండి లేదా ఏమైనా క్లారిఫికేషన్స్ ఉంటే ఇవ్వండి. ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున అవకాశం ఇస్తుంటే జానారెడ్డి గారు ఒక గంట పాటు మాట్లాడారు, చిన్నారెడ్డి గారు కూడా అరగంట పాటు మాట్లాడితే సభ ఎట్లా అవుతుంది. రేపు కూడా సభ ఉంది. మంత్రులందరం కూడా ప్రిపేర్ కావాల్సి ఉంది. Ministers have to prepare. ప్రభుత్వం ఇంత పాజిటివ్‌గా ఉందని దానిని వేరేవిధంగా ఉపయోగించ కూడదు. Please cooperate with the Government. మీరడిగిన అన్ని ప్రశ్నలను మంత్రి గారు నోట్ చేసుకున్నారు. వాటికి సమాధానం చెప్పడానికి వారికి రెండు,మూడు గంటల సమయం కావాలి. Please cooperate with us. ఇలా చేస్తే మాకు మూడు గంటలు సరిపోదు. It may go upto four hours.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటి స్పీకర్ : చిన్నారెడ్డి గారు దయచేసి కంక్లూడ్ చేయండి.

డా.జి. చిన్నారెడ్డి: అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు ఈ రోజు చాలా చక్కటి సమాధానం చెబుతూ, తెలంగాణ రైతులెవ్వరూ ఆత్మహత్య చేసుకోవద్దని, ప్రభుత్వం రైతులందరికి అండగ ఉంటుందని చెప్పడం జరిగింది. ఈ మాటను ఈ ప్రభుత్వం ఏర్పడిన నాడే చెప్పి ఉంటే ఇంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొని ఉండేవారు కాదని మనవి చేస్తున్నాను...

(ఈ దశలో మైక్ కట్ చేయబడింది)

మేడమ్ డిప్యూటి స్పీకర్ : గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు.

శ్రీ జి. కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఈ రోజు.....

మేడమ్ డిప్యూటి స్పీకర్ : ఈ రోజు క్లారిఫికేషన్స్ మాత్రమే.

శ్రీ జి. కిషన్ రెడ్డి (అంబర్‌పేట): అధ్యక్షా, గౌరవ సభ్యులు దయాకర్ రావు, చిన్నారెడ్డి గారు, జానారెడ్డి గారు మాట్లాడిన ప్రాతిపదికనే నేను కూడా మాట్లాడుతాను.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : క్లారిఫికేషన్స్ మాత్రమే, సభ మర్యాదలు కాపాడుకోవాలి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : ప్రతిపక్ష నాయకుడి అడుగుజాడల్లో మేము నడవాలి. మా అపోజిషన్ పార్టీలందరికి అందరికి ఆయన లీడర్. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సవివరంగా జవాబు చెప్పారు. కానీ, ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయనే అసలు విషయాన్ని మాత్రం ప్రభుత్వం అంగీకరించలేదు. టీఆర్ఎస్ పార్టీ లక్షరూపాయల మేరకు రైతుల రుణాలను మాఫీ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు ఈ సంవత్సరం 25శాతం, వచ్చే సంవత్సరం మరో 25శాతం, ఆపై సంవత్సరం మరో 25 శాతం, బ్రతికుంటే మరో 25శాతం ఇస్తామని మీరు తీసుకున్న నిర్ణయం ఈ రోజు రైతుల పాలిటి గుదిబండగా మారింది. ఇదొక చైన్ సిస్టమ్ అని మీకు మనవి చేస్తున్నాను. మీరు మొదటి సంవత్సరం 25 శాతం ఇచ్చారు. ఈ సంవత్సరం ఖరీఫ్‌లో బ్యాంకులు రుణాలు ఎందుకు ఇవ్వలేదు.

5.10 సా. మన వ్యవసాయ శాఖా మంత్రి మరియు ఆర్థిక శాఖా మంత్రి రివ్యూ చేసినప్పుడు పెట్టుకున్న లక్ష్యానికి 30శాతం మాత్రమే ఋణాలు ఇచ్చారు. మంత్రిగారు, రాజేందర్ గారు కూడా ప్రకటించారు. ఆ 30శాతం కూడా బుక్ అడ్జస్ట్‌మెంటే కొత్త రూల్స్ కాదు. పెద్ద ఎత్తున రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లి లోన్లు తెచ్చుకుని గత సంవత్సరంగాని ఈ సంవత్సరంగాని వ్యవసాయం చేశారు కాబట్టే వర్షాభావ పరిస్థితుల్లో వేసిన విత్తనాలు గాని, ఎరువులు గాని నష్టపోయి, పంటలు ఎండిపోయి దిక్కు తోచని పరిస్థితిల్లో ఒక ప్రక్క బ్యాంకర్లకు కట్టలేక మరో ప్రక్క ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులకు వడ్డీ కట్టలేక, కొత్త లోన్లు రాకరైతు ఆత్మహత్యలు పెరిగాయన్న విషయం ప్రభుత్వం అంగీకరించాల్సిన అవసరం ఉంది. మీరు నిజంగా ఇస్తాన్న ఋణాలు గత సంవత్సరం కనక మాఫీ చేసినట్లైతే ఈరోజు ఆత్మహత్యలు ఇంతగా జరిగేవి కావు. ఈ వాస్తవాన్ని ప్రభుత్వం అంగీకరించాల్సిన అవసరం ఉంది. మనది కొత్త రాష్ట్రం ప్రజల్లో చాలా ఎక్స్‌పెక్టేషన్స్ ఉన్నాయి. మనం అధికారంలోకి వస్తే మన నిధులు మనకు వస్తాయి, మన ఉద్యోగాలు మనకు వస్తాయి, మన భూములు

మనకు వస్తాయని అనేక రకాలుగా చెప్పాము. ఈరోజు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పరిస్థితికి పూర్తిగా విరుద్ధంగా రైతాంగానికి సంబంధించిన సమస్యలు ఉన్నాయి. కాని, ఈరోజు రైతు ఆత్మహత్యలు పూర్తిగా పెరిగాయని ప్రభుత్వం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. సాగు చేసిన పంట ఎండిపోయి, పెట్టుబడి పెట్టిన మొత్తానికి నష్టపోయినటువంటి పరిస్థితి ఏర్పడింది. పెట్టిన పెట్టుబడి రాక, చేసిన అప్పులు తీర్చలేక, పిల్లల ఫీజులు కట్టలేక, ఆడ బిడ్డల పెళ్ళిళ్లు చేయలేక, మంచాన పడ్డ తల్లిదండ్రుల ఆరోగ్యం చూసుకోలేక ఎంతో మంది రైతులు ఆత్మహత్యలకు గురి అవుతున్నారు. కానీ ప్రభుత్వం వాస్తవాన్ని అంగీకరించడం లేదు. ప్రభుత్వం ఇప్పటికైనా వాస్తవాన్ని గ్రహించాలి. వాస్తవంగా 10సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ తప్పిదాలు కూడా ఉన్నాయి, కాదనడంలేదు. వారి వైఫల్యాలు ఉన్నాయి. అందుకే ప్రజలు వారిని ఓడించి టిఆర్ఎస్ పార్టీని గెలిపించారు. మీరు లక్ష రూపాయలు ఋణాలు మాఫీ చేస్తామని అన్నారు. కాబట్టే రైతాంగం మీకు ఓట్లు వేశారు. కాంగ్రెస్ పార్టీని ఓడించి మీరు అధికారంలోకి వచ్చారు. మీ బాధ్యత ప్రకారం మీరు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా డొంకతిరుగుడుగా ప్రభుత్వం చేస్తున్నటువంటి తప్పులను సర్దిపుచ్చుకునే, కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తోంది. ఆల్ ఈజ్ వెల్ అన్నట్టుగా ఈ ప్రభుత్వం ఉంది. దానితోబాటు రైతులను అవమాన పరిచే విధంగా ఆత్మహత్యలను అధ్యయనం చేయడంలో కూడా పూర్తిగా వైఫల్యం చెందిందని మనవి చేస్తున్నాను. ప్రభుత్వం వైఫల్యం కారణంగా విపరీతమైన అప్పులు రైతులకు పెరిగిపోయాయి. ఎన్నికలకు ముందు టిఆర్ఎస్ పార్టీ వాళ్లు ఏమి చెప్పారంటే మేము అధికారంలోకి వస్తున్నాము రైతులారా మీరు అప్పుని అసలు కట్టొద్దు. మేము అధికారంలోకి రాగానే లక్ష రూపాయలు మాఫీ చేస్తామని ఎన్నికల ప్రణాళికలో చెప్పారు. కానీ అధికారం వచ్చిన తరువాత మనం రెండవ సంవత్సరంలో ఉన్నాము వారి ఋణాలు కట్టలేదు. బ్యాంకులేమో వారికి కొత్తగా అప్పులు ఇవ్వడంలేదు. ప్రైవేటు వడ్డీవ్యాపారస్తులు విపరీతంగా వడ్డీ వేస్తున్నారు. దానికి తోడు వర్షాబావం, భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్ద నుండి అప్పులు తెచ్చుకుని బోరుల మీద బోరులు వేసినా, భూగర్భ జలాలు అడుగంటిపోయిన కారణంగా నీరు రాకరైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆ విషయాలన్నీ చెప్పకుండా ప్రభుత్వం మాది ధనిక రాష్ట్రం, మిగులు బడ్జెట్ రాష్ట్రం, విద్యుచ్ఛక్తి కొరతే లేదు, రైతులకు ఋణాలు అందుబాటులో ఉన్నాయన్నప్పుడు మరి ఎందుకు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారో ఈ ప్రభుత్వం చెప్పాలి. ప్రధానంగా బ్యాంకర్లకు చెల్లించాల్సిన ఋణాలు చెల్లించని కారణంగానే రైతులు చనిపోతున్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల బారిన పడుతున్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది. ముఖ్యంగా భూగర్భ జలాలు ఎందుకు అడుగంటిపోతున్నాయి అంటే గత సంవత్సరం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గాని, కొత్త ప్రభుత్వం, కొత్త ఆలోచనలు, కొత్త ఎమ్ఎల్ఏలు విపరీతంగా ఇసుక అక్రమ రవాణా చేయడంతో భూగర్భ జలాలు మరింత అడుగంటుతున్నాయి. ఈరోజు ప్రభుత్వం చెట్లు పెడుతున్నాము, వర్షాలు వస్తాయి, హరిత హారం అని పాలక పార్టీ నుండి ఉపన్యాసం ఇచ్చారు. ఎన్ని వేల లారీలు తెలంగాణ రాష్ట్రంలోని వాగులు వంకలు నదుల నుండి ఇసుక తీస్తున్నారు. ఈ కారణంగా భూగర్భ జలాలు అడుగంటిపోవడంలేదా, వ్యవసాయ రంగానికి నష్టం కలగడం లేదా, ఈ విషయంపై ప్రభుత్వం ఆలోచిస్తుందా. ఎవరైతే ట్రైబల్స్ భూములు చేసుకుంటున్నారో వారి వద్ద నుండి హరితహారం అని చెప్పి భూములు తీసుకుని చెట్లు పెడతామని అంటున్నారు. మరోవైపు వాగుల్లో, వంకల్లో విపరీతంగా ఇసుకను స్మగ్లింగ్ చేస్తున్నారు. ఇసుక మాఫియా రాష్ట్రంలో ఇష్టారాజ్యంగా జరుగుతోంది. ఇసుకమాఫియాను అరికట్టే ప్రయత్నం ప్రభుత్వం చేయడం లేదు.

అధ్యక్షా, మరో విషయం గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పంట గురించి మాట్లాడుతున్నాము, పాడి గురించి మాట్లాడుతున్నామా. పాడి, పంట వ్యవసాయ రంగానికి రెండు కళ్ల లాంటివి. అలాంటిది పాడి గురించి ప్రభుత్వం ఎందుకు ఆలోచించడంలేదు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ గురించి గాని, గ్రామీణ ఉపాధి కల్పించే విషయంలోగాని పాడికి కీలక పాత్ర పోషించాలి. గత ప్రభుత్వం కూడా పశువులను ఇచ్చింది. ఈరోజు తెలంగాణలోని వ్యవసాయానికి ఉపయోగపడే పశువులు పెద్ద ఎత్తున యాంత్రిక వధ శాలకు వెళ్లి అక్కడి నుండి అలానా, ఆల్కబీర్ మరియు హైదరాబాదులో ఉన్న చెంగిచెర్ల వంటి ప్రాంతాల నుండి చాలా పెద్ద ఎత్తున ఇతర దేశాలకు రవాణా అవుతున్నాయి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్: కిషన్ రెడ్డి గారూ, మీరు గౌరవ సభ్యులు, మూడవ సారి శాసన సభ్యులుగా ఎన్నికైనారు, సభా మర్యాదలు తెలుసు క్లారిఫికేషన్స్ అంటే ఏముంటాయండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి : రైతాంగాన్ని ఆదుకోవడంలోను, వారికి ఇచ్చే ప్రోత్సాహంలోను, పాడి విషయాల గురించి ముఖ్యమంత్రి గారు చెబుతారని అనుకున్నాను. కానీ, చెప్పలేదు.

(అధికార పక్ష పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

ఇసుక పేరు ఎత్తగానే చాలా మంది బాధ పడుతున్నారు.

(అధికార పక్ష పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః శోభ గారు కూర్చోండి. కిషన్ రెడ్డి గారు మీరు మాట్లాడండి.

శ్రీ జి. కిషన్ రెడ్డిః అధ్యక్షా, నేను ఒకటే కోరుకుంటున్నాను. తెలంగాణలో పాడి ఇచ్చే పశువులు కావచ్చు, వ్యవసాయానికి ఉపయోగ పడే పశువులు కావచ్చు ఇవన్నీ రోజు రోజుకు కనుమరుగవుతున్నాయి. ప్రతి రోజు వేలాది పశువులు యాంత్రిక వధ శాలలకు వెళ్తుంటే, పశు మాంసం ఇతర దేశాలకు వెళ్లిపోతుంటే చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఉదాహరణకు పర్మిషన్ ఉన్న "అలానా"కు రోజుకు 3200 పశువులను చంపే అధికారం ఉంది. కాని అక్కడ 6000 పశువులు చనిపోతున్నాయి. అల్‌కబీర్‌కి 1600 పశువులు చంపడానికి అధికారం ఉంటే 2000 పశువులు చనిపోతున్నాయి. చెంగిచర్లలో ఒక పాలక పార్టీకి చెందిన వ్యక్తి అందులో ఉన్నారు. అక్కడ 400 పశువులకు పర్మిషన్ ఉంటే 1200 పశువులు చనిపోతున్నాయి.

పశువులు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఉపయోగ పడేవి. ఏ రకమైనటువంటి అనుమతి లేకుండా తెలంగాణలో ప్రతి రోజు 15000 పశువులు ఇతర దేశాలకు వెళ్తుంటే ఇక్కడ మాంసం తినే ప్రజలకు అధిక ధరకు లభించే విధంగా మార్కెట్‌లో అధిక ధర చెల్లించి కొనాల్సిన పరిస్థితి వారికి ఏర్పడింది. వారికి నష్టం జరుగుతోంది. స్థానికంగా ఉన్న ప్రజలకు నష్టం కలుగుతుంటే మనం ఇతర దేశాలకు ఎగుమతి చేయాల్సిన అవసరం ఉందా.

వ్యవసాయంలో భూసారం పెరగాలంటే, వ్యవసాయ ఖర్చు తగ్గాలంటే, గ్రామీణ ప్రజలకు ఉపాధి పెరగాలంటే పశువులను రక్షించాల్సిన అవసరం ఉంది. పశు మాంస ఎగుమతిని అరికట్టాల్సిన అవసరం ఉంది. ఈరోజు తక్కువ ఖర్చుతో వ్యవసాయం చేసి భూసారం పెరగడానికి ఖచ్చితంగా పశు సంపదను పోషించుకోవాలి. ఒక ప్రక్క ప్రభుత్వమే పశువులను ఇస్తుంది. ఆ పశువులు కూడా స్లాటర్ హౌసెస్‌కు పోతున్నాయి. కొన్ని రోజుల తరువాత పశువులను ఎగ్జిబిషన్‌లో చూసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే, భూగర్భ జలాలు పెరగాలని అనుకుంటే ఇంతకు ముందు చెప్పినట్లు అక్రమ ఇసుక రవాణాను ఉక్కు పాదంతో అణచివేయాల్సిన అవసరం ఉంది.

అదే విధంగా ట్రాక్టర్ల విషయంలో పన్ను రద్దు చేసామని ఇంతకు ముందు ముఖ్య మంత్రి గారు చెప్పారు. రైతుకు ఇచ్చినటువంటి నోటీసును నేను తమరికి పంపిస్తున్నాను, దానికి ఆర్‌సి పాస్ బుక్ కూడా జతపరిచాము. మహబూబ్‌నగర్‌లో నాన్ ట్రాన్స్‌పోర్ట్ ట్రాక్టర్‌కి సంబంధించి రూ.50వేలు టాక్స్ వేశారు. జిల్లాల్లో మాకు కంప్యూటర్‌లో మాకు చేరలేదు. ఆర్‌టీఓ నుండి ఆదేశాలు వచ్చే వరకు వసూలు చేస్తామని అంటున్నారు.

5.20 సా. అధ్యక్షా, ఎన్నికల్లో మీరు ఇచ్చినటువంటి హామీల మేరకు one time settlement లో రుణాలు మాఫీ చేయవలసిన అవసరం ఉంది. ఏకకాలంలో లక్ష రూపాయల రుణాలు మాఫీ చేయగలిగితేనే రైతులను ఆదుకున్నట్లు అవుతుంది. గతంలో రాష్ట్రంలో ప్రైవేట్ లోన్స్‌పై మారిటోరియం విధించిన సందర్భాలున్నాయి. ప్రతిరోజు 10-13 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతులు కష్ట, క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నారు. రైతులకు లక్ష రూపాయల రుణం మాఫీ చేయమని, పాస్ పుస్తకాలు ఇప్పించమని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. సెప్టెంబరు 30వ తేదీ నాటికి ఖరీఫ్ సీజన్ ముగుస్తుంది. రేపటి నుండి రబీ సీజన్ ప్రారంభం అవుతుంది. ఇప్పటి వరకు 30శాతం కూడా లోన్లు రాలేదు. కనుక ఏకకాలంలో బ్యాంకు రుణాలు మాఫీ చేసి పాస్ పుస్తకాలను రబీ సీజన్‌లోనైనా ఇప్పించాలని కోరుతున్నాను. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్థులపై చట్టాలను అమలుచేసి కనీసం రెండు సంవత్సరాలలనైనా మారిటోరియం విధించాలని ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

రైతులు ఏ పంటలు వేసుకోవాలో, వాటి వల్ల వచ్చే లాభాలు, ప్రకృతి వైపరీత్యాలను ఏ విధంగా ఎదుర్కోవాలనే విషయాలపై అవగాహన సదస్సులు చేపట్టాలని కోరుతున్నాను. మహారాష్ట్ర లో వ్యతిరేకత వచ్చిపుటికీ ఆ ముఖ్యమంత్రి అపోజిషన్ లీడర్స్‌ను కూడా తీసుకువెళ్లి, గత వారం రోజులుగా రాష్ట్రంలోని ఆర్.డి.ఓ. కేంద్రాలకు వెళ్లి రైతులతో, వేలాదిమంది ప్రజలతో సదుస్సులు పెట్టి, రైతులకు నమ్మకం కలిగించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. రైతులకు అండగా ఉన్నామని, ఎవరు భయపడొద్దనే భరోసాను ఇవ్వండి. మేమందరం మీతో కలిసి వస్తాము. రైతుల ప్రాణాలను కాపాడవలసిన బాధ్యత శాసన సభపై, ప్రభుత్వంపై ఉన్నది. మనమందరం కలిసి ఇక్కడ ఉపన్యాసాలను ఇస్తున్నా, రైతుల వద్దకు వెళ్లి వారికి విశ్వాసం కలిగించవలసిన అవసరం మనపై ఉందని మీద్వారా తెలియచేస్తున్నాను. ప్రత్యామ్నాయ వ్యవసాయ ప్రణాళికలను ప్రవేశ పెట్టే బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది. గత సంవత్సరం ఈ విషయంపై అనుకున్నావము. వ్యవసాయ అధికారులను, వ్యవసాయ పరిశోధకులను, పిలిపించామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. రైతుల కోసం మీరు ఎటువంటి ప్రణాళికలు తయారు చేశారు. ఇప్పటికే

ఆలస్యమైంది. ఆ దిశలో అడుగులు ముందుకు వేయడం సంతోషం. ఇప్పటికైనా కొత్త ప్రణాళిక ఏర్పాటు చేయమని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(అంతరాయం)

అధ్యక్షా, రాష్ట్రంలోని పాలక పార్టీ వారు, కేంద్రం ప్రభుత్వంలోని పాలక పార్టీని ఇదే సభలో ప్రశ్నించారు. ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్రం నుంచి కాటన్ కార్పోరేషన్ ద్వారా 36లక్షల, 97వేల బెయిల్స్‌ను పత్తి కొనుగోలు చేయడం జరిగింది.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః ప్రభుత్వం నుండి క్లారిఫికేషన్స్‌ని అడగండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి ః అధ్యక్షా, దేశం నుండి 18వేలకోట్ల రూపాయల పత్తిని కొనుగోలు చేస్తే అందులో తెలంగాణ రాష్ట్రం నుంచి 8వేల కోట్ల రూపాయల పత్తిని కొనుగోలు చేశారు. కేంద్ర ప్రభుత్వం హార్టికల్చర్ యూనివర్సిటీని, దామర్‌చెర్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ విషయంలో ల్యాండ్ కన్వర్షన్ కోసం రికార్డు స్థాయిలో ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ నుండి క్లియరెన్స్ ఇప్పించింది. కరీంనగర్, రామగుండంలో N.T.P.C. పనులు ప్రారంభమయ్యాయి. సుమారు 5,500కోట్ల రూపాయలతో తెలంగాణ రాష్ట్రంలోని రైతులను దృష్టిలో ఉంచుకుని జైకిసాన్ బ్రాండ్‌తో FCI ని మరియు తెలంగాణ రైతుల అవసరాల కోసం యూరియా పరిశ్రమను కూడా కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వబోతోందని మనవి చేస్తున్నాను. గత సంవత్సరం విపత్తు పరిహారం కూడా కేంద్ర ప్రభుత్వం పెంచింది. గతంలో 50శాతం పంట నష్టపోతేనే పరిహారం అందించేవారు. కానీ, ప్రస్తుతం 30–33శాతం నష్టపోతే కేంద్ర ప్రభుత్వ సహాయానికి రైతులు అర్హులు. విపత్తు పరిహారం, ప్రకృతి వైపరీత్యాలకు, తెలంగాణ ప్రభుత్వాన్ని ఆదుకోడానికి కేంద్ర ప్రభుత్వం ముందు ఉన్నదనే విషయాన్ని మనవి చేస్తున్నాను. ఇప్పటికైనా ప్రభుత్వం వాస్తవాలను అంగీకరించాలని, శాసనసభలో ముఖ్య మంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఏ మాత్రం ఆలస్యం చేయకుండా రైతాంగానికి హామి ఇవ్వవలసిన అవసరం ఉందని మనవి చేస్తూ, లక్ష రూపాయలను రుణ మాఫీ చేస్తామని ప్రకటించారో, ఆ మాఫీని ఇక్కడే, ఇదే వేదిక నుండి ఇప్పుడే ప్రకటిస్తే, రైతు ఆత్మహత్యలు ఆగుతాయని తెలియచేస్తున్నాను. రైతులు భయాందోళనలో, నష్టాల్లో, కష్టాల్లో ఉన్నారు. రైతులకు విశ్వాసాన్ని కలిగిద్దాము. దానికోసం మీరు ఒక సమగ్రమైన రిలీఫ్ ఇక్కడ నుండే ఇవ్వాలి తప్ప, ఖాళీ మాటలతో మనపై రైతులకు విశ్వాసం రావటం లేదు. శాసనసభపై, మనపై రైతుకు విశ్వాసం రావాలంటే ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనైనా రైతాంగం రుణాలను మాఫీ చేస్తూ, వచ్చేటటువంటి రబీలోపు బ్యాంకుల నుండి రుణాలు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ ః రమేష్‌గారు మాట్లాడండి, Please resume your seats.

శ్రీ వి. శ్రీనివాస గౌడ్ (మహబూబ్‌నగర్)ః అధ్యక్షా, కిషన్ రెడ్డి గారు ఒక పార్టీకి పెద్దలు, మూడు సార్లు ఎమ్.ఎల్.ఏ. కావచ్చు. కొత్తగా ఎన్నికైనటువంటి ఎమ్.ఎల్.ఏ.లు అందరూ కూడా ఇసుక వ్యాపారం చేస్తున్నారని మాట్లాడ్డం చాలా అన్యాయం, దురదృష్టకరం. ప్రాణాలకు తెగించి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వాళ్లము. కొత్తగా ఎమ్.ఎల్.ఏలు అయ్యావము. తెలంగాణ రాష్ట్ర ప్రజలచే ఎన్నుకోబడినాము. ఇసుక వ్యాపారం చేసుకునే అవసరం ఎవరికీ లేదు. అటువంటి పేరు వచ్చినప్పుడు ఈ పదవులు కూడా అవసరం లేదు. మేము నీతి, నిజాయితీగా పనిచేయాలని, బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని ఉన్నవాళ్లము. కొత్త ఎమ్.ఎల్.ఏలు ఇసుక వ్యాపారం చేసినట్లు ఆధారాలు ఉంటే, మీదృష్టికి వస్తే, ముఖ్యమంత్రి గారికి, మరియు సభలో ప్రవేశ పెట్టండి. మీరు ఏ ఛాలెంజ్ చేసిన సిద్ధంగా ఉన్నాము. ఆత్మ గౌరవాన్ని చంపుకుని మేము లేము. మేడమ్‌గారు మీరు సమయం ఇవ్వాలి. లేకపోతే బయటకు వెళ్లి మాట్లాడే పరిస్థితి వస్తుంది. సభలో అటువైపు ఉన్న వారికి ఇద్దరికి మైకిస్తే, ఇటువైపు ఉన్న వారికి నలుగురికి మైకు ఇవ్వాలి. కొత్తగా ఎన్నుకోబడిన వాళ్లకి మాట్లాడడానికి ప్రాక్టీస్ అవుతుంది. ప్రభుత్వం నీతి, నిజాయితితో పేద ప్రజలకు ఇసుక అమ్మాలని గౌరవ ముఖ్య మంత్రి గారు ఇచ్చిన ఆదేశాల మేరకు మా హరీష్ రావు గారు ప్రతి జిల్లా కేంద్రంలో నిర్మిత కేంద్రాల్లో ఇసుకను పెట్టి, తక్కువ ధరకు అందచేయాలని ప్రయత్నం చేస్తున్నారు. కానీ ఇన్ని సంవత్సరాలుగా అందుబాటులో ఉన్న ఇసుక మాఫీయాకు తూట్లు పొడవడానికి ప్రయత్నం చేస్తున్నాము. ఖచ్చితంగా, ఈ రోజు కాకపోతే రేపు, రేపు కాకపోతే ఎల్లుండి మేము అనుకున్నది తప్పకుండా నెరవేరుస్తాము. ప్రత్యామ్నాయంగా ఇసుక ఉచితంగా వచ్చే విధంగా చేస్తాము.

(అంతరాయం )

శ్రీ వి. శ్రీనివాస గౌడ్ (వేములవాడ)ః మైకు లేకుండా కిషన్ రెడ్డి గారు అన్న మాటలు ఉపసంహరించుకోవాలని తెలియచేస్తున్నాను.

(అంతరాయం)

శ్రీ చెన్నమనేని రమేష్ః అధ్యక్షా, మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుతున్నాను. ఈ రోజు ముఖ్య మంత్రి గారు కొన్ని దీర్ఘకాలికమైనటువంటి అంశాలపై సలహాలు, సూచనలు రాలేదని చెప్పినపుడు మూడు ముఖ్యమైన విషయాలపై మాట్లాడే ఈ ధైర్యం చేస్తున్నాను. ప్రపంచ వ్యాప్తంగా కానివ్వండి, మన భారతదేశంలో కానివ్వండి, వ్యవసాయంలో తీవ్రమైన సంక్షోభం వచ్చినప్పుడు కొత్తగా వచ్చిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిజంగా వీటి నుంచి పాఠాలు నేర్చుకుని ఒక నిర్దిష్టమైన ప్రణాళిక వేసిందా లేదా అనే ప్రశ్న మనం మొదట వేసుకోవాలి.

**5.30 సా.** శ్రీ సి.హెచ్. రమేష్ ః **2015-2016** మార్చిలో బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు మంత్రి ఈటెల రాజేందర్ చెప్పినటువంటి విషయం ఏమిటంటే Agriculture is the mainstay for nearly 50 percent of the State Population. However the contribution to GSDP is only 18 percent. Agriculture in Telangana is curtailed by low productivity, raising input cost and stagnating public investments in the past and Telangana agriculture is in a crisis with minus 10 percent growth. Public Investments in Agriculture Infrastructure నా ఉద్దేశం ప్రకారం ఈసారి వర్షం పడకముందు మార్చిలో జరిగినటువంటి బడ్జెట్‌సమావేశంలో ఈటెల రాజేందర్‌గారు ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు మొట్టమొదటిసారిగా ప్రభుత్వం హేతుబద్ధమైనటువంటి అవగాహనతో ఈ బడ్జెట్ ప్రతిపాదనతో ముందుకు వచ్చింది. ఈ బడ్జెట్‌లో అత్యంత కీలకమైన అంశం ఒకటి ఉన్నది. Public Investments in Agriculture Infrastructure ఇది మొత్తం భారతదేశంలో కానీ, ప్రపంచవ్యాప్తంగా Public Investments in Agriculture Infrastructure మొత్తం ప్రపంచవ్యాప్తంగా భారతదేశంలో తగ్గిపోయింది కాబట్టి దానిని గణనీయంగా పెంచాలనీ స్వామినాథన్ రిపోర్టులో కానీ ఇంకా ఇతర రిపోర్టులలో కానీ వచ్చిన విషయం మనందరికి తెలిసినదే. మొన్న జరిగినటువంటి మొట్టమొదటి బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి రూ.**8432** కోట్లు, ఇరిగేషన్‌కు రూ. **80500** కోట్లు, పవర్ సెక్టారుకు రూ.**7400** కోట్లు, రూరల్ రోడ్స్ మార్కెటింగ్‌కు రూ.**4,500** కోట్లు మొత్తం రూ.**30**వేల కోట్లు Agriculture Infrastructure for Public Investment లో మనం పెట్టడం జరిగింది. సమారు 27 శాతం బడ్జెట్ యొక్క డబ్బును దీని కోసం కేటాయించడమనేది గణనీయమైన విషయము. భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా లేనట్లు ఇంత పెద్దఎత్తున మొట్టమొదటి సారిగా Public Investments in Agriculture Infrastructure లో పెట్టడం జరిగింది. ఈ ఇన్‌వెస్ట్‌మెంట్స్‌ను లాంగ్ టర్మ్ ఇన్‌వెస్ట్‌మెంట్‌గా మనము చూడవలసినటువంటి అవసరం ఉన్నది. ఇది స్వామినాథన్ కమీషన్ రిపోర్టులోకానీ, ఇతరత్రా రిపోర్టులలో వస్తున్నది కాబట్టి తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఏ నిర్ణయం అయితే తీసుకున్నదో, దీనిని తు.చ. తప్పకుండా ఖచ్చితంగా ముందుకు తీసుకువెళ్లినట్లయితే దీర్ఘకాలికంగా నుకు లాభం జరిగే అవకాశం ఉంటుంది. ఎంతో మంది శాస్త్రవేత్తలు, వ్యవసాయంలో అనుభవం ఉన్నవారు చెప్పినదేమనగా The relationship between the Capital Formation and Agriculture Growth and consequently poverty alleviation are very very documented. ప్రపంచవ్యాప్తంగా document అయ్యే విషయము. అలాగే Public investments reduce rural poverty through input growth in agriculture production, agri-business etc., while there are often long time lag between Investment and Visible Impact. Investments in Agriculture Infrastructure and Research Education are often the most effective in promoting agriculture growth. ఈ విషయం ఒక్కరు చెప్పినది కాదు మనదేశంలో ప్రపంచవ్యాప్తంగా కూడా దీర్ఘకాలంగా వ్యవసాయ సంక్షోభం నుంచి బయటపడాలంటే Public Investment in Agriculture Infrastructure is the necessity. ఈ దిశగా 27శాతం బడ్జెట్‌లో ఉన్నటువంటి డబ్బును తెలంగాణ ప్రభుత్వం పెట్టింది. రెండవది, చాలా విషాదకరమైనటువంటి విషయము. మనభారతదేశంలో అయినా, తెలంగాణలో కానివ్వండి ప్రైమరీ అగ్రికల్చర్ ప్రొడక్షన్‌కు ఆర్గనైజేషన్ లేదు. absolutely disorganized గా ఉన్నది కాబట్టి ఒక విధంగా చెప్పాలంటే సరళీకృత విధానం వచ్చిన తర్వాత అప్పటివరకు ఉన్నా విధానం పబ్లిక్ సెక్టార్, పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ కుప్పకూలిపోయిన తర్వాత కొత్త విధానాన్ని మనం తీసుకురాలేకపోయాము. అందుకు కొన్ని ఉదాహరణలు చెబుతాను. ఇప్పటివరకు జరిగిన ఆత్మహత్యల మీద జరిగిన పరిశోధనలలో అప్పుల బాధ అనేది ఒక తీవ్రమైన సమస్యగా అందరూ వ్యక్తులు కూడా ఇక్కడ చెప్పడం జరిగింది. అప్పులు ఎంతవరకు ఉన్నాయంటే Institutional Credit అంటే ప్రభుత్వం ద్వారా వచ్చే క్రెడిట్ **43**శాతంగా ఉన్నది. కేవలం **43**శాతం రైతులకు అవసరమైనటువంటి రూ.**73** వేల కోట్లను మనము ప్రభుత్వం ద్వారా ఇతర బ్యాంకుల ద్వారా ఇస్తున్నాము. మిగతా **43**శాతం ప్రైవేటుగా వస్తున్నది. ప్రైవేటుగా వచ్చేటువంటి విషయాన్ని మనము దృష్టిలో పెట్టుకొని ఒకమాటలో చెప్పాలంటే Institutional Credit Policy ని మనము గొప్పది అనుకుంటున్నామో, కేవలం **43**శాతం మాత్రమే రైతులు అందుకుంటున్నారు. కాబట్టి దీనిని మనము రీఓరియంట్ చేయవలసిన అవసరం ఉన్నది. ఇప్పటి వరకు మనం చేస్తున్నది **43**శాతం మంది రైతులకే అందుతున్నది. దీన్ని ఏ విధంగా మార్చాలి,

ఏ విధంగా వందశాతం మంది రైతులకు మనము Institutional Credit ఇవ్వాలనే దాని మీద పెద్దఎత్తున ఆలోచించవలసినటువంటి అవసరం ఉన్నది. వంద శాతం మంది రైతులకు Institutional Credit విధానం ఇచ్చే విధంగా ఉంటే మనం రైతులను ఆదుకునేటువంటి అవకాశం ఉంటుంది. 43శాతం ఇప్పటివరకు ప్రైవేటుగా ఉంది. బ్యాంకులు బిజినెస్ కొరకు కాకుండా సర్వీస్ ఒరియంటెడ్ కావలసిన అవసరం కూడా ఉన్నది. చాలా మంది వక్తలు చెప్పినట్లు బ్యాంకులలో రైతులు చాలా కష్టాలు పడ్డారు. కాబట్టి దాన్ని స్టేట్ క్రెడిట్ ప్లాన్‌ను కూడా కొత్తగా రూపొందించి కొత్తగా వచ్చేకాలంలో దాన్ని మరింత పెద్దఎత్తున చేసే విధంగా చూడాలి. రైతులకు వంద శాతం క్రెడిట్ వచ్చినప్పుడే మనము రుణమాఫీ చేసిన లాభం ఉంటుంది. అలాగే కొన్ని పరిష్కార మార్గాల గురించి చెప్పదలచుకున్నాను. జి.ఓ. 421ను సవరించాలని అందరూ చెప్పడం జరిగింది. అలాగే రైతులకు రుణమాఫీ కాకుండా రైతులకు రుణ విముక్తి కావాలనీ సభలో అందరూ చెప్పడం జరిగింది. ఆ దిశగా ఈ రోజు ముఖ్యమంత్రిగారు మాట్లాడారు. దానికి కావలసినటువంటి చర్యలు వారు తప్పకుండా తీసుకుంటారని నేను ఆశిస్తున్నాను. అట్లాగే బీమా సిస్టమ్‌లు పూర్తిగా లోపభూయిష్టంగా ఉన్నాయి. చాలా మంది రైతులు 11శాతం బీమా కడతున్నారు. కానీ , బ్యాంకులలో నుంచి ఇతరత్రా నుంచి కానీ వాళ్లకు బీమా వచ్చినటువంటి దాఖలాలు ఎక్కడా లేవు. గౌరవ సభ్యులు కిషన్ రెడ్డిగారు చెప్పిన విధంగా ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయనే అంశం మీద ఎవరూ అధ్యయనం చేయలేదని చెప్పారు. ఎందుకు అత్మహత్యలు జరుగుతున్నాయనే అంశం మీద తెలంగాణలోని విద్యావంతులు అధ్యయనం చేశారు. 50 మండలాల్లో 18 నియోజకవర్గాలలో ఆత్మహత్యలు విపరీతంగా జరిగాయి. ఆత్మహత్యలు ఎందుకు జరుగుతున్నాయనే అంశంపైన ప్రభుత్వం అధ్యయనం చేయాలి. అగ్రికల్చర్ కమీషన్‌ను వేసే విధంగా మంత్రివర్యులు శ్రద్ధ చూపాలని కోరుతున్నాను. Farmers Self-Help Groups ఎట్లా అయితే మహిళా సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ ఉన్నాయో Farmers Self-Help Groups ను కూడా పెట్టుకునే అవకాశం ఉంది. మనకున్న సమస్య ఏమంటే ఒక వైపు స్టేట్ కానీ మరొకవైపు మార్కెట్ కానీ రైతుకు అటు స్టేట్‌తో మాట్లాడే అధికారం లేదు. ఇటు మార్కెట్‌తో మాట్లాడే bargaining పవర్‌లేదు. రైతుకు ఒక ఇంటర్ ఫేస్ అవసరం. Farmers Service Centers ని ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయగల్గితే అక్కడ వివిధ రకాల క్రెడిట్ నుంచి, ఎక్స్‌టెన్షన్ నుంచి మొదలుపెడితే చివరకు ఆ ప్రొడ్యూస్‌ని అమ్ముకునే విధానం ఉంటే రైతులకు బాగా ఉపయోగపడతాయి. అప్పుడు రైతు అటు ప్రభుత్వంతోకానీ, ఇటు ప్రైవేటుతో కానీ అనుసంధానం లేకుండా తీవ్రంగా నష్టపోయే పరిస్థితులలో ఈ ఆత్మహత్యలు వస్తున్నాయని చాలా మంది విశ్వసిస్తున్నారు, నేను కూడా విశ్వసిస్తున్నాను. అలాగే Farmers Self-Help Groups పెట్టినట్లయితే 50శాతం మహిళలు అందులో ఉన్నట్లయితే తప్పకుండా ఇక్కడ మనకు లాభం జరిగే అవకాశం ఉంటుంది. అలాగే Farmers Welfare Commission పంజాబ్ లాంటి రాష్ట్రాలలో ఇలాంటి కమీషన్‌ను పెట్టడం జరిగింది. ఇక్కడ కూడా తీవ్రమైన పరిస్థితి ఉంది కాబట్టి Farmers Welfare Commission ను పెట్టవలసిన ఆవశ్యకత ఉన్నది.

**5.40 సా.** చివరిగా value addition. మన దగ్గర ఉన్న పెద్ద సమస్య ఏమిటంటే, పంట పండించగానే పని అయి పోయిందనుకుంటున్నారు చాలా మంది. కానీ, వాస్తవంగా చెప్పాలంటే వడ్లు పండించడం కాదు బియ్యం పండించాలి. బియ్యం కాదు సూపర్ మార్కెట్లలో దొరికే ప్యాకెట్లలో బ్రాండెడ్ ప్రొడక్ట్ ప్రతి గ్రామంలో ప్రతి మండలంలో తయారు కావాలి. అట్లా అయితేనే, పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో వలే, ఇతర దేశాలలో వలే మన రైతు యొక్క షేర్ పెరుగుతుంది, ఆదాయం కూడా పెరుగుతుంది. వ్యవసాయంలో సగం మంది పనిచేస్తే, ప్రాసెసింగ్‌లో సగం మంది పనిచేస్తున్నారు. అక్కడే గ్రామీణ యువతకు ఉద్యోగాలు దొరుకుతాయి. ప్రాసెసింగ్ ఇతరత్రా వాటి మీద మనం దృష్టికేంద్రీకరించాల్సిన అవసరం ఉంది. డెయిరీ డెవలప్‌మెంట్ కూడా అందులో ఒక భాగముని చెప్పి ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అంతేగాకుండా, కాంప్రెహెన్సివ్ అగ్రికల్చరల్ పాలసీ కూడా ఉంది. అగ్రికల్చరల్ పాలసీలో ఎన్నో విషయాలు ఉన్నాయి. వాటిని కూడా మనం చూడాలి. ఒక రిపోర్టులో అప్పులతో సహా ఆరోగ్యం విషయం కూడా చాలా కీలకముని వచ్చింది. ఈ కాంప్రెహెన్సివ్ అగ్రికల్చరల్ పాలసీలో 50 శాతం ఇన్‌పుట్ కంటే ఎక్కువ పెట్టడం, డ్రైలాండ్ క్రాప్స్ ప్రొక్యూర్ చేయడం, న్యూట్రిషియన్‌కు సంబంధించిన అంశాలు, పర్యావరణం అన్నిటికంటే ముఖ్యంగా రీసెర్చ్ గురించి కూడా ఆలోచించాలి. రీసెర్చ్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ముందు మనం డబ్బు పెట్టాలి. అంతేకాకుండా నిజమైన రీసెర్చ్ కోసం మోటివేషన్ కూడా అవసరం. ప్రైవేటు కంపెనీల కొరకు రీసెర్చ్ కాదు మనం చేయాల్సింది, మన దేశంలో మన రాష్ట్రంలో ఉన్నటువంటి మన రైతుల కొరకు రీసెర్చ్ చేయాల్సిన అవసరం ఉంది. అది నిజమైన patriotism. అదే నిజమైన కార్యక్రమం కాబట్టి, మన యూనివర్శిటీలను బలోపేతం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. మనమే సీడ్ బౌల్ తయారు చేసుకోవచ్చని గౌరవ ముఖ్యమంత్రిగారు

చెప్పారు. తప్పకుండా చేసుకోవచ్చు గానీ, మల్కానూరు లాంటి కోపరేటివ్ స్వయంగా తానే దక్షిణ భారతదేశంలో నాలుగు రాష్ట్రాలకు రైస్ వెరైటీస్‌కు సీడ్స్ తయారు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సుమారు రూ.55 కోట్ల టర్నోవర్ వస్తుంది. అటువంటి కోపరేటివ్ సెక్టార్‌లో మనమే చేసినట్లయితే, ఆ లాభాలు మన కోపరేటివ్ ఫార్మర్స్‌కే వస్తాయి. మనం ప్రైవేటు కంపెనీకి చేయాల్సిన అవసరం ఉందని నేననుకోవడం లేదు. అవసరమైతే పిపిపి పద్ధతిలో చేయవచ్చు. కానీ, గతంలోని మంచి అనుభవాలను గమనంలోకి తీసుకుని కోపరేటివ్ రంగంలో సీడ్ ప్రొడక్షన్‌ను ప్రతి గ్రామంలో తప్పకుండా పెట్టే అవకాశం ఉంది కాబట్టి, అందుకోసం మనం తప్పకుండా ప్రయత్నం చేయాలి.

కౌలుదారు రైతులకు కూడా మంచి మార్గాలున్నాయి. Joint liability crops కూడా రైతులు చేయవచ్చు. అదే విధంగా ఇతరత్రా కార్యక్రమాలు చేసుకుంటూ రైతు ఆత్మహత్యల నివారణ అనేది ఒక్క వ్యవసాయ పాలసీల ద్వారా జరిగేది కాదు. పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టాలి, తెలంగాణా ప్రభుత్వం దానికి మంచి పునాదులు వేయాలి. దానిని ముందుకు తీసుకుపోయి వచ్చే కాలంలో రైతుల సమష్టి వ్యవసాయానికి సంబంధించిన inter face farmer service centers ను ప్రతి గ్రామంలో ఇచ్చినట్లయితే, రైతులకు ఇటు రాష్ట్రంతోనూ, మార్కెట్‌తోనూ bargaining చేసే అవకాశం కలుగుతుంది. కాబట్టి అటువంటివి చేసుకుంటూ ముందుకు పోవాలి. ఇప్పుడు ఎక్స్‌టెన్షన్‌కు కొత్తగా 1000మందిని వెయ్యబోతున్నారు. ఆ ఎక్స్‌టెన్షన్‌ను ముందుకు తీసుకుపోయి రైతుల ఆత్మహత్యలను నివారించడం ఒక్క రోజుతో కాదు కాబట్టి, దీర్ఘకాలికమైన అగ్రికల్చరల్ డెవలప్‌మెంట్ మీద పాలసీలను తీసుకువచ్చే విధంగా గౌరవ మంత్రివర్యులు, గౌరవ ముఖ్యమంత్రిగారు ఆలోచించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పాయం వెంకటేశ్వర్లు (పినపాక): మేడమ్ స్పీకర్, ఈ రోజు అసెంబ్లీలో అకాల వర్షాలు, రైతుల సమస్యలపైన చర్చిస్తున్నాము. రెండు క్లారిఫికేషన్లు ఉన్నాయి. మొదటి విడత ఋణమాఫీ చేసినప్పుడు రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన ఋణమాఫీ అర్హత గల రైతులకు అందలేదు. ఇందులో అనేక లోపాలున్నాయి. మా ఖమ్మం జిల్లాలో చూస్తే, 17,642 మంది రైతులకు లక్ష లోపు ఋణ అర్హత ఉన్నప్పటికీ అందలేదు. క్రాప్ లోన్స్, గోల్డ్‌లోన్స్ అందనటువంటిరైతులు ఉన్నందున వారికి ప్రభుత్వం మొదటి విడతలో కేటాయించిన ఋణ మాఫీ ఏదైతే ఉందో రూ.107కోట్ల72 లక్షలు తిరిగి ప్రభుత్వానికి పంపడం జరిగింది. దానికి సంబంధించి జిల్లా కలెక్టరు గారు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ వ్రాశారు. మొదటి విడత ఋణమాఫీకి అర్హత గల రైతులకు దానిని వర్తించే విధంగా వ్యవసాయ శాఖా మంత్రిగారు, ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను. రెండవ విడతలో కూడా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన నోట్‌లో రూ.8,336 కోట్లు ఇప్పటికే మంజూరు చేశామని చెప్పారు. రెండవ విడత ఋణమాఫీ కూడా అందనటువంటి రైతులు ఉన్నారు. ఇందులో కూడా అనేక కారణాలున్నాయి. ఏజెన్సీ ప్రాంతాల విషయంలో మాన్యువల్‌పహణీ విషయంలో స్పష్టత లేకుండ ఉండడం వల్ల రెండవ విడత ఋణమాఫీ విషయంలో బ్యాంకు మెట్లు ఎక్కే పరిస్థితి కనబడడం లేదు. ఋణ అర్హత గల వారికి కూడా అన్యాయం జరుగుతోంది కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వాన్ని ఆలోచించవమని కోరుతున్నాను. ఋణమాఫీని రెండు విడతలుగా చెల్లించామని మంత్రిగారు చెబుతున్నారు. మిగతా ఋణమాఫీని వన్‌టైం సెటిల్‌మెంట్‌గా ఒకేసారి చెల్లించి రైతులను ఆదుకోవాలని, రైతు ఆత్మహత్య నివారణకు చర్యలు చేపట్టాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరణించిన రైతులకు పరిహారం ఇస్తామని గౌరవ వ్యవసాయ శాఖా మంత్రిగారు ఇచ్చిన నోట్‌లో ఉన్నది. మరి జూన్, 2వ తేదీ 2014 నుండి త్రిసభ్య కమిటీ ఆమోదించిన ఆత్మహత్య మరణాలన్నింటికి పెంచిన ఎక్స్‌గ్రేషియాను ప్రభుత్వం మంజూరు చేయాలని ప్రతిపాదిస్తున్నదని నోట్ ప్రవేశపెట్టారు. ఇందులో అర్థం కానటువంటి విషయమేమంటే చాలామంది రైతులు మరణించారు. త్రిసభ్య కమిటీ ఆమోదించినటువంటి రైతు ఆత్మహత్యలే కాకుండా తెలంగాణా రాష్ట్రంలో 300 మందికి పైగా చనిపోయినటువంటి వారిని రైతు ఆత్మహత్యలు అవునా కాదా అని అఖిల పక్షం ఏర్పాటు చేసి త్రిసభ్య కమిటీ ఆమోదించిన ఎక్స్‌గ్రేషియాను వర్తింప చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కరువు మండలాలపై సమాధానం చెప్పే సందర్భంలో మంత్రిగారు స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని వెంటనే వలస కూలీలను, రైతులను ఆదుకునేందుకు, పశుగ్రాసం, దాణా ఇచ్చే విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచించమని కోరుతున్నాను. పంటల బీమాకు సంబంధించిన అంశం కూడా లోపభూయిష్టంగా ఉంది. అది రైతాంగానికి ఏ మాత్రం ఉపయోగపడడం లేదు. ఆ విషయంలో కూడా ప్రభుత్వం ఆలోచన చేసి సవరణలు తీసుకువచ్చి పంటల బీమా పథకం రైతులకు ఉపయోగపడేలా ఉండే విధంగా చూడమని కోరుతున్నాను. గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని నేను ప్రభుత్వానికి తెలియచేస్తూ, ప్రత్యేకంగా ప్రైవేటు వడ్డీవ్యాపారులకు సంబంధించిన విషయంలో వారిని నియంత్రించే విధంగా ఒక ప్రత్యేక చట్టం తీసుకురావాలని కోరుతున్నాను. గతంలో ఉన్నటువంటి మనీ

లాండరింగ్ చట్టం కూడా లాప్స్ అయిపోయిందని ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ అన్నారు. అటువంటి చట్టాల్ని తీసుకువచ్చి ప్రైవేటు వడ్డీ వ్యాపారుల బారినుండి కాపాడేందుకు ప్రభుత్వం ప్రత్యేకమైన చట్టాన్ని మరల తీసుకురావాలని కోరుతున్నాను. పోడు భూమి సాగు రైతులకు సంబంధించి వైయస్ రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో ఉమ్మడి రాష్ట్రంలో లక్షా 73 వేల ఎకరాలకు పోడు సాగు భూమి రైతులకు పట్టాలు ఇచ్చి ఆదుకున్నారు. ఈనాడు ఈ ప్రభుత్వం కూడా పోడు సాగుచేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇచ్చి, బ్యాంకు ఋణాలు ఇచ్చి వారిని ఆదుకోవాలని ఈ సందర్భంగా కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ రైతులను ఆదుకునేదాంట్లో అనేక సమస్యలు, ఇబ్బందులు ఉన్నాయి, దీర్ఘకాలిక సమస్యలతోబాటు తాత్కాలిక సమస్యలు కూడా ఉన్నాయని అన్నారు. తాత్కాలిక సమస్యలకు సంబంధించి అతివృష్టి వచ్చినా అనావృష్టి వచ్చినా ఆదుకునేందుకు అదేవిధంగా, పంటలు ఎండిపోయినా, నష్టం వచ్చినా వెంటనే రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేకమైన నిధిని ఏర్పాటు చేయాలని కోరుతున్నాను.

5.50 సా. శ్రీ సున్నం రాజయ్య : అధ్యక్షా, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది. ప్రభుత్వం ముందుకు వచ్చి అనేక అంశాలపై సానుకూలంగా చెప్పినప్పటికీ కొన్ని క్లారిఫికేషన్స్‌ను ప్రభుత్వం దృష్టికి తీసుకొస్తున్నాను. తక్షణమే కరువు మండలాలను ప్రకటించాలి. రైతుకు భరోసా ఇచ్చేందుకు మారటోరియం ప్రకటించాలి. రైతులు ఇబ్బందికర పరిస్థితులలో ఉన్నారు. ప్రత్యామ్నాయ పంటలు వేసుకోడానికి అవసరమైన ప్రోత్సాహకాలు ఇవ్వాలి, రుణ సౌకర్యం కల్పించాలి. రైతు ఆత్మహత్యలకు సంబంధించి జీఓ నెం. 13 తీసుకొచ్చారు. దాని వల్ల ఇబ్బందులు ఉన్నాయి. దు:ఖంలో ఉన్న రైతు కుటుంబ సభ్యులు రుణమాఫీ సర్టిఫికేట్లు తీసుకోవాలంటే తీసుకోలేరు కాబట్టి విఆర్ఓలే సర్టిఫికేట్లు తీసుకుని, వారి కుటుంబ సభ్యులకు అప్పగించే విధంగా చర్య తీసుకోవాలి. గ్రామసభల ద్వారానే ఆత్మహత్యలు చేసుకున్న రైతుల పేర్లను నిర్ధారించాలని కోరుతున్నాను. రేపటి నుండి రబీ సీజన్ ప్రారంభమవుతుంది. చిన్న నీటి వనరులు దెబ్బతిన్నాయి. లిఫ్ట్ ఇరిగేషన్ దెబ్బతిన్నది. లిఫ్ట్ ఇరిగేషన్‌ను పునరుద్ధరిస్తే వ్యవసాయానికి సాగునీరు అందించడానికి అవకాశం ఉంది. ఉపాధి హామీ పథకం పనులు చేపట్టకపోవడం వల్ల కూలీలు వలస బాట పడుతున్నారు. వలసలను ఆపాలి. పోడు సాగుచేసుకునే గిరిజన రైతాంగానికి పట్టాలిచ్చారు. వారి రుణమాఫీకి సంబంధించి బ్యాంకర్లు ఇబ్బంది పెడుతున్నారు. భద్రాచలం, వైరాలలో ఆ పరిస్థితి ఉంది. కౌలు రైతులకు రుణమాఫీని వర్తింపచేయాలి, గుర్తింపు కార్డులివ్వాలి. జూన్ 2,2014 నుండి నిన్నటి వరకూ చనిపోయిన రైతులకు, వారి కుటుంబసభ్యులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి. ఆ విధంగా ఈ సభ ద్వారా తెలంగాణ రాష్ట్రరైతాంగానికి హామీ ఇవ్వాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్. రవీంద్రకుమార్ : అధ్యక్షా, సభలో అటువైపు కాని, ఇటువైపు కాని ఈరోజు నా పేరును బాగా వాడుకున్నారు. స్వయంగా నేను కూడా ఒక రైతును కాబట్టి, నేను కూడా బ్యాంకు ద్వారా లక్ష రూపాయలు అప్పు తీసుకున్నాను కాబట్టి, పోయిన సంవత్సరం రుణమాఫీ కింద ఇరవై అయిదు శాతం పోయింది. లక్షరూపాయలు అసలు, పదిహేడు వేల రూపాయలు వడ్డీతో మొత్తం లక్షా పదిహేడు వేల రూపాయలు అయ్యింది. కాని, నాకు రూ.8000 ఇచ్చారు. నేను అప్పు తీసుకున్న లక్ష రూపాయలు ఏదైతే ఉందో, దానిని అట్లాగే పెట్టుకున్నారు. ఈ సంవత్సరం వడ్డీ మాఫీ గురించి నేను బ్యాంకుకు వెళ్లలేదు. నాలాంటి రైతులు చాలా మంది ఉన్నారు. ప్రభుత్వం, 25 శాతం, చొప్పున రెండు సార్లు మాఫీచేశారు, చేయలేదని నేను అనడం లేదు. అది వడ్డీ క్రింద పోతుంది. అసలు మిగిలిపోతుంది. అసలు నుండి రుణ విముక్తి పొందకరైతు అనేక ఇబ్బందులు పడుతున్నాడు. స్వయంగా నాకు అలాగే జరిగింది, రైతులు ఆ విధంగా ఇబ్బంది పడుతున్నారు. మీరు ముప్పై శాతం అదనంగా ఇవ్వమనే రుణం ఏదైతే ఉందో, అది బ్యాంకర్లు ఇవ్వడం లేదు, దాని గురించి ఆలోచించండని ఒక సూచన చేశాను. రవీంద్రకుమార్ అప్పు అని అక్కడ, ఇక్కడ నా పేరు వాడుకుంటున్నారు. ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్ గారితో, బ్యాంకు అధికారులతో మాట్లాడారు. నిన్న సాయంత్రం నుండీ నాకు ఫోన్లు వస్తున్నాయి. నువ్వు ఏ బ్యాంకులో తీసుకున్నావు, ఎంత అప్పు ఉంది అని అన్నీ అడిగారు. ముఖ్యమంత్రి గారు స్పందించారు, బాగానే ఉంది. నాలాంటి రైతులు చాలా మంది ఉన్నారు. అదే పద్ధతిలో మిగిలిన వారిని కూడా ఆదుకోవాలని కోరుతున్నాను. బ్యాంకు అధికారులను మందలించి రుణమాఫీతోబాటు, కొత్తగా అప్పు ఇప్పించే పద్ధతిలో ఈ ప్రభుత్వం ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, నేను అనేక విషయాలు చెప్పాను. ప్రభుత్వం రుణమాఫీ క్రింద ఇచ్చే డబ్బులు బ్యాంకు అధికారులు ఏదో రూపంలో జమ చేసుకుంటున్నారు. అలా జమ చేసుకోవడం వల్ల రైతులకు ఉపయోగపడడం లేదు. మిగిలిన యాభై శాతం రుణాన్ని వన్ టైమ్ సెటిల్‌మెంట్ క్రింద, వెంటనే మాఫీ చేసి, రైతుకు, బ్యాంకు నుండి నో డ్యూ సర్టిఫికేట్‌ను ఇప్పించి, కొత్త అప్పులిప్పించే పద్ధతిలో ఈ ప్రభుత్వం ఆలోచించాలి. ప్రైవేట్ అప్పుల మీద మూడు సంవత్సరాల

వరకూ మారటోరియం విధించి, రైతులను అప్పుల నుండి కాపాడే విధంగా ఆలోచన చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. నిన్న నేను చెప్పాను. ఉత్పత్తి చేసే పరికాల విషయంలో, రైతు పనిముట్ల విషయంలో వ్యాట్‌ను చాలా దారుణంగా విధిస్తున్నాను. రైతులకు వ్యాట్ ఏమిటి? వజ్రాలు, ఆభరణాలు కొనే పెద్ద వాళ్లకు వన్ పర్సెంట్ వ్యాట్‌ను విధిస్తున్నారు. రైతు ఉత్పత్తి చేసే పరికరాలపై అయిదు శాతం అమ్మకం పన్ను వేస్తున్నారు. ఈ వ్యాట్‌ను తగ్గించమని పదే పదే చెబుతున్నాను. డీజిల్‌పై 33 శాతం వ్యాట్ ఉంది. డీజిల్ లేనిదే వ్యవసాయం చేయలేని పరిస్థితి ఉంది. రైతు వ్యవసాయం చెయ్యాలంటే డీజిల్ చాలా అవసరం. విమాన ఇంధనానికి 16 శాతం వ్యాట్ విధిస్తున్నారు. ఈ విషయమై ఒకసారి ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కరవు మండలాలను ప్రకటన చేసే సందర్భాలలో, మండలాలలో రెయిన్‌గేజ్‌లను ఏర్పాటు చేస్తున్నారు. దేవరకొండ నియోజకవర్గంలో గుండ్లపల్లి మండలం ఉంది. ఆ మండల హెడ్‌క్వార్టర్ శ్రీశైలం వెళ్లే నల్లమల్ల ఫారెస్ట్ ప్రాంతంలో ఉంది. దానికి సంబంధించిన గ్రామాలు దేవరకొండ వైపు ఉన్నాయి. నల్లమల ఫారెస్ట్‌లో వర్షం పడితే, రెయిన్‌గేజ్ కొలతల ప్రకారం ఆ మండలంలో కరవు లేదని డిక్లేర్ చేస్తారు. దీంట్లో శాస్త్రీయత లేదు. మండలానికి సెంటర్ పాయింట్‌లో రెయిన్‌గేజ్ పెడితే బాగుంటుంది, ఆ విషయమై ఆలోచించాలి. స్ప్రింక్లర్స్, డ్రిప్స్ విషయంలో ఎస్.సి, ఎస్.టిలకు వంద శాతం, బీసీలకు కొంత, పెద్ద రైతులకు కొంత సబ్సిడీ ఇస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. నేను ముప్పై, నలభై మందికి స్ప్రింకర్లు కావాలని జిల్లా కలెక్టర్‌ను కలిసాను. వారికి శాంకన్స్ ఇవ్వడం లేదు. బడ్జెట్ లేదని అంటున్నారు. బడ్జెట్ వచ్చాకా ఇస్తామంటున్నారు. ఆ విషయమై ఆలోచించాలి. కౌలు రైతులకు సంబంధించి ల్యాండ్ రెవెన్యూ యాక్ట్ సెక్షన్స్ 91,98 ప్రకారం గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఏప్రిల్ మాసంలో వారికి గుర్తింపు కార్డులిస్తే, వారికి ఆ కార్డుల ద్వారా బ్యాంకుల నుండి అప్పు తెచ్చుకోడానికి ఉపయోగం ఉంటుంది. కరవు మండలాలను వెంటనే ప్రకటన చేయాలి. రైతులను ఆదుకోవాలి. రైతులు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారు. ఎక్స్‌గ్రేషియాను పెంచి, జూన్, 2, 2014 నుండి ఇస్తామని ఏదైతే ఆలోచన చేశారో, అది మంచి పరిణామం. వెంటనే ఈ విషయమై జీఓ జారీ చెయ్యాలి. జీఓ 421 ప్రకారం త్రీమెన్ కమిటీకి కాలపరిమితి లేదు.

**6.00 సా.** ఒక రైతు చని పోయాడని ఆయన కుటుంబ సభ్యులు దరఖాస్తు పెట్టుకుంటే దానికొక కాలపరిమితి లేదు. నెల రోజులలోపు వచ్చిన దరఖాస్తులను పరిశీలించి బాధిత కుటుంబాలను ఆదుకోవడానికి ఏర్పాటు చేసిన జి.ఓ.నెం.421ని ఆత్మహత్యలు చేసుకున్న 1300 మంది రైతులకు వెంటనే అమలుచేసేందుకు ప్రభుత్వం మంచి హృదయంతో ఆలోచించి వారిని ఆదుకోవాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ టి. హరీష్ రావుః అధ్యక్షా, గౌరవ సభ్యులు కిషన్ రెడ్డి గారు ఇందాక మాట్లాడుతూ గౌరవ వ్యవసాయశాఖ మంత్రివర్యులు రైతుల ఆత్మహత్యలను అవహేళన చేస్తున్నారని అన్నారు, ఇది చాలా దురదృష్టకరం. నిజానికి మా ప్రభుత్వంలో ఉన్న మేమందరం కూడా ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను ఓదార్చాము, పరామర్శించాము, వారి దగ్గరకెళ్లి ఎక్స్‌గ్రేషియా ఇచ్చి వారితో సహపంక్తి భోజనం కూడా చేశాం. అంతే కాకుండా గత ప్రభుత్వ హయాంలో చనిపోయిన రైతులకు నష్టపరిహారం ఇవ్వడానికి నిరాకరించబడిన వారిని కూడా గుర్తించి మళ్లీ రీఎంక్వైరీ చేయించి వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించిన ఉదాహరణలు పదుల సంఖ్యలో ఉన్నాయి. కిషన్‌రెడ్డి గారికి నేనొక సూచన చేయదల్చుకున్నాను. అవహేళన చేసింది ఎవరనేది ఒకసారి ఆలోచించుకోవాలని కోరుతున్నాను. మన దేశంలోని కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రివర్యులు శ్రీ రాధామోహన్ సింగ్ గారు రాజ్యసభలో ఒక ప్రశ్నకు రాతపూర్వకంగా సమాధానమిస్తూ "According to the National Crime Records Bureau – the causes for farmers' suicide include family problems, illness, drugs addiction, dowry, love affairs and impotency". He told in Rajyasabha in a written reply to a question as to what are the causes of death of many farmers in the country.

కేంద్ర వ్యవసాయ శాఖా మంత్రి రాధామోహన్ సింగ్ గారు రాజ్యసభలో ఒక ప్రశ్నకు రాతపూర్వకంగా సమాధానమిస్తూ ఈ దేశంలో రైతుల ఆత్మహత్యలకు కారణాలు చెబుతూ ముఖ్యంగా కుటుంబ సమస్యలు, అనారోగ్యం, వరకట్నం, ప్రేమ వ్యవహారం, నపుంసకత్వం వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని చెప్పడం రైతులను అవహేళన చేయడమా లేదంటే ఆత్మస్థైర్యాన్ని నింపడమా అని కిషన్‌రెడ్డి గారిని అడుగుతున్నాను. మా ప్రభుత్వం గురించి మాట్లాడేటప్పుడు దయచేసి ఆలోచన చేసి మాట్లాడితే బాగుంటుంది. మా మంత్రులు శవ రాజకీయాలు చేసేవారి గురించి, నోటికొచ్చినట్లు మాట్లాడే వారి గురించి సమాధానం చెప్పే సందర్భంలో ...

( బి.జె.పి సభ్యుల నుంచి అంతరాయం )

అయ్యా రాంచంద్రారెడ్డి గారూ ఉన్న మాట చెబితే ఎందుకంత ఉలికిపడుతున్నావు, కూర్చో. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నేను చెప్పిన విషయం మాట్లాడిండా లేదా? రైతు ఆత్మహత్యలకు నపుంసకత్వం కారణమని రాధామోహన్ సింగ్ గారు చెప్పారా లేదా? ఒకవేళ కేంద్రమంత్రి గారు ఆ విధంగా చెప్పకపోతే

చెప్పలేదని చెప్పండి. ఒకవేళ వారు నేను చెప్పింది చెబితే ఇంకొకసారి ఆ విధంగా మాట్లాడవద్దని చెప్పండి. మీకు కావాలంటే రాజ్యసభకు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిగారు రాతపూర్వకంగా ఇచ్చిన సమాధానం ప్రతిని మీకు పంపిస్తాను.

( బి.జె.పి సభ్యుల నుంచి అంతరాయం )

దయచేసి ఈ రకమైన కామెంట్లు ఎవరినీ చేయొద్దు అని చెప్పండి. రైతుల గురించి ఎంతో బాధ్యతాయుతంగా రెండు రోజుల పాటు సభలో మనం చర్చించాం. ప్రతిపక్షాలు మంచి సూచనలు చేస్తే తప్పనిసరిగా వాటిని స్వీకరించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. కానీ అనవసరంగా ఇంత మంచి పని చేస్తున్న ప్రభుత్వం మీద నిరాధారమైన నిందారోపణలు చేసినప్పుడు మేం కూడా మాట్లాడవలసి వస్తుంది. నిన్నటి నుంచి మేం ఎంతో ఓపికతో సభ్యులు చెప్పిన సూచనలను రాసుకొని వాటికి మేం సమాధానం చెప్పి రైతుల్లో ఆత్మస్థైర్యాన్ని నింపే ప్రయత్నం చేయడానికి ప్రయత్నిస్తుంటే మీరు ఈ రకంగా మాట్లాడటం సముచితం కాదు.

నేను మళ్లీ ఒకసారి మిమ్మల్ని కోరుతున్నదేమిటంటే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారిని ఇటువంటి వ్యాఖ్యలు ఉపసంహరించుకోవడంతోబాటు భవిష్యత్తులో ఇటువంటి వ్యాఖ్యలు ఇంకొకసారి చెయ్యొద్దని చెప్పండి. నిజంగా రైతుల పట్ల మీకు ప్రేమ ఉంటే ఇన్సూరెన్స్ విధానాన్ని మార్చి గ్రామం యూనిట్‌గా కాకుండా ఇండివిజువల్ ఇన్సూరెన్స్ విధానం తీసుకొస్తే రైతులకు మేలు జరుగుతుంది.

( బి.జె.పి సభ్యుల నుంచి అంతరాయం )

మీరు గంటలు గంటలు మాట్లాడితే మేం విన్నాం.ప్రభుత్వం తరఫున చెబుతుంటే మీకు 5 నిమిషాలు వినే ఓపిక లేకపోతే ఎలాగండీ? నిన్నటి నుంచి మీరు మాట్లాడుతుంటే మేం సైలెంటుగా ఉన్నాము. సంబంధిత మంత్రి గారు రిప్లై ఇస్తారు. I am giving only a clarification.

(టి.డి.పి సభ్యులు శ్రీ ఎర్రబెల్లి దయాకర్ రావు గారు అది పద్ధతి కాదు అని అన్నారు)

ఉన్న విషయం చెబుతుంటే అది పద్ధతి కాదని అంటవేంటయ్యా

( బి.జె.పి సభ్యుల నుంచి అంతరాయం )

రాంచంద్రారెడ్డి గారూ మీరు కొత్త సభ్యులు. మీరు సభామర్యాదలు నేర్చుకోండి. శాసనసభా వ్యవహారాల మంత్రి మాట్లాడుతుంటే కూర్చొని విన్న తరువాత ఏమైనా క్లారిఫికేషన్‌లు కావాలంటే మైకు తీసుకొని మాట్లాడండి. Please co-operate to the House. You are very new to the House. ముందు సభామర్యాదలు నేర్చుకోండి. దయచేసి కూర్చోండి. లక్ష్మణ్ గారూ మీ సభ్యుడిని కూర్చోమని చెప్పండి. Please sit down.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: రాంచంద్రారెడ్డి గారూ దయచేసి కూర్చోండి.

శ్రీ టి. హరీష్‌రావు: అధ్యక్షా, నిజంగా రైతుల పట్ల బి.జె.పి నాయకులకు ప్రేమ ఉంటే ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయమని శాసనసభలో తీర్మానం చేశాం కాబట్టి కేంద్రంతో మాట్లాడి ఉపాధి హామీని వ్యవసాయానికి అనుసంధానం చేయించండి. అలా కాకుండా మీరు మంత్రుల గురించి ఈ రకమైన వ్యాఖ్యలు చేయడం వల్ల మీ పట్ల, మీ పార్టీ పట్ల ప్రజలలో చులకన భావం ఏర్పడుతుంది. నేను చెప్పాలంటే నా దగ్గర చాలా సబ్జెక్టు ఉన్నది. గతంలో దత్తాత్రేయ గారు ఏం మాట్లాడారు, గతంలో మీరు చంద్రబాబునాయుడు గారు కలిసి ఏం మాట్లాడారనేది తెచ్చాను. కానీ I don't want to go into that. I am only giving clarification. మంత్రులను గురించి అవహేళన చేస్తూ మాట్లాడారని చెప్పారు కాబట్టి అవహేళన చేసింది మేం కాదు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అవహేళన చేశారనేది గుర్తు చేస్తున్నాను.

( బి.జె.పి సభ్యుల నుంచి అంతరాయం )

మేడమ్ డిప్యూటీ స్పీకర్: రైతు ఆత్మహత్యల గురించి ఒక మంచి కంక్లూజన్ ఇచ్చుకొని రైతులందరికీ న్యాయం చేయాలని కోరుకోవాలి తప్ప ఒకరిపై ఒకరు కౌంటర్లు వేసుకోవడం మంచి సంప్రదాయం కాదు. ఇది సభా సంప్రదాయం కాదు కదా? మీరు మంత్రి గారి నుంచి సమాధానం కోరుతున్నారు, వారు సమాధానం చెబుతారు.

డా. కె. లక్ష్మణ్ (మైకు లేకుండా):అధ్యక్షా, మా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారి గురించి మాట్లాడారు కాబట్టి నేను మాట్లాడాలి, నాకు మైకు ఇవ్వండి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: చాలా మంది గౌరవ సభ్యులకు అవకాశం ఇచ్చాము. మీ తరఫున కూడా మాట్లాడారు. అలాగే అన్ని పార్టీల నుంచి మాట్లాడారు. మీరు అడిగిన క్లారిఫికేన్‌కు మంత్రిగారు సమాధానం చెబుతారు.

డా. కె. లక్ష్మణ్ :అధ్యక్షా,కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి గారి మీద బేస్‌లెస్ అలిగేషన్‌లు చేశారు కాబట్టి మాకు అవకాశమివ్వండి.

(అంతరాయం)

6.10 సా. మంత్రి హరీష్‌రావు గారు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిపై బేస్ లెస్ అలిగేషన్స్ చేయడాన్ని మేము తీవ్రంగా ఖండిస్తున్నాము. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడనటువంటి మాటలను మాట్లాడినట్లుగా హరీష్‌రావు గారు మాట్లాడాన్ని మేము ఖండిస్తున్నాము. రైతు సమస్యలపై జవాబు చెప్పాల్సివస్తుందనీ, రైతు సమస్యలపై వాళ్లకు భరోసా ఇవ్వకుండా తప్పించుకోవడానికి సభను ఈ రకంగా స్తంభింపచేయడానికి ఈ విధంగా బేస్‌లెస్ అలిగేషన్స్ చేయడాన్ని మేము తప్పు పడుతున్నాము. ఎక్కడా కూడా కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అటువంటి వ్యాఖ్యలు, ఆరోపణలు చేయలేదు. పైపెచ్చుగా పరామర్శిస్తే కష్టాలు పోతాయా అని మీ వ్యవసాయ శాఖ మంత్రి వ్యాఖ్యలు చేశారు. అదే విధంగా నాలుగేళ్ల తరువాత జరిగే ఆత్మహత్యలకు మా బాధ్యత అని మంత్రి లక్ష్మారెడ్డి గారు అంటారు. అంటే.....

మేడమ్ డిప్యూటి స్పీకర్: లక్ష్మణ్ గారు మీ మంత్రి ఆ మాటలు అనలేదని మీరు క్లారిఫై చేశారు. మళ్లీ మీరు అలిగే షన్ చేస్తే మరల అక్కడి నుండి కౌంటర్ వస్తుంది. ఇదేమి సంప్రదాయం. ఇదే సభా సంప్రదాయమా. మీరు అలిగేషన్ చేశారు మళ్లీ అక్కడ నుండి కౌంటర్ వస్తుంది.....

( గౌరవ సభ్యులు లక్ష్మణ్ గారు, కిషన్ రెడ్డి గారు, రాంచంద్రారెడ్డి గారు, మా కేంద్ర మంత్రిపై బేస్‌లెస్ అలిగేషన్ చేశారని నినదిస్తూ సభకు ఆటంకం కలిగించసాగారు. )

మేడమ్ డిప్యూటి స్పీకర్: లక్ష్మణ్ గారు మీ కేంద్ర మంత్రి గారు ఆ మాటలు అనలేదని మీరు క్లారిఫై చేశారు. అంతటితో అయిపోయిందిగా, మళ్లీ మీరు అలిగేషన్ చేస్తే మరల అక్కడి నుండి కౌంటర్ వస్తుంది. ఇదే అంశాన్ని చర్చించుకుందామా, రైతుల గురించి చర్చించుకుందామా, రైతులపై మంచి క్లారిఫికేషన్స్ అడగండి.

(దమ్ముంటే పార్లమెంట్‌లో ప్రశ్నించండని కిషన్ రెడ్డి గారు అధికార పార్టి సభ్యులను ఉద్దేశించి మాట్లాడటం జరిగింది. )

మేడమ్ డిప్యూటి స్పీకర్: కిషన్ రెడ్డి గారు మీరు దయచేసి కూర్చోండి. మీ కేంద్ర మంత్రి గారు ఆ మాటలు అనలేదని లక్ష్మణ్ గారు మీరు క్లారిఫై చేశారు. అంతటితో అయిపోయిందిగా, అలిగేషన్ చేస్తే మళ్లీ మీరు ఖండించారు, అంతటితో అయిపోయింది. మంత్రి గారి నుంచి మీకు సమాధానం వద్దా, మీరడిగిన క్లారిఫికేషన్స్‌కు సమాధానం వద్దా..

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి (వ్యవసాయశాఖమంత్రి): లక్ష్మణ్ గారూ, ప్రభుత్వానికి తప్పించుకోవాల్సిన అవసరం లేదు. సరైన విధానంలో సమాధానం చెప్పడానికి ప్రభుత్వం ఇక్కడ సిద్ధంగా ఉంది. We are prepared to give proper reply. ప్రభుత్వం తప్పించుకోవడానికి కాకుండా సమాధానం చెప్పడానికి ఇక్కడ సిద్ధంగా ఉంది.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటి స్పీకర్: లక్ష్మణ్ గారు మీకు అవకాశం వస్తుంది. మీరొక అలిగేషన్ చేశారు. మీరు అన్నారని కేంద్ర మంత్రి మీద వారొక అలిగేషన్ చేశారు. దానిని మీరు ఖండించారు మరియు క్లారిఫై చేశారు. మీరు మరల మంత్రులపై అలిగేషన్ చేస్తున్నారు, అలిగేషన్స్ చేయడానికి కాదు కదా సభ ఉన్నది. ఒకరి మీద ఒకరు చల్లుకోకుండా, రైతు ఆత్మహత్యలపై చర్చించండి. మంత్రి గారు రిప్లై ఇస్తారు, మరల క్లారిఫికేషన్స్‌లో సమయం ఉంటుంది అప్పుడు మీరు మాట్లాడండి.

(మాట్లాడనీయకుండా మైక్‌ని మధ్యలో ఎందుకు కట్ చేస్తున్నారని లక్ష్మణ్ గారి నుంచి, ఇతర బిజెపి సభ్యుల నుంచి అంతరాయం )

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: మా సమాధానం తరువాత మీరు మాట్లాడండి.

మేడమ్ డిప్యూటి స్పీకర్: మీరు క్లారిఫై చేసిన తరువాతనే మైక్ కట్ చేయడం జరిగింది. మీరు మంత్రులపై అలిగేషన్స్ చేస్తున్నారు మరల ఆ విధంగానే కౌంటర్‌లు వస్తుంటాయి. సభా సమయం వృధా అవుతుంది. మనం చర్చించాల్సిన ముఖ్యమైన అంశం, మనకు రిప్లై రావాల్సిన అవసరం ఉంది. మీరే క్లారిఫై అడిగారు. మీరు క్లారిఫై చేసుకోవాలి. ఇది సభా సంప్రదాయం కాదు. మనం సభా సంప్రదాయాలకు విరుద్ధంగా పోలేము. ఆ విధంగా పోవడం మంచి పద్ధతి కూడా కాదు. మీరందరు అనుభవం ఉన్న శాసన సభ్యులు.

(మాట్లాడనీయకుండా మైక్‌ని మధ్యలో ఎందుకు కట్ చేస్తున్నారని లక్ష్మణ్ గారి నుంచి, ఇతర బిజెపి సభ్యుల నుంచి అంతరాయం )

మీరు క్లారిఫై చేసిన తరువాత, ఖండిస్తున్నామని చెప్పిన తరువాత, మరల మీరు మరొక పేపర్‌ను తీసుకువచ్చి అలిగేషన్స్ చేస్తే అక్కడి నుంచి కౌంటర్‌లు వస్తాయి, సభా సమయం వృధా అవుతుందని మంత్రి గారి రిప్లైకోసం మైక్ ఇవ్వడం జరిగింది. రాంచంద్రా రెడ్డి గారు మీరు కూర్చోండి, లక్ష్మణ్ గారు మీరు ఒక నిమిషం మాట్లాడండి.

(బిజెపి పార్టీ సభ్యులు తమ స్థానాల్లో నుంచి లేచి మొదటి వరుస సీట్ల దగ్గరకు వచ్చి మధ్యలో మైక్ ఎందుకు కట్ చేస్తున్నారనీ,లక్ష్మణ్ గారికి మాట్లాడటానికి మైక్ ఇవ్వాలని నినాదాలు చేయడం జరిగింది.)

మేడమ్ డిప్యూటి స్పీకర్: ( బిజెపి సభ్యులను ఉద్దేశించి) మీరు మీ మీ స్థానాల్లోకి వెళ్లాలని, మీరు ఆ విధంగా అక్కడ నిలబడితే మైక్ ఏవిధంగా ఇస్తాము, మీరు దయచేసి మీ మీ స్థానాలో కూర్చోండి. రాజాసింగ్ గారు మీరు మీ స్థానంలో దయచేసి కూర్చోండి.

(బిజెపి సభ్యుల నుంచి అంతరాయం )

డా.కె.లక్ష్మణ్: మీరు రైతులకు విశ్వాసం కల్పిస్తే కల్పించండి. కానీ, దయచేసి రైతులను అవమానించకండి, మంత్రులు బాధ్యత రహితంగా మాట్లాడిన మాటలను అందరు గమనించారు. లింభయ్య గురించి ఏమి మాట్లాడుతారు. దిక్కు తోచని స్థితిలో లింభయ్య అనే రైతు సచివాలయం వద్ద ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంటే అతని స్థితిగతులు బాగానే ఉన్నాయని, అతని కొడుకు ఆసుపత్రిలో ఉండటం వల్ల ఆత్మహత్య చేసుకున్నాడని ప్రభుత్వం ప్రకటన చేయడం రైతులకు అవమానం కాదా మేడమ్, రైతులను ఇంకా అవమానపరిచి ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితిని నిర్మాణం చేయకండి, రైతులకు విశ్వాసం కల్పించండి. ఒక బాధ్యత గల మంత్రి ఇది మా బాధ్యత కాదని, నాలుగేళ్ల తరువాత జరిగే ఆత్మహత్యలకు మా బాధ్యత అంటే నాలుగేళ్లు చనిపోతూ ఉంటే మేం చూస్తామని మాట్లాడతారా? మరొ మంత్రి గారు...

మేడమ్ డిప్యూటి స్పీకర్: మీరు మాట్లాడే సబ్జెక్ట్ ఇదేనా, మీరు క్లారిఫై చేశారు, మరల ఆ మంత్రుల మీద అలిగేషన్స్ చేస్తున్నారు. ఇదా మనం మాట్లాడుకునేది, మీరు రైతు ఆత్మహత్యలకు నివారణోపాయం చేయాలి. ఒకరిమీదఒకరు అనుకోవడమనేది పద్ధతి కాదు, మీరు దయచేసి కూర్చోండి, మంత్రి గారు క్లారిఫై చేస్తారు.

(బిజెపి సభ్యుల నుంచి అంతరాయం )

మీకు మైక్ ఇచ్చాను, కానీ మీరు ఉపయోగించుకోవడం లేదు, మీరు ఏమి చెప్పాలనుకున్నారో చెప్పండి. మీరు మరొక పేపర్ కటింగ్ చూపించి అలిగేషన్స్ పెడితే మరల ఇక్కడి నుంచి మరో ఆన్సర్ వస్తుంది. ఇది పద్ధతి కాదు కదా. మైక్ ఇచ్చినప్పుడు ఉపయోగించుకోవాలి, వినియోగించుకోవాలి, ఏమైనా ఉంటే వాటిని క్లారిఫై చేసుకోవాలి.

(బిజెపి సభ్యుల నుంచి అంతరాయం )

( పారిపోయిన ముఖ్యమంత్రి సభలోకి రావాలని కొంత మంది బిజెపి మరియు తెలుగుదేశం పార్టీ సభ్యులు నినాదాలు చేయసాగారు.)

(పరామర్శిస్తే కష్టాలు పోతాయా అన్నటువంటి మంత్రి గారు రైతులకు ఏవిధంగా మేలు చేస్తారు, రైతులకు ఏవిధంగా భరోసాను కల్పిస్తారని, రైతులకు ఎటువంటి న్యాయం జరగదని సభ్యులు లక్ష్మణ్ గారు పెద్దగా నినాదాలు చేయసాగారు)

మేడమ్ డిప్యూటి స్పీకర్: లక్ష్మణ్ గారు మీరు కూర్చోండి, మంత్రి గారు క్లారిఫై చేస్తారు. మీరు చాలా ప్రశ్నలు వేశారు, చాలా క్లారిఫికేషన్స్ అడిగారు. మీకు జవాబులు వద్దా, మీరు ప్రభుత్వం నుంచి వచ్చే జవాబును ఆశించడం లేదా ప్రభుత్వం చెప్పేది వినొచ్చు గదా, ప్రభుత్వం చెప్పింది విన్న తరువాత మీరు మరల క్లారిఫై చేసుకోండి, మీరు మంత్రి గారిని ఆన్సర్ చేయనీయండి. మంత్రి గారు మీరు మాట్లాడండి.

**6.20 సా.** లక్ష్మణ్ గారు మీరు కూర్చోండి. మీకు ఏ ఏ కావాలని అనుకుంటున్నారో, ఏ ఏ క్లారిఫికేషన్స్ అడగాలని అనుకుంటున్నారో సంబందిత విషయంపై మాట్లాడండి. మంత్రి గారు కూర్చోండి.

డా.కె.లక్ష్మణ్ : అధ్యక్షా, ఒక వ్యవసాయ శాఖా మంత్రే రైతులను అవమాన పరిచే విధంగా, రైతులను పరామర్శిస్తే కష్టాలు పోతాయా అని అంటున్నప్పుడు, వారు రైతులకు ఏ విధంగా విశ్వాసం కల్పిస్తారు, సభలో మాట్లాడి ఏ రకమైన నమ్మకం కల్పిస్తారు. దయచేసి ముఖ్యమంత్రి గారు వచ్చి రైతులకు భరోసా కల్పిస్తే మాకు నమ్మకము ఏర్పడుతుంది. రైతులను అవమాన పరిచిన రైతు వారికి మేలు చేయలేరు కాబట్టి, ముఖ్యమంత్రి గారు వస్తేనే రైతులకు న్యాయం జరుగుతుంది. రైతులు నమ్మగలుగుతారు కాబట్టి, బయట ఆత్మహత్యలు చేసుకుంటే అవమాన పరిచిన మంత్రి ద్వారా . . .

మేడమ్ డిప్యూటి స్పీకర్: లక్ష్మణ్ గారు మీరు ఒక ప్రశ్న అడిగారు ఆ విషయంపై మంత్రిగారు క్లారిఫై చేస్తారు.

డా.కె.లక్ష్మణ్ : అధ్యక్షా, నేను ఒకటే అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారు మాత్రమే భరోసా ఇవ్వగలరు, రైతులకు నమ్మకము కలిగించగలరు. రైతులను అవమాన పరిచిన మంత్రి ఏమి చెప్పగలుగుతారు.

మేడమ్ డిప్యూటి స్పీకర్: లక్ష్మణ్ గారూ, మంత్రి గారు క్లారిఫికేషన్ ఇస్తారు.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : అధ్యక్షా,

(కాంగ్రెస్ మరియు బిజెపి సభ్యుల నుండి అంతరాయం)

మేడమ్ డిప్యూటి స్పీకర్: జానారెడ్డిగారూ, మంత్రి గారు రిప్లై ఇస్తారు.

(కొంత మంది కాంగ్రెస్ మరియు బిజెపి సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కె.జానా రెడ్డి : అధ్యక్షా, సభ్యుల అభిప్రాయం మేరకు ముఖ్యమంత్రి గారే ఉంటే హామీ ఇచ్చినా, అడిగినా లేక ఇప్పుడు ఉన్నటువంటి తీవ్రమైన పరిస్థితుల్లో ఇక్కడ ఉండడం మంచిది అన్నటువంటిది అన్ని పక్షాల అభిప్రాయం మరియు మా అభిప్రాయం కూడా అదే అని తెలియజేస్తున్నాను.

శ్రీ టి. హరీష్ రావు : జానా రెడ్డి గారూ, మీరు ఐదవసారి ఎమ్ఎల్ఏగా ఎన్నికైనారు. చాలా సీనియర్ సభ్యులు, శాసన సభలో మంత్రి గారు క్లారిఫై చేయరా, సభా మర్యాదలు ఆలోచించండి. కాబట్టి దయచేసి ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాము. నిన్న ముఖ్యమంత్రి గారు దాదాపు రెండు గంటల సేపు రైతు ఆత్మహత్యల మీద మీరు రాసిన ప్రతి అంశాన్ని నోట్ చేసుకుని సమాధానం చెప్పారు. గౌరవ సభ్యులు గతంలో సభల్లో ఉన్నవారే, మంత్రులుగా ఉన్నవారే. మంత్రి సమాధానం చెప్తే అది ప్రభుత్వం సమాధానం చెపినట్లే అవుతుంది తప్ప అది ఇంకొక రకంగా ఉండదు. ఈ రకంగా ఒక మంత్రిని మీరు చెప్పకూడదు ముఖ్యమంత్రి గారు రావాలి, వారే చెప్పాలి అనే సాంప్రదాయం ఎప్పుడూ ఉండదు. దయచేసి సహకరించండి. మంత్రిగారు అన్ని విషయాల పట్ల కూలంకషంగా, స్పష్టంగా మీరు అడిగిన ప్రతి ప్రశ్నకు, ప్రతి సభ్యునికి సమాధానం చెప్తారు. సమాధానం చెప్పిన తరువాత ఇంకా ఏమైనా కావాలనుకుంటే ఇంకో రౌండ్ అడగండి. గతంలో రాత్రి ఒకటిన్నర వరకు శాసన సభ నడిపి ప్రతి సమాధానం చెప్పిన విషయం మీకు తెలుసు. ఇప్పుడు కూడా మేము సిద్ధంగా ఉన్నాము. రాత్రి పన్నెండు లేక ఒంటిగంట వరకు మాట్లాడండి. మీరు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్తాము. దయచేసి రైతులందరూ మన వైపు చూస్తున్నారు. మంత్రి గారి సమాధానం విన్న తరువాత మీకు ఇంకా స్పష్టత రాకపోయినప్పుడు అడిగితే బాగుంటుంది. మంత్రి గారి మాటలు వినకముందే మీకు మీరుగా ముఖ్యమంత్రి గారు రావాలనో, మేము వినమనే సాంప్రదాయం మంచిది కాదు. సభా మర్యాదలు, గౌరవాన్ని కాపాడదాం. మీరు కూడా గతంలో మంత్రులుగా పని చేశారు, చాలా సందర్భాల్లో సమాధానాలు చెప్పారు. ఇది మంచి పద్ధతి కాదు. ముందు మంత్రి గారు చెప్పింది వినండి, ఇంకా క్లారిఫికేషన్ రాకపోతే అప్పుడు అడగండి. మళ్లీ చెప్తాము. అప్పుడు సమాధానం రాకపోతే అడగండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : అధ్యక్షా,

(బిజెపి సభ్యుల నుండి అంతరాయం)

మేడమ్ డిప్యూటి స్పీకర్: ఇదేం సాంప్రదాయమండీ, మంత్రిగారి సమాధానం వద్దా, మంత్రి గారు జవాబు చెప్తున్నారు కదా.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : అధ్యక్షా, నిన్న, ఈరోజు "బిఏసీ" తీర్మానం ప్రకారంగా రైతుల సంక్షేమం పట్ల, ఋతు పవనాలు లేక పోవడం పట్ల చర్చ జరుగుతూ ఉంది. ఈ చర్చలో ఈరోజు ఏదో కొంత అంతరాయం వచ్చింది కానీ, నేను 20 సంవత్సరాల నుండి సభలో ఉంటున్నాను, ఇటు అధికార పక్షం గాని, ప్రతి పక్షంలో గాని ఒకరు మాట్లాడుతుంటే ఇంకొకరు అంతరాయం కలిగించే సంప్రదాయం ఇదివరకు ఉండేది. కానీ, నిన్న ఈరోజు గౌరవనీయులు జీవన్ రెడ్డి గారితో మొదలైన చర్చ రవీంద్ర కుమార్ వరకు జరిగింది. ఈ చర్చతో చిన్న అల్లరైంది కానీ, ఇంత చక్కని చర్చ, ప్రతిపక్షాలు ఇచ్చిన సలహాలు, సూచనలు, వాస్తవాలు, అవాస్తవాలు చెప్పినా వారు మాట్లాడేప్పుడు మేము స్పందించకుండా మాకు అవకాశం వచ్చినప్పుడు సమాధానం చెపుదామని ఆగాము. ఇంత హుందాతనంతో జరిగిన సభను నేను గత 20 సంవత్సరాలుగా చూడలేదు.

పెద్దలు జానా రెడ్డి గారు చాలా అనుభవజ్ఞులు, వారి సూచనలు విన్నాము. దయ చేసి మనమందరం కలిసి ఒక సందేశం ఇద్దాం, ఒక భరోసాను కలిగిద్దాం, ఒక నమ్మకాన్ని కలిగించే విధంగా పని చేద్దాం. ముఖ్యమంత్రి గారు మరియు మంత్రుల సమిష్టి బాధ్యత అంటే క్యాబినెట్‌కి బాధ్యత ఉంటుందన్న విషయం పెద్దలు నాజా రెడ్డి గారికి తెలియనిది కాదు. ఈరోజు అనేక సమస్యల పైన . . .

(కొంత మంది కాంగ్రెస్ సభ్యుల నుండి అంతరాయం)

చిన్నారెడ్డి గారూ, దయ చేసి రన్నింగ్ కామెంటరీలు వద్దు సహకరించండి. నేను మీరు మాట్లాడుతున్నప్పుడు ఒక్క సెకెను కూడా నేను మాట్లాడలేదు. దయచేసి సమాధానం ఇచ్చే అవకాశం కలిగించండి. ఇంకేమైనా ఉంటే అడగండి సమాధానం చెప్తాము. కానీ రన్నింగ్ కామెంటరీలు చేయకండి. నిన్న, ఈరోజు మేము ఆ విధంగా చేయలేదు. మేము ఏ విధంగా సహకరించామో, అదే విధంగా సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

(డా. కె.లక్ష్మణ్ గారి నుండి అంతరాయం)

లక్ష్మణ్ గారూ, ఆ విషయంపై క్లారిఫై చేసుకుందాము. దయ చేసి సహకరించండని శౌర్యముతో విజ్ఞప్తి చేస్తున్నాను. ఇంకా మీరు అడిగేదేమైనా ఉంటే అడగండి. ఇప్పటికే 14మంది గౌరవ శాసన సభ్యులు మాట్లాడారు. అనేక విషయాలపై క్లారిఫికేషన్ అడిగారు. క్లారిఫికేషన్స్‌కి రిప్లై ఇవ్వడానికి కొంత సమయం పడుతుంది. గంట లేక రెండు గంటల సమయం పట్టవచ్చు. కాబట్టి, తొందరేమీ లేదు. అత్యధిక జనాభా కలిగినటువంటి రైతుల సమస్య గురించి మాట్లాడుతున్నాము. కాబట్టి, రాత్రి 12 గంటలు అయినా మనం ఉండాల్సిందే, ఈ సమస్య పరిష్కారం కావాల్సిందే.

(మైక్ లేకుండా సంపత్ గారి నుండి కామెంటరీలు)

సంపత్ గారూ, రన్నింగ్ కామెంట్రీలు వద్దు. మేము మీకు చాలా సహకరించాము. పెద్దలు జానా రెడ్డి గారు మాట్లాడినప్పుడు కూడా రన్నింగ్ కామెంటరీ చేయలేదు. ఈరోజు 14మంది శాసన సభ్యులు వారి వారి సలహాలు ఇచ్చారు. చాలా సంతోషం. తెలంగాణ ప్రజల ఆశీర్వాదంతో మరియు సహకారంతో కొత్త ప్రభుత్వం వచ్చింది. ఈరోజుకి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం ఏర్పడి యాభై ఎనిమిది సంవత్సరాల పది నెలల ముప్పైఈ రోజులు అవుతుంది. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం విడిపోయి టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అంటే మన ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం మూడు నెలల ఇరవై ఎనిమిది రోజుల పరిపాలనలో, గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో మనం సమైఖ్య పాలనలో ఏదైతే పోగొట్టుకున్నామో, నష్టపోయామో, దానిని సాధించుకోడానికి ఈరోజు అందరం సహకరించుకుందాము.

6.30 సా. అధ్యక్షా, బంగారు తెలంగాణ సాధించే దిశలో ప్రతి ఒక్కరు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను. National Sample Survey Office, Ministry of Survey and Statistics, Government of India సర్వే ప్రకారం 9కోట్ల రైతు కుటుంబాలు ఉన్నాయి. అదే సర్వే తెలంగాణ రాష్ట్రంలో 25లక్షల రైతు కుటుంబాలు ఉన్నాయని తెలిపింది. భారతదేశంలో సగటు రైతుకు 47 వేల రుణాలు బాకీ ఉందని తెలిపింది. అదే తెలంగాణ రాష్ట్రంలో సగటు రైతు కుటుంబం 93,500 మందికి అప్పు ఉందని తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్‌లో ఒక రైతుకుటుంబానికి రూ.1,23,400 అప్పు ఉందని సర్వే తెలిపింది.

(కొంత మంది కాంగ్రెస్, బి.జె.పి. సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః అస్సాం 3,400 మంది, జార్ఖండ్ 5,300, ఛత్తీస్‌గఢ్ 10,200, కర్నాటక 2లక్షల,13వేలు రైతు కుటుంబాలకు అప్పు ఉన్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని ఆధారంగా చేసుకుని ఒక్క రైతు కుటుంబానికి 93,500 రూపాయలు అప్పు ఉందని సర్వేలో తెలిసిన ప్రకారం, గౌరవ ముఖ్య మంత్రి గారు ఎన్నికల కంటే ముందు ఒక్కో కుటుంబానికి లక్ష రూపాయల రుణ మాఫీ చేస్తామని ప్రకటించారు. ఈ యొక్క అప్పులన్నీ సగటున 93,500 కాబట్టి, రైతులందరూ రుణ విముక్తులు అవుతారన్న ఉద్దేశంతో 36,32,000 మంది రైతులకు సంబంధించి 17వేల కోట్ల రూపాయిలు మాఫీ చేసిన మొదటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం.

(కొంత మంది కాంగ్రెస్, బి.జె.పి. సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః రుణ మాఫీ చేసే సందర్భంలో బ్యాంకర్స్‌తో సబ్ కమిటీ అధికారులతో సమావేశం జరిగింది. ఆ సమావేశంలో ప్రభుత్వం బ్యాంకర్స్‌కి ఇచ్చిన హామి ఏమిటంటే, 25శాతం మొదట విడతగా ప్రభుత్వం చెల్లిస్తుంది. అలాగే మిగతా భాగాన్ని మూడు విడతలుగా బ్యాంకుకు ప్రభుత్వమే చెల్లిస్తుందని తెలిపారు. ఈ విషయాన్ని బ్యాంకర్స్ అంగీకరించడం జరిగింది.

(కొంత మంది కాంగ్రెస్, బి.జె.పి. సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః గత సంవత్సరం 36,32,000 మందికి 17వేల కోట్ల రూపాయల రుణాలు మాఫీ అయ్యింది. రబీ, కరీఫ్ పంటలు కలుపుకుని 2014-15 వరకు 35లక్షల పైచిలుకు మందికి 18,471కోట్ల రూపాయలు రుణాలు ఇవ్వడం జరిగింది. అదే సందర్భంలో 25శాతం మాఫీ అయిన తరువాత 75శాతం ఏదైతే మిగిలి ఉందో బ్యాంకర్స్ ఒప్పుకున్న ప్రకారం చాలా స్పష్టంగా 36లక్షల మందికి సంబంధిత తహసీల్దారు సంతకంతో రైతు పేరు, ఫలానా బ్యాంకులో ఇంత అప్పు ఉందనే విషయాన్ని వ్రాసాము. మేము 25 శాతం చెల్లించాము, మిగతా 75శాతం అప్పుతో రైతుకు సంబంధం లేదు. ఆ 75శాతం వడ్డీతో సహా ప్రభుత్వమే బ్యాంకుకు చెల్లిస్తుంది. ఆ అప్పు రైతు అప్పు కాదని, ప్రభుత్వ అప్పని ఈ ఉత్తరంలో తెలిపాము. "రుణ విముక్తి " పత్రాలని ఈ పత్రాలకు పేరు పెట్టి తహసీల్దారు సంతకంతో ఈ పత్రాలను రైతులకు పంపిణీ చేశాము.

రెండవ విషయానికి వస్తే, రెండవ పత్రం ఏమిటంటే, ఏ బ్యాంకులో అయితే లోన్ తీసుకున్నామో - Name of the Bank along with the name of its branch "Certified that the loan amount pertaining to the following farmers has been waived as per the G.O.Ms. No. అని అన్నాము. "It is certified that the benefits of waiver as above has been extended to you under the caption scheme as per the eligibility."

(కొంత మంది కాంగ్రెస్, బి.జె.పి. సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డిః రైతు ప్రభుత్వానికి ఎటువంటి అప్పు లేదని తెలిపే పత్రం. 36లక్షల మందికి పైగా లబ్ధిదారులు ఉంటే 26లక్షల పైచిలుకు మందికి వీటిని పంపిణీ చేశాము. ఇంకా కొంత మందికి ఈ పత్రాలను అందచేయాలి, అందిస్తాము కూడా. బ్యాంకు, రైతుకు సంబంధం లేదు. రైతు బ్యాంకుకు చెల్లించవలసిన మిగిలిన అప్పుతో ప్రభుత్వానికే సంబంధం ఉంటుంది. 17వేల కోట్ల రూపాయలు ఏవైతే రుణాలను గుర్తించడం జరిగిందో దానికి సంబంధించి, గత సంవత్సరం 4,250కోట్లు చెల్లించాము. మిగిలిన 13వేల కోట్ల రూపాయలు ఏదైతే ఉందో (కిస్తులు వేసి వడ్డీకి మనం డబ్బులిస్తామో) వడ్డీ వర్కౌట్ చేసిన డబ్బును ఈ 17వేలకోట్ల రూపాయలతో కలిపి బ్యాంకుకు ప్రభుత్వం కిస్తుగా చెల్లిస్తుంది. కాబట్టి, దాని వడ్డీ ఏదైతే ఉందో ఆ వడ్డీని జమ కట్టి 17వేలకోట్లకు ఫిక్స్ చేశారు.

(కొంత మంది కాంగ్రెస్, బి.జె.పి. సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : 17వేల కోట్ల రూపాయలు ప్రభుత్వ అప్పు కాబట్టి, ప్రభుత్వమే చెల్లిస్తుందని చెప్పాము. రెండు విడతలు చెల్లించాము. రైతాంగానికి మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ అప్పు రైతులది కాదు, రైతులు ఏదైతే బ్యాంకుల వద్ద నుండి రుణం తీసుకున్నారో ఆ రుణంతో రైతులకు సంబంధంలేదు.

(కొంత మంది కాంగ్రెస్, బి.జె.పి. సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: మిగిలిన రుణం ఎంతైతే ఉందో అది వడ్డీతో సహా రాష్ట్రప్రభుత్వం చెల్లిస్తుంది. ఈ సంవత్సరం రెన్యువల్ వెళితే అక్కడక్కడ మేనేజర్లు ఇబ్బంది పెడుతున్న మాట వాస్తవమని అంగీకరిస్తున్నాము.

6.40 సా. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన తర్వాత నాలుగు స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీటింగ్స్ పెట్టాము. స్కీమ్ ప్రకారం లక్ష రూపాయల వరకు, తీసుకున్న తేది నుంచి 12 మాసాలలో తిరిగి చెల్లించే రైతుకు వడ్డీ తీసుకోవద్దని ఆ సమావేశంలో మేము చాలా స్పష్టంగా చెప్పాము. వ్యవసాయ రుణం మొత్తం 7శాతం కాబట్టి, 3శాతం ఆర్‌బిఐ ద్వారా భారత ప్రభుత్వం కడుతుంది. 4శాతం రాష్ట్రప్రభుత్వం కడుతుందని జి.ఓ.నెం.323 జూలై 4వ తేదీనాడు ఇచ్చాము. రాష్ట్రంలో అన్ని బ్యాంకులు కలుపుకొని 4570 బ్రాంచ్‌లు ఉన్నాయి. వీటిలో సగం కంటే ఎక్కువ బ్యాంకులలో ఈ విధానాన్ని అమలు చేశారు. కొన్నింటికి చెయ్యలేదు, చెయ్యని వాటికి మళ్లీ స్టేట్ లెవల్ బ్యాంకర్స్ మీటింగ్ పెట్టాము. వాళ్లు ఏమన్నారంటే మా స్టేట్ లెవల్ బ్యాంకర్ కమిటి అధ్యక్షుడు, ఎస్‌బిహెచ్ ఎండి ముఖర్జీ గారి సంతకంతో కావాలని అడిగారు. ఆ అంశాన్ని దృష్టిలో పెట్టుకొని ఇక్కడ ఎస్ఎల్‌బిసి పెట్టి వారి సంతకంతో మరొక ఉత్తరం పంపాము. ముఖర్జీ గారి సంతకంతో మీరు లక్ష రూపాయల వరకు వడ్డీ తీసుకోకండి, లక్షపైన ఉన్న వాటికి పావలా వడ్డీని వసూలు చెయ్యమని ఉత్తరం ఇచ్చాము. ఇటు మేము, అటు వాళ్లు ఇచ్చారు.

శ్రీ కె.జానారెడ్డి : మళ్లీ ఒకసారి చెప్పండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : రైతులకు లక్ష రూపాయలు ఉన్నటువంటి అప్పు తీసుకున్న తేది నుంచి 12 మాసాలలో, సకాలంలో కట్టినట్లయితే వడ్డీ ఉచితం. లక్ష రూపాయల కంటే ఎక్కువగా ఉంటే పావలా వడ్డీ కట్టాలి. కాబట్టి దీని కోసం బ్యాంకర్స్ మీటింగ్ పెట్టి వారిని ఒప్పించాము.

శ్రీ కె.జానారెడ్డి : ఇంప్లిమెంట్ అయిన తేది చెప్పండి.... మీరు అన్నీ అసత్యాలు చెబుతున్నారు.

( అంతరాయం )

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : జీవన్ రెడ్డిగారు.......

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : జీవన్ రెడ్డిగారు మీరు అనుభవజ్ఞులు. మీరు లేచిన విధంగా మేము లేవలేదు. మీరు ఏమన్నా చెప్పాలనుకుంటే తర్వాత చెప్పండి. క్లారిఫికేషన్స్‌లో మీరు అడగాలనుకున్నది అడగండి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : జీవన్‌రెడ్డిగారూ, మీకు క్లారిఫికేషన్‌కు సమయం ఇస్తాము అప్పుడు మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు : జీవన్‌రెడ్డిగారూ, మేము ఏమంటున్నామంటే మీరు మాట్లాడుతున్నప్పుడు తప్పులు ఉన్నా కూడా మేము ఓపికతో విన్నాము. అవన్నీ మేము రాసుకున్నాము, క్లారిఫై చేస్తాము. మార్కెటింగ్ విషయంలో దయాకర్‌రావుగారు, సభ్యులు చిన్నారెడ్డిగారు మాట్లాడుకున్న విషయాలన్నింటినీ నేను రాసుకున్నాను. మీరు ఎంతసేపు మాట్లాడినా కూడా మేము ఏమి మాట్లాడలేదు. ఇప్పుడు మీరు అడిగిన ప్రశ్నలన్నింటికి మేము సమాధానం చెబుతాము. దయచేసి మీరు ఏమి అడగాలన్నా వాటన్నింటిని రాసుకోండి. మీకు అవకాశం వచ్చినప్పుడు అడగండి. You can seek clarification once the reply is given by the Minister. ఈ విధంగా ఆటంకం కలిగించడం పద్ధతి కాదు. ప్రతిపక్షాలు మాట్లాడేటప్పుడు ప్రభుత్వం బాగా సహకరించిందని ప్రజలు గమనిస్తున్నారు. ప్రభుత్వం నుంచి సమాధానం చెబితే కనీసం వినే ఓపిక మీకు లేకుంటే ఎలా? మీకు ఇంత అసహనం ఎందుకు? దయచేసి ప్రభుత్వం చెప్పే సమాధానం వినండి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : జీవన్ రెడ్డిగారూ, మీరు కూర్చోండి. మంత్రిగారూ, మీరు మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు : మీరు మాట్లాడాలనుకునేది రాసుకోండి. As Minister for Marketing, I will clarify to your questions. మేము ఏమంటున్నామంటే రాత్రి ఒంటిగంట అయినా మాట్లాడుతాము. మీరు పదిసార్లు అడగండి సమాధానం చెబుతాము. అంతేగానీ గౌరవ మంత్రిగారిని అడ్డుకోవడం మంచి సాంప్రదాయం కాదు. దయచేసి మంత్రిగారిని మాట్లాడనివ్వండి. దయచేసి రన్నింగ్ కామెంట్స్ చెయ్యకండి.

శ్రీ. టి.జీవన్‌రెడ్డి (జగిత్యాల): దయచేసి మీరు అసత్యాలు చెప్పకండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డి : నూటికి నూరు శాతం నేను వాస్తవాలు చెబుతున్నాను.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ః జీవన్ రెడ్డిగారూ... నేను మీకు మైకు ఇవ్వలేదు. నా మాట వినండి. మంత్రిగారు మాట్లాడుతున్నప్పుడు మీరు మధ్యలో ఎందుకు మాట్లాడుతున్నారు. మీరు మాట్లాడుతున్నప్పుడు ప్రభుత్వం తరపు నుంచి ఎటువంటి ఆటంకం లేదు కదా! మీరు అడిగిన ప్రశ్నలన్నింటినీ క్లారిఫై చేస్తారు. కాస్త ఓపికపట్టండి. ఇప్పుడు క్లారిఫై చెయ్యకపోతే మళ్లీ క్లారిఫికేషన్స్‌లో అడగండి. ఇదేం పద్ధతండీ. ఇది పద్ధతి కాదు. మీరు చాలా అనుభవజ్ఞులు. అన్ని విషయాలు తెలిసిన వాళ్లు సభా మర్యాదలు పాటించకుండా మంత్రిగారు మాట్లాడుతుంటే మీరు మధ్యలో మాట్లాడితే ఎలా? ఇది పద్ధతి కాదు, సభా మర్యాద కాదు. మంత్రిగారు మాట్లాడిన తర్వాత మళ్లీ డౌట్ ఉంటే క్లారిఫై చేసుకోండి. రాత్రి ఒంటిగంట వరకు వారు సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నామంటున్నారు. మీరు ఏమి చెప్పాలనుకున్నా క్లారిఫికేషన్స్‌లో చెప్పండి. మంత్రిగారూ మీరు మాట్లాడండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డిః జీవన్‌రెడ్డి గారూ, మీరు ఏమైనా మాట్లాడాలనుకుంటే మేము చెప్పిన తర్వాత చెప్పండి. మీ మాదిరి మేము నిన్న లేవలేదు. మీకు సహకరించాము. మీరు ఏమి చెప్పినా విన్నాము. మా సంప్రదాయాన్ని కాపాడుకున్నాము.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః మంత్రి గారూ, మీరు ఛైర్‌ని ఉద్దేశించి మాట్లాడండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డిః బ్యాంకర్స్ ఒకవేళ వడ్డీ వసూలు చేసి ఉంటే వాటిని తిరిగి రైతుల ఖాతాలోకి జమ చెయ్యమని ప్రభుత్వం వారు చాలా గట్టిగా చెప్పారు.

( అంతరాయం )

కూర్చోండి సార్, మీకు ఇంత ఆవేశం ఎందుకు?

మేడమ్ డెప్యూటీ స్పీకర్ ః మంత్రి గారూ, మీరు మాట్లాడండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డిః బ్యాంకర్స్ ఎక్కడైనా వడ్డీ వసూలు చేసినా కూడా ఆ వడ్డీని రైతుల ఖాతాలో జమచేయమని చెప్పాము. వారు చేస్తామని అంగీకరించారు. ఇక నుంచి బ్యాంకర్స్ వడ్డీ వసూలు చెయ్యరు. ఇప్పటివరకు దాదాపు 23లక్షల మంది రైతులకు రూ.10400 కోట్లు వరకూ రెన్యువల్ అయ్యాయి. రైతులకు తిరిగి వడ్డీని ఇచ్చినట్లుగా అన్ని జిల్లాల నుంచి పత్రాలను తెప్పించాము. రంగారెడ్డి, నల్గొండ, అదిలాబాద్ జిల్లాలలో రైతులకు రుణమాఫీ పత్రాలు ఇచ్చారు. ఈ పత్రాలన్నీ కూడా రైతులకు ఇచ్చినట్లుగా ఆధారాలు. (సంబంధించిన పత్రాలను సభ్యులకు చూపించారు. )

ఈ విధంగా రుణమాఫీ విషయంలో మిగిలిన అప్పును one time settlement చేసుకోవాలని ప్రతిపక్షనాయకులు చెప్పారు. రాష్ట్రముఖ్యమంత్రి గారి ఆదేశం ప్రకారంగా వర్క్అవుట్ చేస్తున్నారు. దానిని సానుభూతిగా పరిశీలిస్తున్నాము. తప్పనిసరిగా వాటిని ఏర్పాటు చేయడానికి తప్పనిసరిగా ప్రభుత్వం కృషి చేస్తుంది.

(కొంత మంది ప్రతిపక్షసభ్యులు లేచి నిల్చుని "రైతులకు సానుభూతి వద్దు" అనే నినాదాలను చేశారు.)

6.50 సా.

(అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః జానారెడ్డిగారు మీ సభ్యులను కూర్చోమని చెప్పండి. మంత్రిగారు సమాధానం చెప్పిన తరువాత అడగండి. ఇదేమి పద్ధతి? మంత్రిగారిని సమాధానం చెప్పనివ్వరా? మంత్రిగారిని జవాబు చెప్పనివ్వండి.

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు జానారెడ్డిగారికి మైకు ఇవ్వమని కోరసాగారు.)

ఛైర్‌ను డిక్టేట్ చేస్తారా? ఇదేమి పద్ధతి? మరల క్లారిఫికేషన్స్ ఉంటాయి. మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని డిక్టేట్ చేస్తారు, ఇదేమి పద్ధతి?

శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డిః మీ ద్వారా రాష్ట్రరైతాంగానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రాష్ట్రప్రభుత్వం మిగిలిన యాభై శాతం కట్టడానికి ప్రభుత్వం సానుభూతిగా ఉందని మరొకసారి మేము విజ్ఞప్తి చేస్తున్నాను. అదే విధంగా ..........

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యులు శ్రీ టి. రామ్‌మోహన్ రెడ్డి పోడియం వద్దకు వచ్చి జానారెడ్డిగారికి మైకు ఇవ్వమని అడగ సాగారు.)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః ఇదెక్కడి సాంప్రదాయం. కొత్తగా పెడుతున్నారు, ఛైర్‌ను డిక్టేట్ చేస్తారా?

శ్రీ నాయని నర్సింహారెడ్డి (హోం శాఖ మంత్రి)ః రైతులకు

శ్రీ కె. జానారెడ్డిః అధ్యక్షా, మంత్రి గారి సమాధానానికి అడ్డు చెప్పాలనే ఉద్దేశ్యము మాకు లేదు. కాపోతే అలవాటు ప్రకారం కొందరు ఏది మాట్లాడినా... అసలు ఉద్దేశ్యమేమిటంటే, ఈ సభలో ఉన్న అలవాటు ప్రకారం ....

ఆ దృష్టిని మా ప్రయత్నాన్ని అంతా మీకు తెలియ పరిచి సభను సెట్‌రైట్ చేయడానికి మరియు ప్రసంగాన్ని పాజిటివ్‌గా చేయడానికి ప్రయత్నం చేయాలన్నదే నా ఉద్దేశ్యము. అందుకనే మైకు తీసుకొన్నాను సభను అడ్డుకోవాలని కాదు. అది గమనించాలని మా విజ్ఞప్తి.

(అంతరాయం)

బ్యాంకర్స్ విషయం ఏదైతే చెబుతున్నారో దానికి సంబంధించి ఒక పేపర్ పంపించాను. వారు చెప్పేది కూడా అవసరం అయితే, సమావేశం పెట్టి, బ్యాంకర్సును పిలిపించి, మమ్ములను కూర్చోపెట్టి, రూల్స్ చెప్పి, వీళ్ల ఇచ్చిన జీఓలు ఏమి అమలౌతున్నాయో చూస్తే తప్పు అర్థం కాదు. చాలామందికి రెన్యువల్స్ చేయలేదు. రెన్యువల్స్ చేస్తేనే మీరు సహాయం చేసినట్లు అవుతుంది. లేకుంటే అవ్వదు. ఈ రోజు వడ్డీ ఇవ్వమన్నది ఏదైతే ఉందో మీరు మీటింగ్ పెట్టిన తరువాత రైతులకు చెబితే, మీరు నిర్ణయించిన డబ్బు వాపసు ఇస్తున్నారు, ఇంట్రెస్టు మందం ఉంచుకుంటున్నారు. లక్ష రూపాయల లోపు ఉంది. కాబట్టి ఇస్తున్నారు. అంతకుముందు ఇవ్వలేదు. అంతకుముందు కట్టించుకున్నాక అక్కడి నుండి వచ్చిన తరువాత ఇస్తామన్నారు. అంతకుముందు 7 శాతం ఇంట్రెస్టు కట్టుకొని రెన్యువల్ చేశారు. ఇవి రకరకాలుగా ఉన్నాయని చెప్పాను. ఒక్క రకం కాదు. టార్గెట్ పూర్తి అయిందా? ఈ సెప్టెంబర్‌కు రూ.15800 కోట్లు రైతులకు ఇవ్వాలని ఎస్ఎల్‌బిసిలో నిర్ణయం అయితే ఎన్నివేల కోట్లు అయిందో తెలుసా, సుమారు రూ.10000 కోట్లు అయింది. అంటే సీజన్ అయిపోయినా ఖరీఫ్‌కు రూ.6వేల కోట్లు టార్గెట్ ప్రకారం రైతాంగానికి ముట్టలేదంటే కష్టంగా ఉంటుంది. రెన్యువల్ కాలేదు, చేయలేదని అర్థం అవుతుంది. మీరు అవి చెప్ప డంలో మేము కన్విన్స్ కావాలని కాని తెలియదని కాని మీ ప్రసంగం వద్దని కాని మా ఉద్దేశ్యము కాదు. కాని చాలా మొత్తానికి రైతులకు ఏదో ఒకటి చేయాలనే కన్సర్న్ ఉన్నట్టుగా మేము అర్థం చేసుకున్నాము. దీర్ఘకాలిక ప్రణాళిక ద్వారా కొంత చేయాలన్నారు. స్వల్ప కాలిక ప్రణాళిక ద్వారా కొంత చేయాలన్నారు. వాటి గురించి డిబేటు చేద్దాము. అధ్యయనం చేద్దాము. కాని స్వల్ప కాలిక ప్రణాళికలు ఇవన్నీ ఏవీ అవసరం లేదు. ఎట్ఏ టైమ్ సెటిల్‌మెంట్ చేయాలని అందరి పక్షాన కోరుతున్నాము. ఈ ఒక్క విషయాన్ని మీరు ఆన్సర్ చేస్తే మిగతా సమాధానాలన్నీ ఇప్పుడు అవసరం లేదు, ఆ విషయం ఒక్కటి క్లారిఫై చేసి సభను పూర్తి చేయండి.

శ్రీ టి. హరీష్‌రావు: చాలామంది సీనియర్ సభ్యులున్నారు, ఒక్కొక్కరు మా వయస్సు అంత కాలం మంత్రులుగా పని చేసిన వారున్నారు. మీ వ్యవహార శైలి టీ విల ద్వారా యావత్ తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారు. నిన్న ఉదయం నుండి క్వశ్చన్ అవర్ సస్పెండ్ చేసి మాట్లాడితే, ప్రతిపక్షాలు ఎంత సేపు మాట్లాడారు, అధికార పక్షం ఎంత సేపు మాట్లాడింది, మంత్రులు ఎంత సేపు మాట్లాడారు ప్రభుత్వం ఎంత సంయమనంతో వ్యవహరించిందీ, మీకు ఎంత సేపు మైకు ఇచ్చాము అనే విషయాలను తెలంగాణ ప్రజలు అందరూ గమనించారు. వారు చాలా సీనియర్ మంత్రిగారు. దాదాపు 25 సంవత్సరాల పాటు రాజకీయాలలో ఉండి, ఐదుసార్లు శాసనసభ్యుడిగా గెలిచి, ఎంతో కాలం మంత్రిగా పని చేసి...... స్వయంగా ఈ రోజు కూడా వ్యవసాయం చేస్తున్న రైతు బిడ్డ గౌరవ మంత్రిగారు. వారి పట్ల మీరు వ్యవహరించే పద్ధతి ఇదేనా? వ్యవసాయ శాఖమంత్రిగారు మాట్లాడుతుంటే పదే పదే అడ్డు పడడం, అవహేళన చేసే విధంగా మాట్లాడడం మర్యాదగా ఉంటుందా?

శ్రీ ఎస్.ఎ. సంపత్ కుమార్ (అలంపూర్): బరాబర్ అడ్డు పడతాము.

శ్రీ టి. హరీష్ రావు: *★ఆరోజే రూ.5 లక్షలు అడిగితే, దేశంలోనే అందరికంటే రూ.6లక్షలు ఇచ్చేసరికి అక్కడ ఎజెండా లేకుండా పోయింది. జూన్ 2 వ తేది నుండి ఇస్తామంటే అక్కడా ఎజెండా లేకుండా పోయింది. చివరికి ముఖ్యమంత్రిగారికి మీరు అడుగుతున్న విషయం కూడా చెప్పారు. చాలా స్పష్టంగా చెప్పారు. మొత్తం ఒకేసారి చేయడానికి తీవ్రంగా ఆలోచిస్తున్నాము. తప్పకుండా అన్ని ప్రయత్నాలు చేస్తున్నాము. మేము చేస్తామనే విషయాన్ని స్పష్టంగా ముఖ్యమంత్రిగారు దానికి మార్గాలు ఎలా వెతుకుతున్నామో, ఏమి చేస్తున్నామో చెప్పారు. మాకు అర్థం అయిందేమిటంటే మీరు ఒక ఎజెండాతో వచ్చారు. త్వరగా సభ వాయిదా పెట్టి, రాత్రి ఇక్కడ కూర్చుని రాజకీయం చేద్దామని ఎజెండా పెట్టుకున్నారు. మంత్రిగారి సమాధానం వినే ఓపిక మీకు లేదు. ఎందుకంటే మంత్రిగారు సమధానం చెబితే మీ విషయం అంతా బయటకు వస్తుందేమోననే అసహనం మీలో కనపడుతుంది. మీ ఎజెండా మాకు అర్థం అయింది. ఒక్కొక్కరు పది పది ప్రశ్నలు అడిగారు. సమాధానం వద్దా అండీ? ప్రతి సభ్యుడు అడిగిన ప్రతి ప్రశ్నకు సమాధానం చెబుతామంటే, " మాకు సమాధానం వద్దు , మీరు త్వరగా సభ వాయిదా వేస్తే లోపల కూర్చుని రాజకీయం చేస్తాము, మా రాజకీయ ఎజెండా ఉంది మా ఎజెండా అవడం లేదనే ఆత్రుత మీలో కనపడుతోంది తప్ప రైతుల పట్ల చిత్తశుద్ధి కాని మీరు అడిగిన ప్రశ్నలకు సమాధానం వినే ఓపిక లేదు ". ఒక వ్యవసాయ శాఖ మంత్రి పట్ల, సీనియర్ మంత్రి పట్ల వ్యవహరించే తీరు ఇదేనా అని అడుగుతున్నాను.

**7.00 రా.** వ్యవసాయ శాఖామంత్రిపై ప్రతిపక్షాలు వ్యవహరిస్తున్న శైలిని, ప్రభుత్వ సమాధానం వినకుండా అసహనాన్ని చూపుతున్న వైనాన్ని ప్రజలు గమనిస్తున్నారు.

శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, రైతు ఆత్మహత్యలు గురించి చెప్పాలి. రుణమాఫీపై క్లారిటీ ఇచ్చాము. ఆత్మహత్యల

* Withdrawn by the Member

గురించి గత ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం. 421 ప్రకారం రూ.1,50,000/ ఎక్స్‌గ్రేషియా ఇచ్చేవారు. మొన్న కేబినెట్‌లో ముఖ్యమంత్రి గారు సహృదయంతో, ఆ ఎక్స్‌గ్రేషియాను ఆరు లక్షల రూపాయలకు పెంచారు. టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి అంటే, 2, జూన్, 2014 నుండి ఎంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారో, వారందరికీ ఆరు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి ప్రభుత్వం సంపూర్ణంగా అంగీకారం తెలిపింది. ఏ గైడ్‌లైన్స్‌ను, ఏ విధానాన్ని గత ప్రభుత్వం అమలుచేసిందో, ఆ పద్ధతిలోనే ఆత్మహత్యల సంఖ్య నిర్ధారించడం జరుగుతోంది. కొత్తగా మేము కమిటీ వెయ్యలేదు, కొత్త విధానం ఏమీ లేదు. మేము ఎక్స్‌గ్రేషియాను పెంచాము. లక్షా యాభై వేల రూపాయలున్న ఎక్స్‌గ్రేషియాను ఆరు లక్షల రూపాయలకు పెంచాము. 2, జూన్, 2014 నుండి అంటే టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినటప్పటి నుండి ఎంత మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారో, వారందరికీ ఆరు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను, కమిటీ నిర్ధారించిన ప్రకారం ఇస్తామని చెప్పాము. గత ప్రభుత్వం ఏ కమిటీని నియమించిందో, ఆ కమిటీ నిర్ధారించిన ప్రకారం, ఆ కమిటీ ఎంత మందిని సిఫారసు చేస్తే అంతమందికి ఎక్స్‌గ్రేషియా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. జీవన్‌రెడ్డి గారు ఇన్‌పుట్ సబ్సిడీ గురించి మాట్లాడారు. 20092014 వరకూ ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు అధ్యక్షా. గతంలో టీఆర్ఎస్ శాసనసభ్యులందరం ఇన్‌పుట్ సబ్సిడీ గురించి కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అడిగాము. నీలం తుఫాను వచ్చినప్పుడు, కడప, అనంతపూర్ జిల్లాలకు ఇచ్చారు, మాకు ఇవ్వలేదని అసెంబ్లీలో వారి దగ్గర కూర్చొని అడిగితే వారు సమాధానం చెప్పకుండా వెళ్లిపోయారు. అయినప్పటికీ ఓపికపట్టి, ప్రభుత్వం వచ్చిన వెంటనే 20092014 వరకూ, 13 లక్షల 45 వేల మంది రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీగా రూ.480.42 కోట్లు ఇచ్చాము. హార్టీకల్చర్ పంట నష్టపోయిన విషయం గురించి జానారెడ్డి గారు పోయిన సభలో అడిగారు. 20132014 వరకూ, హార్టీకల్చర్‌కి రూ. 21.71 కోట్లు ఇన్‌పుట్‌సబ్సిడీ క్రింద రిలీజ్‌చేశాము. 201314 వరకూ అగ్రికల్చర్‌కి రూ. 23.90 కోట్లు ఇన్‌పుట్ సబ్సిడీగా ఇచ్చాము. దాని తరువాత, మళ్లీ, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ 2015 లో వడగళ్ల వాన పడి, పంట నష్టపోతే, హార్టికల్చర్‌కి అరవై రెండు లక్షల రూపాయలు, అగ్రికల్చర్‌కి యాభై ఆరు లక్షల రూపాయలు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వడం జరిగింది. వడగళ్ల వాన పడి ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగినటువంటి ప్రతి ఎకరానికి నష్టపరిహారం చెల్లించాము. ఇన్‌పుట్ సబ్సిడీ క్రింద మొత్తం రూ. 642 కోట్లు ఇచ్చామని మీ ద్వారా తెలియజేస్తున్నాను. డ్రౌట్ గురించి గౌరవసభ్యులు కొంతమంది అడిగారు. దానికి ఒక నిబంధన ఉంది. ముఖ్యమంత్రి గారు ఉదయం వారి ఉపన్యాసంలో చెప్పారు. వారికి కూడా తెలుసు. కరవు మండలాలను ప్రకటించడానికి ఆరు ప్యారామీటర్లున్నాయి. ఎక్కడైతే ఆ ప్యారామీటర్లు సూట్ అవుతాయో, ఆ మండలాలలో అధికారులతో విచారణ జరిపించి, వారి సర్వే ప్రకారం, ఈ ప్యారామీటర్ల ఆధారంగా వాటిని కరువు మండలాల క్రింద డిక్లేర్ చేయడం జరుగుతుంది. ఉదయం ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఈ కరవు మండలాలను ప్రకటించడానికి ప్రభుత్వానికి ఎటువంటి అభ్యంతరం లేదని మీ ద్వారా వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. గౌరవసభ్యులు ఎన్ఎస్ఎఫ్ యాక్ట్ గురించి అడిగారు. ఎన్ఎస్ఎఫ్ ముంబోజిపల్లి, మెదక్, షక్కర్ నగర్, మెట్‌పల్లి రైతులకు మీ ద్వారా హామీ ఇస్తున్నాను. వారికి ఇదివరకే ఫ్యాక్టరీ యాజమాన్యం చెరుకు బిల్లులు చెల్లించాలి. ఆ విధంగా చేయనందుకు వారి షుగర్‌ను సివిల్ సప్లైస్‌కు అప్పజెప్పి ఆ వచ్చిన డబ్బును కొంత చెల్లించాము. ఇంకా ఫ్యాక్టరీ యాజమాన్యం రూ. 26 కోట్లు బకాయి చెల్లించవలసి ఉంది. ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం చెల్లించవలసిన రూ. 26 కోట్లు, త్వరలోనే ప్రభుత్వం, రైతులకు చెల్లిస్తుందని తెలియజేస్తున్నాను. ఫ్యాక్టరీ విషయం గురించి పెద్దలు చెప్పారు. ఈ సమావేశాలు ముగిసే లోపు, ఈ మూడు ఫ్యాక్టరీలను ఏ విధంగా ముందుకు తీసుకెళ్లాలనే విషయమై అఖిలపక్ష సమావేశాన్ని పెట్టుకుందాము. ముఖ్యమంత్రి గారు కూడా హాజరవుతారు, సరైన నిర్ణయం తీసుకుందాము. రైతుల ఇంట్రస్ట్‌ని తప్పనిసరిగా కాపాడతామని చెబుతున్నాను. మన రాష్ట్రాన్ని సీడ్ బౌల్ స్టేట్‌గా మారుస్తామని ఉదయం ముఖ్యమంత్రి గారు చెప్పారు. మనకు 438 రూరల్‌మండలాలు, 364 కంపెనీలు ఉన్నాయి. నేను అయిదు రోజుల నుండి వారితో డిస్కస్ చేస్తున్నాను. సీడ్ పండించడం వల్ల రైతులకు అధిక ఆదాయం, అధిక లాభం వస్తుంది. అంకాపూర్, అన్సాపూర్ గ్రామాల రైతులు సుఖంగా ఉన్నారు. రాష్ట్రాన్ని సీడ్ బౌల్‌గా మార్చడం కోసం, రైతులకు భరోసా ఇవ్వడం కోసం సీడ్ కంపెనీలతో ఈ నెల 5 వతేదీన ......

(ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీ ఎస్.ఏ. సంపత్‌కుమార్‌చే అంతరాయం)

జానారెడ్డి గారు మీరు పెద్దలు, వారికి చెప్పండి. మేము ఈ విధంగా చెయ్యలేదు. మేము సంపూర్ణంగా సహకరించాము. ఇది సాంప్రదాయం కాదు.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, సభ్యుడు ఏదైతే వ్యక్తం చేయడం జరిగిందో, ఆ విషయమై మీరు వెంటనే రికార్డ్స్ చూసి, నిజంగా మంత్రి

గారు ఆ విధంగా మాట్లాడి ఉంటే ఏ ఉద్దేశ్యంతో మాట్లాడారో క్లారిఫికేషన్ ఇస్తే సబబుగా ఉంటుంది.

మేడమ్ డిప్యూటి స్పీకర్ : జానారెడ్డి గారు చెప్పిన విషయమై పరిశీలించి రికార్డులలో ఆ విధంగా నమోదైతే ఎక్స్‌పంజ్ చేయిస్తాను.

7.10 రా. మీ సభ్యుడి తరపున మీరు మాట్లాడారు. మీ మాటకు కూడా మీ సభ్యుడు గౌరవం ఇవ్వకపోతే ఎలా? మీ సభ్యుడి తరపున మీరు మాట్లాడి మంత్రివర్యులు మాట్లాడిన అభ్యంతరకర వ్యాఖ్యలను ఎక్స్‌పంజ్ చేయించమని చెప్పారు. మళ్లీ మీ సభ్యుడికి మాట్లాడేందుకు మైకు ఇవ్వాలని అడగడం ఇదేం సంప్రదాయం?

(ఈ దశలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్ పోడియం దగ్గరికొచ్చి తనకు అవకాశమివ్వాలని డిమాండ్ చేయసాగారు)

మీరు ముందుగా మీ స్థానానికి వెళ్లి కూర్చోండి. మీకు మంత్రి గారు చెప్పే జవాబు వినడం ఇష్టం లేదా? జానారెడ్డి గారు మీ తరపున మాట్లాడుతూ ఒకసారి రికార్డులను పరిశీలించి ఒకవేళ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు ఉంటే రికార్డులనుంచి తొలగించమని చెప్పిన తరువాత కూడా మళ్లీ మీరు మైకు ఇవ్వమని అడగడం కరెక్ట్ కాదు సంపత్ కుమార్ గారూ. కావాలంటే క్లారిఫికేషన్స్ అడిగేటప్పుడు మీకు మైకు ఇస్తాను. అప్పుడు మాట్లాడండి.

(కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్ నుంచి అంతరాయం)

మీరు మీ స్థానానికి వెళ్లండి మైకు ఇస్తాను. సంపత్ కుమార్ గారూ మాట్లాడండి.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్ః మేడమ్ స్పీకర్ మీ మీద అపారమైన గౌరవం, నమ్మకంతోబాటు ఈ శాసనసభలో మాకు భద్రత అన్ని రకాలుగా ఉంటాయనే విశ్వాసంతో మేం ఇక్కడికి రావడమే కాదు మా నియోజకవర్గంలోని రెండు లక్షల మంది ప్రజలకు న్యాయం చేస్తామనే నమ్మకంతో మేం ఇక్కడికి వచ్చి గోడాడుతున్న లక్షలాది మంది రైతుల కొరకు రెండు చేతులు జోడించి న్యాయం చేయమని మంత్రి గారికి మొక్కాను.

(ఈ దశలో మైక్ కట్ అయింది)

శ్రీ కె. జానారెడ్డి(మైకు లేకుండా )ః మేడం మా సభ్యుడికి ఒక నిమిషం అవకాశమివ్వండి.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః జానారెడ్డి గారూ ఇది పద్ధతి కాదండీ. మీరు పెద్దలు, అనుభవజ్ఞులు. మీ సభ్యుడికి మైకు ఇవ్వమంటే ఇచ్చాను, దానిని వినియోగించుకోకపోతే ఎలా? సంపత్ గారూ మాట్లాడండి.

శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్ః అధ్యక్షా, నాకు గౌరవ మంత్రి హరీష్ రావు గారితో మంచి అనుబంధమున్నది. రైతు రుణమాఫీకి సంబంధించి వన్‌టైమ్ సెటిల్‌మెంట్‌చేయమని అడిగితే నువ్వు ఎక్కువ మాట్లాడుతున్నావు, నువ్వు వ్యక్తిగతంగా నష్టపోతావు, నీ సంగతి చూస్తాను అని అంటే ఎలా? ఇంతకు ముందేమో మా ఎమ్మెల్యేలను జిల్లా పరిషత్ సమావేశంలో కొట్టారు.

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః మంత్రి గారూ మీరు క్లారిఫై చేయండి.

శ్రీ టి. హరీష్‌రావుః అధ్యక్షా, సభా సంప్రదాయాలు కాపాడే విధంగా పెద్దలు జానారెడ్డి గారు సహకరించాలి. నేను మాట్లాడుతుంటే సంపత్ కుమార్ గారు ఆఫ్ ద రికార్డు అడ్డుతగిలే ప్రయత్నం చేస్తే మంత్రిగారు చెప్పే సమాధానం వినండి. మంత్రిగారు చెప్పే సమాధానం వినకపోతే ప్రజలు చూసున్నారు, వ్యక్తిగతంగా నష్టపోతావని చెప్పాను. ముందు మంత్రిగారు చెప్పే సమాధానం వినమని, ప్రజల మధ్య అభాసుపాలౌతావని చెప్పాను తప్ప ఇంకొకటి కాదు. సంపత్ కుమార్ గారంటే నాకు అపారమైన గౌరవం, ప్రేమ ఉండటమే కాకుండా అనేక సందర్భాలలో నా దగ్గరికి వచ్చినప్పుడు వారు అడిగిన సహాయం చేశాను. నేను నా తమ్ముడికి ప్రజలలో చెడ్డపేరు రావద్దని, వారి నియోజకవర్గ ప్రజలు రైతుల సమస్యల గురించి శాసనసభలో చర్చ జరుగుతుంటే మా సభ్యుడు అడ్డుపడుతున్నాడని, తన నియోజకవర్గ ప్రజల మధ్య అభాసుపాలు కావద్దనే సదుద్దేశంతో సూచన చేశాను తప్ప వేరే ఉద్దేశం లేదు. ఆయన రాజకీయ భవిష్యత్తు బాగుండాలని చెప్పాను తప్ప వేరే ఉద్దేశం మాత్రం కాదు.

(కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్ నుంచి అంతరాయం)

మేడమ్ డిప్యూటీ స్పీకర్ః సంపత్ కుమార్ గారూ ఈ సభకు ఒక సంప్రదాయం ఉన్నది. మీ తరపున పెద్దలు జానారెడ్డి గారు మాట్లాడుతూ అభ్యంతరకరమైన వ్యాఖ్యలు వచ్చాయి కాబట్టి ఎక్స్‌పంజ్ చేయమని చెప్పారు. దానికి గౌరవ మంత్రి హరీష్‌రావు గారు క్లారిఫై చేశారు. దాని తరువాత కూడా మీరు మైకు ఇవ్వాలని డిమాండ్ చేయడం పద్ధతి కాదు. పెద్దలు జానారెడ్డి గారు అభ్యంతరకరమైన వ్యాఖ్యలను ఎక్స్‌పంజ్ చేయించమని చెప్పిన తరువాత ఎక్స్‌పంజ్ చేయిస్తామని చెప్పిన తరువాత కూడా మీరు మైకు ఇవ్వమని అడగడం కరెక్ట్ కాదు. మీరు ముందు మంత్రిగారి జవాబు వినండి. జవాబు విన్న తరువాత క్లారిఫికేషన్స్ అడిగేటప్పుడు మాట్లాడండి. మంత్రి గారూ! మీరు మాట్లాడండి.

శ్రీ పోచారం శ్రీనివాస్ రెడ్డిః అధ్యక్షా, రాష్ట్రంలో 438 రూరల్ మండలాలున్నాయి. రైతుల భవిష్యత్తు కోసం రాష్ట్రరైతాంగానికి ఆర్థిక

పరిపుష్టి కలగడం కోసం, ఆదాయం పెరగడం కోసం మామూలుగా పంట పండించే దానికంటే విత్తనాలు పండిస్తే ఎక్కువ ధర వస్తుంది, రైతులకు ఎక్కువ ఆదాయం వస్తుందనే సంకల్పంతో ఈ రాష్ట్రాన్ని సీడ్ బౌల్ ఆఫ్ ఇండియాగా మారుద్దామనే ఆలోచనలో భాగంగా ఈ నెల అయిదవ తేదీన అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆడిటోరియంలో సీడ్ కంపెనీ ప్రతినిధులతో, వ్యవసాయ శాఖ అధికారులతో, యూనివర్సిటీ రీసర్చ్ స్కాలర్స్‌తో ఒకసమావేశాన్ని ఏర్పాటుచేసి అన్ని నియోజకవర్గాలకు ............

(ఈ దశలో కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ ఎస్.ఏ.సంపత్ కుమార్, చిట్టెం రాంమోహన్ రెడ్డి పోడియం దగ్గరికి వచ్చి బైఠాయించారు )

మేడమ్ డెప్యూటీ స్పీకర్: మంత్రిగారూ ఒక్క నిమిషం. జానారెడ్డి గారూ మాట్లాడండి.

శ్రీ కె. జానారెడ్డి: అధ్యక్షా, మీరు కొంచెం సహనంతో ఈ సభ నడవడానికి ఏం చేయాలనేది ఆలోచించాల్సిన అవసరమున్నది. ప్రతిపక్ష సభ్యుడి పరిస్థితి కూడా గమనించాలి. మీరు మా సభ్యుడికి రెండు నిమిషాలు మైకు ఇస్తే సభా సమయం వృథా కాకుండా ఉంటుంది. నేను హరీష్ రావు గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను నిజంగా మీరేమైనా నిబంధనలకు వ్యతిరేకమైన పదజాలం గాని లేదంటే త్రెటెనింగ్ విధానంలో గానీ పదాలు ఉపయోగించి ఉంటే మీరు దయచేసి విత్‌డ్రా చేసుకుంటే మీకు సబబుగా ఉంటుంది.

మేడమ్ డెప్యూటీ స్పీకర్:జానారెడ్డి గారూ మీరు అభ్యంతరకరమైన వ్యాఖ్యలుంటే ఎక్స్‌పంజ్ చేయించమని చెప్పారు. ఆల్‌రెడీ ఎక్స్‌పంజ్ చేయిస్తానని చెప్పాను. హరీష్ రావు గారూ మాట్లాడండి.

శ్రీ టి. హరీష్ రావు: జానారెడ్డి గారూ మీరు చెప్పినట్లే చెబుతాను. ముందు మీ సభ్యుడిని కూర్చోమనండి. ఎందుకంటే లక్షలాది మంది రైతుల పట్ల మాకు ప్రేమ ఉన్నది. లక్షలాది మంది రైతులు ఈ శాసనసభవైపు చూస్తున్నారు. రైతుల ఆత్రుత, రైతుల దుఃఖం, రైతుల కష్టం తీరాలని మేం కోరుకుంటున్నాం. మా ఆవేదనంతా రైతుల గురించి ఈ సభలో మంచి చర్చ జరుపుకొని వారి కష్టాలను తీర్చాలనేది మా ఆశయం. కాబట్టి మాకు భేషజాలు లేవు. పెద్దలు జానారెడ్డి గారు చెప్పినట్లుగా నేను మాట్లాడిన దాంట్లో గౌరవ సభ్యుడికి ఏమైనా బాధ కలిగితే నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను. ఎందుకంటే మేం చర్చ జరగాలని కోరుకుంటున్నాను.

7.20 రా. శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి: అధ్యక్షా, గౌరవ ప్రతిపక్ష నాయకులు జానారెడ్డి గారు మాకు అన్న లాంటి వారు. ఇంకనూ వారు ఏమైనా క్లారిఫికేషన్స్‌ను అడగాలనుకున్నట్లైతే సంపూర్ణంగా నేను మాట్లాడిన తరువాత మాట్లాడాలని వారికి నేను విజ్ఞప్తి చేస్తున్నాను. మేము మీకు నిన్న సహకరించిన విధంగా ఈరోజు మీరు మాకు సహకరించాలని కోరుకుంటున్నాను. గతంలో జరిగిందేదో జరిగిపోయింది. ఇంత మంది సీనియర్ సభ్యులు ఇక్కడ ఉన్నారు. సభకు హుందాతనం అవసరం. దయచేసి సభా సంప్రదాయాన్ని కాపాడుకుందాం. మేము సహకరించిన విధంగా మీరు మాకు సహకరించండి. మీకేమైనా అనుమానాలు ఉన్నట్లైతే నోట్ చేసుకొని తరువాత అడగండి. ఆ అనుమానాలకు ప్రభుత్వం సమాధానం చెబుతుంది. తెలంగాణను 'సీడ్ బౌల్ స్టేట్'గా మార్చే క్రమంలో 364 సీడ్స్ కంపెనీలతో, వ్యవసాయ శాస్త్రవేత్తలతో, మా అధికారులతో అగ్రికల్చర్ యూనివర్సిటి ఆడిటోరియంలో ఈ నెల 5వ తేదిన ఒక సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాము. వారందిరితో మాట్లాడిన తరువాత పార్టీలతో ప్రమేయం లేకుండా ఒక్కో మండలాన్ని ఒక్కో కంపెనీకి అప్పచెప్పి ఆ కంపనీనే బ్రీడర్ సీడ్స్, ఫౌండేషన్ సీడ్స్ ఇచ్చే విధంగా, అదే కంపనీ బైబ్యాక్ పద్ధతిలో రైతుల దగ్గర నుంచి పంటను కొనుగోలు చేసే విధంగా ముందుగానే ధరలను నిర్ణయించి, డబ్బులు సకాలంలో చెల్లించే విధంగా అగ్రిమెంట్ వ్రాసుకోవడానికి సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నాము. ఈ నెల 5వ తేదిన శాసనసభ అనంతరం గౌరవ నాయకులందరూ సహృదయంతో ఆ సమావేశానికి వచ్చి తమ తమ సూచనలను ఇవ్వాలని శాసనసభా ముఖంగా అందరికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రైతు ఆత్మహత్యలు జరగడం చాలా బాధాకరం, ఒక్కో సందర్భంలో ఈ విషయంలో నాకు దుఃఖం కూడా వస్తున్నది. కానీ, రైతులు కొన్ని పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. రైతు ఆత్మహత్యల విషయంలో ఎక్స్‌గ్రేషియా చెల్లించడం అనేది ముఖ్యం కాదని, ఆత్మహత్యలు నివారించే ప్రయత్నం చేయాలని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారు ఒకమంచి సూచనను ఇవ్వడం జరిగింది. ఆ సూచనను స్వాగతిస్తూ ఆత్మహత్యలు నివారించే క్రమంలో మనం పని చేద్దాం, ఆ విధంగా పని చేయడానికి మనం ఒక్కో అంచెను ఎక్కుదాము. సీడ్ ప్రొడక్షన్స్‌ను చేయించి రైతులకు అధికంగా ఆదాయం వచ్చే విధంగా ప్రయత్నం చేసి రైతులను కాపాడుకుందాము. ఎరువులను నిల్వ చేసుకోవడానికి, ధాన్యానికి సరైన మద్దతు ధర లేనప్పుడు ధాన్యాన్ని నిల్వ చేసుకునేందుకు గ్రామాల్లో గోదాములు లేవు. 1124 కోట్ల రూపాయాలతో, 17లక్షల

టన్నుల నిల్వ సామర్థ్యం గల గోదాములు నిర్మిస్తున్నట్లుగా ముఖ్యమంత్రి గారు ఉదయాన్నే చెప్పడం జరిగింది. ఈ గోదాముల్లో ఎరువులను నిల్వచేసుకోవచ్చు. ధాన్యానికి సరైన మద్ధతు ధర లేని సందర్భంలో " రైతు బందు " పథకం క్రింద ధాన్యాన్ని గోదాముల్లో నిల్వ చేసుకొని గరిష్టంగా 6నెలల కాలానికి 2లక్షల రూపాయల వరకు వడ్డీ లేని రుణాన్ని పొందవచ్చు. ఆరుమాసాల తరువాత, మద్ధతు ధర లభించిన సందర్భంలో ఆ ధాన్యాన్ని రైతు తనకు ఇష్టం వచ్చిన వారికి అమ్ముకునే అవకాశం ఉంది.

కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని గౌరవ సభ్యులు దయాకర్ రావు గారు చెప్పడం జరిగింది. ఈ విషయంలో మార్కెటింగ్, సివిల్ సప్లై మంత్రి గారితో మాట్లాడటం జరిగింది. ధాన్యం, పత్తి, సోయాబీన్‌ను కొనుగోలు చేయడానికి ప్రభుత్వం వెనుకడుగు వేయదని మీకు విజ్ఞప్తి చేస్తున్నాను. సొసైటీ మరియు ఐకేపీ మరియు మార్కెట్ కమిటి ద్వారా 800 కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ఫిక్స్ చేయడం జరిగింది. రైతులకు కొనుగోలు కేంద్రాలను, ఎరువులు, సీడ్స్, విద్యుత్‌ను సకాలంలో అందించాల్సి ఉండగా ఆ విధంగానే రైతులకు అందించడం జరిగింది. వీటన్నంటితోబాటుగా రాష్ట్రప్రభుత్వం చేయాల్సిన కొన్ని పనులు కూడా ఉన్నాయి.

రైతు ఆత్మహత్యలు నివారించాలంటే వీటన్నింటినీ అందించడంతోబాటుగా, ఒకరైతుగా నాకున్న అనుభవంతో ప్రభుత్వం చేయాల్సిన మరో రెండు విషయాలను చెబుతాను. అందులో ఒకటి పంటల బీమా పథకం, రెండోది కనీస మద్ధతు ధర. స్వాతంత్రం వచ్చి 68 సంవత్సరాలు గడుస్తున్నప్పటికి కూడా పంటల బీమా పథకం మార్పు రాలేదు. కేంద్రంలో అక్కడున్న పార్లమెంట్ సభ్యులు కూడా రైతు బిడ్డలే. ఎన్డీఏ, యుపిఏ ప్రభుత్వాలు వచ్చాయి. ప్రధానమంత్రులు కూడా మారారు. ఒకమోటార్ సైకిల్‌గానీ, కారుకు గానీ, ఇల్లుకు గానీ ప్రమాదం జరిగితే వ్యక్తిగతంగా వాటికి ఇన్యూరెన్స్‌ను చెల్లిస్తున్నాము కానీ రైతు వడగండ్లవానతో విపరీతంగా పంట నష్టపోతే ఏమి ఖర్మో ఏమో కానీ రైతుకు నీకు ఒక్కడికి పరిహారం ఇవ్వమని, గ్రామాన్ని యూనిట్‌గా లేదా మండలాన్ని యూనిట్‌గా తీసుకుంటున్నారు. కావున, ఈ విధంగ నష్టపోయిన రైతు నాతోబాటుగా మిగతా రైతులందరూ కూడా నష్టపోవాలని మైసమ్మకు మొక్కుకోవాలి. ఆ విధంగా నష్టపోతే గానీ రైతుకు నష్ట పరిహారం రాదు. ఆ నష్టపరిహారం ఇవ్వడంలో కూడా కాలికేస్తే మెడకు, మెడకేస్తే కాలికివేస్తార గత మూడు సంవత్సరాల పంటను ఏవరేజ్‌గా తీసుకొని 'Thrust held yield' అనే ఫార్ములా ప్రకారం, ఆ ఫార్ములకు సరిపోతేనే నష్టపరిహారం వస్తుంది లేకపోతే పరిహారం రాదనే విషయం పెద్దలు జీవన్‌రెడ్డి గారికి, జానారెడ్డి గారికి కూడా తెలుసు. ఆ విధంగా ఆ పథకంలో కొన్ని లోపాలున్నాయి.

పంటల బీమా విషయంలో గత శాసనసభలో మనందరం ఏకగ్రీవ తీర్మానం చేసిన తరువాత ఛీఫ్ సెక్రటరి గారు 27.03.2015న కేంద్రానికి ఒక లేఖను వ్రాయడం జరిగింది. ఢిల్లిలో కేంద్ర మంత్రి అధ్యక్షతన జరిగిన రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రుల మీటింగ్‌లో ఈ సమస్యలను ప్రస్తావించి లోపభూయిష్టమైన పంటల బీమా పథకం యొక్క రూల్స్‌ని మార్చాలని, పార్లమెంట్‌లో అమెండ్‌మెంట్‌ని తీసుకురావాలని కోరడం జరిగింది. కారు లేదా వ్యక్తి నష్టపోయిన సందర్భంలో వ్యక్తిగతంగా పరిహారాన్ని చెల్లించిన విధంగానే పంట నష్టపోయిన రైతుకు సర్వే నెంబరు వారిగా పరిహారాన్ని ఇవ్వాలని, రైతును యూనిట్‌గా మార్చి, రైతుకు పంట నష్టం వాటిల్లినప్పుడు నీవు ఇన్సురెన్స్ ప్రీమియం చెల్లించినందున నీకు పంట నష్టపరిహారాన్ని ఇప్పిస్తామనే భరోసాను ఇప్పించినట్లైతే ఈ ఆత్మహత్యలు తగ్గుతాయి. బీమా విషయంలో గతంలోనే మనం కేంద్రానికి తీర్మానం పంపించడం జరిగింది. ఈ విషయంలో అఖిలపక్షంగా ఢిల్లికి వెళ్లి ప్రధానమంత్రిని రిక్వెస్ట్ చేద్దాము. రైతువారిగా నష్టపరిహారం వచ్చినట్లైతే రైతు పంట నష్టపోయిన కూడా పంటకు నష్టపరిహారం వస్తుందనే నమ్మకంతో ఉంటాడని, రైతు ఆత్మహత్యలు నివారించడానికి ఆస్కారం ఉంటుందని గౌరవ పెద్దలకు విజ్ఞప్తి చేస్తున్నాను.

ఎమ్.ఎస్.పి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుందని నిన్న కొంత మంది గౌరవ సభ్యులు అడగటం జరిగింది. పంట పండిస్తే అంతగా ఏమీ మిగలడం లేదని సభ్యులు జానారెడ్డి గారు ఉదయం చెప్పడం జరిగింది. ప్రకృతి వైపరీత్యాల వస్తే పంట మొత్తం కూడా నష్టపోవాల్సి వస్తోంది. అదృష్టవశాత్తు పంట పండినా ఏవరేజ్‌గా మిగిలేది 10-15వేలు మాత్రమే. కావున, రైతులు ఆర్థికంగా పుంజుకోవడం లేదు. కావున, ధరలు పెరగాలి. కూలీల, యూరియా, డీజిల్ మొదలైన వాటన్నింటి ధరలు పెరుగుతున్నాయి. కానీ, పండించే పంటకు మాత్రం ధర లేదు. 13.01.2015 న రాష్ట్ర ప్రభుత్వం నుంచి to the Principal Secretary, Commissioner for Agriculture, Costs & Prices, Ministry of Agriculture, Government of India కు లేఖ వ్రాయడం జరిగింది. ఈ లేఖలో వ్రాసిన కొన్ని వివరాలను మీకు తెలియజేస్తాను. పంటల పెట్టుబడి పెరిగినందున, రైతులకు బాకీలు పెరిగినందున ప్రస్తుతం అందిస్తున్న గిట్టుబాటు ధర రైతులకు సరిపోవడం లేదని, గిట్టుబాటు ధరలను పెంచాలనీ, ప్యాడి కామన్ ధరను క్వింటాల్‌కు 3079రూపాయలు, ప్యాడి "ఏ" గ్రేడ్ క్వింటాల్‌కు

రూ.3941, మొయిజ్ క్వింటాల్‌కు రూ.3941, గ్రౌండ్‌నట్ క్వింటాల్‌కు రూ.7000, సోయాబీన్ క్వింటాల్‌కు రూ.4591, పత్తి క్వింటాల్‌కు రూ.7700గా పెంచాలనినే లేఖను కేంద్రానికి వ్రాయడం జరిగింది. బిజెపి సభ్యులకు, కిషన్‌రెడ్డి గారికి మనం పంతాలకు, భేషజాలకు పోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను.

7.30 రా. ఈ రెండు మనం సాధించుకోగలిగితే పండించిన పంటకు ధరవస్తుంది. ఇచ్చిన 13,14వందల రూపాయలు సరిపోదు అనుకున్నప్పుడు గిట్టుబాటు మరియు లాభ సాటి ధర ఇస్తాము. పంట నష్టపోతే ఇన్సూరెన్స్ కంపెనీ ద్వారా నష్టపరిహారం ఇప్పిస్తామనే రెండు భరోసాలు ఇచ్చి మనందరం సమిష్టిగా వెళ్లి ఈ రెండు సాధించుకోగలిగితే 90శాతం ఆత్మహత్యలు తగ్గుతాయనే విశ్వాసం నాకు ఉంది. గౌరవ పెద్దలు, అనుభవజ్ఞులు అయిన జానా రెడ్డి గారికి, జీవన్ రెడ్డి గారికి, బిజెపి సభ్యులు కిషన్ రెడ్డి గారు వెనుక ఎందుకో నవ్వుతున్నారు. బేషజాలకు వెళ్లొద్దని విజ్ఞప్తి చేస్తూ అందరూ సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

జానా రెడ్డి గారూ, పెద్దలు వినాలి. నిబంధనల వలన ఇన్సూరెన్స్ వల్ల ఎంత ఇబ్బంది ఉందంటే 2010-2014 సంవత్సరం వరకు మన తెలంగాణ రాష్ట్రంలో 3రకాల ఇన్సూరెన్స్ స్కీములు ఉన్నాయి. ఒకటి నేషనల్ ఇన్సూరెన్స్ అగ్రికల్చరల్ స్కీమ్, రెండవది వెదర్ బేస్డ్ క్రాప్ ఇన్సూరెన్స్ స్కీమ్, మూడవది మాడిఫైడ్ నేషనల్ అగ్రికల్చరల్‌స్కీమ్. ఈ మూడు స్కీమ్‌ల ద్వారా తెలంగాణ రైతాంగం 49,36,000 మంది 69,61,000 హెక్టార్లకు ఇన్సూరెన్స్ ప్రీమియమ్ కట్టారు. రూ.19,617కోట్లకు ఇన్సూరెన్స్ చేశాము. దానికి రూ.702 కోట్లు కట్టాము. ఈ పాలసీ మనకు రూ.460కోట్లు మాత్రమే వచ్చింది. 9,93,000 మంది రైతులకు వచ్చింది. అంటే పాలసీలో లోపభూయిష్టం ఉంది. దీనికి ఉదాహరణ మీ దగ్గర ఉంది. కాబట్టి దీనిని దృష్టిలో పెట్టుకుని మీరందరు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

ఇటీవల కాలంలో డెయిరీ గురించి పెద్దలు కిషన్‌రెడ్డి గారు, జానా రెడ్డిగారు, లక్ష్మణ్ గారు తదితరులు చెప్పారు. రాష్ట్రప్రభుత్వం పాల ఉత్పత్తిని పెంచడానికి తోడ్పడుతుంది. ప్రభుత్వం అధికారంలోకి వచ్చే సమయానికి రాష్ట్రం మొత్తం మీద విజయ పాల డెయిరీ నుండి వచ్చిన పాలు ఎంత అంటే 1,18,000 లీటర్లు. రైతులు వచ్చి నన్ను కలిసి మేము 13సంవత్సరాల నుండి లీటరుకు రూ.4చొప్పున పెంచమని అడుగుతున్నాము. కానీ, మా కోరికనెరవేరలేదు. ముఖ్య మంత్రి గారి వద్దకు తీసుకెళితే మేము ఆయనను అడుగుతామని అన్నప్పుడు ఆ రైతులను ముఖ్య మంత్రి గారి వద్దకు తీసుకెళ్లిన నిమిషంలోనే ఎంత కావాలని ముఖ్య మంత్రి గారు అడిగినప్పుడు లీటరుకు రూ.4చొప్పున అడిగితే వెంటనే నాగిరెడ్డి గారికి ఫోన్ చేసి నవంబరు 1వ తారీకు నుండి అమలు చేయమని చెప్పడంతో 01.11.2014 నుండి అమలు జరిగింది. ఈ ప్రభావం వలన 1,18,000 లీటర్ల నుండి 4,70,000 లీటర్లకు పెరిగింది. అంటే సుమారుగా 3,50,000 లీటర్లకు పెరిగింది. దీనిని పురస్కరించుకుని గౌరవ శాసన సభ్యులకు విజ్ఞప్తి చేయునది ఏమనగా, మేము ప్రత్యామ్నాయ ఆదాయం కోసం పంచాయతీ రాజ్ శాఖా మంత్రి కేటీఆర్ గారి ఆధ్వర్యంలో మీటింగ్ జరిపి డ్వాక్రా మహిళలకు స్త్రీనిధి ద్వారా మొదట ఒక గేదె మరియు ₹రూ.50వేలు చెక్ ₹ వారి చేతిలో పెట్టారు. ఇది వరకు లాగా హర్యానా, ముంబాయి, గుజరాత్ పొండి అనకుండా ప్రక్క రాష్ట్రం పోయి తనకు ఇష్టం వచ్చిన గేదెను కొనుక్కోవచ్చు. తరువాత ఆరు మాసాలు గేదె దానా కొరకు ఆనిమల్ హజ్బెండరీ శాఖ ద్వారా 50శాతం సబ్సిడీ ఇస్తాము. స్త్రీనిధికి మాత్రం వడ్డీ ఉండదు, సబ్సిడీ ఉండదు. ఆరు మాసాలు శిస్తు కట్టిన తరువాత మరొక రూ.50వేలు రెండవ గేదెకు ఇస్తాము. గౌరవ సభ్యులకు విజ్ఞప్తి చేయునది ఏమనగా మీ మీ నియోజక వర్గాలలో పేద మహిళలకు, డ్వాక్రా మహిళలకు మీ ।ఐకేపి। కో-ఆర్డినేటర్ ద్వారా ప్రతిపాదన పంపించినట్లైతే స్త్రీనిధి ద్వారా గౌరవ మంత్రి ఆదేశాలు ఇప్పటికే ఇచ్చిన ప్రకారం ప్రత్యామ్నాయ చర్యగా గేదెను తీసుకోవచ్చు.

ఈ సంవత్సరం వర్షాభావం వలన కొంత ఇబ్బంది వచ్చింది. మా జిల్లాలో మహిళలు మాకు గేదెలు ఇచ్చి మంచి పని చేశారు. మాకు పంటలు పండని కారణంగా మీరు ఇచ్చిన గేదెల ద్వారా రోజుకు 5లీటర్ల పాలను అమ్ముకుని బ్రతుకున్నాము, మా కుటుంబం దీని మీద ఆధారపడి నడుస్తుందని చెప్పారు. ఆ విధంగా మిగతా ప్రాంతాల్లో కూడా అమలు చేస్తాము. స్త్రీనిధి ద్వారా ఒక గేదెకు రూ.50వేలు చెక్కు మరియు 50శాతం దానాకు కూడా సబ్సిడీ ఇస్తాము.

అదే విధంగా గొర్రె కాపరులకు ఎన్‌సిడిసి ద్వారా ఇప్పటికే మొదటి విడతగా 32,500 గొర్రెలు రూ.18,40,00,000 ఇచ్చి ఖరీదు చేశారు. 20 గొర్రెలు, ఒక పొట్టేలు కలిపి లక్ష రూపాయలకు, 50 గొర్రెలు, 2 పొట్టేళ్లు కలిపి మూడు లక్షల రూపాయలకు, 100 గొర్రెలు, 4 పొట్టేళ్లు కలిపి ఆరు లక్షల యాభైవేల రూపాయలకు, 500 గొర్రెలు, 25 పొట్టేళ్లు కలిపి ముప్పై లక్షల రూపాయలకు మహబూబ్ నగర్ జిల్లాలో కొన్నారు. ఏ విధంగా మహబూబ్ నగర్ జిల్లాకు ఇస్తున్నామో అదే విధంగా రూ.50కోట్లు ఇవ్వడానికి ఎన్‌సిడిసి ఒప్పుకుంది. రాష్ట్ర ప్రభుత్వం కూడా సిఫారసు చేసింది. 60శాతం లోన్ ఇస్తారు, 20శాతం

సబ్సిడీ వస్తుంది, 20శాతం లబ్దిదారుడు వేసుకోవాలి. జిల్లాకు రూ.50కోట్లు చొప్పున ఈ కార్యక్రమం ఉంది.

"సునందిని " కార్యక్రమం ద్వారా మహిళా రైతులకు ఆవు దూడలు, గేదె దూడలు పెంచుకోడానికి, వాటికి దానా గడ్డి కోసం 2సంవత్సరాల వరకు రూ.16వేలు ఖర్చు అయితే అందులో రూ.10వేలు సబ్సిడీ ఇస్తాము. పేద మరియు నిరాధార మహిళలకు యానిమల్ హజ్బెండరీ ద్వారా గేదెలు కొనుక్కోడానికి రూ.30వేలు ఒక యూనిట్‌కి అయితే రూ.15వేలు సబ్సిడీ ఇస్తాము. ఆ యూనిట్లు కూడా సెలక్ట్ చేసి గౌరవ శాసన సభ్యులకు ఇచ్చాము వారు సెలెక్ట్ చేసి ఇచ్చుకోవచ్చు. ఈ విధంగా గేదెలు, గొర్రెలు, బర్రెలు తీసుకుంటే బాగుంటుంది. ఇంతకు ముందు గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు, డ్రిప్ ఇరిగేషన్ క్రింద ఒక రైతుకు ఒకే హెక్టారు అంటే సంఖ్యతో చూస్తే లక్ష రూపాయలు. దానిని ఒక హెక్టారు నుండి ఐదు హెక్టార్లకు పెంచాము. సబ్సిడీ కూడా దేశంలో ఎక్కడా లేని విధంగా పెంచాము. ఈ మధ్య మా అధికారులు డిల్లీకి మీటింగ్‌కు వెళితే అక్కడి అధికారులు మీ రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఎక్కువ ఇస్తోంది తగ్గించమని చెప్పారు. మా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది మేము తగ్గించుకోమని అన్నాము. 5ఎకరాల వరకు ఎస్.సి, ఎస్‌టి వారికి నూరు శాతం సబ్సిడీ, బిసిలకు 90శాతం, కులంతో సంబంధం లేకుండా చిన్నకారు మరియు సన్నకారు రైతులకు 90శాతం, మిగతా వారికి 80శాతం ఇప్పటికే అమలు చేయడానికి నిశ్చయించాము. వాస్తవంగా మాకు ఇచ్చిన మొత్తం పోయిన సంవత్సరం రూ.400కోట్లు, ఈ సంవత్సరం రూ.400కోట్లు. ఎక్కువ ప్రచారం అయిన కారణంగా ఎక్కువ దరఖాస్తులు వచ్చాయి. పోయిన సంవత్సరం 55వేల దరఖాస్తులే కాక మరో లక్ష దరఖాస్తులు ఎక్కువ వచ్చాయి. ఈ సంవత్సరం టార్గెట్ పోగా 64వేలు మిగిలాయి. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పిన ప్రకారం దరఖాస్తులు వచ్చిన వారందరికీ, అర్హులందరికీ రాష్ట్ర ప్రభుత్వం ఇతర సంస్థల ద్వారా అవసరం మేరకు అందించనుంది. మేము ఫీల్డ్‌లో తిరిగినప్పుడు ఇంత కరువు వచ్చినప్పటికీ, బోర్ల క్రింద డ్రిప్ పెట్టినందున చుక్క చుక్కగా నీళ్లు పడుతున్నాయి కాబట్టి, పండించిన పంటలు పచ్చగా ఉన్నాయి.

7.40 రా. అధ్యక్షా, మేము ఫ్ సెక్రటరీతో, ముఖ్య మంత్రి గారితో సమావేశమైనప్పుడు, ముఖ్య మంత్రి గారు ఈ విషయాన్ని అంగీకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బు ఎగ్జాస్ట్ అయింది కనుక మిగిలిన దరఖాస్తులు, కొత్త దరఖాస్తులు తీసుకోడానికి 500-1,000 కోట్ల రూపాయలు అందిస్తామన్నారు. మిగిలిన దరఖాస్తులను కూడా తీసుకుంటామని తెలియచేస్తున్నాను.

గతంలో పాలీ హౌస్ స్కీమ్ క్రింద పది సంవత్సరాల్లో రైతులకు అందచేసేది ఎంతంటే, 129 ఎకరాల 12 గుంటలు, సబ్సిడీ అందచేసింది రూ.24కోట్ల 42లక్షలు. మామూలుగా పండించే పంటకంటే పాలి హౌస్ పంటకి ఎక్కువ దిగుబడి వస్తుంది. పాలి హౌస్‌ను ప్రమోట్ చేయడానికి రాష్ట్రంలో వంద కిలోమీటర్ల పరిధి ఉంటే, దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింపచేయాలని 1,000 ఎకరాల కోసం, 250కోట్ల రూపాయలు సబ్సిడీ క్రింద ముఖ్య మంత్రి గారు ఇచ్చారు. ఇప్పటికి 109కోట్లు రిలీజ్ అయ్యాయి. దరఖాస్తులు వచ్చాయి వాటిని శాంక్షన్ చేస్తున్నాము. నర్సాపూర్ దగ్గర ఇబ్రహీంబాద్ గ్రామానికి వెళ్లి ఒక దళితుని పొలంలో మూడు మాసాల క్రితం కొబ్బరికాయ కొట్టాను. ఆ స్థలంలో పాలిహౌస్ నిర్మించుకుని క్యాప్సికమ్ పంట వేశారు. గతంలో ఒక ఎకరానికి మాత్రమే సీలింగ్ ఉంది, ఇప్పుడు మూడు ఎకరాలకు సీలింగ్ పెట్టాము. ఒక ఎకరానికి 40లక్షల రూపాయలు కలిసొస్తుంది. పాలి హౌస్ నిర్మాణం, డ్రిప్, బోర్లు, విత్తనాలు ఖర్చు అన్నీ కలుపుకుంటే 30లక్షల రూపాయలు అవుతుంది. నేను రెండు సమావేశాలు పెట్టాను. కమిటీ వారు ఐదు నిబంధనలు సడలించమన్నారు. వాటిని సడలించాము. రైతుల సమావేశం పెట్టినప్పుడు వారేమన్నారంటే, కంపెనీ వారెందుకు, మాకే ఇవ్వండి మేమే వాటి నిర్మాణాలు చేసుకుంటాము చేసిన తరువాత పేమెంట్ ఇవ్వమన్నారు. ఈ విషయాన్ని గౌరవ ముఖ్య మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాము. దాన్ని వారు కూడా ఆమోదించారు. ఇక నుంచి రైతులు పాలి హౌస్ నిర్మించుకునే రైతులు కంపెనీ వారితో పని లేకుండా, వారే నిర్మించుకుంటే పేమెంట్ అందిస్తామని తెలియచేస్తున్నాను. దూరదృష్టితో రైతులకు మేలు చేయడానికి రాయితీలిస్తున్నాము. ఈ 15 మాసాలలో రైతుల ఆత్మహత్యలు పెరిగాయి. ఒకవైపు బాధ కలుగుతుంది. ఈ బాధల నుండి రైతులకు విముక్తి కలగాలని, ఈ ఆత్మహత్యలు జరగకుండా చేయాలంటే మాటలు చెప్పడం కాకుండా, చేతల్లో చేసి చూపించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలను చేస్తున్నాము.

రాష్ట్రంలో 40లక్షల మంది బెస్త వాళ్ళు, చేపలు పట్టేవాళ్లు ముదిరాజులున్నారు. రాష్ట్రంలో 78వేల రిజర్వాయర్లు, 46వేల చెరువులు ఉన్నాయి. అన్నింటిలో నీళ్లు వస్తే 5కోట్ల 67లక్షల విస్తీర్ణం ఉంది. వీటికి 200కోట్ల చేపలు కావాలి. 28 ఫిష్‌పాండ్స్ ఉన్నాయి, వీటిని నేను వెళ్లి చూసినపుడు అన్నింటిలో తుమ్మచెట్లు మొలిచాయి. వీటిని రిపేర్ చేసేవారు లేరు, పట్టించుకునే నాథుడే లేడు. ఇప్పుడు ఫిష్ పాండ్స్‌ను స్ట్రెంతెన్ చేసుకోడానికి, చేప విత్తనం పెంచుకోవడం కోసం రూ.11కోట్లు ఇచ్చాము. ఆ పనులు జరుగుతున్నాయి.

గ్రామాల్లో, చెరువుల్లో, డ్యాంలల్లో, రిజర్వాయర్లల్లో, చేప విత్తనం రైతుకు ఇచ్చి ఆ విత్తనం చేప పెరిగిన తరువాత అమ్ముకోడానికి ఔట్‌లెట్స్ కడతామని రెండు కట్టించాము. హోల్‌సేల్, రిటైల్‌గా కట్టుకోడానికి స్థలం ఇస్తే మేము, ఎన్.ఎఫ్.డి.పి. వారు కలసి వాటిని మంజూరు చేస్తాము.

హైదరాబాదు నుంచి కొంత మంది ఆడబిడ్డలు నా వద్దకు వచ్చి, వేము చేపలు అమ్ముకుంటున్నప్పుడు, పోలీసు వాళ్లు ఇబ్బందులు పెడుతున్నారని చెప్పారు. కనుక బాధ్యతగా వారికి ఔట్‌లెట్స్‌ను కట్టించడానికి సింగ్ గారితో, ‌ఫ్ సెక్రటరీ గారితో, మున్సిపల్ కమీషనర్‌తో మాట్లాడాను ఎక్కడైతే స్థలం ఇస్తారో, అక్కడ ఔట్ లెట్స్ కట్టించి వారు చేప గంపలు ఎత్తుకుని తిరగకుండా, అధికారికంగా అమ్ముకోడానికి ఆడబిడ్డలకు అవకాశం కలిగిస్తున్నాము. ఒక చెరువులో లక్ష చేపలను వేస్తే అవి ఏడాది తరువాత పెరిగి చేపలు పట్టే సమయానికి పదివేల చేపలవుతాయి. తుమ్మెడికల్లు పోతాయి, కొన్ని చనిపోతాయి. నేను, ఈటల రాజేందర్, ఏనుగు రవీందర్ రెడ్డి కలసి కలకత్తా, జార్ఖండ్, ఛత్తీస్‌ఘడ్‌లలో ఒక కొత్త విధానం ఉందని చూడడానికి వెళ్లాము. అదే కేజీ. కల్చర్ 96 క్యూబిక్ మీటర్ల వాల్యూమ్‌లో ఆరువేల చేపలు పెంచవచ్చు, ఆరువేల చేపలకు ఫీడ్ వేస్తాము కాబట్టి, తొమ్మిది మాసాల్లో ఎక్కువవుతాయి. చెండ్యాల రిజర్వాయర్ దగ్గర ఉన్న వాళ్లంతా దారిదోపిడీలు చేసి బ్రతికే వారంట. మూడు సంవత్సరాల నుంచి అమలు చేస్తున్న ఈ విధానం వల్ల వారు బాగా బతుకుతున్నారు. ప్రస్తుతం కేజీ కల్చర్‌ను ఆరు రిజర్వాయర్లలో వేశాము. మహబూబ్‌నగర్ కోయిల్‌సాగర్, కరీంనగర్ ఎల్ఎమ్‌డి, అదిలాబాద్ కడెం, శ్రీరాంసాగర్, అశోక్‌సాగర్ ప్రాజెక్టుల్లో కేజీ కల్చర్‌ను అమలు చేశాము. ఈ సంవత్సరం కార్మికులు ఇంకా రిజర్వాయర్స్ కావాలని అడిగారు. మనకు నాలుగుకోట్ల రూపాయలున్నాయి. ఇంకా కావాలంటే ఎన్.ఎఫ్.డి.సి. నుంచి తీసుకుని రిజర్వాయర్స్‌ల్లో కే.జీ. కల్చర్‌ను కట్టి, కార్మికులు ఆదాయం పెంచుకునేందుకు సహాయ పడ్డానికి సిద్ధంగా ఉన్నామని తెలియచేస్తున్నాను. మా విభాగాలు వ్యవసాయంతో ఇమిడి ఉన్నాయి. ఎక్కడా కూడా రాజీ పడకుండా వీటన్నిటినీ స్ట్రెంతెన్ చేస్తాము. ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ లేరు, ఈ పోస్టులకు మొన్ననే క్యాబినెట్ ఆమోదించింది. 2,000 హెక్టార్లకు ఒక ఆఫీసర్ చెప్పున, అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో 5,000 పోస్టులు భర్తీ చేయబోతున్నాము. రాష్ట్రంలో ముఖ్య మంత్రి గారి చొరవ వల్ల విద్యుత్ ఉత్పాదన కోసం ప్రత్యేక శ్రద్ధ వహించారు కనుక మనకు ఉచిత కరెంటు ప్రభుత్వం రైతులకు ఇవ్వబోతోంది. సోలార్‌కు, సబ్సిడీ మనం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇస్తే, రైతులు కూడా డబ్బు వేసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. కనుక, రైతులపై అధిక భారం అవుతుందన్న ఉద్దేశంతో త్వరలోనే తొమ్మిది గంటల విద్యుత్ ఇస్తాము. పగలుపూట కూడా తొమ్మిది గంటలు విద్యుత్ వస్తుంది. రెండు సంవత్సరాల తరువాత 24 గంటలు కరెంట్ ఇవ్వబోతున్నాము. కనుక సోలార్ విద్యుత్‌కు అంత ఎంకరేజ్‌మెంట్ లేదని ఆ ఆలోచన విరమించుకున్నాము. రెండు, మూడు సంవత్సరాల నుంచి స్ప్రింక్లర్స్ ఇవ్వడం ఆపి వేశారు. మొబైల్ స్ప్రింక్లర్స్‌ను గత సంవత్సరం , ఈ సంవత్సరం, ఇచ్చాము. రాబోయే కాలంలో 75శాతం సబ్సిడీతో స్ప్రింక్లర్స్ ఇస్తున్నాము.

7.50 రా.

అధ్యక్షా, చివరగా అతి ముఖ్య విషయం చెప్పదలచు కున్నాను. చిన్నారెడ్డిగారు చెప్పినట్లు ఎక్కడైతే వర్షాధార పంటలు వెసుకున్నారో అంటే సాగునీటి వసతి లేనటువంటి ప్రాంతంలో, బోర్లు ఎండిపోయినటువంటి ప్రాంతాల్లో ఎక్కువశాతం అత్మహత్యలు జరిగాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లు రాష్ట్రములో మనకు ప్రాజెక్టుల క్రింద, మైనర్ ఇరిగేషన్ క్రింద చాలా తక్కువ విస్తీర్ణము ఉంది. ఒకవేళ నీళ్లు వచ్చి ప్రాజెక్టు నిండినా కూడా ఆ విస్తీర్ణము చాలా తక్కువ. సాగు నీరు అందించేటువంటి ప్రదేశం ఎక్కువగా ఉంది. ఇవాళ మనకు గోదావరి, కృష్ణా అని రెండు నదులు ఉన్నాయి. ఈ రెండు నదులు తెలంగాణ గడ్డమీదనే ఎక్కువ ప్రయాణం చేస్తాయి. వీటి నుంచి 1280 టిఎమ్‌సిలు వాడుకుంటున్నాము. శాశ్వత కరువు పరిష్కారం కావాలంటే, శాశ్వత ఆత్మహత్యలు నివారించాలన్నా దానికి ఏకైక మార్గం గోదావరి, కృష్ణ నదులను తెలంగాణకు తీసుకువచ్చి తెలంగాణను సస్యశ్యామలం చేసినప్పుడే ఈ ఆత్మహత్యలు తగ్గుతాయి. అందుకు 15 మాసాల నుంచి ప్రాణాళిక సిద్ధం చేస్తున్నాము. దిండి లిఫ్ట్ ఇరిగేషన్, పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్‌లను ఏర్పాట్లు చేసారు. పాలమూరు లిఫ్ట్ ఇరిగేషన్‌కు గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.32కోట్లు , దిండి లిఫ్ట్ ఇరిగేషన్ రూ.6.190 కోట్లు అవుతుందని అంచనా వేశారు. 1250 టిఎమ్‌సిల నీళ్లు మనము కాలువల ద్వారా, లిఫ్ట్ ద్వారా తెలంగాణ గడ్డ మీద వేసుకొని, ఏదైతే గ్యాప్ ఆయకట్టు ఉందో సాగునీరు లేనటువంటి లక్షలాది ఎకరాలకు మనము నీటిని అందించగల్గితే రెండు పంటలు పండించవచ్చును. మా రైతుకు ఆ శక్తి ఉంది. రెండు కాదు మూడు పంటలను కూడా పండించవచ్చును. ఇవాళ ఎక్కువగా rainfed crop వేసి నష్టపోయిన రైతులు ఎక్కువగా ఉన్నారు. ఎక్కడైతే ఇరిగేషన్ సౌకర్యం ఉందో అక్కడ పంట నష్టపోయిన వారు చాలా తక్కువగా ఉన్నారు. కాబట్టి గౌరవ శాసనసభ్యులకు విజ్ఞప్తి చేయునదేమనగా ఈ ఆత్మహత్యలకు శాశ్వత పరిష్కారం

కావాలంటే ఇరిగేషన్ సౌకర్యాలను మనము పెంచుకుంటే ఏదైతే గ్యాప్ ఆయకట్టు ఉందో లక్షలాది ఎకరాలకు ఆ గ్యాప్ ఆయకట్టును మనం సాగునీటితో నింపుకుంటే తప్పకుండా కొద్ది రోజులలో ఆత్మహత్యలను నివారించవచ్చును.

రాష్ట్రప్రభుత్వం రైతు ఆత్మహత్యలు నివారించడానికి కావలసినన్ని చర్యలు చేస్తున్నది. ఇది వరకు కరెంట్ సరిగా ఉండేది కాదు. ప్రస్తుతం కరెంటును ఇస్తున్నాము. ఒకప్పుడు విత్తనాలు సరిగా దొరికేవి కాదు. ప్రస్తుతం విత్తనాలు ఇస్తున్నాము. ఎరువులు దొరికేవి కావు, ఎరువులు ఇస్తున్నాము. ఈ విధంగా రాష్ట్రప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అవసరమైన సదుపాయాలన్నీ కలుగజేస్తున్నది. ఇరిగేషన్ ప్రాజెక్టును అభివృద్ధి చేసుకుంటే లక్షలాది ఎకరాలు సస్యశ్యామలం అవుతాయి. అప్పుడు నిండుగా పంట పండుతుంది. రైతుల ఆత్మహత్యలు కూడా తగ్గుతాయి. ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా ఇచ్చి వారిని ఆదుకుంటున్నాము. కానీ, చనిపోయిన భర్తను ఆ భార్యకు తీసుకొచ్చి ఇవ్వలేము. బిడ్డకు తండ్రిని తీసుకొచ్చి ఇవ్వలేము. రూ.6లక్షలు ఇవ్వగల్గుతున్నాము. కానీ వారి ప్రాణాలను మాత్రం ఇవ్వలేము కదా. దయచేసి సభ్యులందరూ సహకరించవలసినదిగా కోరుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

(అధికార పార్టీ సభ్యులు సభలో హర్షధ్వానాలు చేశారు)

శ్రీ కె.జానారెడ్డి : అధ్యక్షా, రైతుల సమస్య అనేది చాలా గంభీరమైనటువంటిది. వీటిని ప్రభుత్వంకు తెలియజేస్తే ఈ సభ ద్వారా వారికి కొంత ఉపసమనం జరుగుతుందని మేము ఆశించి ఎదురుచూస్తూ ఉన్నాము. రైతులకు రూ.6లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు కదా, అందుకు ప్రభుత్వాన్ని మేము అభినందిస్తున్నాను. కానీ, ఇదే సమయంలో ప్రతిపక్షాలు కానీ, ఇతరులు కానీ ఇచ్చిన సూచనలను వెంటనే తీసుకుంటే బాగుంటుంది. నేను మే, 5తేది నాడు ఇదే చేయమని చెప్పి ముఖ్యమంత్రిగారికి లేఖను పంపాను. తిరిగి నాకు సమాధానం కూడా రాకపోతే , సెప్టెంబర్ 15 తేది నాడు మళ్లి ఒక లేఖ రాసాను. తర్వాత 19తేది నాడు నాకు సమాధానం వచ్చింది. రైతులందరికి మేము విజ్ఞప్తి చేయునదేమనగా, మేము మీ సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుని అడుగడుగునా కృషి చేస్తున్నాము. పరస్పరం ఆలోచిస్తున్నామని, అందుకు ప్రభుత్వాన్ని స్పందించమని కోరుతున్నాము. ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమం కోసం కృషి చేయాలని కోరుతున్నాను. ప్రభుత్వాన్ని విమర్శించాలని మేము అనుకోవడం లేదు. రైతు గుండెల్లో ఉన్నటువంటి బాధను, వారి గుండెల్లో రగులుతున్నటువంటి వ్యధను మా ద్వారా మీకు వినిపిస్తున్నాము. ప్రభుత్వం వారికి అవసరమయ్యే విషయాలన్నింటిలో మేము సహకరిస్తాము. అందులో మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. (ప్రభుత్వానికి రాసిన ఉత్తరాన్ని మేడమ్ డెప్యూటి స్పీకర్‌కు అందజేశారు) మేము ఇచ్చిన సలహను ప్రభుత్వం వారు నాలుగు నెలల క్రింద అవులు చేసి ఉంటే రైతుల చేత ఇంకా అభినందింపబడేవారు. మా సభ్యులకు ఉదయం నుంచి ఒక మాట చెప్పాను.

8.00 రా. ప్రభుత్వం ఇచ్చే వివరణ కూడా ప్రజలకు తెలియాలి కదా. ఇంకా ప్రభుత్వం ఏమేమి చేస్తుందో చెప్పడానికి అవకాశం కలిగించాలి కదా. దానికి సహకరించడంతోపాటు మనం కూడా గమనించాలని మా వాళ్లందరికీ నచ్చ చెబుతున్నాము. మీరు అసలు విషయాన్ని రాబట్టకుండా కేవలం ప్రసంగాలకే పరిమితం చేస్తున్న పరిమితిని ప్రజలు, రైతులు అనుకుంటున్నారు. ఈ ఆవేదనను మేము కూడా భరించలేమని కొందరు సభ్యులు అప్పుడే వారి బాధను మేము భరించలేమని, ప్రభుత్వం దాటవేసేటట్లుగా ఉందని సభలో కూర్చోలేక బయటకు వెళ్లిపోయారు. ఈ పరిస్థితిని గమనించిన మిగిలిన మా సభ్యులందరమూ, ఆ సభ్యులందరూ మాలో ఉన్నట్టుగా భావిస్తూ ఈరోజు రైతుల తరుపున మేము ఎన్నో విషయాలను పక్కకు పెట్టి వన్‌టైమ్ సెటిల్‌మెంట్ చేయాలని కోరుతున్నాము. అది మీరు ఒప్పుకున్నదే, ఇస్తున్నదానిని ఒకసారి ఇవ్వడానికి ఉపాయం ఎలా చేయాలన్న విషయం పైననే జవాబు పూర్తి చేస్తే చాలా వరకు రైతాంగానికి ప్రభుత్వం చేసింది, సభచేసింది, అందరం కూడి చేశామనే భావన వస్తుంది. అందుకని ఆ విషయం గురించి సరైన స్పష్టమైన సమాధానం మీ నుంచి రాలేదు. ముఖ్యమంత్రిగారు పరిశీలన చేయడానికి తీవ్రంగా యోచిస్తున్నారన్న విషయాన్ని మధ్యాహ్నం చెప్పినప్పుడు గమనించాము. కాని స్పష్టమైన సమాధానం రాబట్టకుండా, ఆ రైతుల యొక్క బాధలలో భాగం పంచుకోకుండా మేము కేవలం ఇక్కడ నుండి మీ సమాధానం విని, ప్రొటెస్ట్ చేసిపోయినా భావ్యం కాదని, అది రాబట్టేదాక ఈ సభనుండి కదలకూడదని, ఆ రైతుల గుండెల్లో నుండి వస్తున్న చప్పుడుకు, మీరు సమాధానం చెప్పేవరకు సభ నుండి కదలమని విజ్ఞప్తి చేస్తున్నాము. ఆ సమాధానాన్ని ముఖ్యమంత్రిగారిని అడిగి గాని, మీరు కాని తెలియచేయవలసిందిగా నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఇ. దయాకర్‌రావు: పెద్దలు శ్రీనివాసరెడ్డిగారు అంటే మాకు చాలా గౌరవం ఉంది. కాని ఎందుకో ఇంత సేపు ఉపన్యాసం చెప్పారు. రైతులకు అక్కరకొచ్చేది చెప్పారా? ఫిషరీస్‌కు రూ.5 కోట్లు, డెయిరీకి రూ.3 కోట్లు, ఇంకోదానికి రూ.4 కోట్లు ఏమిటండీ?

బిచ్చమిస్తున్నారా? లక్షరూపాయల లోన్ ఎట్ ఎ టైమ్ మాఫీ చేయాలి. అది మీ స్టేట్‌మెంట్‌లో కొంత వరకు వచ్చింది. ముఖ్యమంత్రిగారుంటే అనౌన్స్ చేస్తారని అనుకున్నాము. అందులో క్లారిటీ ఇవ్వండి. ఉపాధి హామీ పథకం, ఇన్స్యూరెన్స్ పాలసీ గురించి కేంద్ర ప్రభుత్వం వద్దకు పోదామన్నాము. రైతులకు భరోసా ఇవ్వడానికి ఒక date చెప్పండి, ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ప్రధానమంత్రిగారి వద్ద, అగ్రికల్చర్ మంత్రిగారి వద్ద అపాయింట్‌మెంట్ తీసుకొని అందరం వెళదాము. తిట్టుకుంటూ పోతే వారు చేస్తరా? ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో తీసుకుపోండి.

కరువు మండలాల గురించి క్లారిటీ ఇచ్చారా? నేను ఉపన్యాసం ఇవ్వడం లేదు. కరువు మండలాల గురించి క్లారిటీ ఇవ్వలేదు. 14 రాష్ట్రాలు పోయిన సంవత్సరం నివేదిక పంపించారు, మన రాష్ట్రం నివేదిక పంపించలేదని అగ్రికల్చర్ మినిస్టర్‌గారు ఓపెన్‌గా చెప్పారు. ఎందుకు మీరు నానుస్తున్నారు? ముఖ్యమంత్రిగారు మాట్లాడుతూ చాలా వర్షపాతం ఎలా ఉంది, వర్షం పడితే ఎలా ఉండాలనేది చెప్పారు. అది చెప్పి ఏమి లాభం? ప్రభుత్వం ఏమి చేస్తుందో దయచేసి చెప్పాలి. రైతుల ఆత్మహత్యల మీద స్పందించారు. అసెంబ్లీ లోపల మా ప్రభుత్వం వచ్చినప్పటి నుండి చేస్తున్నామన్నారు. ఎంత మంది చనిపోయారో మీ దగ్గర లిస్టు లేదా? మేము 1400 మంది లిస్టు ఇచ్చాము. కమిటీ వేశామని ఉపన్యాసం చెబుతున్నారు. మీ దగ్గర జిల్లా కలెక్టర్లు, అధికారులు ఉన్నారు. ఎంత మంది చనిపోయారో లిస్టు లేకపోతే ప్రభుత్వానికి నామోషీ అనిపించడం లేదా? దీని మీద హౌస్ కమిటీ వేయండి. దయచేసి రైతుల ఆత్మహత్యలపై ఇంత సేపు చర్చ పెట్టాము, ఏమి హామీ ఇచ్చారు? ముఖ్యమంత్రిగారు రాబోయే రోజులలో ఆత్మహత్యలు ఏమి లేకుండా చేస్తామన్నారు. కాని ఇప్పుడు మీరు రైతులకు ఈ రోజు ఏమి చేస్తారో చెప్పాలి. కావాలంటే చనిపోయిన వారి లిస్టు మీరు తెప్పించుకోవచ్చు. వరంగల్ మార్కెట్ మొత్తం రైతులు పగుల కొట్టారు. మార్కెట్‌లో ఒక కుర్చీ లేదు, బల్ల లేదు, టేబుల్ లేదు, ఒక పేపర్ లేకుండా పగుల కొట్టారు. పత్తికి రూ.1200 అంటే కూలి ఎంత అవుతుంది? పత్తి కోయడానికి కూలీనే రూ.1500 అవుతుంది.

మేడమ్ డిప్యూటీ స్పీకర్: క్లారిఫికేషన్స్ అడగండి.

శ్రీ ఇ. దయాకర్‌రావు: మాకు జవాబు ఏమి వచ్చింది చెప్పండి? ఏమి జవాబు చెప్పారని వినాలి? మీరు వినాలె. ఆత్మహత్యలపై క్లారిటీ ఇవ్వలేదు, ఎంత మంది చనిపోయారో చెప్పలేదు, రుణమాఫీకి సంబంధించి స్పష్టంగా చెప్పలేదు. వరంగల్ మార్కెట్‌లో రైతులు కొట్టుకొని చస్తున్నరు. పత్తి కోయడానికి రూ.1500 కూలి అవుతుంది. రైతుల దగ్గర నుండి అంతా అయిపోయిన తరువాత చెబుతారా? రైతులు ఆత్మహత్య చేసుకొని ఎంతమంది చనిపోయారో సభ ముందు లిస్టు పెట్టండి. దయచేసి రుణమాఫీకి సంబంధించి అన్ని పార్టీల వారు చేతులు ఎత్తి మొక్కుతున్నాము, లక్షరూపాయలు at a time మాఫీ చేయండి. రైతులకు భరోసా వస్తుంది. యాభై శాతం భరోసా వస్తుంది. మంత్రులు *★ స్టేట్‌మెంట్స్ బంద్ చేయండి. ఏమి స్టేట్‌మెంట్ అండీ?

(అధికార పక్షం నుండి అంతరాయం)

సరే హరీష్‌రావుగారూ నేను విత్‌డ్రా చేసుకుంటున్నాను, బేషరతుగా విత్‌డ్రా చేసుకుంటాను, రైతుల గురించి చెప్పండి.

శ్రీ టి. హరీష్‌రావు: గౌరవనీయులు దయాకర్‌రావుగారు చాలా సీనియర్ లీడర్‌గా మనం గౌరవిస్తాము, అయితే వాస్తవానికి తెలుగుదేశం పార్టీకి రైతుల గురించి, వ్యవసాయం గురించి మాట్లాడే అర్హతే లేదు, అయినా మర్యాదతో, గౌరవంతో వారేమి మాట్లాడినా వినే ప్రయత్నం చేశాము. వ్యవసాయం దండగ అన్న తెలుగుదేశం పార్టీనా రైతుల గురించి మాట్లాడేది? తెలుగు దేశం ప్రభుత్వ హయాంలో రెండు వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే కనీసం పరామర్శించని పార్టీయా రైతుల గురించి మాట్లాడేది? రైతులు ఇబ్బంది పడుతున్నారని, ఉచిత విద్యుత్ ఇవ్వాలంటే, ఉచిత కరెంట్ సాధ్యం కాదు, కరెంటు తీగల మీద బట్టలు ఎండసుకోవాలని మాట్లాడిన తెలుగు దేశం పార్టీనా ఈ రోజు రైతుల గురించి మాట్లాడేది? పెంచిన కరెంటు బిల్లులు తగ్గించాలి, రైతులు కరెంటు బిల్లులు కట్టలేకపోతున్నారని, ఆవేదనతో హైదరాబాదుకు రైతులు వస్తే, ఆ రైతులను గుర్రాలతో తొక్కించి, రైతులను పిట్టల్లాగ కాల్చి చంపిన తెలుగుదేశం పార్టీయా రైతుల గురించి మాట్లాడేది? నిన్న తెలుగు దేశం పార్టీ వాళ్లు ఎడ్ల బండ్ల యాత్ర చేపట్టారు. వారు ముందుగా బషీర్‌బాగ్‌లో కాల్చి చంపిన రైతుల స్తూపానికి దండం పెట్టి, క్షమాపణ చెప్పి, చెంపలు వేసుకున్న తరువాత తెలుగుదేశం పార్టీ వాళ్లు మాట్లాడాలి. ఇదే తెలుగుదేశం పార్టీ రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వమని అడిగితే ఎక్స్‌గ్రేషియా ఇస్తే రైతులు ఎక్కువ మంది చనిపోతారు, ఎక్స్‌గ్రేషియా ఇవ్వము, పరామర్శించమని రైతులను అవహేళన చేసిన తెలుగుదేశం పార్టీయా రైతుల గురించి మాట్లాడేది?

**8.10 రా.** ఆనాడు రైతులకు ఎక్స్‌గ్రేషియా ఇవ్వండని కోరితే, ఇదే తెలుగుదేశం పార్టీ, ఎక్స్‌గ్రేషియా ఇస్తే, రైతులు ఎక్కువ మంది చనిపోతారు,ఎక్స్‌గ్రేషియా ఇవ్వము, రైతులను పరామర్శించము అని రైతులను అవహేళన చేశారు. రైతులను అవహేళన చేసిన

*Withdrawn by the Member

తెలుగుదేశం పార్టీనా ఈరోజు మాట్లాడుతుంది? రైతుల గురించి మాట్లాడుతూ, వారికి హిస్టీరియా రోగం వచ్చింది అందుకే చనిపోతున్నారని, రైతులను అవహేళన చేసిన ఈ తెలుగుదేశం పార్టీనా ఈరోజు మాట్లాడుతుంది? మేము శ్రద్ధగా వింటుంటే, మమ్మల్ని అవహేళన చేస్తున్నారు, వ్యవసాయ శాఖామంత్రి గారిని అవహేళన చేస్తున్నారు. దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా మొసలి కన్నీరు కారుస్తున్నారు. మిమ్మల్ని చూసి రైతులు * ★★★ మీరా రైతుల గురించి మాట్లాడుతున్నారు.

(తెలుగుదేశం పార్టీకి చెందిన శ్రీ ఇ. దయాకర్ రావుచే అంతరాయం)

ఏమి మాట్లాడుతున్నావు? మాట్లాడేటప్పుడు ఒక సారి గత చరిత్ర చూసుకో. ఇంకా చాలా చెబుతాను. 2000 మంది రైతులు చనిపోతే, ఒక్క రైతుకు, ఒక్క రూపాయి కుడా ఇవ్వనటువంటి తెలుగుదేశం పార్టీనా ఈనాడు మాట్లాడుతుంది? అసలు మీకు హక్కు ఉందా? రైతుల గురించి మాట్లాడడానికి తెలుగుదేశం పార్టీ సభ్యులకు అర్హత లేదు. మాట్లాడేటప్పుడు సభ్యతా, సంస్కారంతో మాట్లాడాలి.

శ్రీ కె. జానారెడ్డి : అధ్యక్షా, మీ ద్వారా ప్రభుత్వ ప్రతినిధులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను. ఆవేశకావేశాలతో మాట్లాడడం మంచిది కాదని మనం అనుకున్నాము. దయాకర్ రావు గారు ఉపయోగించిన వర్డ్‌ని, మీరు వినీ వినకముందే, ఇది మంచిది కాదని నేను సలహా ఇచ్చాను. వారు వెంటనే విత్‌డ్రా చేసుకున్నారు. నా సలహాను ఆయన అర్థం చేసుకున్నారు. ఒకరినొకరు అనుకుంటే వచ్చేది ఏమీ లేదు. ఆ విధంగా ఆవేశకావేశాలతో మాట్లాడే ధోరణిని కొనసాగించడం మంచిది కాదు. సమస్య పరిష్కారానికి కృషిచేయాలి. మంత్రి గారు ఏమి అనకపోతే సరే. ★★★ అన మాటను వారు అన్నారా లేదా అనేది ఆయనే చెప్పాలి.

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : దయాకర్ రావు వారు ఇప్పుడు ఏమన్నారు? ఏమైనా అంటే దానిని ఎక్స్‌పంజ్ చేయిద్దాము. అది పద్ధతి కాదు. అభ్యంతరకమైన వ్యాఖ్యలుంటే తప్పనిసరిగా ఎక్స్‌పంజ్ చేద్దాము. మంత్రి గారిని అడుగుదాము. అభ్యంతరక వ్యాఖ్యలుంటే ఎక్స్‌పంజ్ చేయిద్దాము.

డా.కె. లక్ష్మణ్ : అధ్యక్షా, చాలా రోజుల తరువాత మళ్లీ మనం సమావేశం అవ్వడం జరిగింది. ఈ మధ్య కాలంలో రాష్ట్రంలో సంభవించిన పరిణామాలలో, ముఖ్యంగా, రైతాంగ సమస్యలు, రైతుల ఆత్మహత్యలు అందరినీ కలవరపరిచాయి. అది మనకు తెలుసు. ఈసారి జరిగే సమావేశాలలో, కచ్చితంగా రైతులకు ఊరట కల్పించే సమాధానం, స్పష్టత, భరోసా ప్రభుత్వం నుండి వస్తుందనే ఆశతో మొత్తం రాష్ట్రంలో ఉన్నటువంటి రైతులు మన వైపు చూస్తున్నారు. రైతు సమస్యలపై సుదీర్ఘ చర్చ జరిగింది. అనేక అంశాలపై సూచనలు, సలహాలు మావైపు నుండి కూడా ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం కూడా అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతున్న వారం రోజుల ముందు ఎక్స్‌గ్రేషియాను ప్రకటించింది. అయిదు లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియాను, ఒక లక్ష రూపాయల బ్యాంకు రుణాన్ని మాఫీ చేస్తామని ప్రకటించింది. ఆ ప్రకటన వల్ల, చనిపోయిన రైతుకుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా వస్తుందని అందరం స్వాగతించాము. ఆత్మహత్యలను నిరోధించడానికి చర్యలు ఏమిటని ఎదురుచూస్తున్నాము. చనిపోయిన రైతు కుటుంబ సభ్యులకు ఎక్స్‌గ్రేషియా అందుతుంది. అది వారికి ఆర్థికంగా దోహదపడుతుందనే విషయం మంచి సాంప్రదాయం. ఈ నిర్ణయం ఆరు నెలల ముందు తీసుకున్నట్లయితే, పెద్ద సంఖ్యలో జరుగుతున్నటువంటి ఆత్మహత్యలను నివారించగలమనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తం అయ్యింది. ఆలస్యమైనా మీరు ప్రకటించారు. సెప్టెంబర్ 19 నుండి ఇది వర్తిస్తుందని ముందు అన్నారు. ముఖ్యమంత్రి గారిని అన్ని పక్షాల సభ్యులు కోరడంతో జూన్ 2 నండి అమలు చేస్తామని అన్నారు. ఆ విషయాన్ని మంత్రి గారు ప్రకటించారు. సభ ముందు అనేకసార్లు డిమాండ్ చేశాము. మంత్రి ద్వారా ఆ ప్రకటన చేయించారు, సంతోషం. చనిపోయిన రైతు కుటుంబసభ్యులకు ఊరట కలిగించడానికి, రైతులు చనిపోకుండా ఉండడానికి ఏవైతే చర్యలు ప్రభుత్వం చేపట్టిందో, అవి ఈరోజు రైతులకు సంతృప్తి కలిగించడం లేదు. ముఖ్యమంత్రి గారు, మంత్రి గారు తమ ప్రసంగంలో చాలా విషయాలు చెప్పారు. వ్యవసాయం పట్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి చాలా చక్కగా వివరించారు. వారు రెండు, మూడు విషయాలు ప్రస్తావించారు. పంటల బీమా పథకంపై మనం సభలో ఏకగ్రీవ తీర్మానం చేశాము. ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, మీ మిత్రపక్షమైన తెలుగుదేశం పార్టీతో కలసి కేంద్రప్రభుత్వాన్ని ఒప్పిస్తే బాగుంటుందని అన్నారు. కేంద్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలో ఉంది. ఈరోజు రాష్ట్రప్రయోజనాల దృష్ట్యా, తెలంగాణ రైతాంగం దృష్ట్యా, తెలంగాణ రైతులకు ఊరట కలిగించే తీర్మానం ఏదైతే మనం చేశామో, మిత్రపక్షం, స్వపక్షం అనే తేడా లేకుండా కేంద్రం దృష్టికి తీసుకెళ్దాము. అన్ని రాష్ట్రాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని ప్రధాన మంత్రి చాలా స్పష్టంగా చెప్పారు. అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్లస్ ప్రధానమంత్రి కలిస్తేనే అది టీమ్ ఇండియాగా ఉంటుందనే భావనను వారు వ్యక్తపరిచారు. ముఖ్యమంత్రి గారి నేతృత్వంలోనే మనం ప్రధాన

*Expunged as ordered by the Chair.

మంత్రిని కలుద్దాము. మనం అందరం ప్రజా పక్షంగా వారిని కలుద్దాము. మాకు ఎటువంటి బేషజం లేదు. అదే రకంగా ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చెయ్యాలి. తప్పనిసరిగా కేంద్రప్రభుత్వం కూడా ఆ కోణంలో ఆలోచిస్తుంది. ఆ దిశలో ప్రత్యేకంగా ఆ విషయాన్ని ప్రస్తావిద్దాము. పెండింగ్ ఇరిగేషన్ ప్రాజెక్టులు, దీర్ఘకాలిక ప్రాజెక్టులు, భారీ ప్రాజెక్టులకు సంబంధించి ప్రణాళికలు చాలా స్పష్టంగా ఉన్నాయి. నీళ్లు, విద్యుత్, నకిలీ విత్తనాలు, ఎరువుల విషయం గురించి చెప్పారు. మీరు ఒక చట్టాన్ని తీసుకొస్తామని చెప్పారు. దాన్ని మేము స్వాగతిస్తున్నాము. రైతుల అప్పుల విషయంలో ఎన్నికలప్పుడు చాలా స్పష్టమైన హామీ ఇచ్చారు. లక్ష రూపాయల రుణాన్ని మాఫీ చేస్తామని చెప్పారు. మీ పార్టీ అధికారంలోకి వస్తే, లక్ష రూపాయల రుణమాఫీ చేస్తారు, కొత్త రుణాలు పుడతాయి, వ్యవసాయం చక్కగా చేసుకోవచ్చని రైతులు ఆశించారు. ప్రభుత్వం వచ్చిన తరువాత దానికి భిన్నంగా వాయిదాల పద్ధతిలో మాఫీ చేస్తామని చెబుతున్నారు. రెండు సార్లు రూ. 4250 కోట్లు చొప్పున ఇచ్చినప్పటికీ ఆత్మహత్యల సంఖ్య రోజురోజుకీ పెరిగిపోతున్నాయి.

8.20 రా. దీనిపట్ల ప్రభుత్వానికి స్పష్టత రావలసిన అవసరమున్నది. రుణమాఫీ వాయిదాల పద్ధతిలో చెల్లిస్తున్నప్పటికీ, ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రకటించినప్పటికీ ఎందుకు రైతుల ఆత్మహత్యలు ఆగడం లేదనేది ఒకసారి ప్రభుత్వం ఆత్మ పరిశీలన చేసుకోవాలి. రైతులకు సంబంధించిన దీర్ఘకాలికసమస్యలు ఉన్నాయి, వాటిని పరిష్కరించడం జరుగుతుందని ఇదే సభలో ప్రభుత్వం ప్రకటించడంతోబాటు మంత్రిగారి స్టేట్‌మెంట్లో కూడా మిగిలిన యాభై శాతం రుణాలను ఒకేసారి మాఫీ చేయాలనే డిమాండును ప్రభుత్వం సానుభూతితో పరిశీలించడానికి ప్రయత్నిస్తున్నదని చెప్పారు. కాబట్టి ఈ ప్రయత్నాన్ని కచ్చితంగా అమలుచేయాలని కోరుతున్నాను. ఇది వెంటనే అమలుచేస్తే రైతులకు ఆర్థికంగా ఉపశమనం కలుగుతుంది, కచ్చితంగా రైతులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. రైతుల సమస్యల గురించి రెండు రోజులు సభలో చర్చించడానికి ప్రభుత్వంతో సహకరించి రైతులకు భరోసా కల్పించాలి, ఆత్మ విశ్వాసం రైతులలో పెరగాలని ప్రతిపక్ష సభ్యులుగా మా వంతు కృషి చేశాం. ఇప్పటికైనా మంత్రిగారు ప్రభుత్వం తరపున స్పందిస్తే బాగుంటుంది. కానీ ఎక్కడా ఆ రకమైన స్పష్టత రాలేదు. కనీసం ప్రైవేట్ రుణాల గురించి మారటోరియం విధించమని కోరాం. ముఖ్యమంత్రి గారు సభలో చెప్పిన విషయాలనే మరలా మంత్రిగారు చెప్పారు తప్ప మేం పెట్టిన డిమాండ్ల గురించి ప్రస్తావించలేదు.

ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ప్రభుత్వం ప్రకటించిన ఎక్స్‌గ్రేషియానే బలవన్మరణాలకు పాల్పడిన చేనేత కార్మికులకు కూడా వర్తింపజేయాలని కోరాం. కానీ ప్రభుత్వం చేనేత కార్మికుల ప్రస్తావనే తీసుకురాలేదు. అంతే కాకుండా కౌలు రైతులకు సంబంధించి కూడా ప్రభుత్వం ఎలాంటి భరోసా కల్పించే ప్రయత్నం చేయలేదు. తెలంగాణలో టెనెంట్స్ యాక్టు చాలా పవర్‌ఫుల్‌గా ఉన్నది కాబట్టి కౌలు తీసుకోవడానికి ముందుకొస్తున్న రైతులకు అధికారికంగా కౌలుకు ఇవ్వడం లేదు కనుక స్పష్టమైన యాక్టును అమలులోకి తెస్తామని ముఖ్యమంత్రి గారు చెప్పారు. కౌలు రైతులు కూడా ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారు, వారికి ఎలాంటి భరోసా ప్రభుత్వం నుంచి ఇవ్వలేకపోయింది.

అంతే కాకుండా తుది దశలో ఉన్న పెండింగు ప్రాజెక్టులకు వెయ్యి కోట్ల రూపాయలు ఖర్చు పెడితే కనీసం ఏడెనిమిది వేల ఎకరాలు సాగు చేసుకోగల్గుతారు. రాష్ట్రంలో భారీ ప్రాజెక్టులు వద్దని మేం అనడం లేదు. కానీ తుది దశలో ఉన్న ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసుకుంటే కొంతమేర కొంత మంది రైతులకు ఉపశమనం కలుగుతుంది. విద్యుత్‌కు సంబంధించి కూడా ముఖ్యమంత్రి గారు చాలా స్పష్టంగా 2018 వరకు తెలంగాణ రాష్ట్రం సర్‌ప్లస్ స్టేట్‌గా మారుతుందని చెప్పారు. మేం కూడా అదే కోరుకుంటున్నాం. ఈ దిశలో కేంద్రం కూడా అన్ని రకాలుగా సహకరిస్తున్నదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. ఛత్తీస్‌ఘడ్ నుంచి వెయ్యి మెగావాట్లు కానివ్వండి, దామరచర్ల 6,600 మెగావాట్ల కోసం కేంద్ర ప్రభుత్వం కూడా పదివేల ఎకరాల అటవీ భూమికి సంబంధించి క్లియరెన్స్ ఇచ్చి తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఊరట కలిగించాలి, విద్యుత్ సంక్షోభం నుంచి ఈ తెలంగాణను గట్టెక్కించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం సహాయం చేస్తున్నదనే విషయం కూడా మనం మర్చిపోలేము. (1) రీషెడ్యూల్ ఆఫ్ లోన్స్‌కు సంబంధించి ప్రభుత్వం స్పష్టతనివ్వాలి. (2) రైతులకు బ్యాంకులలో మిగిలిపోయిన రుణాలను వన్‌టైం సెటిల్‌మెంట్ చేయాలి. (3) బలవన్మరణానికి పాల్పడిన చేనేత కార్మికులకు కూడా ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ప్రకటించిన ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేస్తున్నాను. ఆ రకంగా ప్రభుత్వం స్పష్టమైన సమాధానమిస్తుందని భావిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

* శ్రీ కడియం శ్రీహరి (ఉప ముఖ్యమంత్రి): అధ్యక్షా, సభ్యులు లక్ష్మణ్ గారు రెండు మంచి సూచనలు చేశారు. ప్రభుత్వానికి భేషజాలకు పోవాలనే ఆలోచన లేదు. గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో రైతులు వ్యవసాయ రంగంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు,

*An asterisk before the name indicates confirmation by the Member

వారి ఆత్మహత్యలపైన శాసనసభలో చాలా సుదీర్ఘంగా చర్చించుకోవడం జరిగింది. గత రెండు రోజులుగా మనం చేస్తున్న చర్చ మొత్తం రాజకీయాలకు అతీతంగా శాసనసభ ద్వారా రైతాంగానికి భరోసా కల్పించాలన్నదే మనందరి ఉద్దేశం, లక్ష్యం.

మనం గతంలో ఈ శాసనసభ ద్వారానే ఇన్సూరెన్స్‌కు సంబంధించి ఒక తీర్మానం చేశాం. ఫార్మర్‌ను యూనిట్‌గా చేసుకొని క్రాప్ ఇన్సూరెన్స్‌ను అమలు చేసినప్పుడే రైతుకు కొంత ఉపయోగం జరుగుతుంది, అలా కాకుండా ఇప్పుడున్న పద్ధతిలో చేయడం వల్ల ఇన్సూరెన్స్ కంపెనీలకు ఉపయోగం జరుగుతున్నది తప్ప రైతులకు ఉపయోగం జరగడం లేదని భావించే రాష్ట్రప్రభుత్వం ఒక తీర్మానాన్ని చేసి ఆ తీర్మానాన్ని కేంద్రప్రభుత్వానికి పంపించడం జరిగింది. ఆ విషయంలో కేంద్రప్రభుత్వం దగ్గరికి వెడదాం, ప్రధానమంత్రి గారిని కలుద్దామని గౌరవ సభ్యులు చెప్పారు. తెలంగాణ రైతాంగాన్ని కాపాడుకోవడం కోసం మనందరం వెళదాం, బి.జె.పి పార్టీ సభ్యుల ఇన్‌ఫ్లుయెన్స్ కూడా ఉపయోగించమని నేను కోరుతున్నాను.

పెద్దలు జానారెడ్డి గారు, దయాకర్ రావు గారు, లక్ష్మణ్ గారు మాట్లాడినప్పుడు వన్‌టైం సెటిల్‌మెంటు గురించి చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి కూడా వన్‌టైం సెటిల్‌మెంటు చేయాలని ఉన్నది. మేం సభకు సమర్పించిన రిపోర్టులో గానీ గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతున్నప్పుడు గానీ we are working out on ways and means ఎలా చేయగల్గుతాం, సాధ్యాసాధ్యాలు ఎలా ఉన్నాయి, ఎలా మనకి కావలసిన నిధులను మొబిలైజ్ చేసుకోవాలని ఆలోచిస్తున్నామని చెప్పారు. వారు ఇంకొక విషయం కూడా చెప్పిందేమిటంటే రాష్ట్ర ప్రభుత్వాలు ఫైనాన్షియల్ ఇన్‌స్టిట్యూషన్‌ల నుంచి లోన్ తీసుకోవడానికి FRBM ఉంటుంది. FRBMలో 3.5 శాతం ఎలిజిబిలిటీ ఉన్నది. ఆ ఎలిజిబిలిటీని ఫైనాన్స్ కమీషన్ ఆఫ్ ఇండియా ఇప్పటికే రెకమండ్ చేసింది. నీతీ ఆయోగ్ కూడా రెకమండ్ చేసింది కాబట్టి 3.5 శాతం లోన్ ఎలిజిబిలిటీ వచ్చినట్లైతే మన రాష్ట్రానికి సుమారు నాలుగు వేల కోట్ల రూపాయలు వస్తాయి. వాటితోబాటు కమర్షియల్ ట్యాక్సెస్ ద్వారా మరో నాలుగు వేల కోట్ల రూపాయలు రావలసి ఉన్నాయి కాబట్టి ఇవన్నీ ఎంత తొందరగా వస్తే అంత తొందరగా వన్‌టైం సెటిల్‌మెంట్ చేస్తామని చెప్పారు.

కేంద్రంలో భారతీయ జనతా పార్టీ అధికారంలో ఉన్నది. తెలంగాణ రాష్ట్రంలో టి.ఆర్.ఎస్ పార్టీ అధికారంలో ఉన్నది. తెలంగాణ భారతదేశంలోనే ఒక భాగం కూడా. రైతుల పట్ల బి.జె.పి నాయకులకు కూడా కన్‌సర్న్ ఉన్నది. రైతులకు ఆదుకోవాలనే ఆలోచన వారికి కూడా ఉన్నది కాబట్టి బి.జె.పి నాయకుల పలుకుబడిని ఉపయోగించి కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.8000 కోట్లు అడ్వాన్స్ గ్రాంట్‌గా ఇప్పిస్తే మేం వన్‌టైం సెటిల్‌మెంటు చేస్తామని తెలియజేస్తున్నాను. రాష్ట్రప్రభుత్వం సదరు అడ్వాన్స్ గ్రాంటును విడతలవారీగా కేంద్రప్రభుత్వానికి తిరిగి చెల్లిస్తుంది. We are not asking for a grant. ఇదే అడ్వాన్స్ గ్రాంటును ఈ మధ్యనే కేంద్రప్రభుత్వం బీహార్ రాష్ట్రానికి ఇచ్చింది. అలాంటి అడ్వాన్స్ గ్రాంటును తెలంగాణ రాష్ట్రరైతాంగానికి భరోసా కల్పించడానికి కేంద్రప్రభుత్వాన్ని ఒప్పించి రూ.8000 కోట్లు బి.జె.పి నాయకుల పరపతిని ఉపయోగించి మంజూరు చేయిస్తామని ముందుకొస్తే ఇప్పుడే ఈ శాసనసభలో ఒక తీర్మానం పెడదాం, ఈ తీర్మానం మరియు క్రాప్ ఇన్సూరెన్స్ తీర్మానం రెండింటిని కలిపి కేంద్రప్రభుత్వం దగ్గరికి వెళ్లి మీ పరపతిని ఉపయోగించి కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించడానికి సహకరించమని కోరుతున్నాను.

పెద్దలు జీవన్‌రెడ్డి గారు మాట్లాడుతూ ఒక మాట చెప్పారు. మినిమం సపోర్ట్ ప్రైస్ విషయంలో వరి ధాన్యానికి రూ.200, మక్కజొన్నకు రూ.200, పత్తికి రూ.500 బోనస్ ఇస్తే బాగుంటుందని అన్నారు.

శ్రీ జి.కిషన్‌రెడ్డి: ఎన్నికల ప్రణాళికలో పెట్టినప్పుడు మా పార్టీని అడిగి పెట్టారా?

8.30 రా.

(పాలక పక్షం నుండి అంతరాయం)

అదే విధంగా నేనేం క్రిటిసైజ్ చేయడం లేదు. నన్ను మాట్లాడనివ్వండి. ఈరోజు రూ.21కోట్లతో మల్టీ లెవెల్ ఫ్లైఓవర్స్, కారిడార్స్..

శ్రీ కడియం శ్రీహరి: ఏ మ్యానిఫెస్టోలో పెట్టారని బీహార్ రాష్ట్రానికి ఇచ్చారు. బీహార్ రాష్ట్రానికి ఇచ్చినట్లు మన రాష్ట్రానికి కూడా ఇవ్వవచ్చు కదా.

(బిజెపి పార్టీ సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, మనది ధనిక రాష్ట్రం, మిగులు బడ్జెట్, పేదరికం లేని బడ్జెట్ అని మేము చెప్పలేదు. మన ముఖ్యమంత్రి గారు చెప్పారు. బీహార్‌లో పేదరికం, లోటు బడ్జెట్ ఉంది. మనం ఎన్నికల్లో హామీ ఇచ్చాము.

శ్రీ కడియం శ్రీహరి : అధ్యక్షా, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఫ్లైఓవర్‌లు కడుతుంది, ఆకాశ హర్మ్యాలు కడుతుంది. మాకు సంబంధం లేదు. బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు ఉన్నాయి, ఆ ఓట్లు మీకు అవసరం కాబట్టి మ్యానిఫెస్టోలో లేకపోయినప్పటికీ వేల కోట్ల రూపాయలు ఇస్తారు. పొరుగు రాష్ట్రమైన ఆంధ్ర ప్రదేశ్‌ను కూడా వేల కోట్ల రూపాయలు ఇస్తారు. రైతాంగం ఇక్కడ ఇబ్బందుల్లో ఉంటే కనీసం అడ్వాన్స్ ఇవ్వడానికి కూడా ముందుకు రారు. తెలంగాణ

రాష్ట్రం మీద మీకు ఉన్న ప్రేమ ఇది. పైపెచ్చు తెలంగాణ ప్రభుత్వాన్ని, టిఆర్ఎస్‌ను అప్రతిష్టపాలు చేసే ప్రయత్నం చేస్తున్నారు. కిషన్ రెడ్డి గారినీ, బిజెపి పార్టీనీ మేము అడుగుతున్నది ఏమంటే ఈరోజు హౌస్‌లో తీర్మానం పెట్టబోతున్నాము ఒక రూ.8000ల కోట్లు అప్పుగా ఇప్పించండి. మేము విడతల వారీగా చెల్లిస్తాము. దానికి మీరు సిద్ధంగా ఉన్నారా, ప్రధాన మంత్రి గారిని ఒప్పించి ఇప్పిస్తారా. ఆ విషయం చెప్పండి. అనవసర ముచ్చట్లు ఎందుకు. ఒక వేళ మీరు చేయలేకపోతే చేయలేమని చెప్పండి.

శ్రీ జి. కిషన్ రెడ్డి: అధ్యక్షా, ఒక విషయం. ఉప ముఖ్యమంత్రి గారు నాకు మైక్ ఇచ్చినప్పుడు నన్ను మాట్లాడనివ్వాలి. మధ్యలో మైక్ కట్ చేసి వారికి మాట్లాడడానికి అవకాశం ఇచ్చారు. మా పార్టీ గురించి వారు మాట్లాడుతున్నప్పుడు నేను ఏమీ అనలేదు. ఎన్నికల ప్రణాళికలో పెడుతునప్పుడు మమ్మల్ని అడగలేదు.

(పాలక పక్షం నుండి అంతరాయం)

చెప్పనివ్వండి. మీరు పెద్దలు గౌరవ హోమ్ మినిస్టర్, లా అండ్ ఆర్డర్ తెలిసిన వ్యక్తి, లా అండ్ ఆర్డర్‌ను రక్షించాల్సిన వ్యక్తి. మీరే ఈ విధంగా అడ్డం వస్తే ఎలా? ఎలక్ట్రిసిటీకి సంబంధించి కేంద్ర ప్రభుత్వం ప్రతినిధి వచ్చి రూ.16వేల కోట్లు చెక్కు ఇచ్చి వెళ్లారు.

(పాలక పక్షం నుండి అంతరాయం)

తెలంగాణలో కూడా 24 గంటలు విద్యుత్తు రావాలని బిజెపి ప్రభుత్వం అన్ని రకాలుగా తెలంగాణకు సపోర్ట్ చేయడం గురించి సిద్ధంగా ఉంది. ఈరోజు లక్ష రూపాయల ఋణ మాఫీకి ఇచ్చిన హామీ మీరు ఓట్ల కోసం ఇచ్చారు. ఓట్లు వేయించుకున్న తరువాత రైతులను వెన్నుపోటు పొడిచే విధంగా, సమస్యను తప్పు దారి పట్టించే విధంగా ప్రభుత్వం వ్యవహరిస్తోంది. మీరేమో ఓట్లు వేయించుకుంటారు, మేమేమో కేంద్రం నుండి అప్పు తీసుకుని రావాలంట. ఇది పద్ధతేనా, మీరేమో ఉప ముఖ్యమంత్రులు, మంత్రులు అవుతారు, మేమేమో అప్పుతీసుకుని రావాలా? మాకు చేతకాదు, ఇచ్చిన హామీని అమలు పరచము అని చెప్పి రైతులను క్షమాపణ కోరండి. మేము ఖచ్చితంగా, తప్పకుండా కేంద్ర ప్రభుత్వం నుండి అప్పు తీసుకుని వస్తామని. . (మైక్ కట్ చేయబడింది).

( కొంత మంది బిజెపి సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి : కిషన్ రెడ్డి గారూ, ఒక్క మాట వినండి. మేము ఎన్నికల మ్యానిఫెస్టోలో రైతు ఋణాలు మాఫీ చేస్తామని చెప్పాము.

(అంతరాయం)

అధ్యక్షా, తెలంగాణ రాష్ట్ర సమితి ఎన్నికల మ్యానిఫెస్టోలో తెలంగాణ ప్రజలకు హామీ ఇచ్చిన మేరకు రైతు ఋణ మాఫీకి మా ప్రభుత్వం కట్టుబడి ఉన్నది. ఇప్పటికే మొదటి విడతగా 50శాతం ఋణ మాఫీని వర్తింప చేశాము. మిగతా 50శాతం వన్ టైమ్ సెటిల్‌మెంట్ కావాలని అన్ని ప్రతి పక్షాలు అడుగుతున్నాయి. మాకు కూడా అదే ఆలోచన ఉంది. మేము దానికి భిన్నంగా లేము. మాకు కూడా వన్ టైమ్ సెటిల్‌మెంట్ చేయాలనే ఉంది. కాకపోతే రాష్ట్ర ప్రభుత్వం దగ్గర రిసోర్సెస్ లేవు వేస్ అండ్ మీన్స్ లేవని, ఈ విషయమై ఏమి చేయాలా అని ఆలోచన ఆలోచించాలని చూస్తున్నాము. నేను బిజెపి పైన విమర్శ చేయలేదు. నేను విజ్ఞప్తి మాత్రమే చేశాను. ఈరోజు తీర్మానం పెడదాము, మనమందరం కలిసి కేంద్ర ప్రభుత్వం వద్దకు వెళ్లాము, రూ.8000కోట్లు అడ్వాన్సు అప్పుగా తీసుకుందాము, మరల దానిని విడతల వారీగా పేమెంట్ చేస్తామంటే ఎందుకు ఉలిక్కి పడుతున్నారో అర్థం కావడం లేదు. అంటే మీరు రాజకీయాలు చేయాలి, ప్రభుత్వాన్ని విమర్శించాలి, అవసరం వచ్చినప్పుడు మాత్రం సహాయం చేయమంటే తప్పించుకుని పోవాలి. ఏం సహాయం చేస్తారయ్యా మీరు. ఖమ్మంలోని పోలవరాన్ని ఆంధ్రలో కలిపారు. నేను ఇప్పటికీ చెప్పేది ఏమంటే రాజకీయాలు వద్దు. రైతులకు భరోసా ఇద్దాం, రైతులను ఆదుకుందాం, రైతు ఆత్మహత్యలు జరగకుండా జాగ్రత్త పడదాం. మీరు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి సహాయం చేయండి. అందరం కలిసి కేంద్ర ప్రభుత్వం దగ్గరకు వెళ్దాం అప్పు ఇప్పిస్తే ఇప్పిస్తామని చెప్పండి లేకపోతే మా వల్ల కాదని, తెలంగాణ రైతాంగం మీద ప్రేమ లేదని చెప్పండి. మేమే ఋణ మాఫీ చేసుకుని రైతాంగాన్ని కాపాడుకుంటాము.

(ఇరు వర్గాల సభ్యుల నుండి అంతరాయం)

మేడమ్ డెప్యూటీ స్పీకర్: కిషన్ రెడ్డి గారూ, ఇది సాంప్రదాయం కాదు. మీరు మాట్లాడారని వాళ్లు, వాళ్లు మాట్లాడారని మీరు....

**8.40 రా.**

(ఇరు వర్గాల సభ్యుల నుండి అంతరాయం)

శ్రీ కడియం శ్రీహరి : ప్రతిపక్ష నాయకులు జానా రెడ్డి గారికి ఒక విజ్ఞప్తి. సభ తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వాన్ని రూ.8000కోట్లు అడ్వాన్సుగా అప్పు ఇవ్వమని అడుగుదాం. ఆ యొక్క తీర్మానానికి మిమ్మల్ని కూడా సమర్థించమని కోరుతున్నాను. జానా రెడ్డి గారు వింటున్నారా.

(బిజెపి సభ్యుల నుండి అంతరాయం)

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : జానా రెడ్డి గారూ, మీకు ఒక ప్రతిపాదన పెట్టారు. . . కిషన్ రెడ్డి గారు మాట్లాడండి.

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, ఉప ముఖ్యమంత్రి గారు ఈ విషయాలన్నీ, ఈ రకమైనటువంటి సమస్య. . .

మేడమ్ డెప్యూటీ స్పీకర్ : ఇది పద్ధతి కాదండి. మీ మీద వారు, వారి మీద మీరు.

(అంతరాయం)

శ్రీ జి.కిషన్ రెడ్డి : అధ్యక్షా, చెప్పనివ్వండి, మైక్ ఇచ్చింది ఎందుకు. ఉప ముఖ్యమంత్రి గారూ ఈ రకమైనటువంటి విషయాలు తెలంగాణ తరఫున పార్లమెంట్‌లో మాట్లాడాలని వరంగల్ ప్రజలు గెలిపించి పంపిస్తే వారు రాజీనామా చేసి తిరిగి వచ్చి పార్లమెంట్‌లో మాట్లాడాల్సిన విషయాలు శాసన సభలో మాట్లాడుతున్నారు. గౌరవ ప్రదమైనటువంటి పార్లమెంట్ సభ్యులు బీహార్ గురించి పార్లమెంట్‌లో మాట్లాడకుండా శాసన సభలో మాట్లాడితే ఎలా? ఈరోజు మిగులు బడ్జెట్, ధనిక రాష్ట్రం అని చెప్పిన మన రాష్ట్రంలో ఈ రకంగా మాట్లాడడం న్యాయం కాదు. ఖచ్చితంగా మీరు రైతులకు క్షమాపణ చెప్పి, ఇచ్చిన హామీలను తీర్చడం మా వల్ల కాదు అని చెప్పండి. ఖచ్చితంగా కేంద్ర ప్రభుత్వం నుండి . ..



శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి : అధ్యక్షా, నిన్న ఈరోజు జరిగిన చర్చల్లో గౌరవ ప్రతిపక్ష నాయకులు జానా రెడ్డి గారు కూడా వారి సూచనలు తెలియజేశారు. రైతుల ఆత్మహత్యల పైన గాని, ఋణమాఫీ పైన గాని ప్రభుత్వానికి అందరికన్నా ఎక్కువ బాధ్యత ఉంది. ఈ యొక్క సమస్యల పరిష్కార దిశలోనే ప్రభుత్వం పని చేస్తుంది. ఋణ మాఫీ పత్రాలు గాని, బ్యాంకు మేనేజర్ సంతకం పెట్టిన పత్రాలు గాని రైతుకు సంబంధం లేదని ఒక సర్టిఫికేట్ ఇస్తున్నాము. దయ చేసి అర్థం చేసుకోవాల్సిందిగా కోరుతున్నాను. అయినప్పటికీ రూ.8000కోట్లు కట్టవలసింది ఎంత త్వరగా కట్టాల్సివస్తే అంత తొందరగా కట్టించి వాటిని పూర్తిగా చెల్లిస్తామని తమరి ద్వారా వారికి తెలియపరుస్తున్నాము.

అదే విధంగా కరువు విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు కరువు మండాల విషయంలో తప్పకుండా చర్య తీసుకుంటాము. వారు ఇంకో అడుగు ముందుకు వేసి ఒక మాట చెప్పారు. ఇప్పటి వరకు ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగినటువంటి ఇన్‌పుట్ సబ్సిడీ రూ.642కోట్లు రిలీఫ్ చేయడమే కాకుండా, కరువు ప్రకటించిన తరువాత నిబంధనలను అనుసరించి అవసరమొస్తే రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అడ్వాన్సుగా ఇస్తామని ముఖ్యమంత్రి గారు వారంతట వారే స్పందించి ప్రకటించారు. అధ్యక్షా, మేము కూడా పంట పండించే రైతులము, మాకు కూడా రైతుల పట్ల ప్రేమ ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఉదయం అప్పీల్ చేసిన విధంగా రిజిస్ట్రేషన్ ఫీజు లేకుండా ఆర్‌ఓఆర్‌లకు రద్దు బదిలీ పథకం గురించి కూడా ముఖ్యమంత్రిగారు వివరించారు. గతంలో రైతులకు కరెంటు లేక ఆత్మహత్యలు జరిగాయి. రాత్రి పూట కరెంటు ఇవ్వడం వలన రైతులు పాములు కరచి చనిపోతున్నారు. అందుకోసం వచ్చే ఏప్రిల్ నాటికి పగటి పూటనే క్వాలిటి కలిగినటువంటి కరెంటును 9గంటలు ఇస్తాము. దాన్ని తప్పనిసరిగా అమలు చేస్తాము. మిషన్ కాకతీయ క్రింద పనులు జరుగుతున్నాయి, అదే మళ్లీ రెండవ ఫేజ్ క్రింద కూడా ఈ సంవత్సరం పనులు మొదలు పెడతాము. పెండిగ్ ప్రాజెక్టు విషయంలో కానీ, కొత్త ప్రాజెక్టుల విషయంలో కానీ గౌరవ ముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా రూ.25కోట్లు సంవత్సరానికి ఖర్చు పెట్టి సంపూర్ణంగా డబ్బును ఖర్చు చేసి ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణ గడ్డకు నీరు అందిస్తాము. మనిలెండర్ విషయంలో ప్రవేటుగా ఒక చట్టం తీసుకోవాలి. తప్పకుండా ప్రవేటు వారి దగ్గర రైతులు అప్పుతీసుకున్నారు రైతులకు ఏవిధంగా సాహాయం చేయాలో ఆలోచించి తప్పకుండా సహాయం చేస్తాము. లక్ష్మణ్ గారు, ఉపముఖ్యమంత్రిగారు చెప్పినట్లుగా ఒకటి ఇన్సూరెన్స్, రెండవది మినిమమ్ సపోర్ట్ ప్రైస్, మూడవది ఎన్ఆర్‌జిఎస్ మరియు అడ్వాన్స్ అప్పు విషయంలో బిజెపి వాళ్లు అప్పు ఇప్పించినా, ఇప్పించకపోయినా రైతు కష్టం తెలిసిన వ్యక్తులం కాబట్టి, ఉన్న అప్పు రూ.8000కోట్లు తప్పకుండా కొంత సమయంలో పూర్తి స్థాయిలో చెల్లిస్తాం. అదే విధంగా శాసన సభ సమావేశాలు ముగిసిన తరువాత ఈ మూడు విషయాల్లో శాస్వత పరిష్కారం కావాలంటే తప్పకుండా ఢిల్లీ వెళ్లాల్సిందే, మినిమమ్ సపోర్ట్ ప్రైస్ ఇప్పించాల్సిందే, రైతు యూనిట్ ఇన్సూరెన్స్ పద్ధతి మార్చాల్సిందే, ఎన్ఆర్‌జిఎస్‌ను వ్యవసాయానికి అనుసంధానం చేయాల్సిందే. ఈ మూడు చేస్తే రైతుకు చాలా ఉపశమనం మరియు మేలు జరుగుతుంది.

8.50 రా. అధ్యక్షా, రైతుల ఆత్మహత్యలు పూర్తిగా నివారించే పనిలో భాగంగా ఈ కార్యక్రమాలన్నీ చేపడుతున్నాము. తెలంగాణ రైతులకు, తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుంది. రైతులందరూ ఆత్మస్థైర్యం కోల్పోకుండా, ఏమైనా ఇబ్బందులు వస్తే ఆ గ్రామంలో ఉండే వ్యవసాయ శాఖ అధికారులకు, వి.ఆర్.ఓ.కి, గ్రామ కార్యదర్శిని సంప్రదించమని కోరుతున్నాను. రైతుల విషయాలపై ఈ ప్రభుత్వం పరిశీలించి సహాయం చేస్తుంది. కనుక రైతులు ఆత్మహత్యలకు పూనుకోవద్దని, మీ కుటుంబాలకు అన్యాయం చేయవద్దని, మీ భార్య, పిల్లల్ని దుఃఖానికి గురి చేయవద్దని శాసన సభ ద్వారా రైతులందరికి మరొకసారి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆత్మహత్యలు చేసుకోకండి. తెలంగాణ ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం. భారతదేశంలోనే ఇంత పెద్ద మొత్తంలో ఎక్స్‌గ్రేషియా ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. ఆత్మహత్యలు చేసుకోకండని, రైతులకు మరొకసారి అప్పీలు చేస్తున్నాను.

MADAM DEPUTY SPEAKER : Now, the House is adjourned to meet at 10-00A.m. on Thursday, the 1st October, 2015.

(Then the House is adjourned at 8.52 pm to meet again at 10-00A.m. on Thursday, the 1st October, 2015.)

* * *

"Published under Rule 310 of the Rules of Procedure and Conduct of
Business in the Telangana Legislative Council and Printed
at the Assembly Press, Public Gardens, Hyderabad."

J. 258-1
J. 258-2
J. 258-3
J. 258-4
J. 258-5
J. 258-6
J. 258-7
J. 258-8
J. 258-9
J. 258-10
J. 258-11
J. 258-12
J. 258-13